శ్రీ

మేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ శంకరవిజయము

(మాధవీయమగు "సంక్షేపశంకరవిజయము"న కాంధ్రీకరణము)

ఇది

భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ

ప్రణీతము

బందరు

నేషనల్ ముద్రణాలయమునందు ముద్రితము.

1931

 [వెల 4 రూపాయలు

విజ్ఞప్తి.

శ్లో॥ ఓంనమఃప్రణవార్థాయ। శుద్ధజ్ఞానైకమూర్తయే ।
నిర్మలాయ ప్రశాన్తాయ। దక్షిణామూర్తయేనమః॥

శ్లో॥ మూకంకరోతి వాచాలం। పంగుంలంఘయతేగిరిం ।
యత్కృపా తమహంవందే। శంకరాచార్య సద్గురుం ॥

శ్లో॥ నారాయణ సమారంభాం। శంకరాచార్య మధ్యమాం।
అస్మదాచార్యపర్యంతాం । వందేగురు పరంపరాం॥

గుణక్షీర గ్రహణచణులగు సుమనఃపరమ హంసలారా!

మాచల్లపల్లి సంస్థాన విద్వద్వతంసులై యుండి యిప్పుడు కీర్తిశేషులయిన సర్వజ్ఞమూర్తులును మహాతపోనిధులునగు బ్రహ్మశ్రీ అద్దేపల్లి సోమనాథశాస్త్రిలవారు మాధవీయమగు శంకరవిజయము నందెక్కుడభిమానము కలిగి మున్నద్దాని నిజాశ్రితులచేఁ బఠింపఁ జేయుచుండుటఁ బ్రప్రథమమున నది చూడనాకవకాశముకలిగె. ఆ కోశము సంపాదించి యందలి విషయములు సంగ్రహించిన కొంత కాలమునకు శ్రీ సద్గురువరభూరికరుణాప్రసారమున దానినాంధ్రీకరించు సాహసమొందుదయించె. రసాలంకృతి నియమాదివిరహితమైయును శివగురుస్తవము వాఙ్మనఃకర్మంబులఁ బూతంబులఁ జేసి నన్నుఁ గృతార్థుఁ జేయునను నమ్మికతో సాహసోచ్ఛృంఖలతయగు శ్రీ జగద్గురువర్యుల సచ్చరిత్రమును శ్రీసర్వేశ్వర ప్రేరణమున వ్రాయఁబూనిన నన్నుఁ దత్కృపా స్లనమూరు వత్సరములకు నాపుణ్యానిక సందర్భపుటోన్నతనఁ జేర్చెను.

నాకు లజ్జాభయంబులు మెండు. నేనిది వ్రాయుతఱి నేరి చైక్షణంజూపిన నేమగునోయను లజ్జయును నేమందురోయను భయ..

బును బెనఁగొనఁదోఁచినమైఁ సాగించుచుంటి. ఇట్లుండ మద్బంధు
వారిత శిరోభూషణులును జతుర్విధకవితాసామ్రాజ్య ధురంధరులు
నగు బ్రహ్మశ్రీ నాదెళ్ల పురుషోత్తమ శాస్త్రిలవారి తనూజులును
విద్వత్కవులు నగు బ్రహ్మశ్రీ మేధా దక్షిణామూర్తి శాస్త్రి
గారితో నొక్కటనాకు సమావేశ మొదవె. వారినెయ్యమునం
గోరి నా వ్రాసినంతవఱకు వారికిఁ జూపితి. ఆశుభముహూర్త మహిమ
మెట్టిదోకాని యమ్మహితునకు నాయం దవ్యాజస్నేహభావము
విచ్ఛిన్నమై క్రమక్రమముగా వృద్ధినందె నాపూనిక కెంతయు నా
దరువైనది. తదనుకంపయే నన్నుఁ దజ్జనకుల యపారకరుణామృత
రసప్రవంతీవీచికాప్లావితుఁ జేసెను. సుగుణమణియగు నాత్మజు
వలన నాగ్రంథరచనముం గూర్చి వినియక్కవితల్లజుండును, భయ
గ్రస్తుఁడనగు నన్నుఁ దేర్చి మత్కృతగ్రంథ భాగములనపుడపుడవ
ధరించుచు నుత్తరగ్రంథ నిర్వహణమునందు నాకుత్సాహము రెట్టిం
పఁజేసెను.

నాకు గ్రంథరచనమున కిదియె ప్రథమప్రయత్న మగుట నిం
దుఁ దప్పులు తప్పలుగా నున్నను వానిని సాధ్యమైనంతవఱకుఁ బోఁ
ద్రోసి ముద్రణానుకూలముగ మార్చియుం జేర్చియు నీకబ్బమునకుఁ
బీఠికకూడవ్రాసి వన్నెతెచ్చిన క్షమానిధులు నస్మదగ్రజ కల్పులు
నగు బ్రహ్మశ్రీ నాదెళ్ల మేధా దక్షిణామూర్తి శాస్త్రిగారికిని దత్పి
తృపాదులును మత్పితృసదృశులునై నాయందలి యనన్యావ్యా
జానుగ్రహముచేఁ గష్టనిష్ఠురములకెల్ల లోనయి యీగ్రంథముద్రణ
భారమెల్ల న్వహించి నన్నుఁ గృతార్థుఁ గావించిన శ్రీపురుషోత్తమ
కవీంద్రులకును నెల్లకాలముం గృతజ్ఞతాపూర్వక ప్రణామంబుల
నొనర్చుచు సద్గురుమూర్తి ద్వితయమును సర్వదా నామనఃఫల
కమునందుంచి పూజించెదను.

ఇంక శ్రీ భగవత్పాదుల యందలి భక్తివిశేషమునను నా
యెడఁగల దయచేతను నేతద్గ్రంథ ముద్రణార్థమై విరాళము లొసం

గిన ధార్మికాగ్రణుల కెంతయుఁ గృతజ్ఞతా పూర్వకాభివందనము లర్పించువాఁడను. మఱియును ముందుగనె గ్రంథమూల్యము నొసంగి ముద్రాలయాధికారులవలని జాలమెల్లనోర్చి వేచియున్న మిన్నలె క్షమయుం బ్రశంసార్హము.

ఈ గ్రంథమునఁ లోపము లింకేవియున్న నవి శ్రీవిద్యారణ్య గురు వరేణ్య గ్రంథస్థములని కాని యింకన్యములని కాని కోవిదులెంచక యజ్ఞుఁడనగు నావిగనె భావించి నన్ను మన్నించెదరు గావుత. ప్రమాదికములగు దోసఁగుల నేరైననా కెఱుక పఱచినచో వినయపూర్వకముగ గ్రహించి వానిం బునర్ముద్రణమున సవరించికొని యట్లు తెల్పినవారియెడ నిరంతరముఁ గృతజ్ఞుఁడ నయ్యెదనని మనవి చేయుచున్నాఁడ.

చ॥ దోసఁగులుగల్గుచోఁ దొలఁగఁ • ద్రోసి గొనంబులు గల్గనేని సం।
తసమునఁ గైకొనన్బుధవ • తంసములారా ! మిమున్భజింతు ని
ద్ది సుమతులైనవారలకు • డీటగు బాటయె కాదె? భవ్యకో
శసమితి ధాత్రినిల్పుట ల• సద్దయవిజ్ఞులు సూచినంగదా !॥

మోపిదేవి
కృష్ణామండలము
1 జూలై 1931 సం॥

ఇట్లు
విద్వద్విధేయుఁడు
భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ.
గ్రంథకర్త

శుద్ధపత్రము.



పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు	పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
2	14	నన	నను	76	18	తోఁక్	తాఁక్
3	1	యోబి	యోధి	77	17	దీక్షా	వీక్షా
7	10	నొప్ప	నొప్పు	80	26	నీరదా	నీరద
9	11	ర్మవ్రత	ర్మాప్తస్త	83	12	న్విత్త	న్విత్వ
9	18	గాఁగ	దాఁగ	91	8	వేశ్మాం	వేశాం
9	28	స్వీతను	స్వాతిత	95	2	ద్ధల్సం	ద్ధన్సం
10	11	త్రిముల్	త్రిమైర్	95	4	రహిన్భ	రహోభ
10	18	జానన్యా	జాస్థా	98	1	జ్ఞాను	జ్ఞాస్య
17	22	దున	దుఁడ	98	18.	శితు	శిత
21	15	ట్యాగరి	ట్యాగరి	102	12	నఘు!	నఘు
23	5	నీవ	నీద	104	24	నొప్ప	నొప్పు
28	26	వనుం	నినుం	108	10	జన	నిజ
32	18	ధ్యు	ధ్య	112	4	నంతు	సంతు
38	4	ఘాల	శాల	113	21	త్రమ	త్రసు
38	7	నొప్ప	నొప్పు	116	18	లంగాం	ల్గాం
42	4	యిక్త	యుక్త	116	19	తర	కర
45	1	దను	దను	117	5	త్చేదు	త్పేదు
46	17	త్సృతా	త్సృత	121	5	డయ్యు	డయ్యో
50	20	చ్చృగఁ	చ్చుఁగిఁ	125	19	నభా	నఖా
50	22	యులఁ	యులుఁ	125	24	చయా	యుతా
51	11	నంగ	సంగ	129	2	సిగ్రో	శిగ్రో
51	15	మె	లో	129	10	నమృ	యమృ
56	20	విపు	లిపు	130	13	పథి	సుధ
65	22	కధ	కథ	135	14	తాలా	తారా
67	18	రవ	రగ	141	5	బాలిత	బావిత
71	4	ణ్యమై	ణ్యమా	141	26	త్తుఁడై	క్తయై
72	16	రణు	రను	144	1	వనువం	ధనువం
76	1	వనా	గణా	144	16	కలి	కవి

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
145	24	తియు	తియ
147	17	దిష్ట	డేనో
152	6	గరంగ	గరింగ
153	11	త్రంజై	ర్త్రంజై
156	26	తార	తాప
160	2	దాత్చ	బోత్చ
161	7	క్షిని	క్షిణిం
161	15	యానం	ఝనుం
163	25	శత్ర	శత
163	25	జయ్యవ	జైచ్చ్రగ
165	22	దత్రి	రత్రి
174	23	జిన	జన
175	18	తాశయ	తాతిశయ
'175	18	యంబు	యము
175	25	నును	నసు
178	3	దాని	భావి
182	26	జెప్పి	జెప్పి
183	13	నూను	నూర్థ్వ
191	17	లనె	లవె
192	2	కెుష్టా	చెష్టా
195	25	పార్థ	పారార్థ
197	18	వర్షం	వర్షత్రం
198	12	పద్రిదు	పద్రిథు
199	9	మన	మద
199	17	కయ	కరయ
200	9	నాథు	సాధు
203	9	నల్ల	యల్ల
208	1	త్నించు	త్నింతు
203	18	తోర్థ	తోర్థ్వ
210	1	ణుంఁడ	ణమ
210	25	గరు	గర
211	17	హిమ	హము
212	10	దళిక	దబిక

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
213	5	నత	సత
215	25	బల	బిల
216	19	బఱపె	బఱపి
219	7	తిగ	తిగు
224	1	నగ	గన
234	18	ఫు	ఢింపు
234	27	యొద	యెడ
236	18	నెంద	ననెంద
233	4	దతీ	దవీ
243	2	నము	ననము
247	25	వహ	గహ
250	6	గానన	గాన
256	7	జాగుగా	బాగుగా
257	15	దేహ.	గేహ
258	4	జ్ఞాన	జ్ఞాత
260	3	ందీర్ఘ	గేహ
263	23	సందియ	సంతస
268	27	నార	సార
270	5	రంభి	రంబి
274	15	ంబాసుర	న్మద్యము
277	14	శ్వ	విశ్వ
277	17	తత్త్వం	దత్త్వం
278	5	రత్వ	రత
279	28	శువ	శున
280	28	మీాక	మూక
283	2	కగు	తగు
284	10	రుదరి	రుదురి
288	14	ధరలు	ధరులు
288	21	చెడు	చేదు
292	23	వేవేగ	వేలేగ
292	26	నంత	నెంత
296	6	పులగ	పుంగ
297	8	నన్న	ష్టాండి


పుట	పజ్క్తి	తప్పు	ఒప్పు
300	2	కను	దగు
300	3	మయి	మయ
304	22	లక్ష్మ్రి	లక్ష
322	1	దండ	దంత
323	5	నెడి	పండి
324	21	ముల	బలము
329	20	ల్కుచు	ల్కుడు
335	24	నవ	నావ
342	26	ఘాతః	ఇఘాతు
347	11	మ్మృన్న	మ్మ్రున్న
348	21	నెపు	నెప్పు
348	24	నెప్పు	నొప్పు
358	25	ప్రితీ	ప్రిలీ
353	3	ధృతి	ధృతిం

పుట	పజ్క్తి	తప్పు	ఒప్పు
359	7	న్సె	నె
362	14	డండ	డంగ
370	17	రెంచ	రెంచి
375	11	దత	పద
383	21	దాగ్జ	వాగ్జ
386	27	నాద్య	నాది
387	27	చినం	చినారినం
389	9	దేశ	వేశ
389	11	నోక	నోకొ
390	12	వ్రమ	ప్రమ
391	6	నంభ్రి	సంభ్రి
391	17	శ్రప్ర	శ్రవులు
392	19	భాగ	భాగ్య
396	26	నా	నెంచరా



ఆంధ్రీకృత శంకరవిజయముం గూర్చి

పండితాభిప్రాయములు



40 ఏండ్లనుండి శ్రీశంకర ప్రతిష్ఠ లెన్నియొ చేయించి తద్విజయధ్వజమును వ్రాయించి యీగ్రంథపీఠికయం దెన్నఁబడియున్న

శ్రీశ్రీశ్రీ బ్రహ్మానందసరస్వతీ స్వాములవారు — కాశీ.

నా చెల్ల పురుషోత్తమశాస్త్రులు గారికి . . మీ ఆశీర్వచన పాత్రుడగు భమిడిపాటి వేంకట సుబ్రహ్మణ్యశర్మగారిచే రచింపబడి మీకుమారునిచే బరిశోధింపఁబడి శ్లాఘింపబడిన శ్రీమచ్ఛంకరవిజయ గ్రంథరాజమును నాకంపినందులకు నేను మిగుల సంతసించి నాశక్తికి దగినటుల నభిప్రాయము వ్రాసిపంపుచున్నాను... ఇహపరసాధనమగు గురుభక్తి నభివృద్ధినొందించుటకు అద్వైతవిశిష్టాద్వైతద్వైత మతాచార్యులు క్రమముగా నవతరించిరి. ఆంధ్రులుమాత్రము తమ మతోద్ధారకులగు శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారి దిగ్విజయ చరిత్రమును బఠించుట, తన్మూర్తిని బూజించుట, తద్వర్ధంతిని జరుపుట మాని గురుభక్తికి దూరులయిరి. ఈకొఱఁతను దొలగించుటకై పూర్వము కొక్కొండ వేంకటరత్నశర్మ గారు ఆంధ్రమున వచనకావ్యముగ రచియించి సంస్కృతభాషానభిజ్ఞులకు మహోపకారమును జేసిరి. ప్రకృతమున భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ గారు గురుభక్తితో శ్రీమచ్ఛంకర విజయమును మృదుమధుర వాగ్ఝరితముగ బద్యాత్మకముగ రచియించి ముద్రింపించిన గ్రంథమును జూచి మిగుల నానందించినవాఁడనై శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యానుగ్రహమున జతుర్విధ పురుషార్థసిద్ధి నొందుగాతమని యనేక నారాయణ స్మరణములను జేయుచున్నవాఁడను.

గ్రంథకర్తృవిద్యాగురువులు

2. శ్రీ కుప్పా వేంకటేశ్వరశాస్త్రులుగారు — అనంతవరము.

నేను మీ గ్రామము వచ్చినప్పు డిందలి ప్రథమాశ్వాసమును సాకల్యముగా జదివితిని సంప్రదాయశుద్ధమైన యాంధ్రీకరణమునకు, మృదుమధురమైన గ్రంథశైలికి నానందించితిగాని కవితారచనయందు నూతనప్రయత్నము కలవాఁడవగుటచే శాస్త్రార్థఘట్టముల నెట్లు రచింపగలవోయని యనుకొంటిని. ఇప్పుడు కొన్ని ఘట్టముల జూచితి. సంస్కృత శంకరవిజయమున నున్న సర్వవిషయముల జక్కఁగ దెలిగించుచు నచ్చటచ్చట వ్యాఖ్యానమున విమర్శించిన విశేషములఁగూడ నీగ్రంథమున రచించుటచే నీశంకరవిజయము విద్వదామోదపాత్రమై యాంధ్రదేశమునకు మహోపకార మొనర్పగలదనుట యతిశయోక్తి కాజాలదని తలంచుచున్నాఁడను.

సరసచతుర్విధ కవితాసామ్రాజ్య ధురంధరులు

3. శ్రీ నాదెళ్ల పురుషోత్తమశాస్త్రిలుగారు — మచిలీపట్టణము

ఉత్సాహము- పూర్వపుణ్యమునను గవిగఁ బుట్టి మొట్టమొదట నే। సర్వపూజ్యమైన మేటి శంకరార్యచరితఁ దా। నిర్వహింప బుద్ధిపుట్టి వెగ్గ నౌరచోద్యమా। సర్వశుభసుఖంబులందుమంతు వంశవృద్ధితోన్॥ కం॥ ఆరంభకసన మైయును సారంబు సలక్షణంబయు సాహిత్యంబు। ధారాశుద్ధియు నోరుపు। మీఱంబనిపూర్తి సేత మేల్మేలనఁగా॥ తే-గీ। భమిడిపాటి సుబ్రహ్మణ్య బాలకవిర। చితము శంకరవిజయ మంచిది మఱచిదము। పెరుఁదరక్కృతి యాచంద్రతారకముగ। నశెడు నాదెళ్ల పురుషోత్తమాఖ్యుఁ డాస్థ।

శ్రీకింకవీంద్రఘటాపంచాననద్విరుక్తి బాలకలానిధి బాలసరస్వతీశతావధానులు

4. శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిలుగారు — కడియము.

భవద్విరచిత శంకరవిజయము నక్కడక్కడఁ జదివినాఁడను. ఒక్కని ధారకలిగి యున్నది, ప్రథమ ప్రయత్నమైనను లాక్షణిక సమయాను సారిగా హృద్యముగా నుండుట మిక్కిలి ప్రశంసనీయము. అందు మొదట చిరంజీవి మా దక్షిణామూర్తి వ్రాసిన పీఠిక సవిమర్శముగాఁ బ్రస్తావన పరశోధనముగాఁ జదివి నాఁడను. గ్రంథమునందలి విశేషాక్షేపములనుగూర్చి యాతఁడు విస్తరించి వివరించి నాఁడు. కావున నితరులద్దానిం గుఱించి వివరింపఁబనిలేదు. భగవంతుఁడు మీ కిట్టి సద్గ్రంథరచనకుఁ బ్రోత్సాహకుఁడై యాయు రారోగ్య భాగ్యప్రదాతయగుఁగాక

వైయాకరణశిరోభూషణులు, మహామహోపాధ్యాయులు

5. శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రిలుగారు — విజయనగరము.

తాము రచించిన యాంధ్రశంకరవిజయగ్రంథము ననేకభాగముల ముఖ్యముగ శాస్త్రచర్చలు కలవానిని జూచితిని, అట్టి విషయమును సంస్కృతమున రచియించుట శ్రీ మాధవాచార్యులవారికే తగియున్నది. ఆవిషయములలో దమరు సిద్ధాంతభంగము రాకుండ నాంధ్రీకరించి నందులకు మిగుల సంతసించితిని. కావ్యరూపమున శాంకరసిద్ధాంతమును వెలువరించు గ్రంథమాంధ్రమున లేదు. ఆకొఱతనుదీర్చి తమరాంధ్రభాషా సేవను జేసినందులకు కృతజ్ఞుడను. విషయ కాఠిన్యమును బట్టి కొంతవఱకు నారికేళపాకముగా నున్నను విషయపరిజ్ఞానము గలవారికి సంతోషదాయకముగా నుండునని నావిశ్వాసము. తమరీవిధముగ నింకను ఆంధ్రభాషాసేవ చేయునట్లుల భగవంతు డనుగ్రహించుగాక.

కుమారాభ్యుదయాంధ్ర వాల్మీకిరామాయణాద్యనేక గ్రంథకర్తలు,

6. శ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారు — చుండూరు.

తమరు నాయందలి యనుగ్రహమునఁ బంపిన భవద్విరచిత శ్రీశంకరవిజయము శిరసావహించి గ్రహించితిని. ఇట్టిగ్రంథ మాంధ్రులకత్యంతావశ్యకమై

యుండెను. ఆకొఱంత మీవలనఁ దీరినది. విరామము లేనికారణమున గ్రంథ మంతయు నొకటి రెండు దినములలోఁ జూడఁజాలనైతిని. స్థాలీపులాకన్యాయమునఁ జదివితిని. గ్రంథము సలక్షణమయి శైలి శ్లాఘ్యమై సర్వజనసేవ్యమై యున్నది. సంస్కృతపదభూయిష్ఠమని యొకరనిరి. ఇది గుణమెకాని దోషము కాదని నాయభిప్రాయము. ఆంధ్రపదఘాటి చక్రపుంగనుఁగవఁ బోలియున్నఁ గదా కావ్యమనఁదగును. సెంకిపోటలు కుంకిముచ్చట్లవలె నుండిన బాగుగాదని నాయభిప్రాయము. భారతీగౌరవము రక్షింపవలెను.

శ్రీసదాశివేంద్ర సరస్వతీస్వామి చరిత్రాద్యనేక గ్రంథకర్తలు, శతావధానులు

7. శ్రీ వేమూరి నృసింహశాస్త్రులుగారు—బాపట్ల

శ్లో॥ శంకరవిజయగ్రంథస్యాస్య శ్రీకరణాదుపాకరోల్లోకమ్। సుబ్రహ్మణ్య మనీషీ సులభతరార్థావగాహకైశ్శబ్దైః॥ ౧ ॥ గ్రంథం మేధాదక్షిణామూర్తిశాస్త్రీ। సుబ్రహ్మణ్యాభిఖ్యశాస్త్రీ ప్రణీతమ్। ఆమూలాగ్రం శోధయిత్వా విమృశ్య। పౌత్రీ చేయద్వ్యత్సమ్మతం తస్మనూపి॥ ౨ ॥ ఇత్థం వేమూర్యుపపద నరసింహాభిఖ్యశాస్త్రిణో భిమతం। ఉరరీకుర్యుర్విబుధా। గుణగణ మవలోక్య దోషమపహాయ॥ ౩ ॥

శ్రీపుష్పగిరిసంస్థానవిద్వత్ప్రముఖులు, వేదాంతశాస్త్రోపన్యాసకులు

8. శ్రీమల్లాది రామకృష్ణశాస్త్రిచయనులుగారు—బెజవాడ

తామంపిన యాంధ్రశంకరవిజయమును స్థాలీపులాకన్యాయముచే బరిశీలించితిని. శైలియు శాస్త్రార్థవివరణమును మనోహరముగా నున్నవి. లోకగురుండగు శ్రీశంకర భగవత్పాదాచార్యునిపై భక్తి నీగ్రంథము పుంఖీభవింపజేయును. తమబోటి సత్పురుషులీ కాలంబునగూడ నిట్టి భక్తిజ్ఞానవైరాగ్య ప్రదములగు నిబంధములరచించి యాంధ్రలోకమునకు మహోపకారంబు జేసినందులకు శ్రీయజ్ఞేశ్వరుడు ఫలప్రదుండగు గాక.

తర్క వేదాంతశాస్త్రవేత్తలు, నోబుల్ కళాశాలా విద్వన్మణులు

9. శ్రీ శిష్టా నరసింహశాస్త్రులుగారు—మచిలీపట్టణము

చ॥ సుమతి వెయాదు నీకు నితఁ జూచితి సంతసమయ్యె శంకర। ప్రముఖుల వాగ్విలాసముల బాగుగ నాంధ్రమునందు నేర్పుతో। సమగతి సంస్కృతోక్తులకుఁ జాలినరీతిని జెప్పితివింకనీ। విమలసదర్థరత్నములు విద్వదుపశ్రుతి సేయఁ జాలవే॥ చ॥ నిజజనకుల్ప్రతాపవతులనిందితచర్యులు పన్నెకెక్కఁగా। విజయము శంకరార్యయతి విశ్రుత సచ్చరితంబు వ్రాసితో। సుజనవిధేయ యెంచఁదగుఁ జూవ్వైభవత్ప్రియశిష్యతాదులం। బ్రజకొని సం డః జేసితివి భాస్వదుదారత నస్త్రదాదులన్॥ ఉ॥ భూమికవ్రాసి వాక్యపు పూర్ణగుణంబుల వెల్లనొప్పఁగా। నేమి కొఱంతఁజేయక సమీహితరీతులఁజేర్చి కూర్చెఁదా। నేమెయి నేర్పదుక్తులనొకించుక లోపము లేదు దక్షిణా। స్వామలసూక్తితోడవ్వుట యుగ్మము నీకుపకారకంబదే॥

గవర్నమెంటు గరల్సు హైస్కూలు పండితులు, వైయాకరణులు

10. శ్రీ కొత్తూరి వేంకటశాస్త్రులుగారు—మచిలీపట్టణము.

కం॥ శంకరపదకమలార్చన। సంకలితా భమిడిపాటి సత్కులజాతా। వేంకట సుబ్రహ్మణ్యా। శంకరవిజయానురచన సఫలసుజన్మా॥ చ॥ పరమపవిత్రమై కలుషభంజకమై పరిశుద్ధమున్న నో। హరమునునోచు గాంగఝరమట్టు లెసంగెడు తావకాంధ్ర శం। కరవిజయాఖ్య సత్కృతిప్రగల్భ కవీశ శిరోవధార్యమై। పరఁగు భవద్యశోవిశదభానుగచంద్రికలాకలాపమై॥ ఉ॥ మూర్తినిగొన్న వేదతతిఁ బోలెడు శంకరు గాథ బుద్ధివి। స్ఫూర్తి మతంబులన్విబుధపూజ్యుఁడు మాధవు నాద్యసత్కృతిం। గీర్తితరీతి దానిఁదెలిఁగించిన యంశముఁదెల్పుదక్షిణా। మూర్తి మదీంద్రసంగ్రథితముంగన నచ్చెరువయ్యెఁ గౌశికా॥ ఆ॥వె॥ కుందనమునఁబోదుగ నందమాకురవింద। కందళంబుభంగిఁ గ్రాలుమందు। ఘనమనీషి రంజకంబైనపీఠిక। భవ్యతావకప్రబంధమునకు॥

గీర్వాణాంధ్రపాఠశాలాసాహిత్యోపాధ్యాయులు, శతావధానులు

11. శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు—కొవ్వూరు

సంస్కృతాంధ్రభాషా రచనలు జటిలముగఁగూడ శంకర విజయము తెలుఁగుచేఁత తెలుఁగువారికుపయుక్తమగుపని. మహాపురుషులగు శ్రీజగద్గురు శంకరాచార్యుల వృత్తాంత మీమాహాత్మ్యమునంజేసి యాంధ్రలోకమున మిగుల వెల్లడి గాంచును. శాస్త్రీయసందర్భములతోఁ గూడిన దీనిని తెలుఁగున వ్రాసి శ్రమపడిన యాకవివర్యు లాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులని నాయాశయము.

బ్రహ్మాండపురాణాది గ్రంథకర్తలగు కావ్యస్మృతితీర్థ బిరుదాంకితులు

12. శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు — కడప.

తమరు దయాపూర్వకముగా నంపిన శ్రీశంకరవిజయమును బరమాదరమున శిరసావహించి ధన్యుఁడనైతినని తలంచుచు నాయెంచిన తావులఁ బఠించితిని, బ్రహ్మశ్రీ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠికయుఁ బఠించితిని. బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు శ్రమించి యాంధ్రీకరించి రనుట నిస్సంశయము. పరివర్తనము నాయెంచినంతవఱకు బాగున్నది. కొన్ని తావుల మూలాగ్రమును బెంచియుఁ గొన్నితావుల సంగ్రహించియుఁ దెనిఁగించిరి ఇది సనాతనాచారము. ఏయే తావుల విస్తృతము గావింపవలయునో ఎందెందు సంగ్రహింపవలయునో కవిహృదయమె యద్దానిని నిర్ణయించుకొనును. కవిత్వము ముద్దులు మూటగట్టుచున్నయట్లున్నయది. శైలి సులభముగానున్నది. ఎందో సమాసభూయిష్ఠముగానున్నను, ప్రాయశః సర్వజన సుబోధముగా నున్నదని నా దృఢవిశ్వాసము. ఇకార్యమొనరించి గ్రంథకర్తగారు ధన్యులైరి. ఇట్టి యుత్తమగ్రంథముల రచించుమహాభాగ్యమీ గ్రంథకర్తవారలకుంగల్గినది. అదియే వీరి ధన్యులని వేనోళ్లఁ జాటుచున్నది. ఇఁక నిందలి పీఠికంగూర్చి:—బ్రహ్మశ్రీ

శాస్త్రిగారు చక్కని పీఠిక వ్రాయించిరి. గ్రంథమును ఒలుసారులు పఠించిరి. విశేషాంశములఁ బఠికించిరి. మంచి శైలితో వ్రాసిరి. శ్రీశంకర భగవత్పాదులవారింగూర్చి యనేకాంశములం దెలిపిరి, ఎల్లరు కృతార్థులు గావలయునను వీరి సంకల్పము ఫలించునదియె. మతముల సంగ్రహించి తెలుపు తావుల వీరి నిష్పక్షపాతిత్వము స్పష్టమయ్యెను. గ్రంథమునకీపీఠిక యనుకూలముగాఁ గుదిరి బంగారునకు వెలిగారమునకుఁగల సంబంధమును స్మరింపఁజేయుచున్నది. ఇంక శ్రీశంకరాచార్యుల జననకాలనిర్ణయమున ననేకసంశయము లున్నవి. వఁను బడినంతదనుక వీరు మంచిమార్గము నవలంబించిరి. అంతకంటె శ్రమంపడ వలనుపడదని నే నెఱుంగుదును. ఈగ్రంథ మాంధ్రమండలముల వ్యాపించి గురుభక్తి నెల్లకొల్పుఁగాక.

భోగీశ్వర సత్యవత్యుపాఖ్యానాద్యనేక గ్రంథకర్తలు,

13. శ్రీమల్లంపల్లి మల్లికార్జునారాధ్యులుగారు — పుల్లేటికుఱ్ఱు.

కం॥ వేంకటసుబ్రహ్మణ్యుల । శంకరవిజయంబు మిగుల సంతసమొసఁగెన్।
శంకరకృప నానూర్య । శాంకం బకళంకమగుచు నలరు జయము నన్॥

కం॥ శంకరుఁడా! కృతినాథుఁడు । శంకరవిజయంః! కృతికి సంజ్ఞ సయమా।
శంకరవిజయంబా! భళి । వేంకటకవిపుణ్యమేమొ వేర్కొనవశమే?॥

తే॥గీ॥ సరసపదసద్గుణాంచిత సాధువృత్త। సకలశుభలక్షణోపేత సత్స్వభావ।
భమిడిపాటి వేంకటకవి బ్రహ్మకవిత। అరయ నెవ్వారినలరింప దవనినహహ?

తే॥గీ॥ దక్షిణామూర్తికృపఁజూచి తగినపీఠ। మునఁబ్రతిష్ఠించె మీకవితనుగవీంద్ర।
కృతివిభుఁడుగూర్మి మీకుమీకృతికుమీరి। కాయురైశ్వర్యవృద్ధులనమరఁగూర్చు

శ్లో॥ అస్మాకమపియుష్మాకం। దేశికాః పురుషోత్తమాః। తత్ప్రసాద లవోభూయో
భూయోభూయాదభీష్టదః॥

నాగరఖండాద్యనేక గ్రంథకర్తలు, అభినవసరస్వతీ పత్త్రికాధిపతులు,

14. శ్రీజానపాటి పట్టాభిరామశాస్త్రులుగారు — జానపాడు.

తెనిఁగించిన మీ శంకరవిజయము మాయభినవసరస్వతీ కార్యాలయము నలంకరించినది. అత్యంతశ్రద్ధతో శ్రీమేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠిక సమగ్రముగఁ జదివి పదింటికి రెండుపుటలు చొప్పున గ్రంథమంతయుం జదివితిని. తర్కమీమాంసాదిశాస్త్రపరిచయముతోఁ జక్కని సాహిత్యముతో నవగాహన చేసికొనఁదగిన విద్యారణ్యకృత శంకరవిజయమును సరిగా నాంధ్రీకరించియు విజ్ఞప్తిలో మీరుచూపిన వినయమున కచ్చెరువందితిని. “నమంతి సంతస్త్రైలోక్యాదపి లబ్ధుంసమున్నతి” మను నభియుక్తోక్తి మీయెడ బాగుగాఁబట్టినది. మీగ్రంథములో నాకు దోషములె కనుపట్టినవికావు. మీగ్రంథమునకు మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠిక మఱింతవన్నెఁదెచ్చినది. శ్రీశాస్త్రిగారి పీఠ,

పాదులగు పురుషోత్తమశాస్త్రులవారి సహాయముంగూడ నేతద్గ్రంధరచనయందు మీకుండవచ్చును. కనుక నే వారి యద్భుతోత్తరరామాయణముం బోలియు న్నట్లు కనంబడెడిని. వేయేల? మీగ్రంధము భాగవతాదులంబోలె సామాన్యులగు చదువరులకు వేగముగా సుబోధమగు నడకగలది గాకున్నను ఛందస్సాహిత్యధురంధరుల కత్యంతామోదము గలిగించుటకు సంశయముండదని నాతలంపు.

మహారాజ కళాశాలాంధ్ర గీర్వాణోపాధ్యాయులు దేవవ్రతచరిత్రాది కర్తలు

15. శ్రీమేడేపల్లి వేంకటరమణాచార్యులవారు — విజయనగరము.

మయాయంగ్రంధ ఆమూలాగ్రం మాతృకాంనికషేనిధాయాపాఠి. మాతృకామనుసరత్యాంధ్రీకరణమితి మే నిశ్చయః. కవితాశైలీ సంస్కృతపద భూయిష్ఠానిర్దుష్టాచ. విచిత్ర్యాపిక్లిష్టత్వ గంధోకుత్రాపిన దృశ్యతే. బృహదుపాధి పరీక్షార్థం పఠనీయేషు గ్రంథేష్వయమగ్ర్యతమ ఇతి మేమనీషా.

గీర్వాణాంధ్రకవివరులు బహుగ్రంధకర్తలు విమర్శకులు న్యాయవాదులు.

16. శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యగారు బి.ఏ. — తిరుపతి.

భవద్విరచితాంధ్ర శంకరవిజయమున నందందుంగాంచి యంచితామోద మానసుండనయితి. కైతసేంతకిది తొల్లిటి జతనంబని మీరు వ్రాసినారు కావునఁ బ్రథమకవిత్వమే యిట్లు సొంపుగా నుండ నుత్తరకాలంబున మీరచన లెంతటిప్రౌఢముగానుండునో యెఱుంగరాదనితోఁచెడు. మీకవిత్వము ధారాశంబగు ధారాశుద్ధిగలిగి లలితప్రౌఢరచనల నొప్పారుచున్నయది. అందందు మనోహరములగు వర్ణనలును జిత్రరచనలును గానంబడియెడు. కేవల శాస్త్రచర్చావిషయకములగు పట్టులును యథామూలంబుగ నాంధ్రీకరింపఁబడినవి. కవివతంసులగు శ్రీనాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రులుగారు వ్రాసిన పీఠిక నిష్పక్షపాతముగాను సమంజసముగాను నున్నది. నవలలు మొదలగు పొత్తముల మొత్తములు కుప్పలుగానుప్పతిల్లు నిక్కాలంబున నీగ్రంధము కథ్యమానవిషయములంబట్టియు నురుచిరశైలింబట్టియుఁ టీకాకారులు నుడివినవడువున నుత్తమ కావ్యములలో నొకటిగా నెన్నఁదగియున్నది. కవిత్వశక్తితో నీశ్వరగురుభక్తి యొదవుట మేలిపసిండికి నెత్తావి యమరినచందమునఁ గొమరారు.

చ॥ సరసపదార్థసంగతుల సంస్కృతభాషను జెన్నుమీఱు శం। కరవిజయంబు ప్రౌఢతరకావ్యము దానినెఱుంగుటెంతోదు। ష్కరమయిన న్మనోజ్ఞమగు శైలిని బండితులాదరించున। ట్లరుదుగ దాని మీరలిటు లాంధ్రనుసేత నుతింపఁ గాఁదగుక॥ చ॥ మతిఁదలఁపంగ నబ్బురమమందముగా నొదవుంగవిత్వని। ర్మితికిది యాదియత్నమని మీరువచించెదరట్టులైయుఁ బం। డితజనసమ్మతంబుగఁ బటిష్ఠత మ్మీఱఁగఁ గావ్యమున్రచిం।చితిరి బుధుల్మిము న్వినుతిసేయఁగఁబోలును నాంధ్రమండలిక॥ శా॥ ద్వైతభ్రాంతితమః ప్రభాకరము భక్తవ్రాత మోహాపహ।

ద్వైతజ్ఞాననిధిప్రదంబు భవబంధచ్ఛేద దక్షంబరి। తాప్రతంబాతిఁ హారంబు శంకరగురు ధ్యానంబు మీరెంతయుం। జేతఃప్రీతిగ వ్రాసి తత్కథలవాసిం గాంచి నారిమ్మహిన్॥ కం॥ దురితాజ్ఞానతిమిరభా। స్కరమపవర్గప్రదంబు శంకరభగవ। చ్చరణస్మరణము తద్గురు। చరితాఖ్యానంబుగూర్చు సకలశుభంబుల్॥ కం॥ శంకరమును సంస్కృతి నా। శంకరమును నైన గురుని చారిత్రంబు। న్శంకరపదపంకజముల। కంకితమొనరించుటది సముచితమకదా॥ కం॥ దిటవున శంకరవిజయముఁ। బటురచనలనుడివి భమిడిపాట్యన్వయ ధూ। ర్జటిపదభజన నిరత వేం। కటసుబ్రహ్మణ్యనామ కవి కృతియయ్యెన్॥

శ్రీ గౌరాంగ రామకృష్ణ పరమహంసచరిత్రాద్యనేక గ్రంథకర్తలు

17. శ్రీ కూచి నరసింహముపంతులుగారు బి.ఏ ఎల్.టి. పిఠాపురము.

తమరు దయతో నంపిన యాంధ్రీకృత శంకరవిజయమందినది. అనారోగ్యస్థితిలో నుండుటచేతఁ దమగ్రంథమచ్చటచ్చటఁ గొన్ని పద్యములుమాత్రమే చదివి చూడఁగలిగితిని. ఇది తమ ప్రథమప్రయత్నమయినను నేఁజదివిన పద్యములలోని కవితాధార చక్కఁగాను హృద్యముగాను నున్నది.

సంగీతసాహిత్య కవితాపాకీణ వేదాంతభాష్యభావనా పరాయణ వాగ్గేయకారక బిరుదవిరాజితులు, శంకరకథాదిగ్రంథ రచయితలు, న్యాయవాదులు,

18. హరి నాగభూషణముగారు బి ఏ. — మచిలీపట్టణము.

బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు విరచించిన శ్రీశంకరవిజయ మటనట నవలోకించితిని. ఇయ్యది మాధవాచార్య కృతమున కనువాదము. శ్రీవిద్యారణ్యాపర నామధేయులగు శ్రీమాధవాచార్యులు శ్రీశంకరాచార్యానపరావతారముగ నెఱుంగఁబడు మహామహుఁడు. ఉత్తమకావ్య నాటకాలంకార విద్యాభ్యాసకులు పఠించి యత్యుత్తమ సాహిత్యసంపద నందుటకును పౌరాణికులు పురాణంబుగఁ బఠనశ్రవణములొనర్చి కృతకృత్యులగుటకును ముముక్షువులు గురుకథాముఖంబున సమస్తవేదాంతసిద్ధాంతములఁ గరతలామలకంబులొనర్చికొని స్వస్వరూపానందావిర్భావ భాసమానులగుటకును శ్రీమాధవాచార్యులు సంస్తూయమాన శయ్యాపాకంబులతో శాస్త్రవిషయంబులను బ్రదర్శించుచు శ్రీశంకరవిజయగ్రంథమును రచించి లోకసంగ్రహ మొనర్చియుండిరి. ఇట్టిగ్రంథ మాంధ్రీకరించుటయన్న సామాన్యమేధావులకగు కార్యంబుగాదు. ఇట్టిచోఁ బనిఁబూని గ్రంథమంతయు నిర్వహించుట ననేకవిధంబులఁ బ్రస్తుతిఁజేయఁదగియున్నది. సామాన్యదురవగాహంబగు నిది పరివర్తనమొందుట యాస్తికులకు మిగుల సంతోషావహమే. దీన శ్రీమజ్జగద్గురుని దివ్యచరిత్ర మందఱును బఠించి కృతార్థులు గాఁగలరు. ఈగ్రంథరచనమును గూర్చియు శైలి మున్నగువానిం గూర్చియు గ్రంథపరిశోధకులును టీకాకారచయితలు నగు బ్ర॥ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు విపులముగఁ జర్చించి న్యాయవిమర్శనముఁ గావించి

యుండిరి. ఆంధ్రీకరణమున సులభగ్రాహ్యమగు శైలి గ్రంథకర్తకలవడినట్టుల లేదు. సంస్కృతభాషాభూయిష్ఠముగఁ గవిత్వమల్లెడి స్వభావము గ్రంథకర్త యెడఁ గానుపించెడిని. అట్టిస్వభావము మాధవకావ్యానువాదముంబట్టి ద్విగుణీకృతంబయ్యె. ఎట్లున్నను గవిత్వము ప్రాయశః ధారాశుద్ధిగలదిగనె విరాజిల్లుచున్నది. ఒకవైపున నాస్తికమతంబులు మఱొకవైపున భాషకవిత్వములను పేరనికృష్టవాగ్రచనలు వేఱొకవైపున గ్రామ్యభాషా ప్రవాహంబును విజృంభించుచుండ శ్రీసుబ్రహ్మణ్యశర్మగారు ప్రాచీన సంప్రదాయమునే యనుసరించి యిట్టికబ్బము వ్రాయుట వారి పూర్వపుణ్యమని చెప్పకతప్పదు. ఈయది శ్రీశంకరగురుప్రసాదమున దిగంతవిశ్రాంతకీర్తి వహింపఁగావుత.

బ్రహ్మశ్రీ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు రచించిన పీఠికయె యీ గ్రంథమునకు మేరువుపూసవలె నలరారెడిని. గ్రంథమంతయుం జదువలేనివారీ పీఠికనేనియుం జదివిన గ్రంథస్థవిషయములను నింక విశేషములనన్నింటిని సమగ్రముగ గ్రహించి కృతార్థులు కాఁదగునట్టుల పీఠిక వ్రాయఁబడియున్నది. ఈతఁడు వయసునఁ బిన్నయయ్యు శాస్త్రకవితాపరిచయంబున మిన్నయయి శోభిల్లుటకుఁ బురుషోత్తమాన్వర్థాభిధేయులగు తజ్జనకులయొక్క ప్రభావంబును స్వనామాంకిత దైవకృపామహిమంబును గారణంబులని నాకుఁదోఁచెడిని. ఇట్టి మహాభాగుఁడు దీర్ఘాయుష్మంతుండయి తానింక ననేకసద్గ్రంథరాజంబుల విరచించి దిగంతల సద్యశంబుపార్జించి కృతార్థుఁడగుఁగాతమని పరమేశ్వరునిఁ బ్రార్థించువాఁడను.

వేదార్థమసదృశముగఁ జెప్పఁగల 'అభినవవిద్యారణ్యులు' తపోధనులు.

19. శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రులుగారు — కాకినాడ.

భో భో మహాశయాః! చత్రభవద్భిరాంధ్రీకృత్య ప్రేషితే గ్రంథరాజే స్థాలీపులాకన్యాయేన యథావకాశం కతిచిద్విషయానద్రాక్షం। వాగ్దేవీవిహారాధికరణవదనాంబుజానాం యుష్మాదృశాం ఏతాదృశ దుర్భేద్యప్రాచీనగ్రంథాంధ్రీకరణోద్యమః మహతే లోకోపకారాయ భవేదితినిశ్చినుమః। అధునాతనానాం కవివరేణ్యానాం ప్రాయశః ఏతాదృశమేవ శేముషీముష్యతీ ముష్పత్యాపః। యత్పత్త్రికాదిముఖేన 'కలగూరగంప, నవలా' ఇత్యాదిరూపేణ భగవత్యా దేవ్యాస్సరస్వత్యా విజృంభణం। తద్విరచనంహి చమత్కారోక్తిచాతురీమాత్రం ఐచ్ఛికకల్పనాశక్తిసహకృతం అపేక్షతే నతు పాండిత్యాద్యతిశయం॥

కించాఽయం గ్రంథరాజో నాదెళ్లోపనామక మేధాదక్షిణామూర్తిశాస్త్రి సంజ్ఞిత కవివరేణ్య విరచిత (పీఠికా) ఉపోద్ఘాతసంవలితః ఆమోదసంవలిత సువర్ణసుమవత్ సర్వలోకశిరోవాహ్యతాం సంప్రాప్య సర్వజనశ్రేయసే భూయాదితి శివం॥

శ్రీకృష్ణ భారతకర్తలు, బహుప్రబంధరచయితలు కవిసార్వభౌమ బిరుదాభిరాములు.

20. శ్రీశ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులుగారు—

రాజమహేంద్రవరము.

ఇది శ్రీవిద్యారణ్య మాధవాచార్య కృత శంకరవిజయమున కాంధ్రీకరణము. బ్ర. భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ ప్రణీతము, పదియాశ్వాసముల పెద్దగ్రంథము. దీనికి బ్ర. శాదెళ్ళ మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు మంచి పీఠిక వ్రాసినారు. దాన నీగ్రంథ ప్రాశస్త్యము లోకవిదితముకాఁగలదు. నేనిం దక్కడక్కడఁ గొన్నికొన్ని భాగములు చదివినాఁడను. కవిత్వ మతిసులభమనికాని, అతికఠినమనికాని చెప్పుటకు వలనుపడదు. సమయోచితముగాఁ గూర్పఁబడినది. కవి వైదికసంపత్తికల పండితవంశమం దుదయించినవాఁడగుట చేతను సంస్కృతము మిక్కిలిగాఁ జదివినవాఁడగుట చేతను సంస్కృత పదములే యిందుఁ దఱచుగా వాడఁబడినవి. ఇది గుణమేకాని దోషముకాదు. నేను నా మొదటికవిత్వమం దిటులే వాడితిని. రానురాను దెలుఁగే ప్రాధాన్యము నొందె. ఇక్కవి కవిత్వము నిట్లేకావచ్చును. ఇందెక్కడనే నొక్కొకచో నతిస్వల్పదోషములున్నను, గవిత్వము మృదుమధురముగా మనోహరముగా నున్నదని చెప్పుటకు సందేహమక్కఱలేదు. సకల జగద్గురువైన శంకరభగవత్పాదాచార్యుని చరిత్రమిట్లు రచించుటంజేసి కవిజన్మము సార్థకమైనదని నేనిట వేఱ వ్రాయనవసరములేదు. నాకు సెన్నియోనాళ్ళనుండి శంకరవిజయము వ్రాయవలయునని సంకల్పము కలిగియున్నది. కాని సిద్ధింపలేదు. నేను రచింపకున్నను మావెలనాఁటి వైదికుఁడును, మాయాయజూకాన్వయ సంభవుఁడును, మాగోత్ర సంబంధియు విశేషించి మాభావుకుల (నాదెళ్ల పురుషోత్తమశాస్త్రులుగారి) ప్రియశిష్యుఁడు నగు నావాఁడు రచించినాఁడుకావున నిది నేను రచించినట్లే సంతసించుచు నీగ్రంథము సర్వలోక సమాదరణీయంబై విరాజిల్లుఁగావుత మని కోరుచున్నాను.

ఉభయభాషాకవులు, విమర్శకులు,

21. శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు—మైసూరు.

నా దెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారికి నమస్కారములు. నా విలంబమును మన్నింపఁగర్తలు. తాము నన్ను జ్ఞప్తియందుంచుకొని దయతోఁ బంపిన 'శంకర విజయము' యోగ్యతయందు మాత్రమే కాక ప్రమాణమందును గొప్పది. ... చదివినంతలో శ్రీ వేంకట సుబ్రహ్మణ్యముగారి కవితాధోరణి చాల ముద్దుగానున్నది. ఆడంబరములును అవకతవకలును లేవు. ధారాళమైన నడక. సంస్కృతమునుండి ఆంధ్రీకరించుటయే చాలకడిఁది. అందును మాధవాచార్యులవంటి సర్వతంత్రస్వతంత్రుల గ్రంథములను దెనిఁగింపఁజేయి వేయుట చిన్నసాహసముగాదు. శ్రీశర్మగారు ఈ కార్యమును జాల సమర్థతతో ఓర్పుతో నిర్వహించిరనుటలో సందేహము లేదు. ఇంతకన్న నెక్కువమీకు మనవిచేయఁజాలను. మన్నింపవేఁడెద.

అవధాని శిరోమణులు, గోష్ఠీవన మాహాత్మ్యాది ప్రబంధకర్తలు తర్క-వ్యాకరణాది శాస్త్రప్రవీణులు,

22. మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు—గుంటూరు.

బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకట సుబ్రహ్మణ్య శర్మాంధ్రీకృతమగు "శ్రీ శంకర విజయము" నాకడకు వచ్చి బహుకాలమైనది. గ్రంథమా, నన్నూటయెనిమిది పుటలు కలది. నేనా, ప్రత్యక్షర పరిశీలనముగాఁ జూచి అభిప్రాయమును సూచించు స్వభావము కలవాఁడను గాను. నాయవకాశమా, చాల తక్కువ. అందుచే నీయుత్తరమున కింత యాలస్యము పట్టినది. గ్రంథము నిర్దుష్టముగ మృదుమధురశైలిచే నలరారుచున్నది. గురువిషయకమగుటంజేసి యుభయలోక ఫలసాధక మనక తప్పదు.

మఱియు, శ్రీ మేధాదక్షిణామూర్తి విరచితమగు పీఠికపయి నాధారపడి యుండ నీగ్రంథమునం దెవరాదరణము చూపరు ?



[illegible]

శ్రీ [illegible] రావు గ్రంథకర్త

విషయసూచిక.



విషయము. | పుటసంఖ్య

ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

షష్ఠాశ్వాసము.

సప్తమాశ్వాసము.

అష్టమాశ్వాసము.

నవమాశ్వాసము.

దశమాశ్వాసము.



శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః.

పీఠిక.

శ్లో॥ శంకారరూపేణ మచ్చిత్తం । పంకీకృత మఘౌఘద్వయా।
కింకరీయస్య సామాయా । శంకరాచార్య మాశ్రయే॥

శ్లో॥ అవిద్యా భానుసంతప్తో । విద్యారణ్య మహాంభజే।
యదాశ్రిత సంతప్తానా । మరణ్యం ప్రీతిదాయకమ్॥

నా ప్రజ్ఞాంకవిజ్ఞప్తి — సుజ్ఞులకు మనవి,

ఈ 'వేదాంతవిజయము' యథామతిఁ బరికించిన నన్నుఁ దత్కృతి పీఠిక వ్రాయుమనఁగా నల్పజ్ఞుఁడనయ్యు, జగద్గురువుల యెడ నుండవలసిన భక్తిచేతను గృతికర్తయెడఁగల సోదరాదరము నను నిరాకరింపనేరక, 'సంతస్సంతి పరోక్తిమాత్రైక జుషః కిం చింతయానంతయా' యను విద్యారణ్యోక్తి సంస్మరించి యిట్లు వ్రాయఁ గడంగువాఁడను.

ఉపక్రమము:—

సృష్టిలో మానవత్వమునందలి వైలక్షణ్యము పారత్రిక విచారణైక వివేక సమభిజ్ఞేయము. అందవతారత్వము విజ్ఞాన క్రియాశక్తి సంయోగలక్షితము. మానవుఁడు బుద్ధిసాధ్యముల నూహించుచుండును. అవతారపురుషుఁడు మానవ సామాన్య దురధిగమ్యములఁ దెలిసి యనుయాయులకుఁ బ్రాప్యములుగా నొనర్పఁగలుగును. సామాన్యజనునికి నవతారమూర్తికి నంగారమునకును రతనమునకు నుండునంతరముకలదు. వస్తుత్వమున నుభయమున కేకత్వమే. తేజమునందే తారతమ్యము. కావుననే,

యద్యద్విభూతి మత్సత్త్వం । శ్రీమదూర్జిత మేవవా।
తత్తదేవావగచ్ఛత్వం । మమ తేజోఽంశసంభవమ్॥

అని శ్రీకృష్ణభగవానులు వల్కిరి.

అవతారములు:—

ఈ యవతారములు దేశకాలానుసారములగుచు యొక్కొక్క పరమలక్ష్యము గలిగి సముద్భూతము లగుచుండును. ఎందుచేతననగా కాలవాహినియొక్క ప్రశాంత ప్రవాహమున కంతరాయ జనకమగు ధర్మగ్లానియొదవి యధర్మాభ్యుత్థాన మగునపుడు సంస్కరణావశ్యకత కలిగి యనేకసద్హృదయములం దేకకాలమున నుదయించిన ధర్మసంస్థాపనైక లక్ష్యంబగు నిచ్ఛాశక్తి ప్రాబల్యమునఁ గ్రియాశక్తిస్వరూపమై యేర్పడినదే యవతార మనఁబరఁగుచుండును. అదియే బ్రహ్మాదులు సర్వమయుఁడగు నీశ్వరు ధ్యానింప నవతరించిరనుట. అట్టివారు లోకసంగ్రహార్థ మాచరించు కర్మములు.

యద్యదాచరతి శ్రేష్ఠ । స్తత్తదేవేతరో జనః ।
సయత్ప్రమాణం కురుతే । లోక స్తదనువర్తతే ॥

యనునట్లు ప్రజాసామాన్యానుష్ఠేయము లగుచుండును. అందుఁ గొందఱి చరిత్రములం దుపాదేయాంశములు పెక్కులుండును. అవి సోపపత్తికముగఁ దెలిసికొనుటయుఁ దదుద్బోధనముల సభక్తికముగ నలవఱచికొనుటయు జిజ్ఞాసువుల కవశ్యకర్తవ్యములు. అందెవ్వరిదేశమునకు సంబంధించినవి వారు ముందెఱుంగవలయుఁగదా.

శ్రీశంకరావతారమునకుఁ బూర్వపుదేశస్థితి:—

మన భరతఖండమున శ్రుత్యుక్త ధర్మానుసరణము విహితమైయుండు. తదాచరణమున నొకప్పుడు కర్మభాగమునకుఁ బ్రాధాన్యమొదవె. జైమిన్యుక్త పూర్వమీమాంసోదిత క్రతువిశేషము లెల్ల ద్విజులొనర్చుచుండెడివారు. యజ్ఞములొనర్చినందువలన జీవుఁడే సోమయాజి, హృదయమే యగ్నికుండము, ధ్యానమే యగ్ని, యింద్రియసుఖములే యాజ్యము, క్రోధాదికములే యజ్ఞపశువులు నను తత్త్వజ్ఞానసిద్ధియు దానఁ జిత్తశుద్ధియుఁ బడసి తద్ద్వారమునఁ బరమగమ్యమగు మోక్షమందవలయునను జ్ఞానము క్రమక్రమముగా క్షీణించి కామ్యములు హెచ్చెఁబోచ్చె. దాను

తాను యాగాదికర్మముల కతిశ్రద్ధానుగతి ప్రాప్తించె. క్షుద్ర బల్యాత్మక జీవహింసయుం బ్రబలె. కొందఱు కోమలహృదయుల కందు వైముఖ్యమేర్పడె. ఎట్లయిన, జ్ఞానవైరాగ్యోద్ధరణావశ్యకతఁగలిగె. అట్టియెడఁ గామ్యకర్మారణ్య విచ్ఛేదనమొనరించి వైరాగ్యబీజావాపమొనర్ప గౌతమ బుద్ధుఁడు కరుణామయ స్వరూపమై యవతరించెను. ఆతఁడహింసా పరమధర్మ ప్రతిష్ఠాపనముఁ గావించువాఁడై, సంసారము దుఃఖభాజనమనియు, రాగాదికములుడిగిన నది యడఁగుననియు, భూతదయ, సత్యము, త్యాగము, నిష్కామత, సాధుజీవనము, సంతృప్తి, మననము, సద్బోధ మున్నగునవి యలవఱచికొన్న సత్ప్రవర్తకులు ద్విజులయినను నద్విజులయినను స్త్రీలయినను బురుషులయినను నిర్వాణము నొందఁగలరనియుఁ దేటతెల్లముగా దేశభాషలలో నుపన్యసింపఁజేయఁజొచ్చె. శ్రోతలకుఁ జిరాభ్యసనలభ్యమగు వేదాధ్యయనము, నధికద్రవ్య సాధ్యమగు క్రతునిర్వహణము, మహాదేహ బాధాకరమగు తపశ్చరణము మున్నగునవేవియు నక్కఱలేకుండ సార్వజనీనముగా సూక్ష్మమున మోక్షమబ్బుత్రోవ కలదన్ననే యాకర్షకముగదా! ఇంకఁ బైపెచ్చు బుద్ధుఁడు తనకుఁ దన ధర్మమునకుఁ దన సంఘమునకు శరణుఁ జొచ్చిన 'భిక్షువు'లకు వర్షబాధలుతొలఁగ నెలవులుగా 'విహారము'లంగూడ నేర్పఱచినమీఁదట 'ఇంటికంటె గుడిపదిల' మనికొననివారెవరు? ఆతఁడు దేశాటన మొనర్చునకొలఁదిఁ దన్నీతిబోధారసాస్వాదనపరులైన ప్రజ లక్షారోదకమునకు మత్స్యములట్లు చేరుచుండెడివారు. వేనవేలుగ నాతని కనుయాయులయిరి. తన్మతమనతికాలమున నార్యావర్తమెల్ల వ్యాపించి యనేక శతవత్సరములు నిరంకుశపరిపాలన మొనర్పఁజాలిన దటుండ నన్యదేశములకుఁగూడఁ బ్రాకి యనల్పవ్యాప్తిఁగాంచి యిప్పుడు మానవకోటిలోఁ జతుర్థాంశము నాక్రమింపఁజాలినదై యున్నది. కావుననే, బుద్ధుఁడు పాశ్చాత్యార్వాచీన చారిత్రకులచే 'The Light of Asia' అని పొగడొందఁగలిగె.

ఈతని మతము దయా హింసా ప్రతిపాదకమై స్థూలదృష్టిని ప్రస్తుతిపాత్రమైనను దుదకది సౌత్రాంతిక వైభాషికోదిత 'క్షణభంగవాదము'గాఁ బరిణమించి ప్రత్యభిజ్ఞాన శక్తికిని దానిప్రవృత్తికిని భంగముఁగలిగించునట్టి పునాదిలేని గోడయయి శ్రుత్యేకవేద్యమగు పరమగమ్యము నందింపఁజాలనిదయ్యె. ఇంక మహావీరాభిధానుఁడై పిదప జినుఁడనఁబరఁగిన వేఱొకమతకర్త ననుసరించిన వారును వేదప్రామాణ్య మంగీకరింపక పరమాణు కారణవాదులై జీవుఁడు సమీచీన జ్ఞానచరితములచే గర్మాష్టకబంధ విచ్ఛిత్తి నందిన నలోకాకాశముక్తి యబ్బుననిరి. కాని, వారిదేవుఁడు నానయవుఁడై నాశముగలవాఁడగుట మోక్షమందఁజాలఁడయ్యె. ఇట్టివారు లోకాయతికులని వ్యవహరింపఁబడుచుండిరి. తత్త్వమతానుయాయులు పరలోకము కలదను 'మతి' లేక 'అస్తినాస్తిదిష్టం మతిః' అను పాణినీయ సూత్రము ననుసరించి 'నాస్తిక' శబ్ద వాచ్యులుగాఁ బరిగణింపఁబడవలసిన వారయిరి. క్రమముగా విపరీతస్థితులును బొటిల్లనయ్యె.

బౌద్ధభిక్షువులందు నిర్వ్యాపారత్వమున సోమరితనము, [illegible] త్యాగమున నిరీశ్వరత్వమును బొడకొనెను. తద్విహారములందు స్త్రీపురుషులకుండిన నిర్ణయములు నంతకంతకుఁ దొలఁగి దుర్ణయములు ప్రబలి యీ బౌద్ధమతప్రవర్తకులు సంఘమునకు భారముగాఁ దోఁచిరి. పెక్కుర కేవగింపుపుట్టె. కర్మాచరణమునకు ఘాతి మటిలె. కొందఱు పూర్వమహర్షిప్రోక్త వివిధదర్శనముల సూత్రానుసారముగా మతోద్ధరణము కావింపఁ దొడఁగిరి. అందెన్నికగన్నవి— గౌతమ, కణాద, కపిల, పతఞ్జలి, జైమిని, బాదరాయణప్రోక్తములు,—న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాంతాభిధాన ప్రథితములు షడ్దర్శనములు. వేదప్రామాణ్య పునః ప్రతిపాదనోద్యోగులగు ప్రాజ్ఞులెల్లఁ దత్తన్మతానుసారులైరి. మఱికొందఱు వేదముననే తలకొకముక్క పట్టుకొని యొక్కొక్క నూతనమతము నుద్ధరింపఁజొచ్చిరి. దానఁదాంత్రికములు హెచ్చె.

ఎవరిమతము వారిదయ్యె. 'శాక్తైః పాశుపతైరపి క్షపణకైః కాపాలికైశ్శైవైర్వైష్ణవై । రప్యన్యైః' అన్నట్లసంఖ్యాకములగు మతములును దత్తత్ప్రవర్తకులు నేర్పడిరి.

ఇందేల్లఁ బూర్వమీమాంసామతమును బునరుద్ధరించిన భట్టపాదాపర నామధేయవిజ్ఞేయుండగు కుమారిలభట్టు కార్తికేయావతారముగా నెంచఁబడినవాఁడై, తన నిరంకుశ ప్రతిభావిశేషమున ననల్పవ్యాప్తిఁగన్న బౌద్ధమతమును బూర్తిగాఖండించి, వేదచోదిత శ్రౌతస్మార్త నిత్యనైమిత్తిక కర్మాచరణంబు నుజ్జీవింపఁజేసినవాఁడయ్యె. అది కొంతవఱకు శ్రేయోదాయకమే యయినను, 'ఏవం త్రయీధర్మమను ప్రపన్నా। గతాగతం కామకామా లభన్తే' యను నట్లు ప్రజలర్థవాదానుసృతిఁ గర్మములాచరించుటచేఁ జిత్తైకాగ్ర్య మొదవదయ్యె. మఱలఁ దత్త్వజ్ఞాన విరహిత శుష్కకర్మాచరణైకపరత్వమేర్పడెను. ఒకఁడేటికీలాగిన నింకొకఁడు కోటికీడ్చెనన్నట్లయినది. బౌద్ధులు వైరాగ్యమనుపేరఁ గర్మములకు దూరగులయిరి. తద్భిన్నులు కేవల కర్మానుగంతలయి జ్ఞానపక్షమునంతయుం ద్రోక్కరయిరి. మఱియు, భైరవులు, శాక్తేయులు, గాణాపత్యులు మున్నగు కొందఱియందు ఘోర దురాచారములు ప్రబలఁజొచ్చె. ఈ యావిభిన్న మతస్థులకును లోకాయతికులకును బరస్పర సంఘర్షణము పెచ్చుపెరిఁగి లోకోపద్రవకారణము కానయ్యెను. ఎటఁజూచినను సత్యజ్ఞానము మృగ్యమై ధర్మవిప్లవ మేర్పడెను. అట్టి సందిగ్ధసమయమున, దుర్మతనిర్మూలనము కావించియు, సన్మత సామరస్యమొదవించియు, సత్యజ్ఞానము వెలయించి, శాంతినెలకొల్పి క్షీణించిన సకలధర్మములఁ బునరుజ్జీవితములొనర్ప దక్షుండెవ్వాఁడయిన నవతరించుఁగాత మని లోకము వేచియున్నతరుణమున, నుత్తమజ్ఞానవైరాగ్య ప్రతిపాదకముగ నద్వైతమత సంస్థాపనము గావింప లోకక్షేమంకరులయి శ్రీశంకరభగవత్పాదుల వారవతరించిరి.



శ్రీశంకరాచార్యులు — తచ్చరిత్రాంశములు: —

ఈ యవతారపురుషుండు,

'నబభ్భూవ పురాతనేషుత । త్సదృశో నాద్యతనేషు దృశ్యతే।
భవితా కిమనాగతేషు వా । నసు మేరో స్సదృశో యథాగిరిః॥'

అని ప్రశంసింపఁబడిన మహానుభావుండు. తచ్చరిత్రాంశములిందు ముమ్ముందెఱుంగఁదగినది.

శంకరులంగూర్చి నేర్చికొనుట కాధారములు ప్రాచీన కవికర్తృకములగు 'విజయములు'. తద్రచయితలు, వ్యాసాచలకవి, మాధవాచార్యులు, చిద్విలాసయోగి, సదానందులు, ఆనందగిరి మున్నగువారు. ఈ ప్రాచ్యవిద్వన్మణులు తదుద్బోధనక్షీర గ్రహణైకదక్షులగు పరమహంసలు. కథానాయక కాలనిర్ణయాదికాంశములు వారికిఁ బ్రధానములుకావు. నవీన పాశ్చాత్యసాంప్రదాయానుయాయులగు విమర్శకులకుఁ జరిత్రాంశ గ్రహణైక పరత్వము నెంతు. అట్లగుట, శంకరుల కాలముంగూర్చి గతశతాబ్దమునఁ బెక్కురు పరికించిరేకాని నిర్ధారణము కాలేదు. అయినను,

'నిధినాగే భవహ్న్యబ్దే । విభవే మాసిమాధవే।
శుక్లేతిథౌ దశమ్యాంతు। శంకరార్యోదయస్స్మృతః॥'

అను చాటువుంబట్టియు, నర్వాచీనభట్ట నీలకంఠ పండిత ప్రోక్త 'శంకరమందార సౌర' భాంచితమగు,

'ప్రాసూతతిష్య శరదామతియాతవత్యా।
మేకాదశాధికశతోన చతుస్సహస్ర్యాం॥'

అనుదానినిబట్టియుఁ బాశ్చాత్య విమర్శకులందొకఁడగు మోక్షమూలరు 788 A. D. కావలయుననెను.

శ్రీ విరూపాక్షపీఠస్థ గురుసాంప్రదాయమునందుఁ దెలియనైన కలియుగవత్సరము 3889 కిది సరియగును. మఱియు, శ్రీశంకరార్య శిష్యవరేణ్యుండగు సురేశ్వరాచార్యుండు 8 వ శతాబ్దియందుండినట్లు శ్రీశృంగగిరి మఠగురు పరంపరవలనఁ దెలియనగుటయుఁ గొంతవఱకిందులకుఁ దార్కాణకానోవు. తజ్జన్మనక్షత్రమార్ద్రయని జ్యోతిషికసిద్ధాంతము. అట్లయిన జన్మతిథి

‹దశమి› కానేరదు. ‹పంచమి›యే కావలయు. ఇంకను ‹శంకర› నామమునుంబట్టి యక్షరసాంఖ్య సమన్వయమును జెప్పెదరు. ‹కాది నవ›సంజ్ఞను, ‹అంకానాం వామతోగతిః› యను విధిని ‹శంకర› శబ్దవాచ్యజన్మతిథి యొక్క వైశాఖ శు ౫ యయి తీఱును. మాధవాచార్యుంను మాత్రము.

‹లగ్నే శుభే శుభయుతే సుషువేకుమారం,
జాయాసతీ శివగురోర్నిజతుంగ సంస్థే।
సూర్యే కుజే రవిసుతేచ గురౌచ కేంద్రే॥›

యని యించుక తజ్జననకాల గ్రహస్థితికూడ వివరించిన వాఁడయ్యె. ఇట్లుండ, శ్రీమత్పరమహంస బ్రహ్మానంద సరస్వతీ స్వాములవారి ప్రేరణమున విరచింపఁబడిన ‹శంకరవిజయధ్వజము› తుదిని నిడదవోలు సంస్థాన విద్వాంసులచే గుణింపఁబడినట్లున్న జాతకచక్రమొక్కండిట్లు I కానుపించు.

I

శు	ర బు శు	రా	ల చ
గు	రాశి ఈశ్వర		
శ	కే		

II

* గు	ర బు శు		ల చ
కే	రాశి విభవ		
*కు			రా
		*శ	

వారిచ్చిన 1 చక్రమున (1) కుజ (2) రవిసుత—నిజతుంగ సంస్థితియు (3) గురుకేంద్రగతియుఁ గలుగలేదు. (4) గ్రహస్ఫుటమునను సరిపడదు. (5) ఇంక, వారొప్పించితిమన్న, ‹సురగురుశశిహోరాస్వార్కి-దృష్టౌ సుధర్మే› యను వరాహమిహిరోక్తికణాద బుద్ధాదిరాజదీక్షిత పరమగుట ఘటవతిలంపదు. (6) వారుదాహరించిన ‹నాభి› యోగము కన్యామిథునలగ్న జాతకులకుఁ బట్టనేరదు. శుభచంద్రసంయుక్తియుఁ గొఱవడినది. (7) ‹పంచత్రింశా

ద్బతేః పరంభూయా’ స్తసు ఫలితముగల ‘సద్వతి’ యోగమును బాతిపం నికిఁ బట్టువయ్యెనగుట సికోటి కానేరదనవలెను.

కావున II మాకోటిగా నీయఁబడినది. ఇందు *మాఘనక్షత్ర త్రిద్రిహతుంగ కేంద్రస్థిత్యాదులొప్పి, యింకను

లక్ష్మీశంఖామలోత్తమ కాహళ కేసరీగారుడ శారదా పారిజాత వసుమతీ శుభవాసి శృంగాటక పర్వతాంతరాంబావతారాదిక బహుళ ప్రబలయోగ కరగ్రహస్థితియు నొదవినది. దాన, షోడశాబ్ద ప్రభృతికము సాధ్వత్రింశత్కమునకు విద్యాప్రచారము, శత్రువిజయము, జితేంద్రియత, తత్త్వవేత్తృత, ధర్మకర్మనిష్ఠ, పీఠాధిరోహణము, శాశ్వతకీర్తి మున్నగునవి ప్రాప్తించి, చరిత్రాంశములకు సరిపడినదైనది. ఇంక, నిరర్దైవజ్ఞులను వదలి, గురుపాదుల జన్మప్రదేశాదికముం గూర్చి ముచ్చటించికొందము.

శ్రీ శంకరులు జన్మించినది మళయాళదేశస్థ ముణ్ణేకప ప్రాంత కాలట్యగ్రహారమనియుఁ దజ్జనకుఁ డచ్చటి సంబూద్రి బ్రాహ్మణులందు విద్యాధిరాజ బిరుద విరాజితుండగు శివగురుండనియుఁ దజ్జనని యార్యాంబాపర నామధేయయగు *శ్రీసతియని యు విజయములఁ బెక్కింటఁ గలదు. ఆనందగిరియో యొక్కరుండుమాత్రము తద్భిన్నముగా నాతండు చిదంబరమున నొక సన్న్యస్త విప్రపత్నికి నట రాజానుగ్రహమున నుదయించె ననెను. అదినిరాధారము. ఇంక, ‘మణిమంజ’ ర్యాదులందు మతవిద్వేష కారణమునఁ జేర్పఁబడిన యపవాదములును బాటింపఁ దగినవికావు. కాని, తచ్చరిత్రమునఁ దురీయాశ్రమ స్వీకార విషయమొక్కటి మాత్ర మిటఁ జర్చనీయము.

ఆతని సన్న్యాసముకలి వర్జ్యమనికొందఱును, దాంత్రికమని మఱికొందఱును సందేహించిరి. అట్లనుటకు,

*ఊఢాయాః పునరుద్వాహం| జ్యేష్ఠాంశం గోవధం తథా|
కలౌ పంచ న కుర్వీత| భ్రాతృజాయాం కమండలుం||

అను వర్జ్యపంచకము నందలి కమండలువు సన్న్యాసిపరమని యెంచుటకు కారణము కానోపు. కాని యది మున్ను గృహాస్థాశ్రమమునఁ బ్రవేశించుతఱి, స్నాతకకాలమున ధరించెడి వారన్న 'సోదక కమండలు' వని విద్వదభిప్రేతము. ఇంక, 'సన్న్యాసంపల పైతృక' మ్మను దానికి నిర్ణయ సింధుకారుఁడు, 'యాఽపి సన్న్యాసంపల పైతృక మితికల్తా నిషేధః, సోఽపిత్రిదండాదిపరః' అని వివరించియున్నాఁడాయె. కావున, నది కుటీచక బహూదకాది పరముకాని పరమహంస విషయముకాదనిస్పష్టము. మఱియు నాతని యమిత్వము తాంత్రికము కాదనుటకు, 'శిఖాయజ్ఞోపవీతాభ్యాంశుత్రే ర్బాహ్యోభవిష్యతి' యను శాంకరోక్తిలోనే సూచితము. అదియటుండఁ జిద్విలాస కృతియందు,

'సన్న్యాసిభిర్విధేయాంస్తు। విశ్వేశప్రతిబోధితాన్।
దత్వాథక్రమసన్న్యాసం। బోధయామాసతత్త్వవిత్॥'

అనుశ్లోక మాచార్యులది విధివిహితమైన వైదిక సన్న్యాసమేయని ధ్రువపఱచుచున్నది.

„ఆచినోతిహిశాస్త్రాణి। హ్యాచారేస్థాపయత్యపి
స్వయమాచరతేయస్మా। త్తస్మాదాచార్యఇష్యతే॥"

యనునట్లధీతిబోధాచరణంబులచే లోకమునకుఁ దామార్గదర్శకుండయిన యనింద్య చరిత్రుండగుటఁ దదాచరణమునఁ గల ధర్మసూక్ష్మముల నరసి తెలియవలయు. ఆతఁడు బ్రహ్మచర్యమునుండియే తురీయమునఁ జేరుటయందలి ప్రాశస్త్య ముద్బోధింపనే తానట్లొనర్పఁ గృతనిశ్చయుండయ్యె. కాని, 'నమాతుః పరదైవత' మ్మని నమ్మి యట్లు నెఱపువాఁడగుట, నందుల కాపె యనుజ్ఞకై వేచియుండె. ఏకపుత్త్రవిషయమున నామె వెంటనే సమ్మతింపమికి వగచి, నక్రవశంగతత్వకల్పితస్థితిప్రాపింపఁ జేసికొని యైనఁ దుదకెట్లో యొడఁబఱచి యాశ్రమియై,

'వేదాంతవాక్యేషు విచారవంతః। భిక్షాన్నమాత్రేణచ తుష్టిమంతః।
అశోకవంతః కరుణైకవంతః । కౌపీనవంతః ఖలుభాగ్యవంతః ॥'

అని తెప్పితీతినని సంతసించె. అట్లయ్యు నిజమాతృచరమ స్థితి నందెయ్యె యామె కూర్ధ్వగతియొసంగె. ఇదియెల్ల మాతృభక్తి విశేషమునకుం దార్కాణగా గ్రహింపందగినది. "మఱియుం దాను 'బ్రాచీన పుణ్యజనితాత్మ విచారవిహ్వ' లెన్న, గోవింద పాదులతోడి ప్రథమసంభాషణమునసే,

'స్వామిన్నహం నపృథివీనజలం నతేజో।
నస్పర్శనో నగగనం నచతద్గుణావా।
నాపీంద్రియాణ్యపితు; సిద్ధతతో౽వశిష్టో।
యఃకేవలో౽స్తిపరమస్సశివో౽హమస్మి॥'

యని ప్రత్యుత్తరమిడంజాలిన సర్వజ్ఞుండయ్యు, గురూపదేశములేకుండ నాత్మవిచారము చేయంజగదని తచ్ఛుశ్రూష కావించి గురుభక్తిపచరించె. తాను జ్ఞానియయ్యుం దీర్థయాత్రల సేవించి, దాన దేశాటనావశ్యకతయు, మహాస్థల సందర్శన ప్రయోజనము నుద్ఘాటించె. మఱియు, నొక్కటం గామతంత్రగ్రహణ మొనర్పవలసిన సందర్భమొదవినప్పు డణిమాదిసిద్ధులందిప మహానుభావుండగుటను, 'వ్యాధాయి దేహాంతర సంశ్రయాన్య। న్నతేన లిప్యేతహికర్మణాన్యః॥' అను లోకశాస్త్ర ప్రసిద్ధనిశ్చయమునను దేహాంతరమున నర్లానర్పుటచే, యమికనుండమాలాతంత్రోదిత సదాచారత్వాదులు నిషిద్ధములని ప్రసిద్ధకావించె. ఇంక సాధన చతుష్టయ సంపత్తిగల గేస్తులకును బ్రహ్మవిద్యాధికారము కల దనుటకుం బ్రభాకరాది శిష్యులకుం దత్త్వోపదేశము కావించి యుద్ధరించె. విధ్యుక్తపరోపకారానుష్ఠానమునకై కేరళదేశీయ నిజ బంధువర్గమునైనను శపించినవాడై దుర్జననిగ్రహము విహిత ధర్మముగా నుపపాదించె. ఇంక విజిగీషుతా విశేషమెల్ల దుర్మత నిర్మూలనైకధర్మ మర్మంబగు నవతారపురుష కర్మంబుగా నెఱుంగునది.

ఇట్టి 'శంకర' భగవత్పాదావతారము ఋగ్వేదోక్త 'నమస్తే' పదమున సూచితమఁట. మఱియు, స్కాంద కూర్మపురాణములందును,

'శివేమదంశసంభూతః । శంకరశ్శంకరోత్తమః।
చతుర్భిస్సహ శిష్యైశ్చ । కలావవతరిష్యతి॥'

మున్నగు సూక్తులు ప్రతిపాదించెననుటయు నట్లుండనిండు. సప్తమహాయనముననే యఖిలశ్రుతి పారంగతత్వము నొందఁజాలిన యనన్యసామాన్య వైదుషీ శేముషీ సముపేతుండై,

'సప్తాబ్దేవయసి త్రిసమాధినిష్ఠైః। బ్రహ్మర్షిణాభిశ్రుతి శిరో బహుధావిచార్య।
షడ్భిశ్చ సప్తభిరథో నవభిశ్చ భిన్నైః। భాష్యం గభీరమసురం ఫణతిస్మ భాష్యం॥'

అని యభివర్ణింపఁబడినరీతిని, విరతివనితాసంగముదితుండై పెక్కులద్వైతసారామృతపూరంబులగు కబ్బములుం దుదకు, గీతాసూత్రోపనిషద్భాష్యంబులును రచించిన మహానుభావుండు గదా! మఱియు నెట్టి ప్రయాణసౌకర్యములు లేక మతవిషయక వివాదములవలన రక్తపాతము లగుచుండిన కష్టకాలమున, నిష్ఠుర మెల్లసహించి, యాసేతుహిమాచలము పాదచారియై సంచరించి, వితండవాదశౌండ దుర్మతఖండనైకదీక్షుండై, సకలదిగ్దేశ విద్వద్వృషభుల ఢీకొని గెలుపొంది, దిగ్విజయపతాకనిలిపి షణ్మత స్థాపనాచార్యుండనఁ బ్రఖ్యాతిఁగన్న శంకరాఖ్యుండు సాక్షాచ్ఛంకర ప్రఖ్యుండుగాక వేఱొండు కానుండునే? అది యట్లుండనిండు. తన్మతసామరస్య విధానము వినుండు.

శాంకరమతము:—

ఆచార్యులవారిశక్తి కాపాలికాదిక సంస్కరణమునఁ గాక, న్యాయసాంఖ్య పూర్వమీమాంసా మతఖండనములం దెక్కుడుగా వినియోగింపఁ బడవలసినదయ్యె. ఇందు న్యాయసాంఖ్యములును బదార్థవిచారణాదులందు న్యాయదర్శనముకంటెఁ గించిద్భేదము గల (చూ ౧౦ ఆ ౭౨ ప) వైశేషికమును జీవేశ్వరభేదరూప ద్వైతజ్ఞాన బోధకములు. ఎట్లనిన,

న్యాయమతము:—

ఇందుఁ దత్త్వజ్ఞానోత్పాదనమునకుఁ బ్రత్యక్షానుమానోపమాన శబ్దములు ప్రమాణములు. వీనిలో ననుమానప్రమాణము

వలన నీశ్వరుఁడు నిమిత్తకారణముగాను బరమాణువు లుపాదాన కారణములుగాను నేర్పడిన దీజగత్తు. కాని 'శాస్త్రయోనిత్వాత్' అను ప్రమాణమున, బ్రహ్మ శ్రుత్యైకవేద్యమే యగుంగాని తార్కిక యుక్తి సాధ్యము కానేరదు. మఱియు, 'యతో వా ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి, యత్ప్రయంత్యభిసంవిశంతి' యను శ్రుతి ననుసరించి, 'జన్మాద్యస్య యతః' అనుట నుపాదానత్వమణువులకుఁ గాక యీశ్వరునకే సిద్ధించెనని. పైన శారీరక మీమాంసయం దణువులకుఁ గారణత్వ నిరాసమును బ్రాప్తించినదాయె.

ఇఁక సాంఖ్యము:—

ఈ మతమున, జడమగు ప్రకృతియే సర్వమూలము, విశ్వయోని, సత్త్వరజస్తమోగుణాత్మికయు స్వతంత్రయు నయి పురుషభోగార్థము బహురూపభాగిని యగు జగన్నిధానమయి వెలయుచున్నది. ఇంక, బంధమోక్షములు లేని యాత్మప్రకృతి సంసర్గమున సుఖదుఃఖాదు లనుభవించుచున్నట్లు కానవచ్చును. ఇట్లు 'బ్రహ్మ' కంటె భిన్నమును స్వతంత్రమునగు నచేతనమొకటియు, సత్యమగు చేతనానంతరమ్ముం జెప్పినదైనది. 'ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ' యను ప్రమాణమున, సృష్టికంటె ముందుండినది 'సత్' శబ్దవాచ్య మొక్కటియేయయి నేను బహుత్వావస్థ నొందుదునుగావుత మని 'యీక్షించె' నని కదా! అట్టియెడ 'ఈక్షతేర్నాశబ్దం' అనునట్లచేతనమైన నీక్షింపఁజాలదగుట నది జగత్కారణమున వలనుపడదయ్యె.

ఇంకఁ బూర్వమీమాంసామతము:—

ఇందు శబ్దముననేసృష్టి. దీనినే 'కర్మ బ్రహ్మవాద' మందురు. దీన జగత్తు సత్యము, జీవులు నిత్యులునయి యనంతముగా నుందురనియు, శ్రుత్యుక్తకర్మాచరణమునఁ గలిగిన 'యపూర్వమే' జీవునికి స్వర్గదమనియుఁ జిరకాలార్జిత పుణ్యవిశేషమే ఫలదాయిని యనియు నేర్పడును. 'ఫలమత ఉపపత్తేః' అను బాదరాయణ

సూత్రమునను, ‘యాంతి మద్యాజినోపిమాం’ మను గీతోక్తిని బట్టియు మోక్షదాత తత్తత్స్వాహాకార గమ్య పరమపురుషుఁడు కాని యచేతనమగు ‘నపూర్వము’ కానేరదయ్యె.

ఇట్టి తత్తన్మత ఖండనానంతరమున,

‘అలింగకమచక్రాంక । మజటాస్థ్య సురామిషమ్।
అరక్తకమనూచ్ఛిష్టమ్ । షడస్మాభిరనుష్ఠితమ్॥’

అని శైవ, వైష్ణవ, గాణాపత్య, శాక్తేయ, సౌర, కాపాలికములను నాఱుమతములందపుడుండిన పూర్వోక్త దురాచారములఁ దొలఁగించి, తత్తన్మత సామరస్య ప్రతిపాదకముగా,

‘ఆదిత్య మంబికాం విష్ణుం । గణనాథం మహేశ్వరం’

అను పంచాయతనరూపసగుణ పూజావిధానముం గఱపె. దాన, నన్నృతజడదుఃఖాత్మక మాయావరణముం దరింపఁ ద్రోవఁ జూపె.

ఇంక మోక్షప్రసంగమున, గుణసంబంధాత్యంతనాశమున నగు నభోవత్స్థితి కణాదముక్తికాఁగా నది ఆనంద సంవిత్సహిత మాట గౌతమముక్తియయ్యెనని శంకరులు వల్కిరి. నైయాయికముగా నేకవింశతి దుఃఖధ్వంసనరూప నిత్య సుఖాభివ్యంజకజన్య జ్ఞానమునకు మోక్షత్వాపాదనమైనది. శ్రీ భగవత్పాదమతమునను స్వస్వరూపభూత సత్యజ్ఞానమున నగు వక్ష్యమాణోపనిషత్ప్రతిపాది తాద్వైతసిద్ధాంతము పరమగమ్యముగా నిష్ఠుదోబ్ధింపఁ బడియె.

‘‘ బ్రహ్మైకం పరమార్థసచ్చిదమలం విశ్వప్రపంచాత్మనా।
శుక్తీరూపపరాత్మనేవ బహులజ్ఞానావృతం భాసతే,
తద్జ్ఞానాన్నిఖిల ప్రపంచనిలయా స్వాత్మన్యవస్థాపరం।
నిర్వాణంజనిముక్త మభ్యుపగతం మానంశ్రుతేర్మస్తకం॥’

అని ‘సత్యం జ్ఞాన మనంతంబ్రహ్మ’ ‘విజ్ఞానమానందం బ్రహ్మ’ ‘సర్వంఖల్విదంబ్రహ్మ’ ముఖానేకశ్రుతి శిరః ప్రతిపాదిత ‘బ్రహ్మమే’ యజ్ఞానావృతమై ముత్తెపుఁజిప్ప రూపాత్మక పరన్వ

రూపముచేత వలెనే ప్రపంచముగా భాసించుచున్నదనియు నట్టి పరావరైక్యమగుదానిం దెలియుటవలన నజ్ఞానసహితముగా విశ్వముపోయినఁ దనయందా వ్యవస్థితియే మోక్షస్వరూపమనియును సిద్ధాంతీకరించిరి. ఇట్టి శ్రీ శంకర భగవత్పాదుల పరమాద్వైత సిద్ధాంతమునుగూర్చి నిష్పాక్షికబుద్ధిం బరీక్షించి మోక్షమూలం బెఱుంగఁ జాలిన మోక్షమూలరు.

'Strange as Shankara's 'Monism' may seem to us, yet, the current idea that God created the World out of nothing can, strictly speaking, mean nothing else than that nothing can ever exist by the side of God, that God out of his own energy supplied both the material and the efficient cause of the World.'

అని వివరించియున్నాఁడనుటయు, నితరపాశ్చాత్య విమర్శకాగ్రణుల యనుమోదము నిందుల కొదవెననుటకు,

'When I find Shankara's position not questioned by such a strict logician as schopenhaur, Shankara need fear no future.'

అను వాక్యము నుదాహరించుటయు నప్రస్తుతము కాదని వచించి యింకఁ బ్రస్తుత మూలగ్రంథవివరణమునకుం గడంగువాఁడను.

సంక్షేప శంకరవిజయము:—

ఏతన్మత ప్రవర్తకవరేణ్యు సచ్చరిత్రము వివరించిన పూర్వోక్త విజయములందెల్ల విద్యారణ్యాపర నామధేయ విజ్ఞేయ మాధవాచార్య కర్తృకమగు 'సంక్షేపశంకరవిజయము' సారవంతమును బ్రౌఢతమమునయి, రమ్యవృత్తానేక విశిష్టంబును శబ్దార్థాలంకారాది గరిష్ఠంబును రసానుగుణవర్ణనాభూయిష్ఠంబునగు తత్కృతివతంసంబన్నిటఁ బ్రశంసార్హము. ఇక్కావ్యమే వ్యాసాచలకవి ప్రోక్తమని కొందఱయభిప్రాయము. కాని సత్యమది కాదు. ఏలయనఁ, దద్గ్రంథాదిమ శ్లోకముననే, తద్రచయిత.

శ్లో॥ ప్రణమ్య పరమాత్మానం। శ్రీవిద్యాతీర్థరూపిణం।
ప్రాచీన శంకరజయే। సారస్సంగృహ్యతేస్ఫుటమ్॥

అనుటచే నిందలి 'విద్యా' శబ్ద మద్వైత రాజ్యలక్ష్మీ టీకా కారుఁడన్నట్లు, 'భారతీ' పదద్యోతకమై మాధవాచార్యుల దీక్షా గురువుల నుద్దేశించినదన్నను, లేక సరసతరముగాఁ దత్సాక్షాద్విద్యాగురువులే యగు 'విద్యాతీర్థుల' కే సంబంధించినదన్నను నిది మాధవకృతియే యనవలెఁగదా! మఱియు దీనఁ బ్రాచీనకృతి యొక్కఁ సంక్షేపమట్లు నీకృతి తత్సారసంగ్రహకృతి కావించినట్లును స్ఫుటముగాఁ దెలియఁగలము. తత్ప్రాచీన శంకరజయకారుఁడు 'వ్యాసాచలకవి' కానగుననుట శ్లోకత్రయమునాపైన వక్ష్యమాణ శ్లోకములగపడెడిని.

'వ్యాసాచల ప్రముఖపార్థివ సంశితక్ష్మా।
భృత్సంభృతోచ్చతరకావ్యతరోస్సమాహ్వాత్।
విద్వన్మధువ్రతసుఖోసురసానిసర్వా।
ణ్యాదాతుమర్థకుసుమాన్యహమత్ర మోహే॥
యత్నాదనల్పధిషణోస్పృశినాగృహీతుం
శక్యంతదత్రసరసంసకలం గృహీత్వా
కాంచిన్మహేశ్వరగురుస్మృతభావమాహ
స్సంక్షేపశంకరజయాస్రజనంకరోమి॥'

ఇట్లు, వ్యాసాచల కృతోచ్చతరకావ్య ప్రశంస యొనర్చినవాఁడు తన్నిబన్నుఁడు కావలయుంగదా! ఇంక నిందలి సారగ్రహణ విషయము 'సురసాని సర్వాణి' 'సరసంసకల' మ్మనియుననుటలో స్ఫుటతరము నగుచున్నది. ఇట్లుండ,

"నేతా యత్రోల్లసతిభగవత్పాద సంజ్ఞో మహేశ
శ్శాంతిర్యత్ర ప్రకచతి రసశ్శేషవానుజ్జ్వలాద్యో
యత్ర విద్యాక్షతిరపిఫలంతస్యకావ్యస్యకర్తా
ధన్యోవ్యాసాచలకవివరస్తత్కృతిజ్ఞాశ్చధన్యాః॥"

అను శ్లోకమందలి 'వ్యాసాచల' శబ్దమునకు ధనపతిసూరి, తానన్యోచ్చతర వ్యాసాచల కృతజ్ఞుండయిన ధన్యత నందమింగా వలయు,

"వ్యాసఇవాచలః స్థిరశ్చాసౌ కవిశ్రేష్ఠశ్చేతి వ్యాసాచల కవివరో మాధవో ధన్యః"

అని మాధవపరముగ నర్థము సాధింపఁజూచె. కాని, తద్వ్యాసాచల కృతద్వాదశ సర్గాత్మక 'విజయము'ఁ జూడఁ జాలిన వారిట్టి క్లిష్టసాధనములకుఁ బాల్పడరు. అది యటుండె. ఇది పేరను 'సంక్షేపవిజయ' మయ్యు షోడశసర్గాత్మకము. ఇందుఁ బూర్వ మీమాంసాప్రచారము మెండగుటయు మాధవకృతమే యనుటకుం దార్కాణ. కాని, వ్యాసాచలకృతి పఠితలకందలి శ్లోకము లిం దటనట యథాతథముగా గ్రహింపఁబడినట్లు మాత్ర ము కానుపింపదు. అందో, నింతలేదు. ఏలయన, నిక్కాని, 'ప్రాక్కవిహృద్యపద్యైర్వ్యపోహ్యపి మత్పద్యనివేశభంగీ' యనియే యుపక్రమించినవాఁడయ్యె.

మాధవాచార్యుఁడు:—

'సంక్షేపశంకరవిజయ' కారుఁడగు నీమాధవాచార్యుండు 14వ శతాబ్దిలోనివాఁడని చారిత్రకులు కొంతవఱకు నిరూపించి యున్నారు. ఇతఁ డాంధ్రబ్రాహ్మణుఁడే యందురు. ఈతని తండ్రి మాయణుఁడు. సోదరుఁడు సాయణుఁడు. మాధవసాయ ణులు పుంభావసరస్వతులు. విజ్ఞాననిధులు. వీరికె క్షీరనీరన్యా యసిద్ధి. వీరి కృతులం దుభయకర్తృకములు పెక్కులు కాను పించెడిని. వీరల వేత్తృత్వము వాచాతీత మనుటకుఁ దద్విరచిత గ్రంథానేకములం గొన్నిఁటి దిఙ్మఖముగాఁ జేర్కొందును.

వారు మనుపరాశర స్మృతి వ్యాఖ్యలు, వ్యవహారమాధ వీయ కాలమాధవీయములు మున్నగు ధర్మశాస్త్ర గ్రంథములును, బురాణ సార సూతసంహితా తాత్పర్యాదులగు పౌరాణికములును, సిద్ధాంతబిందు సూర్యసిద్ధాంతటీకలు, ముహూర్తమాధవీయ ప్రము ఖములు నగు జ్యోతిషకల్పములును, శ్రీవిద్యాతీర్థదీపికా విద్యా రత్న సూత్రభాష్యప్రభృతిక మంత్రశాస్త్ర రహస్యసముచ్చయ ములును, ధాతువృత్త్యాదిశాబ్దికకోశములును, వైద్యనిదానసంహిత

యను నాయుర్వేదసారమును, జైమినీయన్యాయమాలాదినైయాయికములును, వివరణ ప్రమేయ సంగ్రహ సర్వ దర్శనసంగ్రహాది మత వివరణములును, పంచదశి, జీవన్ముక్తివివేకము, యోగవాసిష్ఠసార సంగ్రహము, నష్టోత్తర శతోపనిషద్దీపిక మున్నగు వేదాంతోద్బోధక కృతి రత్నములును, దుదకివి యవి యననేల, మన్యేద్య విజ్ఞాన పేటికయగు వేదమునకే ప్రత్యేక వివరణరూప భాష్యములును, శతాధికముగా విరచించి మించిన సకలకలాపరిపూర్ణులగుట, నిజయశశ్శర చ్చంద్రికాపూరితాశాంతులయిరి. తత్తద్గ్రంథోదిత బోధామృత వారాంనిధి వీచికాపరంపరల నవగాహ క్రీడలం దేలం జాలిన యార్యావర్త ప్రజలు శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన యోగ్యతా వాప్తినందం జాలిరి. ఇట్లు నూతన వైదికయుగకర్తలయిన యీ మాధవసాయణులకుండిన లౌకికప్రజ్ఞ మఱింత యద్భుతావహము.

ఇందు జ్యేష్ఠుండగు మాధవార్యుండు.

అగ్రత శ్చతురో వేదాః । పృష్ఠతస్సశరం ధనుః।
ఉభాభ్యాంచ సమర్థోహం । శాపాదపి శరాదపి॥

యనునట్లు, హరిహర బుక్కరాయలయొద్దం బ్రధానమంత్రి పదమునొంది శస్త్రవిద్యా ప్రావీణ్యము మెఱయం దురుష్కులతోం బోరి, గోవాకోట నధీనము కావించికొని, నిజబాహుబలోపార్జిత రాజ్యుండయి, విజయనగర సామ్రాజ్య సంస్థాపనముం గావింపం జాలిన వీరాగ్రగణ్యుండు. పెక్కురు విప్రోత్తముల కగ్రహారము లొసంగిన నెఱదాత. ఈతం డన్నిట సృష్టికిం బ్రతిసృష్టి యొనర్పం జాలిన శిల్పకళా వైదుష్యము కలవాండనుట కిప్పటికిని పెక్కులు తార్కాణములు కలవు. పరమార్థ మింకొక్కటి గమనింపం దగినది. ఈతండును బ్రహ్మచర్యముననే తురీయము గ్రహించి,

ఏకాదశాఖ్య రుద్రేతి । సంభవిష్యామ్యహంకలౌ।
పంపాక్షేత్రే సురనుతే । విద్యారణ్యేతినామతః॥

అను నాచార్యోక్తి ననుసరించి శాంకరపీఠము నధిష్ఠించిన యవతార పురుషుఁడు. ఇట్టి యభినవ శంకరులు విరచించిన గ్రంథ రాజము.

పీయూష ద్యుతిఖండమండన కృపాపూపాంతరశ్రీగురు,
శ్రీమత్స్థేమ సమగ్రశార్ఙ్గమధురవ్యాహార సూనోత్కరః।
ప్రౌఢీయం నవకాళిదాసకవితా సంతానసంత్రాసకో,
దద్యాదస్య సముద్యతస్సు మనసామామోద పారంపరీమ్॥

అన్నట్లునవ కాళిదాస కవితయేయసనేల, యింకేమయిననగు ననుటకబ్బురమా?

ఆంధ్రీకరణము:—

సంస్కృత వాఙ్మయ రత్నాకరము నుండి యట్టియమూల్య రత్నములం గొని తెచ్చి యాంధ్రభాషా వధూటికి సమర్పించు సుధీ వరులగు ధీవరులెంతయుఁ బ్రస్తుతిపాత్రులు కదా! ఏలయన, స్వతంత్రకృతులందుఁ గవి తనకలము నిరంకుశముగా సాగింపఁగలఁడు. కాని, యొక భాషలోనుండి మఱియొక భాషలోని కితరులభావములు రసభంగము లేకుండఁ బదగుంభనము చెడకుండఁ దెచ్చుట యెట్లయినఁ గష్టతరము. అందును, నిట్టి 'నవకాళిదాస' కల్పిత ప్రౌఢకావ్యముల తెరువున కేగుటకుఁ జాలినంత సాహితీపటిమ మబ్బియుండవలయు. పూనిక మొదటినుండి తుదిదనుక నెగ్గించికోఁ జాలిన నిబ్బరమును బ్రబ్బియుండినఁగాని నెఱవేఱదు. పైన, నిందు మీమాంస విస్తరించియుండుటను, వేదాంత రహస్యములు పెక్కులుచేరిన దగుటను దత్తచ్ఛాస్త్రపరిచయము నద్వైతజిజ్ఞాసుత యునున్నఁగాని కొన్నిటి సులువుగాఁ గొఱుకుపడదు. ఇందొకటి యబ్బిన వేఱొక్కటియబ్బదు. ఇంతకును,

నైవవ్యాకరణజ్ఞమేతిపితరం నభ్రాతరం తార్కికమ్,
దూరాత్సంకుచితైవగచ్ఛతి యథాచండాల తశ్ఛాన్దసాత్।
మీమాంసానిపుణం నపుంసక ఇతిజ్ఞాత్వానిరస్యాదరాత్।
కావ్యాలంకరణజ్ఞమేవకవితా కన్యావృణీతే స్వయం॥

అను కావ్యాలంకరణ జ్యోత్స్నానుసారముగా, మంజుళవాక్పుంజ మంజీర శింజితంబులు మ్రోయఁ గవితాకన్యక రసనాగ్రమున నృత్యము సలుపుచుండవలయునుగదా!

ఇన్ని సంపదలున్నవా రరుదగుటనో, యున్నను వారికన్నుల నిదిపడకుంటనో, యేవంవిధగుణగణ విశిష్టమగు కావ్యచయాగ్ర గణ్యంబయ్యు, లలితపద్యకలితముగ నాంధ్రీకరింపఁ బడినట్లుముద్రిత గ్రంథములందేఁ జూడఁ గలిగినంతవఱకుఁ గాన రాలేదు. ఏ యధునాతన రత్నకవియో యక్షరసాంఖ్య సమ్మిళితముగా 'శంకర విజయధ్వ'జాఖ్యముగను దత్సమీపస్థదీక్షితకవి 'వేఙాకగతిఁ 'గాశీ మజిలీ' లందును గద్యరూపమున మాత్రము విరచించినట్లు కానుపించు. 'ఆంధ్ర కాళిదాస' బిరుదాంకితుఁడనను 'ఆలూరికుప్పన కవి' తెనిఁగించినదైన నానందగిరి ప్రోక్తమునే కాని యీ 'నవ కాళిదాస' కృతిని గాదు. ఎందఱో విద్వత్కవు లిద్దాని నంటక విడుచుటెల్లమా 'భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ' భాగ్యమేయని యెంచఁదగియున్నది. ఇంతటి భాగధేయము నొదవిన యీతండు ప్రశంసార్హుండగుట నీతని యోగ్యతాదిక మిట నించుక చెప్పు టుచితము.

గ్రంథకర్త:—

ఇక్కవి కృష్ణామండలమున, సుప్రసిద్ధ సుబ్రహ్మణ్యక్షేత్రమగు 'మోపిదేవి' నంటియున్న రావివారి పాలెమను గ్రామమున జన్మించి తత్సుబ్రహ్మణ్య నామధారి యయి వెలయుచుండు. ఈతఁడు శాండిల్య సగోత్రుఁడు.

వైదికులనియాపస్తం । బోదీరితసూత్రగులనియును వెలవాఁడ ।
స్వేదముక్రమమున నిలసం । పాదితములు భమిడిపాటివారవఁగఁ దెగల్ ॥

అను పద్యము వలనఁ దత్కులవివరణ మైనది. ఈభమిడి పాట్యన్వయులందుఁ బెక్కురు వేదపారగులు, శ్రౌతస్మార్తకర్మా చరణైక తత్పరులు నయి యుండిరి. అందీ కవి పితామహుండు పేరయజ్వవలననైన దార్యాబ్రహ్మణ్య నివృత్తి యటుండఁ బట్టుదల

గలిగిన దిట్టయై యతఁడు, పురాణ ధర్మశాస్త్ర ప్రసిద్ధంబులగు పెక్కు కబ్బముల 'సత్కింగూర్చి' 'తాళీదళవ్రాతమందు' వ్రాసి, 'ఆ । ధనమే మమ్ము నిధానమై మని చెడిందర్థ్యంబుగా నిత్తజీ॥' అని కవిచెప్పికొనఁదగిన ప్రస్తుతసంపత్తికూడ నొసఁగినవాఁడయ్యె. తదగ్రసూనుఁడు వేంకటాచలపతిశాస్త్రి తత్తద్గ్రంథాను భవము పూర్తిగాఁ గలిగి వన్నెకెక్కిన పౌరాణికుఁడు, ధర్మశాస్త్రవేత్త, నిత్యాగ్నిహోత్రి, పరమశాంతమూర్తి. తత్సహధర్మచారిణి, గుణకదంబపిచ్చమాంబ. తద్గర్భశుక్తి ముక్తాఫలం బీకవిరత్నంబు.

ఈతఁడు స్వాధ్యాయాధ్యయనము ప్రారంభించి లేఁబ్రాయముననే స్మార్త విద్యను షోడశకర్మాధికారిత నందిన దటుండఁ గావ్య నాటకాలంకారాదికముల గురుముఖమున నభ్యసించి, మంచి సాహిత్య సంపదనందినవాఁడై తర్కప్రకరణములను లఘుకౌముదియుం గఱచె. ఇంక నాంధ్రమునను బిత్రపాదులతోడఁ బెక్కుకబ్బములం జదివి వైదుష్యము నార్జించె. మఱియు నటనట నాగమ తంత్రజ్ఞతయుఁబడసె. ఇట్టి యీతనికిఁ 'బ్రాక్తనజన్మవిద్య' యో యన, నవకోమల కవితావనితా స్వయంవరంబయ్యె: 'హేఁతస్నః పరమామోద' మ్మన్నట్లున్న పాండితి కది వన్నెతెచ్చె. అంతకుం బెచ్చువయసునఁ బిన్నయాతఱేఁ బాండితిం బెద్దయయ్యె, 'సమంతి గుణినోజనాః' అనుదానికిఁ దాను లక్ష్యభూతుండయి విధేయతాది సల్లక్షణయుతుఁడై నిరాడంబరుఁడై నెగడు నది మఱింత ప్రశంసార్హము.

'కవియశఃప్రార్థు'లగు వారు మున్ముందుగాఁ జాటువులుం బిదపఁ జిఱుకబ్బములుంగొన్ని యైనవెనుక నుద్గ్రంథరచనమునకుఁ గడంగుచుందురు. ఈకవిసింహమో 'కీర్తిర్యస్య సజీవతి' యనితదుపార్జనోద్యోగియై, 'కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము'లని తొలుదొల్తనే, 'నవకాళిదాస' గ్రథిత మహాకావ్య మత్తేభ వశీకరణైక చిత్తవృత్తిం గలిగి యట్లొనర్పఁగలిగిన వాఁడయ్యె. అట్టి యీతని పూనిక కొనసాగఁగనుట ప్రాగ్భవపుణ్య పరిపాకమే యనఁదగినది.

ఈతని యాంధ్రీకరణము కొంతవఱకు మూలానుసారముగను జాల వఱకు 'డిండిమ' వ్యాఖ్యానుసారముగను నడచినది. కావుననే దిగ్విజయ - కథనమున మూలముకన్న విస్తరించినది. ఎట్లయినఁ దత్తచ్ఛాస్త్ర పరిచయలోప మట నట బాధింపకపోలేదు. బుద్ధి మంతుఁడగుటనే యింతవఱకు సమర్థింపఁగలిగె ననవలెను. మాధవీయమునఁ బదేనవసర్గమును నవమాశ్వాసముగా విరచించుతఱి నానందగిరి ప్రణీత భాష్యమంత్రియుత 'శంకరవిజయము' నూఁతఁ గావించికొనెను. ఇంతకు, శాస్త్రచర్చ విస్తరించుతఱి నింపుగొలుపమి, 'నమః ప్రామాణ్యా వాదాయమత్కవిత్వాప హారిణే' యను నట్లు కొంత విసువను విడిచె.

కవిత్వశైలి:—

కావ్యకాంతకు వాగర్థములే దేహమనియు, రీతులంగస్థాన విశేషములనియు, గుణములే గుణగణములనియు, నుపమాద్యలంకారము లాభరణప్రాయము లనియు, దోషములు కాణత్వాదిక సదృశములనియు నంతకుం బ్రధానము రసమే జీవితమనియుం జెప్పుదురు. కావున, మూలము యమకానుప్రాసాంత్య నియమాది బహుళంబైనను, 'ప్రాయేణ యమకేచిత్రే రసపుష్టిర్నవిద్యతే' యను నాలంకారికోక్తి మననమున నిడికొని యిక్కవి యాంధ్రీకరణమున శబ్దాలంకారముల నెక్కువగాఁ బాటింపలేదనవలెను. ఈతని కవిత మొత్తముమీఁద సుశబ్దయుతమై ధారాశుద్ధి కలదైనను నిది యీతనికిఁ దొలుతటి కబ్బమగుట నిందుఁ గృత్యాదికంటె సాగిన కొలఁది వ్యర్థపదప్రయోగాదికము లొచ్చియు రసపోషణము హెచ్చినట్లు కానుపింపకపోదు. మఱియు నిక్కవిజనకులు పౌరాణికులయి పెక్కుసారులు భాగవతముఁ బఠింపఁ దావినియుంటంగాఁ బోలుఁ బండితపామర హృదయంగమములగు నందలి పోకడలీతని కొకవిధముగా నలవడినట్లు కానుపించెడిని. ఇందులకు, దిఙ్ముఖముగా నొక్కెడఁ గల మూలశ్లోకములను నవి తెలిఁగించిన తెఱఁగుంజూపెదను.

మూ:- భూసురార్భకవర్గైః పరివీతం । భాస్వరోడుపగభస్త్యుపవీతం।
అచ్ఛజహ్నుసుతయా విలసంతం । సుచ్ఛవిం నగమివ ద్రుమవంతం।
చర్మ కృష్ణహరిణస్య దధానం । కర్మకృత్స్నముచితం విదధానం।
నూతనాంబుద నిభాంబరవంతం । పూతసారిసహజం తులయంతం।
జాతరూపరుచిముంజ సుధామ్నా । ఖ్యాతరూపకటిమద్భుతధామ్నా।
నాకభూజమివసత్కృతిలబ్ధం । పాకపీతలతికాపరిరబ్ధం।
సుస్మితం మునివరస్యకుమారం । విస్మితో నరపతి ర్బహువారం।
సంవిధాయపనతిం వరదానే । తంవిధాతృ సదృశంభువి మేనే॥

సీ॥ క్షితిసురార్భకసమావృతుఁడై పవిత్రాళివద్ద్రుమవన్నగంబట్లు తోఁచువాని।
విధుకరశుభ్రోపవీతుఁడై స్వర్ణదీవిలసద్ధిమాగాభఁ జెలఁగువాని।
నిగమేరితంబౌట మృగచర్మముంబూని నీలాంబరునితోడఁ బోలువాని।
హారితలతావృతామర తరువన హేమ సమమౌంజిగల కటిస్థలమువాని।
నరుణసముదయ విస్మేర సరసిజంబు । కరణినొప్పు సహాసముఖంబువాని।
శంకరార్యునిసద్గుణ జాలలలితుఁ । గాంచె నృపమౌళి కన్నుల కఱవుదీఱ॥

ఈపద్యముంజదువుతఱి శ్రీమద్భాగవతదశమస్కంధమందలి యీక్రిందిపద్యము స్ఫురింపనౌఁగదా.

సీ॥ ఒకచెలికానిపైనొక చేయిచాఁచి వేఱొకచేత లీలాబ్జమూఁచువానిఁ।
గొప్పునకందని కొన్నికుంతలములు సెక్కులనృత్యంబు సేయువానిఁ।
గుఱుచమంగులువ్రచ్చి కొమరారఁగట్టిన పసిఁడివన్నియగల పటమువాని।
నాఁదలఁదిరిగిరా నలవడఁజుట్టిన దట్టంపుఁబించెపు దండవాని।
రాజితోత్పలకర్ణ పూరములవాని । మహితపల్లవపుష్ప దామములవాని।
భువనమోహన నటవేషభూతివానిఁ । గనిరి కాంతలు కన్నుల కఱవుదీఱ॥

శబ్దాలంకారములు:—

ఇంకఁ బ్రార్థనాదికము లందును, వర్ణనాంశములందును మూలము నతిక్రమించి స్వాతంత్ర్యముఁ జూపుతఱింగూడఁబోతన కవిత్వచ్ఛాయలు మఱికొన్ని కానుపింపకపోవు. అందు రసోపస్కారకాంత్యానుప్రాసంబుల భాస్కరసోమనాథ శంభుదాసాదులు త్రొక్కినత్రోవ లతఁడు మిక్కిలి ప్రీతిమై ననుసరించిన వాఁడగుట నీతఁడు నటనటఁజొప్పించి శ్రుతి పేయము కావించె ననుట కివి చూపెద:

ఉ॥ క్షోణితలంబు నెన్నుదుట సోఁకఁగ మ్రొక్కి నుతింతు సైకత।
శ్రోణికిఁ జంచరీకచయ సుందరవేణికి రక్షితామర।

శ్రేణికిఁ దోయజాత భవ చిత్తవశీకరణైక వాణికి
న్వాణికి నక్షదామ శుకవారిజ పుస్తకరమ్యపాణికిన్॥ (పోతన)

ఉ॥ వర్ణనఁ జేసి మ్రొక్కెద శివస్ఫురదంకతలాంచితాసనో
దీర్ణకు భక్తకామిత వితీర్ణకు సాధుజనానురాగ సం
పూర్ణకు నంబుజప్రభవముఖ్య సుపర్వచయాస్తుతాత్మస
ద్వర్ణకు హార పూర్ణకు సువర్ణసవర్ణకు నన్నపూర్ణకున్॥ (౫-౧౯౩)

ప్రతిపదీ భిన్నాంత్యాను ప్రాసంబులకివి పోల్చిచూచునది:

సీ॥ కమనీయశుభగాత్రుఁ గంజాతదళనేత్రు వసుధాకళత్రుఁ బావనచరిత్రు
సత్యసంకల్పు నిశాచరోగ్రవికల్పు నతపన్నగాకల్పు నాగతల్పుఁ
గౌస్తుభమణిభూషు గంభీరమృదుభాషు శ్రితజనపోషు నంచితవిశేషు
నీలనీరదకాయు నిర్జితదైతేయు ధృతకీతకాశేయు నతవిధేయు
నఘమహాగదవైద్యు వేదాంతవేద్యు । విన్యమునిసన్నుతామోదుఁ దీర్ఘపాదు
జిష్ణు వరసద్గుణాలంకరిష్ణుఁ గృష్ణుఁ। జూడు దైతేయకులబాల సుభగలీల॥ (పోతన)

సీ॥ మౌళిసంగతగంగ మదగజాసురభంగ మహితకృపాపాంగ మదనభంగ
విధుశిరోభూషణ విశ్వాతిశోషణ విధిముఖపోషణ వినుతధిషణ
నిజభక్తజనపాల గజజినోత్తరచేల కరకంజధృతశూల కాలకాల
నిగమాఘుకంఖాణ నీరధిచయతూణ శరధిజాధవబాణ వరకృపాణ
నిఖిలపశురక్షణోత్కంఠ నీలకంఠ । పార్థికృతపంకేజాత జాతశీత
శైలకన్యామనోహార సర్పహార । పాహివిశ్వేశ కాశీశ పార్వతీశ॥ (౫-౧౭౨)

మఱియు నిక్కవి తన రచనమున నెటఁజూచిన సాంస్కృతికము లెచ్చుగఁజేర్చినవాఁడయ్యుఁ బోతనమై నెటనేనియు సొంపు గులుకు నచ్చతెనుంగులం గూర్చిన తెఱంగున కివి పరికించునది:

సీ॥ తలపైనమూఁడుపోకలఁబోవు చదలేఱు సాగితా నొకవింత సలుపుచుండ
వలకేలనిమావ యాఁదలపైఁ జెలంగుచుఁ దెలిమానికపుఁ జెల్వుఁ గొలుపుచుండ
నఱుతనల్లనిమచ్చయల్లో నేరెడుపండువలెనుండి నీలంపుఁ జెలువుఁగూర్ప
అొమ్మనందున వేమొగమ్ముల చిలువతాజందమై యొకవింతయందమొసఁగ
మంచుమలపట్టి తొడపైన సంచునించఁ । గాలిదమ్ములపైన జేజేలువ్రాలఁ
జిఱునగవుపల్కుతోఁగూడి చెలువొనర్పఁ । జెలఁగు మిముఁ గంటిఁ జెట్టలఁ
జీల్చికొంటి॥ (౫-౧౬౬)

చ॥ కలకురులొక్కమాదిరిగ మొగమ్మునఁగ్రమ్మి యఱున్నయట్టిరి
క్కలగుమిఱేని కప్డాక రకమ్మగు చెల్వమొసంగుచుండఁ దా
వలముగఁ దావలమ్ములగు పాములు నొఁదలలూఁచుచుండఁ జిం
దులఁ జలిగట్టుపట్టి కనఁదొ్రక్కెడు నిన్నుఁదలంతు నిచ్చలున్॥ (౫-౧౭౩)

ఇంక నియ్యది మృదుమధురపద గుంభితములై ద్రాక్షాపాక రసములగు సముచిత వృత్తరీతుల నలరారుచున్న వన్నియం దెలుపుటకు.

మ॥ రసనాగ్రస్థలనృత్య దబ్జభవ భార్యాపాదమంజీర యు।
గ్మసుశబ్దంబులొ సత్కటీతట లసత్కాంచీనినాదంబులో।
లసదాత్మీయ చలత్కరాబ్జ కటకాలాపంబులోయన్న హా।
ససశంకన్బొదమించు శంకరుని విజ్ఞానంపు వాగ్గుంఫముల్॥ (౪-౧౦౫)

మ॥ అరవిందంబులదోఁగి యుత్పలసమూహంబందు నర్దాఁగిక।
ప్పురపుం దిప్పలఁదూఁగి చందనపు టామోదమ్మునమ్మాఁగి క।
స్తురినింబున్గునసాగి ఘనవనిచయాస్తోకాంచితామోద సం।
భరితంబై మలయానిలంబెసఁగె నాపప్రీత్యాపమందొప్పఁగన్॥ (౭-౬౩)

ఇట్టి ప్రాచీనకవితాశయ్య పట్టువడిన యీతనికి భాషాంతరీకరణమునఁ గలిగిన నేర్పును గొన్ని యెడలఁ బెంచి వన్నె తేఁజాలిన విధముం దెలియుటకట సమూలముగా నుదాహరించువాఁడను.

మూ:- గిరాంధారా కల్పద్రుమ కుసుమధారా పరగురో।
స్తదర్థాళీ చింతామణి కిరణవేణ్యా గుణనికా।
అభంగవ్యంగ్యౌఘ స్సురసురభి దుగ్ధోర్మి సహభూ।
ర్దిపంభవ్యైః కావ్యైస్సృజతి విదుషాం శంకర గురుః॥

సీ॥ తనవాక్యసద్ధారఘనకల్ప భూమిజాత సుగంధవత్పుష్పధారగాఁగఁ।
దత్సదర్థాళి చింతామణీకిరణ సరోజవేణీ నృత్యరూపగాఁగ।
భంగహీనవ్యంగ్య పాళినిర్జర ధేనుకామదక్షీరోర్మిగణముగాఁగఁ।
నుత్తమరసపాళి నత్తమిల్లెడిగుణావళి లసత్ప్రియాపజలధిగాఁగ।
సకలసజ్జననిచయంబు సంతసిలఁగ। భవ్యగంభీర మృదుకోశపాళిచేతఁ।
బరమకరుణాబ్ధియైన శంకరగురుండు। నాకముంగల్గఁజేయు నీలోకమందు॥
(౫-౩౧౯)

మూ:- రోషానుషంగ కలియాఽపి సుదూరముక్తో।
ధత్సేఽధిమానసమహో సకలాః కలాశ్చ।
సర్వాత్మనా గిరిజయోపహితస్వరూప।
శ్శర్వో నవర్ణయితుమద్భుతశంకరస్త్వం॥

సీ॥ క్రోధామషంగముక్తుఁడవీవు యతివర్యరోషానుషంగ నిరుద్ధుఁడతఁడు।
కలలఁదాల్తువు మనఃకంజంబునందీవు తలనొక్కకలఁదాల్చి చెలఁగునతఁడు।
గిరిజతో నెల్లెడవఱలెద వీవెప్పు డర్ధాంగగిరిజుఁడై యలరునతఁడు।
ధనమన్న వినక మేదినిఁ జరించెదవీవు ధనదునండను గొని మనునతండు।

నీవు శ్రీప్రసన్నవెంకటయోగి నెంతము శ్రేద । మనని నస్పష్టకళంకమునుపటుకాన॥
నోయి మోద్వార నిను నుతించేయుటకును । ఎలూ కెనికి నేనియు నలపిగాయు॥

వెండియు, సీతనివ్యాఖ్యానసరణకుఁ దాసన్నైన పిపుప్రీకరణ ముం దెలుపుటకుఁ బోక ముఖ్యఘట్టమగు 'మంతనమిశ్ర సంవాదము' న నొక్కింతయుఁ గనఁబఱచెద.

మూ:- 'భో భో యతిమ్మానిపతే ఘటస్యార్జీవేశయోర్వాస్తవమైకరూప్యం।
శరుద్ధమంగీక్రియతేహి తర్హి ప్రమాణమేవం నవయం ప్రతీమః॥'

వ్యా:- 'భో భో ఇతిసంభ్రమే వీప్సా, యతిమ్మానిపతే యతిరాజ, జీవేశ్వరయోర్వాస్తవమైకరూప్యం శకదుయప్యద్యంగీక్రియతే తత్ప్రత్యక్షాణాం వయం నప్రతీమః నజానీమః తత్ప్రమాణం నాస్త్యర్థః అయంభావః నహిశ్రుతిమస్తక ముక్తాస్తేప్రమాణం భవితుమర్హతి. శుద్ధబుద్ధోదాసీనతయా పేక్షణీయం బ్రహ్మస్వాత్మభేదధతస్తస్యాః పురుషార్థోపదేశినోఽప్రయోజనత్వ ప్రసంగాత్ కిం చయథా లౌకిక వాక్యాని ప్రమాణాంతరావగతార్థబోధకానినస్వతః ప్రమాణం తథాభూతార్థానువాదకత్వేనశ్రుతిమస్తకస్యానపేక్ష్యలక్షణం ప్రామాణ్యం వ్యాహన్యేత. తథాచ ప్రత్యక్షాది విషయస్య పరినిష్ఠితవస్తునః ప్రతిపాదనాసంభవాత్తత్ప్రతిపాదనేచ హేయోపాదేయరహితే పురుషార్థాభావాచ్ఛ్రుతి మస్తకస్య తత్ప్రమాణత్వాభావేన భవత్సిద్ధాంతే వయం ప్రమాణం నప్రతీమఇతి.'

సీ॥ ఓసంయమీశ్వర వాసిగా జీవేశ్వరులకు నెప్పుడు నేకరూపమగుట।
• మంచిగా నంగీకరించెదరేరందు నలరుసాక్షిగ బ్రహ్మమనవరతము।
దగశుద్ధతన్ను బుద్ధతను నుదాసీనత నొప్పుచుంటనటంచుఁ జెప్పిమరలఁ।
బురుషార్థదముగఁ జెప్పుటను వేదశిరంబులకు నెప్డునప్రయోజకతయునగు।
యవియు మానాంతరావగతార్థబోధ । కంబులగు లౌకికోక్తులగతిస్వతః ప్ర।
మాణవిషయంబుగాఁగ నాత్మన్వచింప । కునికినందుఁ బ్రమాణంబుఁ గనము
మేము॥ (౭-౮౭)

అర్థాలంకారములు:—

ఇంక, 'శబ్దార్థయోరస్థిరాయేధర్మా శ్శోభాతిశాయినః। రసాదీనుపకుర్వంతోఽలంకారాస్తేఽంగదాదివత్॥' అని విశ్వనాథ పంచాననుఁడు వక్కాణించినట్లన్ని కావ్యములం దట్లే 'మాధవీయము'నను నుపమోత్ప్రేక్షాక్షేపదృష్టాంత నిదర్శనాద్యలంకార విశిష్టములగు పట్టులం దెలుఁగుసేఁతయుం జవిచూడఁ దగినది. అందుఁ బ్రధానమును సాధర్మ్యబోధకమునగు నుపమాలంకారమునకు:—

మూ — నన్నమూర్తిరతి పాటలశాటీ। స్నానవేళరుచిరో యతిరాజః।
వాసరోపరమరక్తపయోదా । చ్ఛాదితో హిమగిరేంద్రకూటః॥
కం॥ యతిసర్వజ్ఞుఁడైన శంకరుఁ। డతిపాటలవసనకిసల యాచ్ఛాదితుఁడై।
యతులాభ నెసఁగె సంధ్యా। యతరక్తపయోద వృతహిమాగాగ్రిమటుల్॥
(౫—౧౧౮)
మూ— వారివాహనివహే ప్రతియాతే । భాంతి భానిశుచి భానిశుభాని।
మత్సరాదిగమే శమైత్రీ । పూర్వకాఇవగుణాః పరిశుద్ధాః॥
తే. జలదనిచయంబు చనినంతఁ జదలునందు। శుచిలసచ్ఛోభఁ దారకానిచయ మొప్పె
మత్సరాదులు నశియింప మైత్రి మొదలు। గాఁగలగుణంబులొప్పెడి కరణి నిపుడు
మూ— స్వర్ణదీజలకణాహితశోభా। మూర్తిరస్య నుతరాంపిలలాస। [౫—౧౪౬]
చంద్రపాదగళదంబు కణాంకా। పుత్త్రికా శశిశిలారచితేవ॥
మ॥ దివిషద్వాహినిలోనఁ గ్రుంకులిడి యుత్తీర్ణుండునౌ శంకరా।
ఖ్యవసుధాగ్రిగురుమూర్తిజ్జలకణౌఘాంచత్ప్రభం జెన్నుమీ।
ఱవిధుశీకర సంస్రవజ్జలకణ శ్రీనొప్పు చంద్రోపలో।
ద్భవమౌ బొమ్మనుబోలి చూచు జనులుత్సాహంబునన్నొందగనన్॥ (౫-౧౭౨)

ఇంక నహేతుహేతుభావనావర్ణన రూపాసిద్ధవిషయక హేతూత్ప్రేక్షాలంకారమునకు —

మూ— ఏషనస్పృశతినిష్ఠురపాదై। స్సూక్తిషుతువితీర్ణమపవర్గ్యై।
అస్మదీయమపిపుష్పమనైషీ। దిత్యరోధినళినీపతిరద్రైః॥
తే॥ వీఁడు నిష్ఠురమౌ పాదవితతిచేత। మనలఁ దాఁకుట యట్లుండ మహికొసఁగిన।
మనవిరులఁగూడ హరియించెనని నెడుకోప। మునసరోజాప్తునరికట్టె ఘన
నిచయము॥ [౫—౧౨౫]

అననురూప ఘటనావర్ణన రూపాక్షేపాలంకారమునకు:—

మూ— క్వేమే శంకరసద్గురోర్గుణగణా దిగ్జాలకూలంకషాః।
కాలోన్మీలితమాలతీ పరిమళావష్టంభ ముష్టింధయాః।
క్వాఽహం హంత తథాఽపి సద్గురుకృపాపీయూషపారంపరీ।
మగ్నోన్మగ్నకటాక్షవీక్షణ బలాదస్మి ప్రశస్తాఽగ్రహా॥
ఉ॥ కాలలసత్సుమల్లికల గంధము నొంపఁగఁ జాలునట్టి లీ।
లాలసితంబులౌ గురువిలాసగుణ ప్రకరంబు లేడ నే।
చాలను వీలునుం దెలియఁజాలని బాలుఁడ నేడ నైననా।
పాలక దేశికోత్తమకృపాకలనంబునఁ గంటి వ్యగ్రతన్॥

బింబప్రతిబింబ రూపదృష్టాంతాలంకారమునకు:—

మూ— స్నాతోఽపిసవ్యాకృతిభిఃపురాణైః। కృత్వాఽపినస్తుష్యతుభాష్యకారః।
క్షీరాబ్ధివాసీసరసీరుహాక్షః । క్షీరం పునః కించక మేనగోక్షే॥

తే॥ సరసకవిమతుఁడైరయు భాస్యంకరుండు। నస్మదీయకృతిం దుష్టినంబుఁ గాత।
శ్రీనవారాశివాసియనా శిష్టభుండు। గోష్పమందున్నఁ బాలను గ్రోలుపగిది॥
(౧—౧౯)

పదార్థవృత్తి రూపనిదర్శనాలంకారమునకు:—

మూ- ఉపక్రియ్యస్తోతుం కతిచనగుణా న్యంకరగురో॥
ప్రభగ్నా శ్లోకార్థకతిచన తదర్థాధరచనే।
అహంతుస్తోషుస్తా సహాహాకలయే శీతకిరణం।
కరాభ్యామాహర్తుం వ్యవసితమతే స్సాహసికతామ్॥

తే॥ గురునిగొనముల నుతిఁజేయఁగొండలూని। పద్యపాదార్థమున నె ప్రభగ్నులైరి।
ఇట్టివానినిపినుతింప నేఁదలఁచుట। కరములోనిందు గ్రహియించు కరణి
కాదె॥ (౧—౨౭)

మఱియు, నమూలవర్ణనములుం గలవనుటకు నందు నానార్థ సంశ్రయంబగు శ్లేష పొందుపఱచినరీతియుం గనుఁడు.

సీ॥ సుమహితామోదవ త్సుమనస్సమూహంబుచే సంతతంబు భాసిల్లుదాని।
శ్రుతిచయంబునకు సమ్మతములౌవాక్కులఁ జెప్పు సద్ద్విజరాజి నొప్పుదాని।
మహితజీవనభాసమానమై మూడనొ సరసులగుమితోడ వఱలుదానిఁ।
నమ్రితనలరారి నానాశ్రితేష్ట సంధాయి భూజనులచేఁ దనరుదానిఁ।
బురవరోపాంతవనిని శంకరయతీంద్రుఁ। డెల్లవైపులఁగనుఁగొనియుల్లమందుఁ।
బురవరంబును గాంచినప్పుడు వహించు।తోరపుందుష్టినందె బుధుండుగాన॥
(౭—౫)

ఇందలి కొన్ని పదములు శ్లేషకుఁ బేర్వడిన రామరాజభూష ణుని శ్లిష్టరూప కోల్లేఖాంగాంగిభావసంకర విలసితపురవర్ణనమును మదికిఁ దెచ్చునవగును.

సీ॥ వరసుమనోభవ్యతరుల కావాల మత్యలఘుకలాపాళికలకు బరణి।
సరిలేనితెలిముత్తెసరుల కొటారుకల్యాణ పరంపరల తొలుదీవి।
సురుచిరమణుల కాకరసీమశ్రుతి హితభాషితద్విజకోటి పట్టుఁగొమ్మ।
సరసులకారామ సరణిశ్రీరంగ గేహక్రీడవాసినికాటపట్టు।
వెలయునావరణాంబు సంసీతహాట। కాండ మోహదపరఘావృతాంఘ్రినజ్రి।
దంతురప్రాంత గంగానిరంతరాగ్రి। భూరిచరణంబధిష్ఠానపురవరంబు॥

రమణీయములగు నలంకారవిశేషము లిట్లెన్నెనియుం గలవు. కవియట్లు శాంతరసప్రధానమయి వైదర్భరీతిని విరాజిల్లు నీపొత్తమునఁ దత్తద్రసము లొప్పించినచొప్పును విమర్శించుటయుఁ గైశి క్యాదివృత్తులు నోజః ప్రసాదసుకుమారతార్థ వ్యక్త్యుదార త్వాది

కావ్యగుణంబులు సోదాహరణంబులుగా నిరూపించుట యు మొదల విడిచి నింకగ్రంథవిస్తరమగునని యభిరూపశేఖరులపై నాభార ముంచి యింతియుం దుదిగల చిత్రబంధగర్భ కవితాచమత్కృతిం గూర్చి యించుక ప్రస్తావింతును.

బంధగర్భకవిత:—

'కావ్యాంతర్గడుభూతాయాం । బహునేహ ప్రపంచ్యతే।
రసస్య పరిపంథిత్వా । న్నాలంకార ప్రహేలికా॥'

యనునట్లు రసజీవితములగు ప్రబంధములం దరుచుగాఁ జిత్రబంధాదుల సంధింపరు. కాని చమత్కారమునకును వైదుష్య ప్రకటనమునకును బ్రౌఢకవిరాజులు మాఘ ప్రభృతులొకికదీపింప నందందవి పొందుపఱచి నిజశిల్పకల్పనా ప్రాచుర్యము కావించుట తద్జ్ఞులకు విశదమేకదా! ఈకవివర్యుఁడు నట్లు, దిగ్విజయానంతర సకలేశస్తుతియందును నవతారపరిసమాప్తికగు విబుధాగ్రేసర శంకర స్తవమునను దనకుఁ గలిగిన యందలి నేర్పుకొంత యగపఱచినవాఁడయ్యె. అదియుం బ్రశంసార్హమేకదా!

దోషములు:—

ఇంకఁ బ్రబంధకవిత నెంచఁబడిన యీ రెండింటిలో నిట్టిది పద్యరూపమున రచింప నేమిటికని కొందఱనవచ్చును. మఱియు, వేదాంతరహస్యోద్బోధనము గీర్వాణమున నుండ నది సులభగ్రాహ్యముకాదనిగదా తెలిగించునది, అట్టియెడ నీ పేటపెనుఁగున నున్న సంతసమేలాయె. మఱియు, నిగూఢసాపూరిత మనోవచ్చ లకును రసోద్దీపక భావగర్భిత కవితాగీతులకును దూరమూయె. కావున, వచనరచనమునే మేలయ్యెడిదని తోఁచునన్నచో, పైఁగ నింపుఁ గొలుపు గద్యపద్యాత్మకముగా నొనరింపఁబడిన కొలఁది నిర్వచనమే యయినది. అది రుచిభేదము. కాక, యా ధ్యాత్మికచింత మొదలనలెంగాని యిదిమదికెక్కించికొని గణబద్ధత యక్కునా? శైలి సులభమేయాయె. కాదంమరా, వచనకృతు లిదవఱకేయుండె. ఇదియే పై మొట్టు. ఇందు నెం దేసఁగలివిసంచని

కొండతికిఁ గ్రమముగా యథామూలసారగ్రహణైకపరత కవకాశ మొదవించినదైనఁ గానగుఁగదా! ఇంతకు 'మహాజనో యేన గత స్సపంథాః' అని యిట్లు కావ్యరూపమునఁ గావించెననికోఁదగినది.

అయిన నిందప్రియుక్తాది పదగతదోషములుగాని, 'శబ్దహీనా'ది వాక్యగతదోషములుగాని, 'యపార్థ' ప్రభృతి కార్థదోషములుగాని కలవా యనుట కేతద్గ్రంథపరిష్కరణాదికమున నెక్కువగాఁ బాల్గొన్న నాకన్నఁ బ్రాజ్ఞావతంసుల బుద్ధియే ప్రమాణము. 'హేమ్నస్సంలక్ష్యతే హ్యగ్నౌ । విశుద్ధిశ్శ్యామికాపివా' యను నట్లికావ్యరత్నము తచ్ఛాణోల్లీఢంబగు తఱింగాని దోషవిరహితత్త్వము నిరూపింపఁగాదు. కాని, స్థూలదృష్టిని, 'పాదపూరణమాత్రం యత్తన్నిరర్థక ముచ్యతే' యనునట్టివి మాత్రము సమస్తపదములను వ్యస్తములను గానుపించితీఱునని మాత్రము చెప్పఁగలను.

ఇంక, ఛందోవిషయమున నఖండయతి యాధునిక కవిసమ్మతినెటనేని గ్రహింపఁబడినది. మఱియు.

'ముఖ్యపంచకమనుచుఁ జె ♦ ప్పఁగురశస్త' ౧౦—౫౩
'శాస్త్రములనొసంగిన యయ్యత ♦ పునకు నెల్ల' ౧౦—౫౮

మున్నగు పెక్కు తావులఁ బోలింపఁ గాకున్నను 'పు' 'ము'లకు మైత్రి కాననౌను. కాని, 'ముత్తెపు ఝల్లరులతోడి ♦ బుజ్జటకొమ్ము' లెఱిఁగినవారికిది క్రొత్త కాదుకదా. మఱియు, 'ర' 'ఱ' ప్రాసమునుగలదు. కవిజనాశ్రయమున,

క॥ నణలను రెండక్షరముల । కును నడిఁ బ్రాసంబుఁ బెట్టుకొనవచ్చుఁ గృతి ।
న్వినుః రఱల కట్లపెట్టం । జనులకేల ♦ శేజమరయ సర్వజ్ఞనిధీ॥

యని తోఁపఁజూపఁబడియున్న దేయూఁమె. 'నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్' అను నాంధ్రశబ్దచింతామణి ప్రోక్తసూత్రానుసారముగా,

'ఉ॥ బమ్మెరపోతరాజ కృతభాగవతంబు సలక్షణంబుగా
కిమ్మహినేమిటం గొదవయెంతయు నారసిచూడఁగాను రే ।
ఫమ్ములఁ దాలునుంగలిసి ప్రాసములైన కతంబునంగదా ।
యిమ్మల నాదిలాక్షణికులెల్లను మానిరుదాహరింపఁగన్॥'

అని పోతనకైతనెంచిన యప్పకవి తానే, 'కేరు, చేరు, తాఱు, దూఱు,' ప్రభృతులం గూరిచియుండెనాయె. ఇతరులమాట చెప్పనేల? నన్నయపెట్టినదే భిక్షమగుట నాతనివిడిచిన నిఁకఁ దక్కిన తిక్కనాదులందు లఘ్వలఘురేఫమైత్రి కూర్చనివారే యరుదేమో! ఇట్లు మహాకవి సమ్మతివడసిన వానిని దోషములుగాఁ బరిగణింపనేరాదు. కావున, మొత్తముమీఁద నిది యుత్తమ కావ్యములం దొక్కటిగాఁ బరిగణింపఁబడఁదగినదే యననౌను.

ఇంకఁ గథాసందర్భములందెటనైన మదికిఁ బొడకట్టఁదగు నసంగతాంశములంగూర్చి ముచ్చటించికొందము.

(i) ఇందు మండనమిశ్రజననీజనక సంవాదమునఁ బ్రాస్తావికముగా నొదవిన రుక్మిణీపరిణయకథాసందర్భమున నిట్లుకలదు.

తే॥ ద్వారకావిభుఁడైన యాశ్రీరమణుఁడు । తీర్థసేవాచ్ఛలంబునఁ దిరుగుచుండఁ।
కుండినేశుండునా భీష్మకుఁడు తనదు । తనయనొసఁగె రుక్మిణిఁదడయకిడఁడె॥

(3—౮౬)

ఇది ప్రసిద్ధగాథకు భిన్నముగదా. ఎట్లనిన, శ్రీమద్భాగవతమున,

'రుక్మీతు రాక్షసోద్వాహం । కృష్ణద్విడసహత్ స్వసుః
పృష్ఠతోఽన్వగమత్కృష్ణ । మక్షౌహిణ్యా వృతో బలీ॥' యిందులకు,

'వ॥ రుక్మియనువాఁడు కృష్ణుండు రాక్షసవివాహంబునం దన చెలియలిం గొనిపోవుటకు సహింపక నేకాక్షౌహిణీ బలంబుతోడ సమరసన్నాహంబునం గృష్ణుని వెనుతవిలిపోయె.' పోతన

ఇట్లుండ, మూలగ్రంథమగుమాధవీయమునందు మాత్రము,

'నైవంనియంతు మనఘేలేవశక్యమేశ । త్రాంరుక్మిణీంయదుకులాయ కుశస్థలీశే ।
ప్రాదాత్సభీష్మకనృతః ఖలు కుండినేశ । స్తీర్థాప దేశమటతే త్వపరీక్షితాయ॥'

యని యేలకో తద్భిన్నముగాఁ గలదు. దీన మనగ్రంథకర్త మూలానుసారియయ్యెననిమాత్రము తెలిసికోఁగలము.

(ii) కుమారిలభట్టు నగ్నిప్రవేశమును, వ్యాసజైమిన్యాది సందర్శన విషయమును జారిత్రిక సమ్మతి వడయుట దుర్ఘటము. ఇదియుమూలస్థమే. ఏమైననవతార పురుషుఁడగు శంకరుఁ డిచ్ఛామాత్రమున నిజమనఃఫలకమున వారిని మూర్తీభవింపఁజేసి కోఁజాలి యుండుననని కొందము. ఇంతేకు, జిజ్ఞాసువులు సూక్ష్మ

ముగా జ్ఞప్తినుంచికొని మననము సేయు వీలుగాఁ దత్త్రత్రోక్తము లయిన సిద్ధాంతసూత్రములకు భగవత్పాదులు నిజభాష్యవిరచన మునఁ జైతన్యమొదవించి మెప్పువడయఁ జాలిరని నచ్చఁజెప్పుట కల్లభివర్ణింపఁబడి యుండనోపునని యైన సరిపెట్టికోఁ దగినది.

(iii) ఇంక, నవమాశ్వాసమునఁ గల నాచికేతోపాఖ్యానమునఁ దజ్జనకుఁడు గౌతముఁడని (౫-౨-౨) కలదు. శ్రుతులవల్ల భృగువని తెలియనౌను. ఇది పర్యాయసంజ్ఞకావలయు.

(iv) తుదినుష్ణకుండ నిర్మాణము కేదారమునందని కలదు. యాత్రికులు కొందఱు బదరికాశ్రమమునఁ జూచితి మందురు. గంధకపు గను లెటనుండిన నటఁ గాననౌను లెమ్మని కొన్నఁ బోవును.

అరయనరయ నింకేనెరసులయిన దొరకినదొరకుఁగాక. ఇంతేవియు గ్రంథ ప్రాశస్త్యమునకుఁ గొఱంత తెచ్చునవికావు. ఇంతకు నవిద్యాక్షతియే ఫలముగాఁగల యీ కోశావతంసమునకీ స్వల్పభేదములవలన నెట్టి కొదవయు నొదవనేరదు.

ఉపసంహారము:—

ఈకృతి తన్నాయక గుణగుణ చరితాభివర్ణనాదికమున కనువయిన శయ్యాపాక వృత్త్యలంకారాది బంధురంబయిచ్యుతసంస్కారాది దోషబహుళంబుగాక,

'సారశ్లేషవిశేష చిత్రపరిణామోదాత్త సదూపకై ర్వ్యాఘాత వ్యతిరేకవద్భిరుపమిత్యర్థాన్తరన్యాసదృష్టాంతకైః।
ఏతైరర్థనుదీవరేణ ఘటితైస్సమ్యగ్గుణోజ్జృంభితైః
శ్లిష్టోపైర్వివిధై రలంకృతిగణై రమ్యా రసోరాజతే॥'

యనునట్లు రససింధువై, సహృదయ హృదయాహ్లాదసంధాయకంబు కానోపు ననుట కింతయు సందియములేదు. ఇట్లు సాక్షాచ్ఛంకర పవిత్రగుణాభివర్ణన రూపమయి యద్వైతార్థ ప్రతిపాదక మహాకావ్యమై, కవితారీతిని బోతన పాదచ్ఛాయలఁద్రొక్కఁజాలినందులకు నాతఁడన్నమై,

ఉ. "ఐమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులు
న్సొమ్ములు కొన్నిపుచ్చుకొని చొక్కి శరీరముఁబాసి కాలుచే
సమ్మెటపోటులంబడక సమ్మతి"
శ్రీసకలేశ్వరార్పణం
బిమ్మహినీతఁడిట్లు పొనరించుట మించుఁదరించు నెంచఁజోఁ॥

చ. గురువిజయానుసారి బుధకుంజర మాధవకర్తృకంబు శం
కరవిజయం' బిటు తెలుఁగొనర్చె మృదూక్తుల, భక్తియుక్తతా
వరమతులారా! మామిడిపాటికులీనుఁడు సుబ్బరాయఁడా
దరము మెయిగ్గనుండగుఁ గృతజ్ఞుఁడు విజ్ఞలసద్గుణజ్ఞతన్॥

ఇట్లు,
ప్రాజ్ఞజనవిధేయుఁడు,
నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి

బందరు,
20-5-31.



ఓం

శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః

శ్రీ శంకర విజయము.

ప్రథమాశ్వాసము.



కాత్యాయనితో మహోన్నగతమై ♦ చెన్నొందు పె
న్నద్దిపై । నేకత్వంబున నొప్పి కంజభవల ♦ క్ష్మీ
శేంద్రముఖ్యామరా । నీకంబెంతయు భక్తితోఁ
గొలువ ని ♦ ర్నిద్రామకంపేశ ణా । స్తోకానంద
ములం జెలంగు సకలే ♦ శుంగొల్తు నెక్కాలమున్॥

శా॥ క్షీరాంభోనిధి మధ్యభాగమున భో ♦ గిశ్రేష్ఠసచ్ఛయ్య ను ।
స్మేరంభాసన ముంజె సంగ వరల ♦ క్ష్మీ స్వాకమందూని వి
స్తారామోదకరోక్తులం బలుకుచుం ♦ దచ్చిత్తకంజంబుఁ జే ।
న్నారంజేయు రమాధవుం గొలుతు ను ♦ ద్యద్భక్తితో నెప్పుడున్

ఉ॥ ధారకు, లోకసంచయ వి ♦ ధాతకు, భక్తహృదీప్సితార్థసం।
ధాతకు, సత్తపస్విజన ♦ తాపరదాతకు, సత్యలోకసం ।
త్రాతకు, నారదర్షివర ♦ తాతకు, నిస్తులవేదసంచయా ।
ధ్యేతకు, వాగ్వనేతకుఁ గృ ♦ తింగృపఁ బ్రోవనతుల్ప్రొనర్చెదన్॥

మ॥ అగజాతానన వారిజాతమున కౌ ♦ పర్యుండు విఘ్నాద్రిభే ।
ది, గజాస్యుండు విఘాతభక్తదురితో ♦ ద్రేకుండు; లంబోదరుం
డగభేదిప్రముఖామృతాశనుతుఁడా ♦ హారీభవన్మోదకుం
డగు విఘ్నేశుఁడు మన్మనశ్శ్రుతమున ♦ హ్లాదప్రదుం డయ్యెడున్॥౪

చ॥ మనమున నెప్పుడుందలంతు ♦ మంగళ నాదవిలాసమైన, వీ
ణను, నొడిఁబెట్టి తుష్టినిడ ♦ నారతమున్ స్వకరాంగుళిన్ గల ।
స్వనమొలుకంగ సుస్వర వి ♦ భాస్వర కంఠరవంబుఁ గూర్చిమీ ।
టునిఖిలలోకమాతను బ ♦ టుశ్రుతిగీతను వాగ్విశుద్ధికిన్॥ ౫

సీ॥ శ్రీమదద్వైతదే ♦ శికపాదసంస్తవా; ర్జితసుకృతౌదార్య ♦ యుత
యును నురు । తరదయాభిఖ్య సు ♦ ధారసకలిత వి; క్షణరక్షిత
బుధలో ♦ కయగు శార । దాంబ, నటద్విహా ♦ పాకసమున్నత
మకుటాగ్రిని సరిన ♦ స్మహితగగన । గంగాఝరీతరం ♦ గ చయ
కోలాహల; మవఖండి పాండిత్య ♦ మంజితయగు॥

గీ॥ సూక్తిధారను గమనను ♦ రక్తితోడ । నాదు నాలుకకొసయను ♦
నవ్యపంచ । ముఖసదాసనమును రయ ♦ ముసఁదగుగతిఁ జేర్చి
గాపుతి నను ధన్యుఁ ♦ జేయుఁగాత॥ ౬

గురుస్తుతి.

సీ॥ నారాయణుఁ జతురా ♦ నన వసిష్ఠమునీంద్రు; శక్తిమహర్షివరుఁ; బరా
శరమహర్షి । బాదరాయణముని ♦ ప్రవరు శ్రీశుకయోగి; విభు
గౌడపదుని గో ♦ విందతీర్థు । శ్రీశంకరార్యదే ♦ శిక సార్వ
భౌముని; బద్మపాదాభిధా ♦ ప్రథితగురుని। ఘనుని హస్తామల ♦
క ప్రఖ్యనవఘు, దో; తక విఖ్యసంయమి ♦ ప్రకరధుర్యు॥

గీ॥ ధీమదభివందితుఁ సురను వా ♦ ర్తికవిరచయి । తయును సురేశ
గురుని మ ♦ తీయు నితరుల । జ్ఞానదాయకులైన యు ।
స్మద్గురువుల । నిరతమును భక్తి మ్రొక్కి ధ్యా ♦ నింతు నెదను॥ ౭

శా॥ "రారా! నాయన! యంచు నెక్కుడగుగా ♦ రాబంబు సంధించి నై
జోరుస్థాయిగ నుంచి చెప్పెను నే ♦ ప్రొప్పారఁగాఁ జెప్పిన
స్థిరుం జేసిన వేంకటాచలపతి ♦ స్థిరసద్గణా స్తప్యనా ।
శారాజ్యప్రతిభు స్సుహ త్తముని మ ♦ త్స్వాంతంబునం డెంచెదన్॥

కం॥ కొలుతున్ మద్గురుఁగుప్పా । కులదుగ్ధపయోధిపూర్ణ ♦ కువ
లయహితు; ని । స్తులు నిస్సర్వకళాకరు । నలఘున్ శ్రీవేంక
టేశ్వ ♦ రాభిధువిబుధున్॥ ౯

చం॥ ధరణిఁ జతుర్విధాగ్రకవి ♦ తా వనితాహృదయంగమంబుగా।
సరసముగాఁగఁగబ్బములఁ ♦ జాల రచించివిరించిఁబోలె భా।
సురయగువాణినిన్వశఁగ ♦ సూరులుమెచ్చ నొనర్చికొన్న వి।
శ్వరగురుఁబూరుషోత్తమబు♦ధప్రవరున్భజియింతు భక్తితోన్॥ ౧౦

మ॥ తనయాత్మోద్భవుసందున న్వజలు నే ♦ దాక్షిణ్యమద్దానితో।
ననువీక్షించి మెఱుంగువెట్టఁగనుచుం ♦ దప్పుల్కృతిం దెల్పిన ।
న్ననుధన్యుంబొనరించు నాదెసకులేం ♦ దుంబూరుషోత్తంసు స।
జ్జనగణ్యుం గవివర్యధుర్యుఁ గరుణా♦సారున్ప్రశంసించెదన్ ॥౧౧

మ॥ నాకుందమ్ములులేమి నీవెసుమి యె ♦ న్నందమ్ముఁజూదంచు న।
స్తోకంబౌకృప నాపయింబఱపి యెం ♦ తో శ్రద్ధమైఁబూని నా ।
దౌకబ్బంబుననున్న తప్పులను బా ♦ యంజేయఁ దోడైన వి ।
ద్యాకుత్కీలము సత్కవిందలతు మే ♦ ధాదక్షిణామూర్తినేన్ ॥

శా॥ ఆదిన్నాకుజు బాపరాయణుని, ని♦ త్యంబైన సద్భక్తిఁ గా
ళీదాసు న్భవభూతి, బాణు, శుకు, గీ ♦ ర్లీలావిదీశానులన్ ,
వైదుష్యంబు మఱెన్ విరాజిల సమా ♦ వాకంబు వాకొందు నా
కేదోషంబులు లేకపోవుటకు సం♦ హృష్టాంతరంగంబుతోన్॥ ౧౩

చం॥ తొలుతఁ దెనుంగు బాసను బు ♦ ధు ల్కడు మెచ్చఁగ భార
తాదులన్ । లలితగతి న్రచించి విపు ♦ లంబగు పేర్మిని
మేలు నెల్లను । ర్త్యులకు నొసర్చి యారవివి ♦ ధుస్థిరమా
యశమ్ముఁగడించి ధ । న్యులయిన సత్కవీంద్రుల న ♦ నూన పు
భక్తి భజింతునెప్పుడున్॥ ౧౪

అవతారిక

సీ॥ శ్రీమాన్యమైన పూ ♦ ర్ణా మహానదిచెంతఁ; గాలట్యభిఖ్యాని ♦ ఖ్యాతమైన । వరపురంబున శివ ♦ గురు మహీసురవరు; గర్భ
శుక్తికి మౌక్తి ♦ కంబనంగ । జనియించి పంచమ ♦ సమకృత
వ్రతుఁడౌచు; సకల వేదంబుల ♦ సారమరసి । సంసారమునుఁ బాసి ♦
సన్యసింపఁదలంచి; జననిచే నెట్టులో ♦ యనుమతిఁగని!

గీ॥ యతితఁ దాఁజెంది కుమతాగ ♦ వితతినెల్ల । సూక్తివజ్రంబుచే
నంత ♦ మొందఁజేసి । సుఖకరాద్వైత విద్యనే ♦ సూరివర్యుఁ ।
డలరఁజేసెనొ యాశంక ♦ రార్యుఁదలఁతు॥ ౧౬

ఉ॥ శ్రీగురుదేవపాద సర ♦ సీరుహ యుగ్మము నాత్మ నిల్పి మ;
ద్వాగురఁబోలు దుర్భర భ ♦ వంబును ద్రెంపఁగ నుందలంచి ధా;
త్రీగురు శంకరార్యుని చ ♦ రిత్రపు సారము గ్రుక్తికెక్కఁగా;
నాగురు సత్కృపేక్షణము ♦ నన్ రచియించెద నాంధ్రభాషలోన్॥

ఆ॥వె॥ కొద్దియద్దమందు ♦ కొ[illegible]గాఘటానితతిఁ జూచునట్టి ♦ విధ
ముగాను । చిన్నిపొత్తమందు ♦ శ్రీశంకరాఖ్యాన । కసంచయం
బుఁగనుఁడు ♦ సరసబుధులు॥ ౧౭

గీ॥ అధికరుచినొప్పుమధురమై ♦ నవ్యమైన।చవిని గలిగింప రుచినొం
దు ♦ జతను గూర్చు । విధముగా బూర్వసత్కవి ♦ విమలపద్య ।
ములను మత్పద్యసంవేశ ♦ ముంబొసంగు॥ ౧౮

గీ॥ సరసకవినుతుఁడైయు భా ♦ ష్యంకరుండు।నస్మదీయకృతిం దుష్టి ♦
నందుఁగాత। క్షీరవారాశివాసియౌ ♦ శ్రీవిభుండు । గోష్టమునందున
బాలరు ♦ బ్రోలుపడిది ॥ ౧౯

గీ॥ క్షీరవార్ధిఘుటకినిని ♦ స్మృతసుధామ । కారిమాధురినలరువా ♦
క్సారమున ఘ, టించునరిమించెనుశ్రీసంయ ♦ మీంద్రుఁడగు।
హృదయశోధకమా యశం ♦ బెన్నఁదలఁతు॥ ౨౦

ఉ॥ కాలలసత్సుమల్లికల ◆ గంధము నొంపఁగఁజాలుకట్టి లీ।
లాలసితంబుతో గురువి ◆ లాసగుణప్రకరంబు లేడ నే।
చాలునువీలునుం దెలియఁ ◆ జాలనిబాలుఁడనేడ, నైననా
పాలకదేశికోత్తమకృ ◆ పాకలశంబునఁ గంటినర్థతన్॥ ౨౧

సీ॥ మిగులఁజంచలీ యనఁ ◆ దగులచ్ఛియనునటి; చేసెను నాట్యం
బు ◆ చేఁబ్రమత్తులై సుజనులఁగధ ◆ న్యాత్మ్యలఁగాఁగ భా;
వించుకొనెను నవి ◆ వేకులౌస। రాధములదగు క ◆ థాధోరణి
యను క; ర్దమముచే మిగులవ్యా ◆ ప్తమగు నాదు, నుడిని నిత్త
ఱిని ఘ ◆ నుండగు శ్రీశంక; రగురునిదగు విహా ◆ రమునఁ
గ్రాలు॥

గీ॥ నట్టి విమలోద్యశంబను ◆ నబ్ధివారి। ఝురిని వేగమొకడఁగి సం ◆
సారపాశ। మునొగిఁద్రుంచెను గురుకృపఁ ◆ బొందినిత్య। హర్ష
భరితాంతరుండనై ◆ యలరుచుందు॥ ౨౨

సీ॥ పరికింప గోడాళిలి ◆ పట్టితో గార్దభీ; శృంగంబుతో సాటిఁ ◆
జెందఁదగిన। నీచభూపతులవౌ ◆ నిక్కంబుఁ బేర్మియు; శౌర్యం
బు, క్షమయు నౌ ◆ దార్యము ధృతి। మున్నుగాఁగల గొనం ◆
బులఁ గొనియాడుట; యనియెను మర్గంధ ◆ మునఁగఁజెడి।
నట్టి నావాణి ని ◆ ష్పట్టున ముజ్జగం; బనెడురంగస్థలం ◆ బున
నటించు॥

గీ॥ నట్టి శ్రీశంకరార్యసం ◆ యమివరేణ్యు। కీర్తినర్తకిమెయిచుండి ◆
క్రిందఁబడిన। చందనపరాగ పుంబట ◆ లిం దగుగతిఁ, బరిమళిం
పంగఁజేసెదఁ ◆ గరము నియతి॥ ౨౩

గీ॥ చంద్రశేఖరగురుపుఁడౌ ◆ శంకరార్యు। సత్కృపాస్థేమపూర్వర్వా ◆
సరసవాక్సు। మంబు, బుధరాజికామోద ◆ దంబు, శంక।
రార్యవిజయాఖ్యకల్పాగ ◆ మ వనినలరు॥ ౨౪

చం॥ సపగమభాచ్ఛకస్తురెని ♦ జాలవటంచుమహింపిచి కల్పభూ।
నపువిపులంపుగంధముచు ♦ నవ్వచుఁ జందనహేళనంబుఁ దా।
విపులముగానొనర్చి బహు ♦ విస్తృతిసందిన మాధవార్యవా।
కృపటుతగోవృష్మేచ్ఛగతి ♦ శోధనముంబొసరింత్రుకాకవుల్॥ ౨౭

ఉ॥ ఐననుఁ జింతలేదు సద ♦ యాంతరుల న్వసదుక్తిమహోక్తికా।
దాచలు, నార్తరక్షణులు ♦ ధన్యులు సత్పురుషోత్తముల్గలా।
రైన సనుగ్రహాంబునిధి ♦ యాశ్రితపోషకుఁడు న్మహాసుధీ।
శానుఁడుశంకరార్యపర ♦ సద్గురుఁడం దెడుమోదమిమ్ముగన్॥ ౨౮

గీ॥ గురునిగొనముల నుతిఁజేయఁ ♦ గొండజూని। పద్యపాదార్థ
మువనె ప్ర ♦ భగ్నులైరి। ఇట్టివానిని వినుతింప ♦ నేఁదలఁచుట।
కరముతో నిందుగ్రహియించు ♦ కరణి కాదె॥ ౨౯

ఉ॥ ఐనను మూకు నాకకవి ♦ యట్టులొనర్పఁగఁజాలి దుగ్ధపా।
థోనిధివీచికానిచయ ♦ దూషణఁ జేసెడుదేశికాచ్ఛవీ।
జ్ఞానిచయంబు నాపయిఁ బ్ర ♦ సారతనందఁగ నింకశంకలే,
దానిపుణుండెచెంతఁదగి ♦ యంతయుఁజేకుఱఁజేయుఁగావునన్ ౩౦

మ॥ తలఁపన్ శంకరసద్గురూత్తమ చరి ♦ త్రంబేడ నేనేడ ని,
య్యిలలోఁజూడవరాకి నేమిటికి న ♦ న్నీరీతిబంధింతు రెం,
దులకై కీర్తిఁ జిరార్జిత స్జలధియం ♦ దుం ద్రోతురీరంచుఁ జం।
చలమైపర్వెడు వాణిఁబట్టి గురునెం ♦ చంగా విధింత్రంచితుల్॥ ౩౧

సీ॥ కవయితఁజూడ నా ♦ గమపాళికంతకు; నిర్మలభానంపు ♦ నీటుఁ
జాటుఁ। గావ్యంబుఁబరికింపఁ ♦ గల్పాగముంబోలె; నిఖిలేష్టదం
బయి ♦ నెగడుచుండు। నేతనీక్షింపంగ ♦ భూతలంబున నద్వ;
యామృతంబును జిల్కి ♦ నట్టి ఘనుఁడు। లసితేషణోడఁద ♦ ద్రస
మునీక్షింప బ్ర; హ్మానందమిడునట్టి ♦ దై చెలంగు॥

గీ॥ నట్టిశంకరవిజయంబు ♦ నాంధ్రమందు। నాంబుజుందలి భక్తిర ♦
సంబుచేతఁ । జెప్పఁబూనితి సాహస ♦ మువ్వతిల్లఁ । గాని
పాండిత్య గర్వంబుఁ ♦ బూని కాదు॥ 30

చం॥ చరితము సారవంతమఁట ♦ శంకరుఁడందుకు నేతయంట సం।
సరణముఁ బాపఁగాఁ దగిన ♦ సత్పథమొప్పునదంట యాసుధీ ।
వరులకనారతమ్ముగనిదె ♦ వర్ణ్యమఁటట్టి మహేశరూపశం ।
కరగురుగాథ నాంధ్రమునఁ ♦ గల్పనఁజేసినఁ గానెథన్యుఁడన్॥ 31

చం॥ అనిమదినెంచి మత్పితయు ♦ నై గురుఁడై తగువేంకటాచలే।
శుని నురుభక్తిమ్రొక్కి పర ♦ శోభితవాక్కులఁగ్రాలుపెద్దల।
న్వినయమున న్నుతించి యతి ♦ వేలకృపార్థునినొప్ప దేవుని।
కొను బలుకంగఁబూనితిని ♦ గానియెడంబలుకంగ నేర్తునే!॥ 32

ఉ॥ అంబుజగర్భరాణి, శ్రుతి♦హర్షదకచ్ఛపిపాణి, వర్షకా।
లాంబుదనీలవేణి, యమ♦రావళినన్నుతవాణి, భక్తనా।
రంబునుతింపఁ గోర్కెల ని♦రంతరమిచ్చెడుచారువాణి, నా।
కుంబలునూర్దవంపుఁబలు♦కుంగృపసేయుముదేవి! మ్రొక్కెదన్॥ 33

కం॥ కాకవులనవరతంబును । నేకడనోచేరి దోష ♦ మే కైకొంద్రా।
కాకులరీతిని, వారల । వాకొనకిఁక వలయుదాని ♦ వాకొనఁ
దలఁతున్ ॥ 34

కం॥ అని సుజనావళిఁబ్రార్థన। మునుజేసి యనంతరంబు ♦ మూర్ఖని
కారం, బొనరించి శంకరార్యుని । ఘనచరితముమ్రాయవంశ ♦
గౌరవమెంతున్ ॥ 35

కవివంశవృత్తాంతము.

సీ॥ బ్రహ్మవిద్యపరం ♦ పరవరిష్ఠుండునను; బ్రహ్మిష్ఠుఁడనునుముని ♦ప్రవ
రుఁడౌనగు । శాండిల్యమౌని వి ♦ శ్వమున రాణవహించె; నస్మ
త్కులంబున ♦ కతఁడెకర్త । బోధించెసచ్ఛిష్య ♦ పుంజంబునకు
నాంగ; నిగమపదార్థముల్ ♦నియమమునను । గులపతియయ్యెనే♦
కుడు భక్తిమునికోటికి; తనయాంచనొందలఁ ♦ గొనిభజింప॥

గీ॥ ప్రవిమలాష్టాంగయోగ వి • భాసురుండు। సురుచిపోషసుఁడాత్మ
వి • ద్యోపదేష్ట। పరమకరుణాఢ్యుఁడేమునే • వ్వన్యగోత్ర। జుల
మునువినీతులము మహీం • సురులమునుఁడి॥ ౩౬

కం॥ వైదికులవియాపస్తం। బోదీరితసూత్రగులని • యును నెలనాఁడ
న్భేదముక్రమమున నిల సం। పాదితములు భమ్మిడిపాటి•వారనఁగఁ
దెగల్॥ ౩౭

సీ॥ గోవిందరామాభి • ధానిరాజతుఁడై న; భూసురుఁడావంశ •
మునరహించె। సదమలాచారభా • స్వరుఁడును నిగమజ్ఞుఁ; డు
నమలచేతస్కుఁ • డునయిచెలఁగు। నన్నిగ్జుచకు సక్ర • మా
మ్నాయపారగుఁ; డనిశసత్కర్మసా • వనుఁడునైన। వేంకటా
చలపత్య• భిఖ్యుఁడొందుదయించె; సావిత్రసన్మంత్ర• జాపకుండు॥

గీ॥ సతతపతిపాదపూజనా• సక్తచిత్త। యును సుగుణరత్నఖనియునై •
యొప్పులక్ష్మ। మాంబఁ బరిణయమయ్యె శ్రీ • హరికమాంబఁ।
బరిణయంబైనపగిది నా • భవ్యగుణుఁడు॥ ౩౮

శా॥ ఆలక్ష్మ్యంబికఁబత్నిఁగాఁగొని ప్రహృ•ష్టాంతస్కుఁడై గార్హ్య ధ।
ర్మాలిస్నిల్పుచు నాబుధుండతిథి సే • వాసక్తిమైఁగ్రాల స।
చ్ఛీలాఢ్యుల్సుతులిర్వురాఘనుకుఁ • శ్రీశూలికిస్సన్మహో।
ద్వేలుల్మున్న గజాస్యషణ్ముఖుల మా • ర్దింగల్గిరంచున్మహిన్॥

కం॥ పితృభక్తిగలిగి సుజన। స్తుతిపాత్రగుణాఢ్యులయి య • శూ
న్యసుహృత్వ। స్థితిని మహాఁబేంయాభి। ఖ్యతి కేషయవిఖ్యాతత
గఁ గాంచిరి వారల్॥ ౪౦

గీ॥ క్రమతసంస్కృతులగుచు స • క్రమఘనమగు। శ్రుతిని సాంగ
ముగాఁగగు • రుసవిధమున। నిష్ఠఁబఠియించి రమలవి•నీతివఙలఁ
బేరయమనీషి శేషయా • భిఖ్యబుధుఁడు॥ ౪౧

ఉ॥ పిచ్చమసాధ్విఁబత్నిగను • బేరయపండితుఁడూని యాపె తాఁ।
బొచ్చెములేనిభక్తిఁ దగు • పొందికఁదన్నుభజింపఁగా శ్రుతి।
ప్రోచ్చరితార్హకర్మముల • నుత్కటభక్తినిశ్రద్ధనొప్పి వి।
ద్వచ్చయవంద్యుఁడై యవిర•తంబునుబావకుఁగొల్చుచుండెదాన్॥

మ॥ తనపండ్రెండవవత్సరంబు మునుగాఁ • దాళీదళవ్రాతముం।
దున నాకోవిదుఁడారవిందుభమునఁ • స్తోకస్వసత్కీర్తి థా।
త్రినిదై వారఁగఁ బెక్కుకబ్బముల స • క్తింగూర్చితా వ్రాసెనా।
ధన మేమమ్మనిధానమై మనిచెడిం • దర్థ్యంబుగానిత్తటిన్ ॥౪౩

సీ॥ ఆదంపతులకు భ • వ్యగుణాఢ్యులగు మూఁగు, రాత్మజులాత్మ
ర్తిత్ర • యంబుఁబోలె। నుదయించిరగ్రిముఁ • డొప్పెఁదా వేం
కటా; చలపతిప్రథధర్మ • శాస్త్రవేత్త। నిత్యకర్మవ్రత • నిరతుం
డు సాహితీ,ధనుఁడు సుజ్ఞాన సా • ధనుఁడునగుచు, రాణించె
నల్లె సు • బ్రహ్మణ్యుఁడన ద్వితీ, యుండు శ్రీనరసింహ • పండి
తుండు॥ గీ॥ శ్రౌతమార్గవిదుండునై • ఖ్యాతిఁగనియెఁ। దాఁదృ
తీయత నట్టి సు • తత్రయంబు। దన్ను నెమ్మిభజింపఁగా • నెన్నికఁ
గని। యలరెఁ బేరయకోవిదుం • డవనిమిగుల॥ ౪౪

సీ॥ మిగులసమర్థులై • తగుతనూజులుతోడు, గాఁగొనె నగ్నిత్రి•
కంబునిష్ట। సిద్ధిగాఁగనె నవి • చ్ఛిన్నాగ్నిహోత్రియై, యంత
నగ్నిష్టోమ • యాగముఁదగ। నొనరించి యజ్వనా • నొప్పెవి
ష్ట్యాదుల, సర్వకాలములందు • నాచరించి। దార్బ్రహ్మణ్యముం
బాపెఁ • దద్వంశమునకు సుజ్ఞానియై మిగులఁబ్రి • శస్తినెనసెఁ॥
గీ॥ తాళదళసంపుటంబులఁ • దాల్మితోడ, భారతాదిమహాగ్రం
థ• వారముఁదగ। విజ్ఞుఁడై మేనివిమదవ్ర • వేడ్కవ్రాసెఁ, బేర
యజ్వనువినుతింప • నేరికగును?॥ ౪౫

శా॥ ఆత్రత్వజ్ఞుని యగ్రసూనుఁడు దిగం • తాక్రాంతసత్కీర్తి వి।
ద్యాశ్రితస్తుత్య సుమార్గవర్తిపరమా • ర్థస్వాత్మానువర్తి సం।
శ్రిత స్వాంతవిఖండితార్తివిలస • త్పీయూషతుల్యోక్తి స।
చ్చేతోన్వీత సువేంకటాచల విప • శ్చిన్మూర్తియొప్పెంగిపన్॥

చం॥ అలఘుఁడు సాహితిం బృథుఁడ ♦ యాకలితుండును శ్రౌతవేదిని।
ర్మలహృదయుండును స్వహువు ♦ రాణసువక్తృచయాగ్రవర్తిని।
స్తుల వరధర్మశాస్త్రభరి ♦ తుండు నయాన్వితుఁడెన్న వేంకటా।
చలపతిశాస్త్రి తత్సుగుణ ♦ సంతతి సంతతమున్ బ్రధేయమా॥
సీ॥ మాన్యుఁడా బుధుఁడు కౌం ♦ డిన్యగోత్రంబునం, దలరెడు నిమ్మ
గ ♦ డ్డాభిధాన మైనసద్వంశంబు ♦ సందీప్యుఁడైన ల, క్ష్మీనరసిం
హావ ♦ ధాని పౌత్రి యును సుధీవరుఁడౌచు ♦ నొప్పు నప్పయ
కోవి, దుని యగ్రతనుజాత ♦ యును సుబుద్ధి। యగు వేంకటే
శ్వర ♦ సుగుణైకగరిజయును । సద్గుణాఢ్యయైన పి ♦ చ్చమసుసాధ్వి॥
గీ॥ ధర్మపత్నిగఁగాంచె ♦ స్వధర్మనిరతి। నెసఁగెననుకూలవతియౌచు ♦
నెలమి నామె । సలుప నిత్యాగ్నిహోత్రముల్ ♦ చెలఁగె నిష్ఠ।
బహువిధుఁడు వేంకటాచల ♦ పతి బుధుండు॥ ౪౯
ఉ॥ అత్తకు మామకుం బతికి ♦ నాడదు తా నెదురెన్నఁడుం గడుం।
బత్తిని సేవలన్సలుపు ♦ భర్తకు; దేవరులందుఁదమ్ములం ।
జోత్తిలు ప్రేమఁజూపుఁ బరి ♦ శుద్ధమనంబునఁ నాఁడుబిడ్డల ।
న్మాతృనుగృత్యవేషే మఱద ♦ నంగడుఁ బిచ్చమసాధ్వియొప్పెఁదాన్॥
కం॥ నేనాయుగ్మంబునకున్। సూనుఁడనై జనినిగాంచి ♦ సూరీడ్యగు
ణా। న్యానుండౌ మజ్జనకున । నూన దయావీక్ష శిక్ష ♦ నుచిత
తఁగంటిన్॥ ౫౦
కం॥ వేంకటసుబ్రహ్మణ్యం । బంకంబైయొప్పఁ బెద్ద ♦ లాశీస్సు
లిడన్। శంకరవిజయాంధ్రకృతి । శంకాతంకములులేక ♦ సా
గింతునికన్ ॥ ౫౧

— ♦ షష్ఠ్యంతములు. ♦ —

కం॥ ఓంకారరూపునకునే। శాంకాభరణునకు నాగ ♦ మాంతస్థునకుం।
బంకిలపంకాపహునకు । శంకరునకు గిరిసుతావి ♦ శాలాం
కునకున్॥ ౫౨

కం॥ నిగమాంతపీఠసంస్థున । కగజాహృదయాంబుజాహ ♦ రథినాథునకు । న్జగతీభవవృద్ధిక్షయ । సుగమీకరణేహునకును ♦ సోమధరునకున్॥ ౫౩

కం॥ నారదముఖమునినుతునకుఁ । శారదశరదభ్రతుల్య ♦ భవ్యాంగునకు । న్నారకృపానిలయునకగ । జారమణీకలితునకును ♦ సకలేశునకున్॥ ౫౪

వ॥ సభక్త్యానందకందంబుగా సమర్పింపనెంచి నాయొనర్పంబూనిన శ్రీశంకరగురుచరితంబు మున్ను సకలాగమార్థప్రచురీకరణప్రవీణుండును శివగురువరసుతచరణనీరజసేవాసమాసాదితకీర్తికాంతాక్రాంతదిగంతుండునునగు శ్రీమాధవాచార్యగురువర్యులచే గీర్వాణభాషయందు షోడశసర్గాత్మకంబగుకావ్యంబుగా రచింపంబడియె నందుఁబ్రథమంబున నుపోద్ఘాతంబును ద్వితీయంబున శ్రీశంకరగురుసముద్భవంబును దృతీయంబుననాయాయమృతాశనులయవతారనిరూపణంబును జతుర్థంబున నప్పరమగురుని శుద్ధాష్టమవర్షప్రాక్చరితంబును బంచమసర్గయందుఁదదర్హసుఖాశ్రమప్రాప్తియు షష్ఠంబునసాంప్రదాయాగతంబును జిరకాలోత్పన్నంబును నగుశుద్ధాద్వయవిద్యంబ్రతిష్ఠించుటయు సప్తమంబున సకలకలావాసుండగు వ్యాసమహామునిసందర్శనంబును నష్టమంబున నశేషవిద్యామండితుండగు మండనమిశ్రునితోడి సంవాదంబును నవమంబున సరస్వతీసాక్షికసర్వజ్ఞతానిర్వహణోపాయపర్యాలోచనంబును దశమంబున యోగశక్తిచే భూపకాయంబుఁ బ్రవేశించియందుఁ గంతునికళలసాంతంబుగానెఱుంగుటయు నేకాదశంబున నుగ్రభైరవునిజయించుటయు ద్వాదశంబున హస్తామలకతోతకార్యులసంశ్రయంబునుఁ ద్రయోదశంబున వార్తికాంతాద్వయవిద్యాప్రచారంబును బదునాలుగవసర్గయందుఁ బద్మపాదునితీర్థయాత్రాప్రకారంబును బదునేనింటఁ బరమగురునిదిగ్విజయకథనంబును బదునారవసర్గయందమ్మహాత్మునిశ్రీశారదాపీఠనివాసంబునుగలుగునట్లభివర్ణింపఁబడియె. ౫౫

కం॥ కలినిదరింపఁగఁ జేయుట, కలఁడెంచెరిపెంబు వికనె • యఖిలాఘ
ములు, న్విలయము సందేహముఁ గావున, సలలితముగ శంకరార్య•
చరణిఁ బొగడెదన్॥ ౫౬

—• కథాప్రారంభము •—

శ్రీశంకరు దర్శింపఁ గైలాసంబునకు దేవతలరుగుట

చం॥ ఒకదినమందు దేవతతి • యొక్కెడఁ జేరి ప్రపంచవర్తనా
ర్థిక విపరీతచర్య జగ • తి న్నశియించి సుమార్గమేవిధి,
న్నికరముగా లభించు? నని • శోధితబుద్ధులఁ జర్చఁ జేసి యీ,
శకరుణఁ గాని యద్ది కొన • సాగదటంచుఁ దలంచియంతటన్
కం॥ కాంచనగర్భాదికసుర, సంచయము రువినయకలిత • సద్హృద
యంబై, పంచాననుఁ వీక్షింపఁగఁ, జంచద్గతిఁ బయనమయ్యె •
శంకరగిరికిన్॥ ౫౭

చం॥ చనిచని కాంచె దేవతతి • సాంగలసచ్ఛ్రుతిభాస, మచ్ఛస,
న్మునిగణవాస, మాగతవి • మోదకరామ్నవిభాస, మజ్ఞతం,
ధనహరణాగ్నిభాసము వి • దారితకామముఖారికాసము,
న్ధనదసుహృన్నివాసమగు • ధన్యవిలాసము కావ్యభాసమున్॥
సీ॥ ఒకవంక నకలంక • సకలాగమంబుల; వినుతిఁ జేసెను వేద •
నిచ్చయంబు, నొకచోట నానంద• ముకుళితహస్తులై; భక్తిమై
నుతిసల్పు • భక్తవితతి, యొకచాయ భవమునఁ నో • పికతోడ
నిరసించి; సన్న్యాసిబృంద మమిత • సంచయంబు, నొకదండ నండ
జా • దికముందు నిష్పంకము; నచుచుఁ బాడెడు గాయ • కావళి
యును॥
గీ॥ లలితపల్లవకుసుమఫ • లస్ఫురత్సు, సకలభూజాళిశాఖలఁ •
బికమయూర, ముఖరనాదంబు శ్రుతులకు • సుఖముఁ జేయ,
నొప్పు కైలాసమును గాంచి • రుత్సవమున॥ ౬౦

గీ॥ పూర్వగిరిపైన నొప్పెడు ♦ పూర్ణచంద్రు। పగిది కౌపశ్చాచలాగ్ర
వి ♦ భాసిరైనఁ। యద్రిజాసంగు, నంగజా♦ తారి నభవుఁ। గాంచి
రమరులు కన్నుల ♦ కఱవుతీఱ॥ ౬౧

లయగ్రాహి॥ సంబరముతోడ సుర ♦ లంబుదకచున్మనిజ ♦ నంబుల
మనస్సరసి ♦ జంబుల విహారముగ్రంబొలుపుగా నొనరు ♦ సం
బటునమోహాగల ♦ త్ర్యంబకుఁగనన్నతిశ ♦ తంబుల నొనర్చ।
న్నానంబుఁడు సుధామధురి ♦ మంబు గల చూక్కులధి ♦ కం
బుగ సురాళిపయి ♦ నిం బొదలఁజేయన్। శంబరజసన్నిభక ♦
రంబులను గుట్మలస ♦ మంబులుగఁజేసి విన ♦ యంబుమెయిఁ
బల్కెన్॥ ౬౨

ఉ॥ అంగజభంగ భక్తజన ♦ తార్తివిభంగ! కృపారసాంచితా।
పాంగ! జటాస్థగంగ! హిమ ♦ పర్వతభూకలితాంగ! చంద్రకుం।
దాంగ! నిరీహయోగిహృద♦యాంబుజభృంగ! నిరీహసంగ! యో
లింగ! నుతించుమమ్ములఁ జ♦లింపనివేర్మినిఁ జూపుమోమృడా॥

కం॥ దేవరకుఁదెలియనిది జగ। తీవలయంబునను గలదె? ♦ దేవ
హితకరుం। డై వసుమతి బుద్ధుఁడను సు। ధీవరుఁడై హరియె
సుగత ♦ ధర్మకృతిఁజేసెన్॥ ౬౪

గీ॥ సాంబ! యాతనిచే రచి ♦ తంబులైన। యాగమంబుల ననిశం
బు ♦ నభ్యసించు। నట్టి బౌద్ధులచే వ్యాప్త ♦ మయ్యె జగము।
పటుతమోవ్యాప్తమగు రాత్రి ♦ పగిది నిపుడు॥ ౬౫

సీ॥ ఆగమపాద! మా ♦ యగచాట్ల వినిపింతు; మనలసమనమున ♦
వినఁగదయ్య। వర్ణాశ్రమాదుల ♦ వర్ణోధిలోముంప; యత్నం
బుఁజేయు బ్రా ♦ హ్మణ్యులాగ। మావళి జవిక ♦ కై వసుం
ధరఁబుట్టె; ననుచు స్నానాదుల ♦ నాచరింప। రక్కట! 'క్రతు'
నామ♦కాకరంబులు రెంపు; విసవీనులను మూసి♦కొనఁదలంతు
గీ॥ రిఁకఁ గ్రియాజాలమేరీతి ♦ నెనకమెసఁగు;। యాగభుక్కులమె
ట్లాదు ♦ మవని లింగ। చక్రముఖచిహ్నధరులుపా ♦ షండు
లాగిను। కర్మములవిడిగనుకంపఁ ♦ గర్మలులౌ॥ ౬౬

గీ॥ అన్యభావంబు మతిలేక ♦ యనఘుఁబురుషుఁ। గుఱిచిపోయెను శ్రుతిసాధ్విఁ ♦ గుమతియుతులు। నధికమదమత్తులైన శా ♦ క్యాధములటఁ। గలఁచి చెఱచిరి; ద్విపరాజి♦జలజిని బలె॥ ౧౭

కం॥ వరభూసురశిరముల వే। గిరముగఁగని కోసితెచ్చి♦కితవకపాలు। ల్గురుముదమున భైరవపద। సరసిజముల నుంత్రు లోక ♦ సరణి సెడంగన్॥ ౧౮

ఆ॥వె॥ ఇంకనవనిలోన ♦ సంకటకరకంట। కాళికీర్ణమార్గ ♦ పాళి యుండె। నడుగు వెట్టునెడలఁ ♦ గడు వెతయగు; నేత్ర। జలముఁ గారఁజేయు ♦ జనులకద్ది॥ ౧౯

ఉ॥ కావున దుష్టనిగ్రహముఁ ♦ గ్రక్కునఁజేసి మనుష్యకోటికిన్। న్భావుకమిచ్చు శ్రౌతమగు ♦ పంథను లోకహితార్థమై మహా దేవ మునీంద్రసద్హృదయ ♦ దీప్తమహామహిమానుభావ! యి। చ్చావిధి నిల్పు, మంచు సుర♦సంఘమువేడఁగ శంకరుండనున్॥

—♦ శంకరుఁడు దేవతల కభయ మొసంగుట ♦—

ఉ॥ దేవతలార! మీరలిటు ♦ దీనతనందకుఁడింక శంకరా। ఖ్యావిలసద్యతీంద్రతను ♦ ఖ్యాతిగ భూతలమందుఁబొంది దు। ష్టావిలమార్గనాశమును ♦ నంచితధర్మనివేశమున్ సుధీ। శావళిమెచ్చుసూత్రముల ♦ కర్థముఁజేసి యొనర్తు మోదమున్

కం॥ నలుగురుశిష్యులు హరిభుజ। ములో నాఁగా, ద్వైతతిమిర ♦ మోహితజనపా। ళులకటమధ్యాహ్నర్కులఁ। బలె వఱలఁగ సంచరింతు ♦ వసుమతి నంతన్॥ ౨౨

ఆ॥వె॥ నాకవాసులార ♦ నావలెమానవ। తనువుతోడనన్ను ♦ నను సరింపుఁ। డట్టుతేనిమీఁదు ♦ గట్టికోరికలెల్ల। నెసఁగు ననుచుఁ బల్కె ♦ నిందుధరుఁడు॥ 23

వ॥ అని, యపర్ణావిభుండు వందారుసుపర్వాణ బృందంబుతోఁబల్కి భానుండు భానుసంతతి నరవిందంబులందు నుంబోలె నన్యదుర్లభంబులగు కరుణాకటాక్షంబులఁ గార్తికేయుచందంబు ప్రసరింపఁజేయ నుదధి యైందవకిరణంబులనంది పొంగునట్లు పయఃపారా

వారభవ్యవీచికానచివంబులగు తత్కృపేక్షణంబుల గుహుండ
ధిగమించి యభినందించుచుండ, దంతచంద్రికానందితబృందా
రకచకోరకుండగుచు నందనుండగు స్కందుం గూర్చి పొందుగా
నిందుశేఖరుండి ట్లనియె॥ ౨౪

చం॥ వినుము; కుమార! లోకములు ♦ వి స్తృతసౌఖ్యమునందుతీరు; వే
దనిచయరక్షణంబున వి ♦ ధాతృముఖోద్భవరక్షణంబు, దా
ననుజగతీతలావన త ♦ నర్చు; సదాశ్రిమవర్ణజాలమం
దుచనె సెలంగుట న్మ్యృతిని ♦ ధూతవివాదను గాఁ బొనర్పనో॥

సీ॥ ఇది యుద్ధరింప నా ♦ మదిఁగల్గ మత్సకా; శేస్తుతా విష్ణుశే ♦ ష
ప్రసిద్ధుల తిగూఢమైన నా ♦ మతిఁగలభావంబుఁ; దెలిసి నా
యనుమతి ♦ వలన నిలకుఁ జనుచు మధ్యమకాండ ♦ ముసు
బోధివ సంకర్ష; ణాఖ్యఁ బతంజలి ♦ ప్రఖ్యతోడఁ బుట్టియోగ
విధంబు ♦ బోధసేయుచునుండి; రేనుజ్ఞానపథంబు ♦ నెఱుకపఱతు॥

గీ॥ ననుచుఁ బల్కితిసకలసు ♦ రాళికిపుడు కనుక జైమినినయవార్ధి ♦
కిని శశాంక రూపముచఁగర్మకాండని ♦ రూఢిసీవు నుద్ధరింపుము
ప్రజలకు ♦ నుత్సవముగ॥ ౨౬

శా॥ వేదార్థంబులకెల్లశత్రులగుచు ♦ న్విశ్వంభరామండలి
న్వాదంబుల్పచరించుసౌగతుల దు ♦ ర్వాదాఢ్యులం గెల్చి త
ద్వేదాపాదితకర్మమార్గమును నీ ♦ వేచేయఁగాఁజాలు దా
పై దీపించు మయూరవాహ మహిసు ♦ బ్రహ్మణ్యవిఖ్యాతియుక్॥

కం॥ అజుఁడిల మండనమిశ్రుఁడ న జనించున్ను విప్రులందు ♦ నాయ
కుడై నా కజపుఁడు సుధన్వుఁడనఁదగు భుజజుండై నీకుఁదోడు ♦
భుజముల పగిదిన్॥ ౨౭

వ॥ అనియాభూతవిభుండాదేశింప వేధకై న విధాయినియోగు నయ్యా
దేశంబు నమృతంబునుంబోలె నెంతయువిధేయుండై బాహులే
యుండు పరిగ్రహించెనంత॥ ౨౮

కుమారస్వామి శివునాజ్ఞ భట్టపాదాఖ్యుఁడై సుధన్వకడకరిగి బౌద్ధులనుజయించుట

సీ॥ నాకేశుఁడ య్యుప ♦ ర్ణాకాంతునానతి; చే భూమిపతియాచుఁ ♦
జెలఁగి మించి। నాకలోకంబుగా ♦ నరలోకముసు జేసి; తన
పురి నమరావ ♦ తినిగఁజేసి। సర్వజ్ఞుఁడైయును ♦ శ్రీద్ధనో
ప్పెడువానిఁ; బోలె సౌగతశాస్త్ర ♦ ములనుజదివి। కౌంచారి
రాకఁ గా ♦ మించి బౌద్ధుల నెల్ల; రావించి ముసముస ♦ రాజి
లంగ॥

గీ॥ సంతసేనాని భూమియం ♦ దవతరించి। భట్టపాదుండునానొప్పి ♦
భవ్యుడై మి। నీయసూత్రంబులన్నిటి ♦ నిలిపె నరుణ। భాసితం
బైన జగము ను ♦ భానుఁడువలె॥ ౮౦

ఉ॥ అంత దిగంతసంతతవి ♦ హారవిలాసయశోంగనాముఁడు।
కాంతుఁడు కార్తికేయుఁడు సు ♦ ఖంబుగఁ జేరె సుధన్వపట్టణ।
ప్రాంతము సంతభూవిభుఁడు ♦ స్వాగతవందనపీఠకార్చలన్।
స్వాంతమునందు సంతసమె ♦ సంగ నొసంగెఁబినాకిసూతికిన్॥

కం॥ ఆశీస్సులధికంబుగ। నాశాపాయుధుఁడొసంగె ♦ నధిపునకట
సం। వేశితుఁడై కల్పము త్రిద। శేశువసంబునకుఁ బోలె ♦ నిం
పిడె సభకున్॥ ౮౨

గీ॥ సభను సన్నిధినుండు న్ప ♦ తుంబుమీఁద। సుంసుకోకిలదారుత్రి ♦
దండిగవిని। వ్యాజముస రాజుగుత్తిచి య ♦ వ్యాహతముగ।
నిట్టులనియెను భూసురుఁ ♦ డింపుగనుర॥ ౮౩

గీ॥ శ్రుతివిదూషకనాదంబు ♦ కతన నీచ। జాతియనఁదగి మలిన
సం ♦ జాతమైన। కాకలోకంబుతోఁ బొందు ♦ లేకయున్న। నా
కొసంగను వగుదువో ♦ కోకిలంబ!॥ ౮౪

ఉ॥ ఆపలుగాకులాపలుకు ♦ లందలియర్థముఁ గాంచిభూపతో।
కోపగతిం బదాహతమ ♦ హోరగలీల నెదుర్కొసంగ ని।
ష్పాపుఁడు యుక్తివజ్రముస ♦ వారలదౌ మతశాఖ నొంచియు
త్కోపమహాగ్నికీలఁ బరి ♦ తోగతఁ జేసె సదస్సునందొగిన్॥

గీ॥ వారిరోషయుక్త ♦ వదనాళి నాసభ । కమునెసంగెఁ గమల ♦
కాంతుకిరణ। సన్నివేశస్ఫుల్ల ♦ సరసీరుహావళి। చేత నొప్పసరసి ♦
భాతి నపుడు ॥ ౮౬

కం॥ గట్టిగ నిట్టుల నొకనిం । బట్టి మఱొక్కండు చెలఁగె ♦ వాదం
బున న। ప్పట్టునఁ బుట్టినశబ్దము । పట్టిదమై దిక్కులాహా ♦ భేద
ముఁ జేసెన్ ॥ ౮౭

ఉ॥ ఇట్టుల నాబుధేంద్రుఁడుమ ♦ హేషులు మెలస నుత్తీవజ్రిముం।
బట్టత ధాగతాగముల ♦ పక్షములం దెగవ్రేయ బౌద్ధుల ।
ప్పట్టున మాముల్లెల్లవెల ♦ వాఁడఁగ గోడలనుండు బొమ్మల ।
ట్టట్టెకసంబడ న్విబుధుఁ ♦ డాశ్రుతిశస్త్రి దెల్పెనేతతోన్॥ ౮౮

—♦భట్టపాదుఁడు ప్రభునియానతి వేదమార్గ స్థాపనమునకై గిరినుండి దూఁకుట♦—

ఉ॥ ఆతఱి నానృపాలుఁడనె ♦ నార్య జయంబుఁ బరాజయంబు వి।
ద్యాతిశయాగతంబులగు ♦ నట్లగుట న్గిరిశృంగమెక్కి య।
త్యాతురతంబడంగ నెవఁ ♦ డవ్యయుఁడౌ? నతఁడెన్నునామతం ।
బీతఱి నిశ్చయంబనుచు♦నేవయె బౌద్ధులయందు లేనటుల్॥ ౮౯

చం॥ అనవిని భట్టపాదుఁడు మ ♦ హాగిరిశృంగముఁ దుష్టినెక్కి భూ।
మిని నిగమాళి సత్యముగ ♦ మేకొనెనేని రవంతకష్టమేఁ ।
గనసని పల్కి యున్నతిన ♦ గాగ్రగుఁడై దుమికెన్బిరానఁ జా।
లనియతిఁ దమ్ముఁనెన్నుజను♦లగ్గతదుఃఖులఁ జేయవేశ్రుతుల్॥ ౯౦

ఆ. వె॥ అష్టకప్రవత్త ♦ మైన పుణ్యముగూడ। లయమునంద స్వస్థ♦
లంబునుండి । భ్రష్టుఁడౌ యఱపాతి ♦ భాతిఁ దోఁచెను భట్ట ।
పాదు నపుడు సూచు ♦ వారికెల్ల ॥ ౯౧

గీ॥ విస్మయంబిచ్చునిద్దాని ♦ వినిద్విజాళి। సకలదిక్కులనుండి యు ♦
త్సాహమొప్పఁ। జేరె నచటికి మేఘుగ ♦ ర్జితమునువిని । కుంజ
ములనుండి కేకుల ♦ పుంజమట్లు ॥ ౯౨

గీ॥ ఇట్టులే బాధలేకొప్ప ♦ భట్టపాదుఁ । జూచి నిందించుకొనియె
దు ♦ ష్టులచెలిమిని। దూషితుఁగఁదన్ను నదివిని ♦ తోనబౌద్ధు।
లిట్లువల్కిరి రాజుతో ♦ నేకముగను ॥ ౯౩

వ॥ దేవా! మణిమంత్రౌషధాదులచే దేహరక్షణముఁ జేసికొననగుఁ
గాన నీతనియందట్టి లక్షణంబులుండంబోలు దాన సురక్షితుం
డయ్యె నంతమాత్రనే మమ్ము ఖలులనిభావింపం దేవరకుంజన
దన నానుధన్వుండు ప్రత్యక్షార్థంబుగూడ వేఱుతీరగుట సీక్షించి
భ్రుకుటీభీకరముఖుండై యుగ్రంబగు ప్రతిజ్ఞగా నిట్లనియె. ౯౪

-♦సుధన్వుండు బౌద్ధుల పేరణమున నుభయవాదులఁ బరీక్షించుట♦-

గీ॥ అడిగెదను మిమ్ము నొక్కటి ♦ కసురయమునఁ । జెప్పఁడ ద్దానిఁ
జెప్పని ♦ చేనఁబలనిటఁ । గఠిన యంత్రంబులందుంచి ♦ ఘాతఁ
జేయ। నాజ్ఞఁజేసితి నిస్సంశ ♦ యంబుగాను ॥ ౯౫

కం॥ ఈతీరున నాభూపుఁడు। చేతంబునఁ గుపితుఁడౌచుఁ ♦ జేసిప్రతి
జ్ఞ। శ్వేతాశీవిషమును ఘట। పాతితముంజేసి తెచ్చెఁ ♦ బలు
కుఁడటంచున్ ॥ ౯౬

సీ॥ ఆతటి భూసుర ♦ వ్రాతంబు సౌగత; వ్రాతంబుఁ గూడిభూ ♦
పతినిగూర్చి। పలికిరిట్టుల శ్వేత ♦ భాతమందున నిశ్చ; యించి
పల్కెదము భూ ♦ మీశయనుచు। రాజు సనుగ్రహ ♦ భ్రాంతుఁ
గాఁజేసి; పోయిరంతట నట ♦ భూసురాళి । కుత్తుకబంటిగాఁ ♦
గూలంకషనునిల్చి; పద్మాప్తుఁగూర్చి త ♦ పంబొనర్చ ॥

గీ॥ నంత మిత్రుండు ప్రత్యక్ష ♦ మైవచింపఁ । దగినది వచించి
యంతర్హి ♦ తత్వమందు । పిదప ద్విజులును సౌగత ♦ వీరులు
సభఁ। జేరి వాదింపఁజొచ్చిరీ ♦ చెలువుగాను ॥ ౯౭

గీ॥ సౌగతులు దీనసుంసుభు ♦ జంగమనిరి। కాదు భుజగేంద్రశాయి
శ్రీ ♦ కాంతుఁడనుచు । భూసురులు వల్కిరటమీఁదఁ ♦ బో
సఁగెవాద। మిరువుర కపారముగను భూ ♦ మీశుసభను॥ ౯౮

కం॥ శ్రుతభూసురవాక్యుండగు। పతిమోము వహించె శేషుమ్ర ♦ పద్మముగతిఁ దా। నతిదీనతనందిన భూ । పతి వినె నంబరమునుండి ♦ భద్రదవాణిన్ ॥ ౯౯

కం॥ భూమీశ! భూసురౌఘము। నీమంబునఁజెప్పుమాట ♦ నిశ్చితమనఘా! । నీమనమున సందేహము । నామూలముఁ ద్రెంపిచేయు ♦ మన్నట్లనినన్ ॥ ౧౦౦

ఉ॥ అంతటఁగాంచెఁగుంభమున ♦ నాయవనీశుఁడు తుష్టితో మహా। త్యాంతవిరాజమాను ఫణి ♦ తల్పశయాను సుధన్ సురేశుఁడ। త్యంతముదంబుతోఁ గనిన ♦ యట్లు పదంపడి యాసుధన్వుఁడ। త్యంతరుష న్నృతిద్విషుల ♦ నంత మొనర్ప ననుజ్ఞఁదానిడెన్ ॥ ౧౦౧

—♦భట్టపాదుని విజయమునకు మెచ్చి సుధన్వుండు బౌద్ధనిగ్రహ మొనర్చుట♦—

మ॥ హిమభూమీధరసేతుమధ్యభువిలో ♦ నేరాగమద్వేషు లా। కుమతోద్రేకులనందఱన్ ద్రుతముగాఁ ♦ గూల్పంగ నుంకింపఁడే। విమతుండాతనిఁ జంపుఁడిష్టుఁడయిన ♦ న్వీక్షింపఁగా దుష్టుఁడై। సమలేచ్ఛాయుతుఁజంపవచ్చుజనని♦న్నాముండుదాఁజంపఁడే ॥

వ॥ ఇటులానతిచ్చి బౌద్ధనిగ్రహంబొనరించుసంత. ౧౦౩

గీ॥ భట్టపాదానుసారి భూ ♦ పాలుచేత। శ్రుతివిదూషకసంఘంబు ♦ హతమదయ్యెఁ దత్త్వవిదుఁడైన యోగిమ ♦ హత్త్వమునను। యోగవిఘ్నాళి [illegible]పట్టె ♦ యోజ నపుడు ॥ ౧౦౪

గీ॥ అంధకారంబు నాశంబు ♦ నందుపిదప। భానుతేజంబు జగతిని ♦ బ్రబలునట్లు। దుష్టబౌద్ధులందఱుఁ ♦ దునుమఁబడిన। వెంటనే శ్రౌతపథము వ్యా ♦ పించె నవని ॥ ౧౦౫

గీ॥ భట్టపాదాఖ్యమృగరాజ ♦ బలముచేత। సౌగతేభాళి నాశమ ♦ సరణిఁగనఁగ। వేదశాఖలు చెలరేగి ♦ విశ్వమంత। విఘ్నలేశము లేక వ్యా ♦ పించెనహహ! ॥ ౧౦౬

చం॥ జగతినిసర్వవేది యను ♦ జాసుతుఁ జాగమమార్గమెంతొ - మె!
ప్పుగనొనరింప నంతనురు ♦ పుణ్యుఁడు వార్ధిసమాన సత్కృపుం!
డగు, శశిమౌళుఁడీశుఁడు భ ♦ వాంబుధిమగ్నజగంబు నుద్ధరిం!
పఁగ మనమందు మానవతఁ ♦ బై కొనఁగాఁ దలపోసె నత్తఱిన్॥

ఆశ్వాసాంతము.

కం॥ నిగమాంతస్తుతమహిమా!: జగదుత్పనవృద్ధిహాని ♦ జాలవిరచ
నా । విగత ధనాదీషణ జన । సుగమా భక్తాంబుజాత♦ సూర్య
ప్రతిమా! ॥ ౧౦౮

శా॥ దారాపత్యవిరక్త యోగిహృదయా ♦ స్తస్సంచరత్పాద వి ।
ద్యారధ్యేయసునామ! నామజపసం ♦ ధామాత్రసంతుష్ట! దు।
ష్టారిప్రాకటభంగ! భంగనికరో ♦ ద్యచ్ఛుభ్ర గంగాధరా! ।
సారాసారవిదుత్తమాంతరవిలా ♦ సా!*మోహినీపూర్ధవా॥౧౦౯

—♦ గ ద్య ము ♦—

ఇది శ్రీ మచ్ఛంకర గురుకరుణా సమాసాదిత సరసకవితా విభాస్వర
ప్రవర్ధమాన శ్రీమ ద్భమిడిపాట్యన్వయ పయఃపారావార రాకా
సుధాకర, శ్రీమచ్ఛాండిల్యసగోత్రపవిత్ర, సంతతాగ్నిహోత్ర
పరిచర్యాపాత్ర ఘనతరసద్వైదుషీవిరాజమాన పేరిసోమ
యాజిపౌత్ర, బుధజనసంభావ్య సచ్ఛేముషీకలిత వేం
కటాచలపతి సుధీతనూభవ, నైరంతర్య భక్తిసం
భావితభవానీధవ, నిబుధజనవిధేయ, వేంకట
సుబ్రహ్మణ్యశర్మాభిధేయాంధ్రీకృతంబైన
శ్రీ శంకర విజయంబునందుఁ
బ్రథమాశ్వాసము. ౧౧౦

* మోహినీదేవి.

శ్రీ శంకరవిజయము.

ద్వితీయాశ్వాసము.



శ్రీ శముఖామరతతినుత!
పాశాయుధగర్వభంగ ♦ పదరాజీవా!
కాశేందుకుంద సుమసు|
శ్రీశాలిశరీరకలిత ♦ శ్రీసకలేశా॥

గీ॥ అనధరింపుము; కేరళ ♦ మనెడు దేశ| మందుఁ జెలఁగెడు వృష
శైల ♦ మందుఁ బూర్ణ| యనెడు నదిచెంతఁ గరుణాబ్ధి ♦ యైన
శంక| రుండు లింగాత్మకుండయి ♦ యుండె నంత॥ ౨

శా॥ ఆదేశాధిపుఁడీ శ్వరుం డొకతఱియా ♦ మాంతంబున స్స్వప్నమం|
దా దేశింపఁ దదీయవైభవనిరీ ♦ క్షాత్యంతసద్భక్తిఁ బ్రా
సాదంబుల్ సంరచియించి యవ్విభు విరా ♦ జన్మూర్తి సేవించె దే
వా! దాసున్ననుఁ బ్రోవుమంచును మహా ♦ భక్తిన్నుతిం
జేయుచున్॥ 3

—♦ కాలట్యగ్రహారస్థిత విద్యార్థి రాజవైభవము. ♦—

చం॥ కలదొకపూర్వరంబు శశి ♦ ఖండవిభూషణ సత్కృపేక్షణా|
వలిసముదీక్షనీతి భయ ♦ వర్జితమై తనరారి వేదవి|
ద్యలపఠనంబనారతము ♦ నౌచితియుక్తముగానొనర్చు భూ|
తలదివిజాళినొప్పెసఁగుఁ ♦ దత్తటిఁ గాలటి నాఁగ నుర్వరన్॥ ౪

గీ॥ ఆపురంబున నభ్యసి ♦ తాఖిలాగ। మంపు విద్యాధిరాజన ♦
నుండు ద్విజుఁడు। సుగుణమణిపేటియైనయా ♦ సూరివర్యుఁ।
డాతఁగాఁ గోరె వృషభాద్రి ♦ నేత భవుఁడు॥ ౫

ఉ॥ అమ్మహనీయు పూర్వజన ♦ నార్జితమైన విశేషపుణ్యసా।
రమ్మునఁ బుట్టె జ్ఞానమున ♦ రాజకళాధరుఁ బోలి వాక్యసా।
రమ్మున జీవుఁ బోలి యవు♦రా యని మెచ్చఁ దనూజుఁడొక్కరుం
డమ్మహితాత్ముఁడట్లగుట ♦ నయ్యె ధరన్శివగుర్వభిఖ్యుఁడై॥ ౬

—♦ శివగురు విద్యాభ్యాసము. ♦—

గీ॥ ఆతఁడు సకాలమందుప ♦ నీతుఁడగుచు। గురునికేతన వాసియై ♦
గురునియాజ్ఞఁ। జేయుచును భైక్ష్యభోజియై ♦ చెలఁగి యగ్నిఁ।
గాలములఁ గొల్చి నిజవేద ♦ పాళిఁ జదివె॥ ౭

మ॥ నిగమాళిం బఠియించి భావమును ని ♦ ర్ణీతంబుగాఁ జేయను।
న్నఁ గనంగర్మఫలంబశక్యమగుఁ గా ♦ న న్వేదసంతానము।
న్నిగమంబొనటుచేసి యర్థముల నొ♦త్తున్సక్యంబుతో నేర్చె నా
నిగమార్థమెఱుంగ శక్యమగునే ♦ నిర్ణేతలేకున్న నో॥ ౮

—♦ దేశికుండు శివగురునకు గార్హస్థ్యముఁ గొనుమని చెప్పుట. ♦—

గీ॥ ఆగమావళిఁ జదివి త ♦ దర్థములను। బజ్జనేర్చినశిష్యుఁ గో ♦ నొ
జ్జపలికె। వత్స! సాంగాగమంబుల ♦ మర్థకాశ। మ్ముమఁ జదు
వఁగ బహుకాల ♦ మయ్యెఁ గాన॥ ౯

ఉ॥ భక్తుఁడవైయు నిప్పుడభ ♦ వన్నిలయంబున కేగు, నిన్నునా।
సక్తిని జూడఁ గోరెదరు ♦ సద్బుధులౌ భవదీయబంధులు।
త్యక్తిగ దీనినెంచక త్వ♦ దోకముఁ జేరెముదంబుఁ బార్చుమా
సక్తులఁ దన్పువాఁడె పురు ♦ షప్రవరుండగు శిష్యసత్తమా!॥

కం॥ అపరాహ్ణంబునఁ దత్పూ। ర్వపు గాలమునందొనర్చ ♦ వలె
విజ్ఞుఁడు నైష్ఠ్యవరుడు తేసతికొల్లగను। నిప్పు నిత్య నిధిసమునందె♦
నెఱనేర్వవలెన్॥ ౧౧

ఆ॥ వె॥ కాలనిహితబీజ ♦ వాళిఁబోలె సకాల। పాణిపీడనంబు ♦ ఫల
మొసంగు। వర్ధమానకాల ♦ వైవాహికంబులు। నతరుణోప్త
బీజ ♦ తతినిఁబోలి॥ ౧౨

ఉ॥ పుట్టినదాది నీజనన ♦ పుంగతవర్షములెల్ల లెక్కలం।
బెట్టుమురయ్య నీవయిన ♦ పెండ్లికినై తలిదండ్రులింటిలో।
నట్టిద; తల్లిదండ్రుల మ ♦ నోబ్జములందలి భావమాదిలోఁ।
బట్టికి ముండనంబు నటు ♦ పైని కరగ్రహణంబుఁ గోరుటల్॥

ఉ॥ దంపతిగ భావమందుఁ దలి♦దండ్రులు పుత్త్రుని దారయుక్తుఁగా।
నుంపఁగఁగోరుచుందు రది ♦ యుక్తమదేమనఁ బుత్త్రరాజిలోఁ।
బిండదుఁడుండ నగ్రమునఁ ♦ బిండవిలోపము లేదు గావునఁ బు।
త్త్రుండిలఁ దండ్రియానఁ గొని ♦ యూఢిగ దారను గైకొనం
దగున్॥ ౧౪

కం॥ వేదేషణమర్థాపగ । మోదారఫలంబు; నదియు ♦ నుచితను
కర్మా। పాదకమదియును గృహికే।యీధరలోఁ జెల్లునని♦ఋషి
వరులెల్లన్॥ ౧౫

కం॥ అనుదేశికువచనంబుల। విని శిష్యుఁడు వినయమునను ♦ వినమిత
శిరుఁడై। చనువున నీవిధిఁ బలికెను। దనభావమునందు భక్తి ♦
దల్లడిలంగన్॥ ౧౬

—♦శివగురువు గురువుతో గార్హస్థ్య మొల్లమిం దెలుపుట♦—

ఉ॥ మీరు వచించుమాట నిజ ♦ మే యగుగాని యధీతవేదుఁడై।
దారనె పూను నొంటుగతి ♦ దాఁగనఁడంచు నియామకంబు లే।
దారయఁగా విరక్తుఁడు భ ♦ వాంబునిధిం దరియించు భిక్షుఁడై।
వేఱుమనంబుగల్గునవి ♦ వేకి మెలంగెడు నీభవంబునన్॥ ౧౭

చం॥ బ్రతికినయంతకాలమును ♦ బ్రహ్మచరత్వమునూని మీదరిన్
హుతవహునందు వేల్చుచున♦యూర్ధ్వతి దండము నిచ్చితోలుఁ దా
ల్చి తగువిధంబరించిచిన న ♦ శేషములౌ శ్రుతులింక విస్మృతి।
స్థితిఁ గనకుండఁగాఁ బఠనఁ ♦ జేయుచునుండెద నైష్ఠికుండనై॥

కం॥ అనుభవముగానివఱకో। యనఘా! సుఖమొసఁగుఁ గన్య ♦ కాలంబనమా। వెనుకను విరసత మెల్లఁగఁ। గనుసని గుర్తెఱుఁగు నన్నుఁ ♦ గప్పెద రేలా?॥ ౧౯

చం॥ సకలము నింటనున్నను వి ♦ శాలముదంబునుగానఁ జెప్పుదే।
శికవర! యార్జనోత్సుకత ♦ చేఁ గష్టముఁగష్టముఁగాంచుఁగాని నే।
నిఁక సుఖియించుఁ దృష్ణను వి ♦ హీనను గా నొసరించి లోసనో
పికఁ గనఁ డర్థమైన నన ♦ బీద సుఖించునె తా గృహస్థుఁడై॥

గీ॥ ఆగమప్రోక్తవిధిచేత ♦ యాగములను। జేయునెడఁ బ్రాహ్మణఫలము సం ♦ సిద్ధమగును। విధ్యతిక్రమణంబున ♦ మధ్యవృష్టి। చేత సస్యంబు సెడునట్లు ♦ చెడును ఫలము॥ ౨౧

చం॥ గురువర! నిస్పృఁడైనగృహి ♦ కుందు భవాంబుధియందు నేమియున్?।
దారకమిఁ జేసియు స్వజనులు ♦ దూరముసందె నాసించుచుంట సం
చరణముచే మనంబు విర ♦ సత్వమనారతమందుట న్యకీ।
యరమణిగూడ నీచునిఁగ ♦ నంతరమందుఁ దలంచుచుండుటన్

సీ॥ ఆర్జనాపరుఁడైన ♦ యాత్మేశుఁ జూచిన; సంతరంబున: దుష్టి ♦ నందు సతిప। ధనియౌ మనోవిభుఁ ♦ గనిఁ బోనె కాంత; నయ భయయుత యాచు ♦ నాథుఁగొలుచుఁ। దానుకోరినదానిఁ ♦ దడయక కూర్చెడు; విభునాదరించును ♦ ద్విరదయాన। తా నొనర్చెడుపనిఁ ♦ దగుసటంచు నచించు; భర్తనే పలుమారు ♦ ప్రస్తుతించుఁ॥

గీ॥ గాని తల్లక్షణంబులు ♦ లేనియట్టి। వాని వాక్యోపదీక్షణ ♦ మైనఁ జేయ। దెంతవిద్వాంసుఁడైనను ♦ సుంతయైన। నాదృతినిఁజూపదర్థాంగి ♦ హార్దమునను॥ ౨౩

ఉ॥ సర్వషోడశాంశమగు ♦ సారముగూడను లేనియట్టిదు।
ర్గభవాబ్ధిలోపలఁ జొ ♦ రంగను మానసమొప్పదందును।

త్కర్షత లంగుగాన భవు ♦ తపస్వివతావకసన్నిధి న్మహా।
హర్షమెసంగనుండెద ద ♦ యన్ననుఁ జూడుము దేశికోత్తమా॥

క॥ అనుశిష్యునివచనంబులు। వినిదేశికుఁడొండుపలుక ♦ వీలౌనరమి
నే। మనకయ్యెయుండఁగ సుతుఁడు। గొనిపోఁగవచ్చుఁ దండ్రి ♦
గురుగృహమునకున్॥ ౭౫

—♦తండ్రి కొమరుని బుద్ధిమరల్ప నింటికిఁ గొనిపోవుట.♦—

ఆ॥ వే వచ్చి విజ్ఞుఁడైన ♦ వరసుతుఁ గనుఁగొని। తుష్టినంది గురు
నిఁ ♦ దుష్టిపఱచి। గురునియాజ్ఞఁబడసి ♦ కొమరునిఁ గొని
స్వీయ। పురముఁజేరె వేగ ♦ ధరణిసురుఁడు॥ ౭౬

ఉ॥ ఇంటికిఁ బుత్త్రిఁడేగి జన ♦ యిత్రికి వందనమాచరింపఁగాఁ
గంటను ముజ్జలంబొలుక ♦ గాటముగాఁ దనయాత్మసంభవున్
జంటను జేర్చి యాసతి ని ♦ జంబగు తద్విరహంపుదుఃఖమున్
గెంటెఁ దినాజగాత్రిమనఁ ♦ గేవలచందనశీతమాఁ గదా॥

చం॥ సకలములైన విద్యలను ♦ జక్కఁగఁదాఁబఠియించి వచ్చె దే
శిక నికటంబునుండి మన ♦ సీమకు నీశివగుర్వభిఖ్యుఁ డ।
ధ్యకలుషుఁ జూచివత్తమని ♦ యందఱుబంధులు చేరిరంత వి।
ప్రుకొమరుడెంతొమోదమునఁ♦బూజనొనర్చెనుయుక్తమౌనటుల్

గీ॥ తానువిద్యాధిరాజెటఁ ♦ వసతెనూజు। బుద్ధికౌశలమ శ్రుతిపద ♦
బద్ధజటల। భట్టనయముఖ్యవిద్యాను ♦ ఘటితములను। బరీక్షఁ
జేసెను బుత్త్రిని ♦ బండితుండు॥ ౭౭

చం॥ జనయితపృచ్ఛసేయఁ దన ♦ శాస్త్రను మిందుగలొఁడలంచి వే।
దనిచయశాస్త్రలక్షణవి ♦ తానములందున స్మేరవక్త్రిఁడై।
తనకగునేర్పుఁజూప సుత ♦ దార్ఢ్యముఁ బ్రశ్నలను త్తరంబులం।
గనిముదమందెఁ దత్పితను ♦ ఖప్రదముల్కదపుత్త్రివాక్యముల్॥

గీ॥ పుత్త్రివాక్యసుధఁగ్రోలి యా ♦ భూసురుండు। హర్షవార్ధిఁదేలె
న్యా ♦ యంబెకాదె?। పితకుసామాన్యవచనంబె ♦ శ్రుతిసుపేయ
మైనపుడు శుద్ధవాక్కే ♦ యంబుగాదె?॥ ౮౦

—♦శివగురు వివాహ ప్రయత్నము♦—

ఉ॥ భాసుర సూను యోగ్యగుణ ♦ పుంజ సుహాసముచేతఁ [illegible]
భాసుర [illegible] యోగ్యులఁ ♦ [illegible] నాకని యొసంగియు
[illegible] ముత్తోదరాంగి శుభ ♦ లగ్నము [illegible] ముందటంతనే।
భాసితమయ్యెఁ దన్వివాహము ♦ [illegible] వరుఁ గోరువారితోఁ॥
కం॥ మారిరుచిని మీరినుజు। కోరుణముసందునొసఁగ ♦ గొంచితి
మన నా। [illegible] ప్రాతాంచి [illegible]
[illegible] గన్। ౭౭
గీ॥ కోరెవిద్యాధనా [illegible] ♦ [illegible] కలుసాంగ [illegible] గానేర్చి ♦
[illegible] మఘు [illegible] నా ♦ [illegible]
[illegible] ♦ సమ్మతింప। ౭౮
సీ॥ అయ్యెఁ [illegible] ♦ కయ్యెడ [illegible]; [illegible]
[illegible] ♦ కోయగనచటు। [illegible] నాదు ♦ [illegible]
[illegible]; [illegible] ♦ [illegible]। [illegible]
[illegible] ♦ న స్మయం [illegible] వా; [illegible] ♦ [illegible]
[illegible] జేయు। మరిఁ గాదు నాయింట ♦ [illegible]
గా [illegible] ♦ [illegible]॥
గీ॥ గామకల్యాణములతోడ ♦ కన్యకొనెద। [illegible] ♦
[illegible] జరుగు। [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]॥ ౭౯
కం॥ అత్తటిఁ గన్యాజనకను। [illegible] మఘు [illegible] ♦ [illegible]
గ [illegible]। చిత్తము సందియమందె। [illegible] ♦
నితనిఁ గాంచె॥ ౮౦
చం॥ అనిచలికాంచు వల్కువిని ♦ [illegible] తాతభాషితం।
బును నెవ సమ్మతించె ద్విజ ♦ పుత్త్రి [illegible]।
గౌసమును [illegible] ♦ [illegible] భాషితాచ్ఛము।
త్రనిచయపూర్వరూపముగ ♦ [illegible] శుభ [illegible] గన్॥ ౮౧

సీ॥ కాంతమఘసంజాతుండు వి ♦ ద్యాధిరాజు। నాక్స్మ కలజేంద్రా
పూజ ♦ నాదిఁజేసి యోగ్యమైనముహూర్తంపు ♦ భోజనం
బుఁ। జేయు జ్యోతిషికులఁ బిల్వఁ ♦ జేసెఁ గాంత। ౩౮

శా॥ దైవజ్ఞావళివచ్చి యొక్క సుముహూ ♦ ర్తంబు న్విచారించి
భూ। దేవప్రేండ్వ్రముతో పఠింపఁగఁ దదు ♦ ద్దిష్టార్థ దిష్టంబు
సం। దావిర్భూతముదగ్ధఘోషించుచు వివా ♦ హార్థంబు బంధ్వాప్త
భూ। దేవాహ్వానముఁ జేసిరయ్యెడల న ♦ ద్ధీమంతుఁ డాట
న్వఁజిక్తో। ౩౯

మ॥ వరతాత్రేచ్ఛనె కాలకోసగరి ను ♦ ద్వాహంబుఁ జేయింప భూ।
సురబంధ్వాప్తులు నిష్టులచ్ఛటికి సం ♦ శుద్ధాంతరంగోత్సవ రా।
బరితకీర్త్సుసుమాళినొప్పెసగు ♦ నా భవ్యశ్రీదేశంబుఁ జే।
ర్చి సేనేంగ భోగసుగంధబంధురలస ♦ చ్ఛిందూరముఖ్యంబులన్॥ ౪౦

—♦ శివగురు వివాహమహోత్సవము. ♦—

చం॥ జరిగె వివాహము త్తతి న ♦ చంచలధీమహితాగ్రిజన్మ భా।
సురనిగమోక్తవాక్యచయ ♦ శోభితమై పరిశోభితాచ్ఛ సు।
స్వరయుతవల్లకీక్వణన ♦ సంగతమంగళ కంఠనాదమై।
సురుచిరవాద్యఘోషము ♦ స్తుత్యసతీజనభాసమానమై॥ ౪౧

సీ॥ ఒకవంక దేవతా ♦ శ్శీకరంబు చేద్విజ; కులము లాశీర్వాద ♦ ము
లనొసర్చ। నొకదండఁ బండిత ♦ ప్రకరంబు శాస్త్రార్థ; మున వ
ఘావరుల దీ ♦ వసలంగఁ జేయ। నొకదిశఁ గవయిత్రి ♦ నికరంబు
పీయూష; తులితంబులౌ పద్య ♦ ముల వచింప। నొకచాయఁ
గలకంఠ ♦ లోకకాకలీరావ; మున నారులారతిఁ ♦ బూనిపాడ।
గీ॥ నొకటఁ బౌర్యత్రికధ్వను ♦ లొప్పమీఱ। బంధుహితముఖ్యు
లురుహర్ష ♦ బంధురంబులైన డెందములం గ్రాల ♦ నేచురాత్రు
లందుసంపదఁ బాణిగ్ర ♦ హంబు జరిగె॥ ౪౨

ఉ॥ అంతట భూసురుండు దన ♦ యాత్మజ దైనకరంబు క్షీరసం।
క్రాంతము జేసి బంధుసము ♦ ఖంబునఁ గన్నులనీరుగ్రమ్మఁగా।

భ్రాంతమనస్కుఁడై వరుస ♦ రంబులఁ దత్పితృహస్తపాళి నీ|
కాంతను నీటఁబోలనటు ♦ గాకెటులుంచినమీఁదియుంచి దేకా॥ ౮౩

ఉ॥ అల్లునిఁజూచిపల్కు మఘుఁ ♦ డాత్మజయాత్మజుఁడేమొయంచు మే
మెల్లవిధంబులన్ జెనిచి ♦ యిచ్చితి మీఁపెను నీకు నీమెచ్చఁ|
మ॥ పరమోదారుఁడు భట్టపాదుఁడిటు సం ♦ భాషింపనీషద్వికా।
స్వరమైయాననకంజమొప్పఁగయమీ ♦ డ్వర్యుండుదాఁబల్కెని
ద్ధరణిన్ వేదచయార్థకర్మవిముఖ ♦ త్వప్రోల్లసద్బౌద్ధసం।
హరణార్థంబుజనించు నిన్నుగుహుఁగా♦నార్యేడ్య! యేనెర్గుదున్

గీ॥ నీదుసంభావనయుఁ బాప ♦ మీఁదు సజ్జ। నతతిశిక్షకునై నిజ ♦
వ్రతమునాచ। రించెదవు కరకజలముఁ బ్రో ♦ క్షించిబ్రదుకఁ।
జేయుదుసువార్తికము దీనఁ ♦ జేయుమీవు॥ ౧౦౯

మ॥ అనుచుంబల్కెడు బ్రహ్మవిద్వరుని శాం♦త్యర్థాగ్రగణ్యున్ బుధా।
ర్చ్యుని నామస్కరిఁగాంచి ధర్మవిదుఁడున్ ♦ బ్రోద్యత్సు
విద్యాధనుం।
డనునో భట్టపదాభిధాన విబుధుం♦డున్ బ్రశ్రయంబెంతయో।
తనకుంజెల్వొనొసంగఁగాఁబలికె హృ♦ద్యంబౌ గతిన్ దాకృతిన్॥

శా॥ ఆహా! నాయెడఁగూడఁ ద్వన్మహితసా♦ధ్వాభాషణం బెన్న నెం।
తో హృద్యంబగు, వక్రమార్గనువునం♦దున్ శూరవర్యుల్ గుణ।
వ్యాహారోపణఁజేయు పోలిక మహో ♦ వ్యాహంబునున్ సద్గుణ।
వ్యాహారోపణముం బొనర్చుఁగుటిల♦వ్యాహంబునం దుందయన్॥

మ॥ కరుణోద్యల్లసదచ్ఛతావకకటా ♦ క్షవారితపాతంబులన్।
జిరకాలంబుననే మృతింగనినను ♦ జ్జీవింపఁగాఁజేయ శం।
కర! దక్షుండవు, కానిపూనఁబడెనా♦ మ్నాయోక్తమాసద్వ్రతం।
బు,నసన్, దీనినివీడుచో బుధచయం♦పున్నింద నేనందనే?॥ ౧౧౧

కం॥ కావున శుద్ధంబయ్యును। భూవలయ విరుద్ధకృత్య ♦ మునుస
ల్పఁగ మ। ద్భావంబు సమ్మతింపదు। పావనగుణజాల! భవ్య ♦
పాటలచేలా!॥ ౧౧౨

గీ॥ దేవ! నీదుప్రభావంబు ♦ దెలియునాకు। భూతములనొంచి
పూర్వంపు ♦ రీతిఁదిరిగి। యును సృజింప సమర్థుండ ♦ వనిన
నన్నుఁ। బ్రతుకఁజేయుట నీకుఁజి ♦ త్రంబుగాదు॥ ౧౧౩

చం॥ శమివర! మున్నె? చిత్తజల ♦ జాతవినిశ్చితమైన యీవ్రతా।
గ్ర్యమువిడ నుత్సహింపనటు♦ గావున నాయెడఁ బేర్మి నోగురూ।
త్తమ! భవతారకాఖ్య ప్రథి ♦ తంబగు బ్రహ్మము నిష్ఠనాకుఁజె।
ల్పి మహిఁ గృతార్థుఁజేయుమతి ♦ పేశలమౌ హృదయంబె
సంగఁగన్॥ ౧౧౪

—♦ భట్టపాదుఁడు శంకరునికి మండనమిశ్రుని జయింపఁ బనిగల్పించుట. ♦—

శా॥ నీకై మార్గముఁ జూపఁగా నలయుచో ♦ నేఁ జూపెదన్ మండనా।
ఖ్యాకుం డన్ సుమనోవరేణ్యుఁడు దిగంతాక్రాంతసత్కీర్తిభా।
నాకౌకఃప్రభుఁ డొక్కఁ డొప్పు జయిం ♦ పం దగ్గవాఁ డట్టి స।
ద్ధీరుం గెల్చినచో జగం బఖిలమున్ ♦ దేవా! జితం బయ్యెడున్॥
ఆ॥వె॥ మహితకర్మయోగ ♦ మార్గంబె ముఖ్యమౌ। ననుచు నెపుడుఁ
బల్కు ♦ చును ధరిత్రి। వేదవిహితకర్మ ♦ వితతి తత్పరతఁ బ్ర ♦
వృత్తిశాస్త్రపరత ♦ వెలయు నతఁడు॥ ౧౧౬

చం॥ అతఁడు నివృత్తిశాస్త్రమున ♦ నాదరముం బొనరింపఁ డీకతే।
గతి నయిన న్ భవద్వశగుఁ ♦ గా నొనరింపుఁడు వాని నోయమీ।
ఙ్మత! యటులైన మీ వగు మ ♦ నోరథ మానటు గాన వేగ మా।
గతిని దదంతికంబునకుఁ ♦ గౌతుకమొప్పఁగ నేగుఁ డిత్తఱిన్॥ ౧౧౭

శా॥ ఉంబేకుండన నొప్పు మండనుని దా ♦ యోపాగ్ర్యయుం బాయటం।
చుం బంద్వాఘుము చేతఁ బిల్వఁబడుచుం ♦ దున్మన్న వాగ్దేవి రో।
షంబుం దేననొకన్న దుర్వసునుచే ♦ శాపంబునుం గాంచి ధా।
త్రిం బుట్టెన్ ద్వయ భారతీప్రథితయై ♦ దీవ్యత్సువిద్యాఘుయై॥ ౧౧౮

కం॥ ఆవిశ్వరూపుఁ డఖిలక। లావలి ననుమించు, నిష్టుఁ ♦ డగుమ
త్సచ్ఛిష్యావళిఁ గానఁ దదంగన। నీవట సాక్ష్యమ్ము నుంచి ♦ యిత
నిం గెలుమా॥ ౧౧౯

ఉ॥ ఆతని చేత నే భవదు ♦ దంచితభాష్యములందు నన్నిట।
ఖ్యాతిగవార్తికంబులను ♦ గల్పనముం బొనరింపఁ జేయుమీ।
వీతఱి విశ్వనాథుఁ బలె ♦ నిచ్చటికిం జనుదెంచినావు నా।
కీతఱిఁ దారకంబు వచి ♦ యించి కృతార్థునిగా నొనర్పుమా॥ ౧౨౦

శా॥ ఓ నిష్కారణజాయమానకరుణా! ♦ యో దేశికాగ్రేసర! నీ।
పీనాసన్నిధిలో ముహూర్తమితమై ♦ యొంతేని నొప్పారు భ।
వ్యానేహంబు నునిల్పి, యోగవిద! నీ ♦ కాత్మాబ్జభాగ్యంబునా
నీనీరూపముఁ గాంచుచు న్మదసువు ♦ ల్పోఁ గా గతి న్వేఁడెదన్॥ ౧౨౧

మ॥ అనుచుం బల్కెఁడు నాకుమారిలుని బ్రహ్మంబుం దగం దెల్పి పై ।
టను లోనంగల మోహమంత్రయుతునూ ♦ డం జేసి బ్రహ్మైక్య భా ।
వునిఁ గాఁ జేయుచు నయ్యమిప్రవరుఁడు ♦ న్నోర్వ్యామాధ్వముం బూని వే ।
గనె ధ్యామండనమిశ్రు గేహమునకే ♦ గంగాఁ దలంచె స్మృతిన్॥

ఉ॥ అంతట భట్టపాదుఁడమి ♦ తాదరమొప్పఁగ నైజవాక్యము ।
న్నాంతముగా నొనర్చి యతి ♦ సంచయనాథ విబోధితాద్వయా ।
త్యంతసుతత్త్వుఁడై ప్రశమి ♦ తాఖిలబంధుఁడునై మమత్వము ।
న్నాంతముఁ జేసి శంకరుప్ర ♦ సాదమునం గనె విష్ణుధామమున్॥

♦ ఆశ్వాసాంతము. ♦


మ॥ దరహాసోల్లసదాస్య! దాస్యచణభ ♦ క్తవ్రాతచేతోబ్జభా ।
స్కర! జీవ్యత్కరుణాలవాల! గిరిరా ♦ ట్కన్యాయుతోత్సంగ! సం ।
గరరంగాంతరనిర్జిత త్రిపురర ♦ క్షస్సంచయాధీశ! సా ।
దరతూణా! జగతీతలావనసుధ ♦ త్వా! మోహినీపూర్ధవా!॥ ౧౨౮

ఇది శ్రీభమిడిపాట్యన్వయ ....వేంకట
సుబ్రహ్మణ్య శర్మాభిధేయాంధ్రీకృతంబైన
శ్రీశంకరవిజయమునందు షష్ఠాశ్వాసము.

శ్రీ

శ్రీ శంకరవిజయము.

సప్తమాశ్వాసము



దప్రియసఖ! శర్వా|
ణీదివ్యద్వామభాగ! ♦ నిర్మల! నిత్యా|
మోదా! నిజభక్తతతి|
శ్రీదా! ప్రమథావళీశ! ♦ శ్రీసకలేశా!॥ ౧

గీ॥ అవధరింపుమనంతరం ♦ బర్చ్యపాదుఁ| డైన శంకరసంయమీ♦
శానుఁడాప్రయాగకడనుండి వెడలెఁదా ♦ వేగమండ| నాఖ్య
పండితునింగెల్వ ♦ సభ్రగతిని॥ ౨

—♦శంకరుఁడు మండనుగెల్వ మాహిష్మతీపురికరుగుట.♦—

మ॥ చనుచుఁ శంకరుఁడర్హ్యగంధిసుమన ♦ స్సంఘాతవిభ్రాజమా|
ననిరీక్ష్యాంచితవీధికిఁ విమల ర ♦ త్నవ్రాతచిత్రోచ్చ్వవ|
ప్రసఖండాంబరచుంబిరమ్యశిఖర ♦ ప్రాసాదసంఘాత మం|
డనవిభ్రాజితఁ బూర్చ్యయప్రవరనీ ♦ ద్యాంగాంచెమాహిష్మతిఁ

గీ॥ కాంచి యతివిస్మితాంతర ♦ కంజుఁడగుచు| హరివిధంబుగడిగియె
నం ♦ బరపథంబు| నుండి శంకరయమిసుమ ♦ నోజ్ఞమైన| పుర
వరోపాంతగారామ ♦ మునదుష్టి॥ ౩

సీ॥ సుమహితామోద వ ♦ త్సుమనస్సమూహంబు; చే సంతతంబు
భా ♦ సిల్లుదాని| శ్రుతిచయంబునకు స♦మ్మతములౌవాక్యులఁ;
జెప్పు సద్ద్విజరాజి ♦ నొప్పుదాని| మహితజీవనభాస ♦ మాన

మైచూడనో; సరసుల గుమ్మితోడ ♦ నలుదాని। నమస్తేసల
రారి ♦ నానాశ్రితేష్ట నం; ఘాయిభూజనులచే ♦ దనరుదానిఁ।
గీ॥ బురవరోపాంతవనిని శం ♦ కరయతీంద్రుఁ। డెల్లనైపులఁగనుఁ
గొని ♦ యుల్లమందుఁ। బురవరంబునుగాంచి న♦వ్వాడువహించు।
తోరపుంముష్టినందె బు ♦ ధుండుగాన॥ ౫

చం॥ వికసితకంజదీవ్యదట ♦ విన్నిహరించి తరంగరంగదం।
బుకణసుశీకరావళిని ♦ ముస్గుచు నాలమహీజరాజినిం।
చుక చలియింపఁజేయుచు మ ♦ నోహరమైతగు సర్మదాశుగం।
బకలుషభావ్యకారుఁగను♦పోయిని గూర్చుచుఁగొల్చె న్లత్రికిఁ

ఉ॥ ఆవని విశ్రమించి తన ♦ యాహ్నికమంతయు దీనఁదీర్చి తా।
నావనజాప్తుఁడంబరపు ♦ టంతరమెక్కుచునుండ మండనే।
లావిబుధాలయంబునకి ♦ లాగురుఁడేగుచుఁగాంచె వానిదా।
సీవనజాక్షులంజలముఁ ♦ జేఁగొనిరాఁజనువారి దారిలోన్॥ ౭

కం॥ కని శంకరుఁడువిదలతో। ననెమండనపండితాల ♦ యంబెటనని
వా। రనునయ్యద్భుతశంకరుఁ। గనిచెప్పిరుదుత్తరంబుఁ ♦గౌతుక
మొప్పన్॥ ౮

గీ॥ శ్రుతులిలఁ దమంతటనెతాము ♦ రూఢిగనునొ?। పరునిచేతనో
యనిద్వార ♦ పంజరాంత। రస్థితశుకాంగనాళితి ♦ రంప్రవాద।
మాచరించునో? యెట? మండ ♦ నాలయమదె॥ ౯

గీ॥ ఫలమునిడఁగ గ్ర్తకర్మమె ♦ యలరునొక్కొ?। బ్రహ్మమో యం
చునెటద్వార ♦ పంజరాంత। రస్థితశుకాంగనాళితి ♦ రంపువాద।
మాచరించునో? యదె మండ ♦ నాలయంబు॥ ౧౦

గీ॥ జగము సత్యంబెయగుఁగాద ♦ సత్యమెయను। చుంజవంబున
నెటద్వార ♦ పంజరాంత। రస్థితశుకాంగనాళితి ♦ రంపువాద।
మాచరించునో? యదె మండ ♦ నాలయంబు॥ ౧౧

మ॥ అనుచీరీతినిబల్కు తొయ్యలుల వా ♦ క్యానీకముంజక్కఁగా
విని యావిమ్మట మండనేశ్వరునిదా ♦ వేశ్మంపుబాహ్యస్థలిఁ।

బునకు న్శంకరయోగియేగి సువృథం ♦ పుందల్పుచేమూయఁబ।
డ్డనివేశంబునుగాంచి తాఁజొరఁగ నా♦ టంకంబటంచెంచుచుఙ్॥

గీ॥ శంకరుండిట్లు వారి వా ♦ క్స్మరణిఁగ్రోలి। గృహబహిస్థలికేగిత♦
ద్దేహమునుగ। వాటగుప్తముఁగనిచోర ♦ వలనుపడద। టంచు
నెదలోనవపుడు భా ♦ వించివేగ॥ ౧౩

గీ॥ ద్యుపథమునుబూని దృఢమైన ♦ యోగశక్తి। నవెగి మండనమి
శ్రగృ ♦ హాంగణాంత। రంబునకుఁడిగ్గికనెఖ్యాత ♦ లంబునకును।
మండనంబగు గృహముఁద్రి ♦ దండియపుడు॥ ౧౪

మ॥ కలయంగన్గొనిన్చెఁ శంకరుఁడులే ♦ ఖోత్తమపావాసపుం।
దులమైవాతచలల్లసద్ధ్వజతతిం ♦ దోరంబుగానొప్పి సా।
ధులసన్మౌళితలావరుద్ధసురవ ♦ ర్మంబై విరాజిల్లు భూ।
తలసన్మండనుఁడైన మండనునియా ♦ స్థానంబునొక్కమ్మడిఙ్॥

ఉ॥ జైమినిసంయుతుండయిన ♦ సత్యవతీతనయున్మునీవ్యాను।
ద్దామతపోవిశేషతయ ♦ ధావిధిశ్రాద్ధమునన్నిమంత్రిణం।
బామెయిఁజేసి వారిచర ♦ ణాబ్జములంగనుఁగం జెలంగు వి।
ద్యామహిమార్జితప్రతిభు ♦ నబ్జజసన్నిభుఁగాంచెమండనుఙ్॥

గీ॥ అంబరమునుండిడిగి యట ♦ యతివరుండు। వ్యాసజైమినులం
జేరి ♦ హర్షభరితు। జైనవారలయాదృతి ♦ నర్హ్యగతిని। గనిము
నివరద్వయాంతిక ♦ మున వసించె॥ ౧౫

ఉ॥ మండనమిశ్రుఁడంబరపు ♦ మార్గమునండిగి మౌనిసంచయా।
ఖండలసన్నిభుంగను వి ♦ కాసమెసంగఁగనున్నవాని నా।
దండినిజ్ఞానసూత్రశిఖుఁ ♦ దాఁగనిమస్కరిఁగాఁదలంచుచు।
న్మెండగునాగ్రహంబునను♦మించెఁబ్రవృత్తిపథేషుఁడయ్యునుఙ్॥

మ॥ అతిరుష్టుండగు నాగృహాశ్రమికిన ♦ త్యంతంబుఁగౌతూహలాం
చితుఁడౌమస్కరిచక్రవర్తిని బొ ♦ ల్చెన్వావిప్రబశోన్నత్తర।
ప్రితతుల్మ్మండుగ నుత్తరోత్తరముగా ♦రాణించుచుఙ్ శ్రోత్రసం।
తతికిన్విస్మయదంబులై పరుసను ♦ ద్యద్రీతినిట్లుత్తరుఙ్॥ ౧౬

—♦ శంకర మండన సంవాదము. ♦—

మం॥ గీ॥ ముండియెటనుండి?

శం॥ యాగళం ♦ బు

మం॥ భవదీయ। మైన మార్గంబునడిగితి ♦

శం॥ నట్టులేని। మార్గమేమని చెప్పె?

మం॥ నీ ♦ మాతరండ। యనుచునదితెల్పె

శం. నాకేతి ♦ యర్వా మెయగు॥ ౨౦

శం॥ మార్గమునీవడిగితివా। మార్గము నీకు త్తరంబు ♦ మండన! యొసంగెగా। మార్గమునడుగనివాకా। మార్గము నీమాతయనెను ♦ మాట నెటులనుక్॥ ౨౧

మం॥ కం॥ సురపీతమైనదాకో?

శం॥ భూ। సుర! యదితా శ్వేతగా దె? ♦

మం॥ సురవర్ణమునీ। వెఱుఁగుదె?

శం॥ తద్వర్ణమునే। నెఱుఁగుదుఁ

దదర్శనము నీవ ♦ యెఱుఁగవవునుమా॥ ౨౨

మం॥ చం॥ అకట! కలంజముందిని మ ♦ దాత్ములిటుల్ విపరీత వాక్యముల్।

. . . . గు . ♦ . . . . . .

. . . . . . భ ♦ నస్థతి నెక్కుడుగాఁగలంజ మొం।

చకతిని వాగుమండఁడ వి ♦ చారమదేటికి మండనాభిధా॥ ౨౩

మం॥చం॥ ఖరమునకైన భారమగు♦గంతను మోదముతో వహింపఁగాఁ

బరువె? దురీహా! నీకకట ♦ భవ్యశిఖావిమలోపవీతముల్।

శం॥ పరమదురీహ నీపితకు ♦ భారమునిచ్చెడుగంతనుక్ వహిం।

తుర, శ్రుతికౌనుభారమని♦తోఁపఁగపీడితి జందెమున్ శిఖన్॥ ౨౪

మం॥ గీ॥ పాలనముచేయలేక స్వ♦భార్యవీడి। శిష్యపుస్తకభారేచ్ఛఁ♦

జెలఁగుసీదు। బ్రహ్మనిష్ఠత ప్రకటింపఁ ♦ బడియెనేఁ డు। పరమ

భిక్షుకముఖ్య! శం ♦ కరసమాఖ్య॥ ౨౫

శిం॥ గీ॥ గురునిఁగొల్చుచు బ్రహ్మచారిగా ♦ గురుకులంబు। నను సమా
వర్తనముఁజెప్పి ♦యనవరతము। స్త్రీలకెప్పుడు శుశ్రూషఁ ♦ జే
యు నీవు; కర్మనిష్ఠతమిగుల వ్యా ♦ ఖ్యాతమయ్యె॥ ౨౬

మం॥ కం॥ ఉంటివిగద మూర్ఖుఁడ! వా। ల్గంటులగర్భముల వారి ♦
కతనసె వృద్ధిం। గంటివిగద! యానాతుల। తొంటికృతము నక
ట! మఱచి ♦ దూఱందగునే?॥ ౨౭

శిం॥ కం॥ ఎవ్వరియోనులఁబుట్టితొ?। యెవ్వరి స్తన్యమునుద్రావి ♦
యేపుంగనితో। యవ్వనితలఁ బసివట్టుల। నెవ్విధిఁగ్రీడించుచుం
టి ♦ విలఁ మూర్ఖ లెమా!॥ ౨౮

మం॥ గీ॥ వహ్నులకు యత్నమూనియు ♦ ద్వాసనంబు।
వేగఁగావించికంటివి ♦ వీరహత్య।

శిం॥ పరమగుపదంబు నెఱుఁగక ♦ పందవగుచు।
నాత్మహత్యనెకాంచితి ♦ వవనినీవు॥ ౨౯

మం॥ గీ॥ ద్వారపాలురవంచించి ♦ చోరుఁబోలె।
నెట్లు మూర్ఖుండ, వచ్చితి ♦ విపుడిచటికి?।

శిం॥ కోరివచ్చినభిక్షుల ♦ కొఱకుఁ గూడు।
నిడక కుడిచెద వెట్లు? నీ ♦ విపుడు చెపుము॥ ౩౦

మం॥ గీ॥ కర్మమునొనర్చు సమయంబు ♦ గాన నిపుడు।
మాటలాడనునుమి మూర్ఖ ♦ మర్త్యతోడ।

శిం॥ నహహా! యతిభంగముగ మాట ♦ లాడు నీదు।
జ్ఞానమెంతయుఁ బ్రకటన ♦ మానెనిపుడు॥ ౩౧

మం॥ కం॥ యతిభంగోద్యుక్తుఁడకుఁ। యతిభంగముతగునుగాదె? ♦

శిం॥ యతిభంగమునకు। క్షితిసుర! పంచమ్యంతాం! చితముగఁదలఁ
పుము సమాస ♦ సిద్ధని బుద్ధిక॥ ౩౨

మం॥ ఉ॥ భాసకువాసమైమెసఁగు♦బ్రహ్మముదేడ? దురీహలేడ? సం
న్యాసముసేకఁ జూడఁగ న ♦ నారతముం దురితాళికెల్ల నా।

వాసమునై చెలంగు కలి ♦ నైఖరియేమి? సహో! మహారసా।
వాసుఖాన్నసక్తిని జ ♦ వంబుగఁ గంటివి యోగివేషముల్ ॥ ౩౩
శం॥ ఉ॥ చూడఁగ నాకమేడ? నవి ♦ శుద్ధపుటాచరణంబదేడ? నా।
వేడిమి వేల్పునేడఁ? బృథి ♦ విద్ సతతంబఘ సంచయంబుతోఁ।
గూడిన యట్టి యీ కలియుఁ ♦ గూడ యదెచ్చటఁ జూడఁ జేసెలన్।
గూడఁ దలంచి కర్మతుల ♦ కుంగల వేషముఁ దాల్చితి త్తటిన్॥ ౩౪
చం॥ ఘనరుషతోడ నీమొదలు ♦ గాఁగల దుర్వచనాళి నిట్లు మం।
డనుఁడన వానికెల్లను ద ♦ టాలున శంకరయోగి కౌతుకం।
బునను సదుత్తరంబుఁగమఁ ♦ బొల్పుగ నిచ్చుచునుండ వ్యాసజై।
మినులపుడంది రిర్వురును ♦ మిక్కలి యక్కజము న్మనంబులన్॥
గీ॥ చిఱునగవు గల్గు జైమిని ♦ చేతఁ జూడఁ। బడెను మండనుతోనిట్లు ♦
వ్యాసుఁడనియె। నాత్మవిదునిధుతేషణు ♦ నమలినుయమి। నం
చితులఫక్కిగాదిటు ♦ లాడ! వత్స!॥ ౩౬
కం॥ మతిఁదలఁపు మితని నధ్యా। గతునిన్ శ్రీకామినీశుఁ ♦ గావేగ
నిమం। త్రితుఁ జేయుమనుచు మానివి। దితవిధి నాగ్రవ్రునిఁ జేసె ♦
దీక్షితుఁగన్॥ ౩౭
గీ॥ అంత నామండనబుధుండు ♦ శాంతుఁడగుచు। సంభ్రమంబున
నుదకసం ♦ స్పర్శఁ జేసి। వ్యాసమునిమాజ్ఞవలన స ♦ న్యాసివ
రుని। శాస్త్రవిధిఁ గొల్చి కోరె భి ♦ క్షంగొనంగ॥ ౩౮
ఉ॥ శంకరుఁ డప్పుడిట్టులనె ♦ సౌమ్య! వివాదపుభిక్షఁ గోరి ని।
శ్శంకగఁ దావకీనమగు ♦ సన్నిధికేఁ జనుదెంచితి న్నిదా।
తంకముగాఁ బరస్పర వి ♦ ధానవిధేయత యే పణంబుగాఁ।
బొంకముఁ జెందు దానినిపు ♦ పూర్వపుటాదనభిక్ష నేమిటా॥
చం॥ నిగమశిరఃప్రపంచమున వ ♦ నిర్వృపులంబుగఁ జేయుచుండు నా।
స్వగమతియొండు కామితము ♦ నాకిసుమంతయు లేదు, శిష్యయు।
జ్ఞగణగతేప్సితుండనయి ♦ సంసృతి తారహిమాంశుసన్నిభం।
బగుచుఁ జెలంగు యశ్శమును ♦ నక్కట! వంచితముం బొనర్చితే॥ ౪౦

మ॥ ఇపుడావాసర్వవివాదివైన నిను గే ♦ హీ! నిర్జితుంజేసి స|
త్యపథంబౌ నిగమాంతముంజగతి వి♦ ఖ్యాతంబుగాఁజేయుదుం|
గపటంబున్విడి మన్మతాశ్రితుఁడవై ♦ నన్నేలుకాదే నివా|
దపరత్వమ్మునవిల్వు, మోహితినిను♦ త్యా!యంచువాక్రుచ్చుచున్॥
గీ॥ అనుచుఁబల్కెడు యతివరు ♦ నర్థవద్వ| చనమునాలించి పాత్రి
స్త్రవి | స్మయుఁడగుచును| నవపరిభవంబుతోడను ♦ స్నతయ
స్కుఁడగు నతఁడువల్కె నిజగౌర ♦ వాశ్రితుఁడయి॥ ౪౨
గీ॥ వేయిముఖములఁజెలఁగు ద ♦ ర్వీకరేశు| నెడనయిన నోడినాఁ
డనం ♦ చితఁడనఁడు | శ్రుతిమతంబునువీడి క ♦ ల్పితమునైన|
మానిమతమునఁ బడఁడెపు ♦ డైనఁగాని॥ ౪౩
గీ॥ అవనిఁ గోవిదుఁడెప్పుడు ♦ ధ్రువముఁగనునో | సరసమగువాద
మెపుడేని ♦ జరుగునోక్కొ?| యని యనారతముంగోరు ♦ కొ
నెడునాకు| స్వయముగావచ్చె నేఁడహో ♦ జయమహంబు॥ ౪౪
చం॥ అలరుతనిత్తతి స్మనల ♦ కంచితమై తగువాదగాథ; పు|
ష్కలనిగమోక్తసంశ్రమముఁ♦జక్కఁగ దానఫలించుఁగాత; భూ|
తలమునఁ జూడఁగాన వసు ♦ ధన్వసుధావసథుండునాకె కా|
నలెననుచుం దనంతటనె ♦ వచ్చినదానినిగైకొనండొకో?॥ ౪౫
శా॥ ఈనేనాయమహంతనేనినునుమా♦యింతుంజుమీ యోసుధా|
భానుస్థామృతతుల్య దివ్యతనుశో ♦ భా! నీవభీతిన్మరా|
ళానీకాచ్ఛకలావహంబయిన దీ ♦ వ్యద్యుమ్నదాలాపనం|
తానంపుంగలహంబు నాకిడుము చే ♦ తఃకంజముప్పొంగఁగన్॥
గీ॥ అనుగతాఖిలదర్శన ♦ యును దురీహ| వారగర్వాటవికిని గ ♦
ఠోర పరశు| నిభయునగు నాదుపటుతయు ♦ నీదుకర్ణ| పథముఁ
జేరదొకో? వాద ♦ పరుఁడవైతి॥ ౪౭
సీ॥ వాదంబునిలెడు భా ♦ వమునీకెసంగిన; మొదల భిక్షునుగొం
దు ♦ నిష్పక్షనుచుఁ| గడునల్పముగనెనీ ♦ వడిగనాఁడవుసుమ్ము.
దంశివరేణ్య! వా ♦ దమనుమాట | వినినయంతనె మోద ♦

మును జెందితిం జుమీ; చిరకాలమభిలాష ♦ చేతనున్న! నొక్కఁ
జేనియు వాది ♦ శక్యఁగారాకుంట; నిపుడు పేరుడిచేత ♦ నెసఁ
గె ముదము!

గీ॥ వాదమునొనర్తు సందియ ♦ మేదయిభ్రుడు। మన జయపరాజ
యంబుల ♦ వనెడువాఁడు। వలయుఁగాక శ్లాఘింప ♦ ఫ
లము వాద! మగు, జిగీషుఁలుగావింతు ♦ తగఁగిలహము॥ ౨౨

క॥ వాదమునవాదియుం బ్రీతి ♦ వాదియును వి। పక్షపక్షంబులం
గందు ♦ రక్షితిఁగద। చెప్పుమ వాదించుమనకిట ♦ శపథ మెది
యొ?! దానను బ్రమాణ మెదియొ? మ ♦ ధ్యస్థులెవరొ?॥ ౨౩

ఉ॥ నేసనగేస్తులందుమతి ♦ నింగన నర్హుఁడ నీవును న్యతీ!
శానుఁడవో వదద్వర! వె ♦ సన్మన యీ విజయాజయంబుల!
న్మానుగఁజేయుమయ్య సభ ♦ ణంబులఁగాఁ బొనరింతమంతన!
న్యానముగారహించెడు మ♦నోహరవాదమును న్మితంబుతోఁ॥

ఉ॥ ధన్యుఁడనైతి నేఁడు పను ♦ ధాస్థలి నార్యుఁడవీవు వాదపుం!
జన్యమునన్నుఁగోరుట, ల ♦ సద్గతిఁజేపగుఁగాత నోయతీ!
జ్ఞాన్య! వివాదమిత్తఱిని ♦ మధ్యదినంపువిధింబొనర్తుసం!
చు న్యతిసంచయాధిపుని♦జూచి నయంబునమండనుండహఁ॥ ౨౪

చం॥ చిఱునగవంచితాస్య సర ♦ సీరుహమందుఁ జెలంగనట్టులే!
జరుగును రేపె వాదమని ♦ సంయమిసంచయపూజ్యుఁడైన శం!
కరయమి పల్కఁ మండనుఁడ ♦ ఖండముదంబున వ్యాసజైమినీ!
శ్వరులను వేడె వాదమున ♦ సాక్షితనందుఁడటంచు భక్తితోఁ॥

ఉ॥ నుత్యులు వ్యాసజైమిని ము ♦ నుల్తగ మండనపత్నిని న్సర!
స్వత్యవతారఁగానెఱిఁగి ♦ పల్కిరి మండనుతోడ నిట్టులో!
చిత్య మెసంగుచుండ, విదు ♦ షీమణిఁ దావకపత్నిని న్సుధీ!
ట్తునత్య! సదస్యఁజేసి స్మృతి ♦ తోడ వివాదముసల్పుమంచొగిఁ॥

చం॥ మునియుగమన్నమాట కను ♦ మోదముఁ జూపుచు నంత
మండనుం!

ము ను బ్రశస్తంబు చేయఁగఁ గ ♦ మన్వడి నెంచి శుచిత్రయంబుఁ బో|
లెనసఁగు మూఁగురన్మునుల ♦ లేఖచయార్చ్యుల సప్తదైవయు|
క్తని నరుదెంచువారలనొ ♦ గిన్విధిఁ గొల్చె వనూనభక్తితోఁ॥
గీ॥ విధినిభుజియించి యటనుప ♦ విష్టులగు ము| నులకు నామూఁ
గురకుఁ దార్చ్యవ ♦ ములను జామ| రములఁ గొని వీచుచుండిరి ♦
శ్రమముఁ బాపి| మండనాశ్రవులిరువురు ♦ మందభక్తి॥ ౫౫
గీ॥ యమివరేణ్యుఁడు దైవమో ♦ గమునవితరు| లకు సుదుర్లభ
మైనదే ♦ శకులదైన| దర్శనంబునవారి సం ♦ స్పర్శవలన| భా
షణంబున మిగులసం ♦ తోషముఁ గనె॥ ౫౬
కం॥ నిగమత్రియ్యంతార్థముఁ| దగ నెఱిఁగిన యామునిత్రి ♦ తయ
మంతటనొ| ప్పగ నొక్కముహూర్తము మెం| డగుతుష్టిఁ బర
స్పరంబు ♦ సనుకొని రెదియొ॥ ౫౭
గీ॥ అథ రామరవిధుని గే ♦ హంబునుండి| వెడలిన మునిత్రియంబు
నఁ ♦ దడయకర్వ| రైరదృశ్యులు, మూఁడవ ♦ యమియొనఁగె
ను| భూజన స్మర్మదాతట ♦ మునఁగలగుడి॥ ౫౮

♦ సూర్యాస్తమయవర్ణనము. ♦

మ॥ వసుమంతయుండ నటించుఁ గీష్ణుమగుగో ♦ వాత్రితంబున న్లోక పుం|
బసఁ దూలించితి సుంతయేనియనుకం ♦ పంగాంచనై తంచుయో|
గిసమాపేష్యుని శంకరుంగని విర ♦ క్తింబూని శాంతాత్ముఁడై
వెసమిత్రుండయి పొల్చెఁ బశ్చిమదిగు ♦ ర్వీధ్రంబునన్భానుఁడున్॥
చం॥ కలసనురాజి నిప్పగిది ♦ గాఁగొని నన్విడె వాసరంపుఁదో|
య్యలిమటి గీసనేకువల ♦ యారితసక్కట! కంటినంచుఁదా|
వలముగనందె రోషమును ♦ వాసరకామినిపై ననంగఁ బా|
టలరుచితోఁ బ్రతీచినిద ♦ టాలుస భానుఁడవృశ్యుఁడయ్యెఁదాఁ॥
మ॥ ఘనవైరాగ్యమునూని భాస్కరుఁడు లో ♦ కంబున్విసర్జించి వే|
గనెహంసత్వముఁ గాంచఁ గాఁ పెసమదిం ♦ గాంక్షించి గోసంచయం

బున సుస్తంబుగఁజేసియంతగతము ♦ న్యుంజౌచు నెమ్మెనద్దా
ల్చిన కాషాయపుటంబొకో? యనఁగఁదా ♦ ల్చెన్సంజ కెంజాయ
తోన్॥ ౯౧

చం॥ అమృతముతోడఁబోల్పఁదగు ♦ నమ్మునియుగ్మమువల్కినట్టివా
క్యములను నాత్మశిష్యనిచ ♦ యంబునకున్వినిపించుచుంబ్రమో
దముతనకెంతయేఁగదురఁ ♦ దదుజ్జ్వఁడుశంకరసంయమీంద్రుఁడా
విమలపురాత్రినంతయును ♦ వేగనుబుచ్చెఁబరాత్మచింతతోన్॥

—♦ప్రభాతకాలవర్ణనము♦—

మ॥ అరవిందంబులఁదోఁగి యుత్పలసమూ ♦ హంబామనన్దాఁగిక
ప్పురపుందిప్పలఁదూఁగి, చందనపుటా ♦ మోదంబునన్మూఁగిక
స్తురినింబున్ననసాఁగి, సూననిచయా ♦ స్తోకాంచితామోద సం
భరితంబై మలయానిలంబెసఁగెనా ♦ ప్రత్యూషముందోప్పగన్

గీ॥ వెలినిలోనున్న తమమును ♦ వేగఁదనదు గోగణంబునవారింపఁ ♦
గోరెపరమ హంసయిదెవచ్చెమేల్కనుఁ ♦ డనుచుఁదెల్పు బో
ధకుఁడొనాఁగనరుణుండు ♦ పొలిచెఁబ్రాచి॥ ౯౨

ఉ॥ తిన్ననిపేర్మినొప్పెసఁగు ♦ దేశికవర్యుని వాక్యరాజిచే
మున్నుగలట్టి బంధచయ ♦ ముడ్విడి స్వేచ్ఛఁజరించుశిష్యుల
ట్లన్నళినాప్తసారథివ ♦ రాంశులవిచ్చినతమ్మిమొగ్గలం
దున్నయళుల్బయల్వెడలె ♦ నుత్కటషట్కృతులంబొసర్చుచున్

సీ॥ నిగమశాఖాశిఖా ♦ నిచయంబునకునెవ్వఁ; డలరుగుత్రియసంగ ♦
నలరుచుండుఁ దగనాగతమనాగ ♦ తమువర్తమానంబు; ధర
నేనికతమునఁ ♦ బరఁగునిరత మెవఁడుజంతునికాయ ♦ కృతక
ర్మములకెల్ల; సాక్షియైచనుఁగర్మ ♦ సాక్షియనఁగ దినదినం
బును సద్వ ♦ రునకు నెవ్వఁడుకళా; నలిఁదానొసంగుచు ♦ నల
రఁజేయు?

గీ॥ నెవఁడు విబుధులకన్నంబు ♦ నిపుసతతము? తనదుగోరాజిఁజక్రి
హి ♦ తంబునెవఁడు చేయు? నట్టియహస్కరుం ♦ డాయమరప
తిదిశనుదయించెఁగెంజాయ ♦ గదురనంత॥ [illegible]

—◆సరస్వతీసాక్షిక శంకరమండనమిశ్రవాదోపక్రమము◆—

మ॥ అరుణాంభఃప్రభవాస్తదీధితులచే ◆ నాకాశమెల్లన్విభా।
స్వరమై యొప్పఁగ ధ్యేయవేదియును బ్ర ◆ జ్ఞానద్వయుండైన శం।
కరుఁ డాత్మీయవినేయసంచయముతోఁ ◆ గాల్యంబులందీర్చివి।
ద్వరరమ్యంబగు మండనార్యుని సభ ◆ న్బ్రాపించె మెచ్చొచ్చె దాన్

ఉ॥ మండనపండితుండును స ◆ మస్తకలావలి కాలయంబుగా।
నుండెడు శారదాఖ్యనిజ ◆ యోషను సాక్షినిగా నొనర్చి తా।
నుండెవివాదముం గుఱిచి ◆ యుత్సుకుఁడై పతిసేవ యొనర్చియు।
య్యండజయానయున్స్వవిభు ◆ నానతిచేఁ గొనె సభ్యభావమున్॥

కం॥ పతిచే నియుక్తయగు నా। పతిదేవత యొసఁగె సభ్య ◆ భావ
ముఁ గృహా। శ్రితయతుల తారతమ్య। స్థితి నెఱుఁగఁగవచ్చు భార ◆
తీదేవియనన్॥ ౬౯

మ॥ ఉరువృద్ధింగనినట్టి మండనుని వా ◆ దోత్కంఠతన్లోఁబరా।
వరవిజ్ఞుండుఁ బరేంగితజ్ఞుఁడును నై ◆ వర్తించు నాసంయమీ।
శ్వరుఁడు న్మోదుగనే యెఱుంగుటఁ బ్రతి ◆ జ్ఞన్సీయసందాఁబరా।
వరయొగ్రైక్యపరంబొనర్చెనిటు వి ◆ ద్వాత్రాంచితంబౌ సభన్

మ॥ పరమార్థంబును సచ్చిదచ్ఛమును నౌ ◆ బ్రహ్మంబు దానొక్కఁడే
వఱలున్ముక్తియె వెండియానటుల స ◆ ర్వంబౌ ప్రపంచంబుగాఁ।
గరమజ్ఞానముచేతఁగప్పఁబడి త ◆ ద్జ్ఞానంబునన్బ్రహ్మమై।
మఱలు న్విశ్వముపోవముక్తియగు నా ◆ మ్నాయాంతమే మా
నమౌ॥ ౭౦

చం॥ నిజముగ దీననేజయము ◆ నేఁగనుఁగొందునో, యొక్కవేళనా।
కజయమెయైనదో యతితఁ ◆ ద్యాగముఁజేసి కషాయచేలము
న్ద్విజవర! వీడికట్టుకును ◆ దెల్లనిపుట్టమువాదమిప్పుడో।
ప్పజయమొ? యొండొ? యీయుభయ ◆ భారతి యేమనకున్వ
చించుతన్ ౭౧

గీ॥ కేవలుదారుఁడు యమివరే ♦ ణ్యుఁడును నైన। శంకరుండిట్లు శప
థంబు ♦ సలుపఁ గేహి। మాన్యుఁడగు మండనుండాత్మ ♦ మతము
నిలుపు। నట్టిశపథంబుఁ జేసెఁ దా ♦ నంతనిట్లు॥ ౨౩

సీ॥ చిత్స్వరూపముచేఁ బ్రసిద్ధమా ♦ నాత్మయం; దుదుశక్తిసుంత లే ♦
మిని నిగమశి। రంబులెన్నఁడుఁ బ్రమా ♦ ణంబులందునఁ గావు; తగ
వాక్యబోధిత ♦ మగున శేష। కార్యజాతము నకా ♦ గమశిఖా
పూర్వభా; గమె ప్రమాణంబుగా ♦ నమరునెప్పుడు। గొప్ప శబ్దంబుల ♦
కును గార్యమాత్రంబు; గుఱించి శక్తియుఁ బోన ♦ గూడుచుండుఁ।

గీ॥ జేయవలయును గర్మంబు ♦ నాయువున్న। యంతవఱకును దేహా:
ల ♦ హర్నిశంబుఁ। గర్మములనుండియే ముక్తి ♦ కలుగుననుట
నిగమముల కెల్ల నభిమతం ♦ బుగఁ జెలంగు॥ ౨౪

ఉ॥ వాదమునుం బొనర్ప జయ ♦ వంతుఁడ నేనొకవేళఁ గానిచో।
నేదని తట్టి మాటకు య ♦ తీశనుతా! విపరీతరీతిగా।
నీదు తెఱంగుఁ గైకొనెద, ♦ నిక్కము; సాక్ష్యమునందు మున్ను నీ।
వాదరమొప్పఁ జెప్పిన య ♦ దంగనయే సకలంబెఱింగెడిన్॥ ౨౫

సీ॥ గెలుపునందినవారి ♦ కలరెడునాశ్రమం; బును బరాజితుఁడుగై ♦
కొనఁగవలయు। ననుచు నేకాంతంబు ♦ ననుఘణంబును జేసి;
కొని శంకరుఁడును మం ♦ డనుఁడు నప్డు। డత్యుదారమనీష ♦
యాద్వయభారతిఁ; జెలువుగా సాక్ష్యాభి ♦ షిక్తఁజేసి। యొకరి
నొక్కరు గెల్చు ♦ నుత్సుకత మెఱయ; జయవత్తృష్ణులై ♦ సయ
మెసంగ।

గీ॥ దండిపండితవరులతో ♦ నిండియుండు। నిండుసభనుపవిష్టులై ♦
యుండి వాద। మును సమంబుగఁ జేయుట ♦ కునుమొదలిడి। రఖిల
వేదులు సుస్మిత ♦ ముఖములలర॥ ౨౬

గీ॥ నయముమిగులఁగ నన్యోన్య ♦ జయముఁగోరు। మతులనుపవిష్టు
లగుయతి ♦ పతులమెడల। నుభయభారతియత్తఱి ♦ నుంచెఁ
బూల। దండలను సభ్యయాచుము ♦ దంబుగదుర॥ ౨౭

గీ॥ ఎవనిమొకనుండు పూసండ ♦ తొలుమినెప్పుడు। తోలఁగుఁ? నప్పు
డ యతనికి ♦ గెలుపులేమి। తెల్లఘానని యాయమ ♦ తెలిపి
యరిగె। గృహియతుల కన్న భిక్షుల ♦ నింటఁజేయ॥ ౭౮

కం॥ ఇరువురు జయఫలనిహితా। దరులై యొనరించువాద ♦ తత్త్వ
ముఁగనఁగాఁ। బరమేష్ఠిముఖులు తచ్చం। దిరముగ వాహనగు
లౌచు ♦ దివిఁబొల్చిరటన్॥ ౭౯

చం॥ యమివర మండనార్యులకు ♦ నయ్యెఁ సదస్యబుధోక్తసాధువా।
దము, నిజపక్షయుగ్మసుని ♦ దర్శితవేదము, విద్వరప్రమో।
దము, బహుమంజులాంచితప ♦ దప్రచయోల్లసదర్థవాక్యమూ।
హమగుటఁచేఁ బరస్పర కృ ♦ తామితమోదము, వాదమయ్యెడన్॥

చం॥ దినదినముం బ్రకర్షమునఁ ♦ దేజరిలెన్వివదనీకసన్నిధిం।
గనుచుఁ బరస్పరంబుగనఁ ♦ గాఁబడు భంగముచేజయంబునుం।
గనుకుతుకంబు నిర్భరకుఁ ♦ గల్గ నొనర్చుచునైన సంయుగం।
బుననగు రోషముల్లవముఁ ♦ బొందక వాదము మోదదంబునై॥

శా॥ అన్యోన్యంబుఁ బ్రగల్భమానటుల స్మే ♦ రాస్యాబ్జులై పోరిరా।
ధన్యుల్లబ్ధసుఖాసనస్థులయి స్వే ♦ దంబొప్ప నాకాశమం।
దన్యూనంబగుచూపుఁజొన్పి ప్రతిప ♦ క్షాచోద్యోత్తరంబు న్సుధీ।
మాన్యంబౌ గతిఁద్రుంచి చూఱఁగొనుచు ♦ న్మన్యూత్కటతా
చిర్వరున్॥ ౮౨

కం॥ అనుదినమును గాల్యంబుల। నొనరిచి యుపవిష్టులగుచు ♦ నొ
నరించిరి మం। డనబుధుఁడు శంకరార్యుం। డును విద్యావాద
ముంగ ♦ డున్బుధులెన్నన్॥ ౮౩

చం॥ ప్రతిదివసంబు నాయుభయ ♦ భారతివాసరమధ్యమందున।
య్యతి నిజభర్తృసన్నిధికి ♦ నల్లనఁజేరి వచించుమస్కరీ।
శతకును బ్రాణనాథునకుఁ ♦ జయ్యన భిక్షకు భుక్తికిన్సమం।
చితమగు కాలమప్పుకడ ♦ చెన్దివసంబులపైదునాఁటునున్॥ ౮౪

మ॥ యమిలోకేశ్వరుఁడా విచక్షణునిదా ♦ ర్ఢ్యంబుండగన్ క్షోదను
క్షమముంగన్గొని యెల్లపక్షములకే ♦ కాలంబునం దైన క్షో।
భమునుంగూర్చియు శంకరార్యుని సమీ ♦ పంబందు దీపింపకు।
న్నమహాకోటులనొప్పఁదానినిమహా♦నందంబుతోఁ ద్రోచెఁదాఁ॥

శా॥ ప్రాగల్భ్యంబును వీడియుండియును స♦భ్యస్తుత్యుఁడౌ మండనుం।
డాగేయప్రతిభ న్యమీంద్రుఁగని నీ ♦ యం దైనసిద్ధాంతము।
న్నీ గాంభీర్యముతోడ నిల్పఁగసనె ♦ న్నిద్వ్యాగమాంత ప్రసి।
ద్ధాగణ్యోక్తులనొప్పు నద్వయిను ♦ సిద్ధాంతంబుఁబోఁ
ద్రోయఁగన్॥ ౮౬

—♦ శ్రీశంకర మండనమిశ్రుల సంవాదము. ♦—

సీ॥ ఓసంయమీశ్వర ♦ వాసిగాజీవేశ్వ; రులకునెప్పుడు నేక ♦ రూ
పమగుట । మంచిగానంగీక ♦ రించెదరీరందు; నలరుసాక్షిగ
బ్రహ్మ ♦ మనవరతముఁ। దగశుద్ధతను బుద్ధి♦ తను నుదాసీనత;
నొప్పుచుంటనటంచుఁ ♦ జెప్పెదవుల । బురుషార్థమగుఁ జె♦
ప్పుటను వేదశిరంబు; లకునెట్టు నప్రమా ♦ ణకరేయునదె?।
గీ॥ యనియుమానాంతరావగ♦తార్థబోధ। కంబులగు లౌకికోక్తుల♦
కరణి, సుప్రమాణవిషయంబుగాఁగ నా ♦ త్మనునచింప। కు
నికిసందుఁబ్రమాణంబుఁ ♦ గనము మేము॥ ౮౭

కం॥ అనవుడు నయ్యామివరుఁడి। ట్లనిప్రత్యుత్తరముఁజెప్పె ♦ సత్త్వని
నాదుం। డసగేహివరునితోడం। దనవాక్కౌశలముమెయియఁ ♦
దత్సభలోసన్॥ ౮౮

సీ॥ మండనబుధ! నీవు ♦ మానంబిదేసుమీ; తగశ్వేతకేతు ను ♦
ద్దాలకుండు। నాత్మనీవైతివ ♦ టంచు నిర్ణయఁగఁజేసె; నేబ్రహ్మ
మైతినం ♦ చెఱుఁగుకతన। నభయంబునొందె జన ♦ కా! వహించి
తివీవు; బ్రహ్మంబునని యెల్ల ♦ వఱలెఁగాన। నెల్లనీవైతివి♦కేవి
శుజ్ఞోమహాముల్?; తనయ! యైక్యములోనఁ ♦ గనెమునీక।

గీ॥ టంచు జనకునివిజ్ఞుఁ గాఁ•వించె యాజ్ఞ। వల్క్యుఁడిఁకనెందఱో
విజ్ఞ • వరులు శిష్య। తతిని బరమేశ్వరుని నాత్మ • తనుగ్రి
హింపఁ। జేసిరని వేదవాక్యములఁ • జెప్పఁబడియె। ౮౯

మం॥గీ॥ వేదవాక్యములందత్త్వ మ • స్యాదివాక్య। లనఘ! హంస
ముఖ్యంబుల • యట్టులఘుము। నుపదిశింప; వీనికి•నొక్క
యర్థ। మునను క్షేమ వివక్షయె • వ్వనుగాని॥ ౯౦

శం॥గీ॥ పదమలార్థంబుఁదోఁపమిఁ•గదయభిజ్ఞ। లనిరెహంసముఖ్యముఖం
బుల•కనుజపోప। యుక్తతను బ్రాజ్ఞ; యిచటను•వ్యక్తముగనె।
యర్థమగుచుండ నెటుల జ • పార్థతయగు॥ ౯౧

మం॥గీ॥ తత్త్వమసియనుమాట క • తమునజీవ। శివులకైక్యతయైన
ను • సవనకర్త। శివుఁడెయనుప్రస్తుతినివిధి • శేషమెయగుఁ।
గానియతివర్య! యైక్యంబు • కలుగచెప్పు॥ ౯౨

శం॥చం॥క్రతువులకంగ భూతములు • గాఁజెలునందివ యూపము
ఖ్యవ। స్తుతతుల నెల్లకాలమును • దోయజబాంధవ ముఖ్యదివ్య
సం। తతులఁగఁజెప్పు వాక్తతిక • దా! విధిశేషము? కర్మకాం
డసం। స్థితమగుచద్దియోగతిని•జెల్వగు వేదాంతకాండమందునన్॥

మం॥చం॥యతికులవర్య! నీవనిన • యట్టులజీవునియందు నీశవృ।
స్టితనఁడేయు, బ్రహ్మతను•నెందనియన్నమనోజ్ఞలార్యులం।
దతులితగీతి నాగమచ • యంబులు, కర్మసమృద్ధికై సుఖ।
స్థితినిడలిర్చు బ్రహ్మనుతిఁ• జేయువిధంబునఁ దత్త్వమాదులున్॥

శం॥చం॥ప్రకటమతీ! యనాదతము•బ్రహ్మవిభావనఁజేయునాలిశా।
దికమితపత్రిఁ బోఁచెడుగ • తిన్నిగమాంతగ తత్త్వమాదవా।
క్యకరమునందుఁ దోఁపదిది • నిక్కముకావున నిష్ఫలేవ్వు చె।
వ్వృకదనియెల్లు కూడెసిని • బోధమెయింగనుఁ గొన్నినిత్తటిన్॥

మం॥సీ॥యతిసత్య! నిగమాంత • గతభాషణంబులు; బ్రహ్మాత్మతఁ
బ్రమాణ। పరతఁగనుతనై సనసోమాధ్వ• రానూసపువిశేష;
మొలుష్కలదర్శన • మునకువిధని। గల్పించినటులిటఁ • గల్పింపఁ

దగుఁబ్రహ్మ; మే యగుఁబ్రహ్మంబు ♦ నెఱిఁగిన యను। ముక్తిఫ
లంబును ♦ బోధించుశ్రుతికిఁబ్రహ్మముకాదలంచెను ♦ సతఁడు
బ్రహ్మ। వేదిగావలెనను ♦ విధినట్టులైనబ్రహ్మమునాఁగనేమి?
యా ♦ త్మయననేమి? । యనుచులోఁ శంకించు ♦ కొనితత్స్వరూ
పస; మర్పణచేనిత్యుఁ ♦ డఖిలవిదుఁడు। నానందరూపుండు ♦
నఖిలగతుండును; ననునాదిగాఁగల ♦ యాగమాంత। వాక్యాల
నత్తఱి ♦ వాడుకకుందెచ్చి; కొనిబ్రహ్మము నెఱింగి ♦ కొఁనగ
వలయుఁ। దదుపాసనను మోక్ష ♦ మొదవకున్ననుశాస్త్ర; దృ
ష్టంబుగానైనఁ ♦ దేజరిల్లుఁ। దిన్నఁగావిధిఁజొన్ప ♦ కున్న హానాదిశూ;
న్యమునరాజరిగెడు ♦ నవనియెల్ల।

గీ॥ ద్వీపసప్తకయునెడువా ♦ గ్వితతికిఁబలెఁ। దత్త్వమస్యాదులకునన ♦
ర్థక్యమెయగు। నిఁకఁబ్రవృత్తి నివృత్తుల ♦ నేవచింప। కున్నవానికి
శాస్త్రత్వ ♦ మెన్నసున్న॥ ౯౬

శం॥ సీ॥ అక్కట! విధినిమి ♦ రటుచొన్పఁ చోఁగ్రియా; జన్య
యాటవిముక్తి ♦ స్వర్గముఖము। లట్లువినాశంబు ♦ నందుఁగదా
మోక్ష; మునకుసాతిశయత్వ ♦ మునునిత్య। తయునులేమిని
క్రియా ♦ త్వము దానికొనరింపఁ; దగదు జ్ఞానముమనో ♦ ధర్మ
మయ్యు। వాసియథాభూత ♦ వస్తుప్రమాణాది; కమునుమాత్రి
మెఱుంగఁ ♦ గలదునుమ్ము। ఏదేవతము కైగ్ర ♦ హీతమయ్యొ
హావిస్సు?! మతిఁదల్పనొవష ♦ ట్కృతులదాని।

గీ॥ నదియెమానసమనఁబడు ♦ నదియుఁబురుష। తంత్రిమగుటనొన
ర్పంగఁ ♦ దగునొనర్ప। కుంటకును జ్ఞానమునకట్టు ♦ లొనరఁజేపు
డుఁ। గానఁదజ్జన్యమగుముక్తి ♦ హానిఁగనదు॥ ౯౭

వ్యా॥ కం॥ తత్త్వమసియనెడు వాక్యము। తత్త్వజ్ఞ! యుపాసనాభి ♦ ధాప
ర్యవసా। యిత్వముఁగనకున్నను సదృ। శత్వముఁచివ్పునకుఁజెప్పు ♦
సర్వజ్ఞునితోన్॥ ౯౮

శం॥ మ॥ అనఘా ! జీవునకీశుతోఁ దులనునా ♦ హాతత్త్వమస్యుక్తిచే!
తనతన్ జెప్పునొ? సర్వవిత్త్వసకలా ♦ త్మతావాదికాంచద్గుణా|
లినొ? యాద్యంబునఁ గన్నఁ జెప్పఁదగదో ♦ లింగాంచుటన్నద్గుణా
లినెయన్నన్న మతోద్విరోధమగుట ♦ న్లేదెన్న సామ్యంబటన్॥
మం॥ మ॥ అసురింబోలున విద్యదావృతినివి ♦ ఖ్యాతింగనన్నేనిబో |
ధసుఖానంత్యముఖంబులై సపరమా ♦ త్మపోల్లిసత్సద్గుణౌ |
ఘసమత్వాంచిత సద్గుణంబులను వ ♦ క్కాణించు జీవాత్మకీ |
శసమత్వంబును దత్త్వమస్యభిధవో ♦ మంజెన్నఁగాలేమగా॥
శం॥ ఉ॥ ఓ వసుధాసుపర్వ! భవ ♦ ముక్తిమొకీవుర కుంబరాత్మతో |
డావచియింపరోషమిఁకఁ ♦ దద్విషయంబునఁ నేల? నీకవి|
ద్యావరణంబునుండిపర ♦ మాత్మకుంబ్రితి భానశంకనీ|
చేవిదనీకవర్య! నిర ♦ సింపఁబడెంగద! చూడుమిమ్మెడన్॥
మం॥ మ॥ శమిమూర్ధన్య! జగత్ప్రసూతియగునా ♦ సర్వేశుతోఁ జేతన|
త్వముచేజీవునకు న్నసామ్యమునుదా ♦ వాక్యప్రిచ్ఛేదుంగాతఁద|
త్త్వమసీత్యుక్తి జగంబుచేతనమునం ♦ దాఁబుట్టుటం జేసినాం|
ఖ్యముఖుల్ చెప్పుప్రధానభూతమర ♦ మాణ్వాదుల్నిరస్తంబులౌ॥
శం సీ॥ అక్కట! బుధవర్య! ♦ యటులేనిమీమతం; బునఁదత్త్వమసి
యంట ♦ చనదుగాదె?| తత్త్వమస్యయటంచుఁ ♦ దనరఁగావలె
నట్లు; లనుటవేదశిఖాళి ♦ కనభిమతము| జగతికిజడతాభి ♦ శం
కవోవఁగనిల్లై; చెప్పఁగావలెనని ♦ చెప్పెదేని| వినుము " తద్దై
క్షత " ♦ యనుశ్రుతిలోనుండు; నీక్షణశబ్దను ♦ దక్షుతనది|
గీ॥ తెల్లమగుచుండనస్యగ ♦ తిజ్ఞడత్వ| శంకమాన్పుట కనఁబ్రిశ ♦
స్తంబుగాదు| విప్రవర! శ్రీప్రముగనీక ♦ ణుప్రిదాన| ముఖ్యనిర
సనకనుచుఁజె ♦ ప్పటయుఁదగదు॥ ౧౦౩
మం॥ మ॥ యమిపా! నేనుశివుండఁగా ననెడుప్రి ♦ త్యక్షంపుజ్ఞానంబుత|
త్త్వసీత్యుక్తికిఁగల్గనైక్యపరత ♦ న్నావుప్రిచ్ఛఁగారాదువే|
దమునిత్యంబును బత్యమన్నవిధిచే ♦ తందత్త్వమస్యుక్తిజ ,
వ్యమెయాఁగానిఫలంబువేఱెదియునం ♦ ప్రాప్తింపదావాక్యనన్॥

శం॥ ఉ॥ అక్షముచేత భేదమిది ♦ యాం వెడఁగ్రిఁబునఁగానవేదవాం।
క్ష్యక్షతియింద్రియంబునకి ♦ లామం! భేదపుసన్నికర్షమే।
యీక్షితిలేమిఁగల్గదను ♦ మీ! నుతిఁగాంచిన భేదపుంబ్రమా।
లక్షణమందుచేభిదచె ♦ లంగదుజవపరేశులందునన్॥ ౧౦౫

మం॥ శా॥ నేనీశానునికంటె వేఱనునుడిం ♦ దీపించు భేదంబె యో।
జ్ఞానీ! జీవునకౌవిశేషణమె, యో ♦ జంగాననంయోగితం।
దానాయక్షుభిదంబులం జెలఁగను ♦ స్సన్నికర్షంబునం।
ధానంబాదు విశేషణత్వముననా ♦ దా! వాదమింకేటికిన్॥

శం॥ ఉ॥ కేవలమావిశేషణత ♦ కేవివరింపకి సన్నికర్షము।
న్నీవనఁదోనవచ్చు ధర ♦ ణీసురవర్య! యతిప్రసక్తి, య।
క్షావళిసన్నికర్షముభి ♦ దాశ్రియమైన విశేషణత్వనకా।
నావిధిసన్నికృష్టతయు ♦ నాత్మకులేమినవర్ష్వమట్లన్నన్॥ ౧౦౭

మం॥ ఉం॥ యోగివరా! భిదాశ్రియత ♦ నొప్పెడు నాత్మకు నింద్రి
యంబుతో। సాగదు సన్నికర్షమని ♦ చక్కఁగ నీవనుటొప్పు
దాత్మయు। న్నోఁగన నింద్రియంబుమన ♦ లుస్త్రపువ్రవ్యముతోట
చేత సం। యోగసమాశ్రియత్వమెన ♦ ముష్నతినాయుగమందె
సంగెడిన్॥ ౧౦౮

శం॥ సీ॥ అవనీసురాగ్రిణ్య! ♦ యాత్మతాఁబ్రిభునైన; నణునైనఁగుఁ
గాక ♦ యైననేమి? । యుక్తంబుగాదు సం ♦ యోగితసురువంశ;
లను నొక్కదానికై ♦ ననువచింప। సావయవునితోడ ♦ సావ
యవునకెనం; యోగిత జగతిలోఁ ♦ దాఁగనఁబడు। మనమునింద్రి
యమను ♦ కొనిభిదాసంగిత; నంటిమి గాని స ♦ త్యము నరయఁగ।
గీ॥ నింద్రియముగాడుసుమ్ము సు ♦ ధీంద్ర! మనము। నేత్రముఖ్య
సహాయత ♦ నెగడునట్టి। దీపముంబోలు, నమమ యిం ♦ ద్రి
యములందు। మనము నేననుటుడులశ ♦ శివనునుడికి॥ ౧౦౯

మం॥ గీ॥ భేదపుంబ్రిమయక్షజ ♦ గాదు, సాక్షి। రూపయగునన్న
దానవి ♦ రోధమగుట। జీవపరమాత్ములకభేద ♦ సిద్ధిఁ దెలుప।
దగఁబ్రమాణతఁగనునెత ♦ త్త్వమసిపదము॥ ౧౧౦

శా॥సీ॥ సాక్షియై తనరుఁ బ్రత్యక్షంబలంచవిద్య; చేనావృతుండైన జీవునకును। సమితమాయావృతుం డగుపరమాత్మకు; భేదమున్నట్లుతోఁపింపఁజేసె। డినిదత్త్వమసి, వాక్య మునుసవిద్యోరుమా; యావినిర్ముక్త జీవాత్మపరశి। ప్రులకభేదంబునే తెలిపెడి శ్రుతియును; బ్రత్యక్షమునుభిదా శ్రియములగుట।
గీ॥ చేవిరోధంబులేదును మీ విరోధ। మున్నవాదిఁబ్రవర్తించు చున్నబలర। హితపుఁబ్రత్యక్షముతుదిం బ్రవృత్తమైన। నిగమమున బాధితంబగుఁ దగరజితమ। తిని ననంతరజాత శక్తి ప్రమయటు॥ ౧౧౧
మం॥గీ॥ అనఖిలజ్ఞుండఁగాన ఘటాదికమటు। జీవుఁడువిభిన్నుఁడగు సదా శివునికన్న। ననెడునను మానమునసుసం యమివరేణ్యా!। రాదొకోబాధకమభేద వేదమునకు॥ ౧౧౨
శా॥మ॥ తనరంగాఁబరమార్థభూతమె విభేదంబిద్ది? కాకున్నఁగా। ల్పనికంబా? పరమార్థభూతమనఁబో ల్పనాసామ్యమేలేదు, కా। ల్పనికంబన్నఁ బరస్పరవ్యవహృతి స్థాయద్విభేదంబులే। దనిమేమొప్పితిమందుచేఁజనదు వి ప్రా! నీవుసాధింపఁగన్॥

—మండనమిశ్రు పరాజయము.—

మ॥ తిరమా నీమొదలైన శంకరుని యుక్తివ్రాతమొప్పారెవా। క్తరుణీదత్తపరానుమోదమయి విద్వద్విశ్వరూపప్రమో। దరసస్తంభనమై నిజేశ్వరయతి త్వవ్యాజవాగీశ్వరీ। వరసాక్షిత్వయుతంబునై సుమచయోద్వర్షాచ్ఛగంధంబుతోన్॥
గీ॥ యతివరోద్యుక్తినీగతి నాత్మమెచ్చి। మండనార్యుని మెడనుండు దండవాడి। యుండఁగని భిక్షుకిఁకసీరు లెండనిపతి। యుతులతోఁదెల్పి మఱియనె యతికినంబ॥ ౧౧౪
కం॥ కోపాతిరేకమున మును। శాపమునిడెనాకు దుర్వ సనముని భవదీ। యాపారజయమెయవధిగ। నాపనిజరుగుటనుపచ్చి సటుచనెదయతీ!॥ ౧౧౫

మ॥ అనుచుం బల్కి సవిధామ మండఁజను నా♦యంబన్యతీంద్రుండు వే।
గనె బంధించె జయింపఁగోరి వసదు ♦ గ్రామంత్రిరాజంబుచే।
తన శంకన్ స్వమతైక్యసిద్ధి కొఱకై ♦ తాఁగాని సర్వజ్ఞతం।
దినకున్నాశ్రమముం బూజ్యభావమును సి ♦ ద్ధంబౌటకుం గాదు సూ॥

కం॥ శంకరసంయమివర్యుఁడు। పంకిలమై పరఁగు నుభయ ♦ భారతి నిటు
ని। శ్శంకగ బద్ధఁగఁ జేసె యు। లంకృతి నయభక్తులటఁ జె ♦ లంగఁ
గననిమెః॥ ౧౧౮

శా॥ అంబా! నిన్నెఱుఁగుదు న్విధికి భా ♦ ర్యంగాఁ దమరీ భేదియా।
సంబాజానికి సోదరీమణిఁగనీ ♦ హం జేసియే వేగఁజి।
త్రింబౌ శ్రీముఖరూపముం గనెడు హ ♦ ర్షస్వాంతఁగా, నిష్ఠువి।
శ్వంబుం బ్రోవఁ గృతావతారను సర ♦ స్వత్యంబఁగా నేనహో॥

మ॥ జననీ! కావున నేగు మత్త ఱి నెయు ♦ ష్మద్భక్తవర్యుండనై।
చను నేనెప్పుడు నీనిజంబగు నివా ♦ సంబందనంగీకరిం।
తునొ? యంచావచనంబు శారదకు నెం♦తో సమ్మతంబయ్యె మం।
డనుచిత్తంబు నెఱుంగఁగోరె యతియుం♦ దానుండె హృష్టాత్ముఁడై

ఉ॥ నీతియుతంబులై నిగమ ♦ నిస్తులితార్థము నిర్ణయించుచీ।
భూతలమందెసంగు యతి ♦ భూపతి వాక్కులచేత వేగ ధ్వ।
స్తాతిశయాగ్రహుండయిన ♦ సంతతఁ గర్మజపుండుగాన నా।
త్మాతలదేవుఁ డప్పుడెద ♦ సందియమందియ నెన్యమిాందు శ్రీశోన్

కం॥ యతివర! నేనిపుడీన। వ్యతరంబగు నపజయంబు♦ వలనవిషాద।
స్థితిఁగననుగాని జైమి। న్యతులోక్తులనొంచితంచు ♦ సందితిఁగృ
శతః॥ ౧౨౨

గీ॥ ఎఱుఁగు జరిగినదానిని ♦ జరుగఁబోవు। దాని, జగమునకెల్ల
హి ♦ తంబుఁజేయు। వఱలుదక్షతనిగమ పరి ♦ వర్తనవిధి। నట్టి
ముని వ్యర్థపదవక్త ♦ యెట్టులగును? ॥ ౧౨౩

—♦మండనమిశ్రునకు శంకరుఁడు జైమనీయేంగితముఁ జెల్పుట♦—

మ॥ అని సందేహమునందు మండనునితో ♦ నావండితాఁ బల్కె ని।
ట్లని, యాజైమినియందు లేశమును న♦ న్యాయంబు చూపట్టదా।

తనచిత్తంబుననుండు భావపుయథా ♦ ర్థంబు న్విలోకింపఁగా।
మనమేయజ్ఞులపాటఁజాల ముసుమీ ♦ మాన్యుండెయోనాతఁ।
డుఁ॥ ౧౨౪

కం॥ కవిజనమెఱుఁగని మునిహా। ప్రవిమలవచనంబదెదియొ? ♦ పలు
కుము యమివ। ర్య! వినిసమంచితమగునో। భవదుక్తినెరోషము
డిగి ♦ భావింతునెదన్॥ ౧౨౫

గీ॥ అనుచు మండనబుధుఁడు ప్రా ♦ ర్థనముఁజేయఁ। గరుణనొప్పారు
మతిని శం ♦ కరయమీంద్రుఁ। డుభయభారతి మొదలగు♦సభి
కులువిన ♦ జైమినీయేంగితముఁదెల్పె ♦ నామెయునిటు॥ ౧౨౬

మ॥ వినుఁడీ బ్రహ్మపరుండునైయువిషయా♦విష్టాత్ములౌవారిఁబ్రో
వనెదండాఁదలపోసియమ్ముని పర ♦ బ్రహ్మంబునందంగనా।
ధనతత్సర్వమునైన పుణ్యమును స ♦ త్కర్మాతిరేకంబుచే।
తనిరూపించె దయాపరుండగుచుఁ ద ♦ థ్యంబిద్దిముమ్మాటికిన్॥

మ॥ అమలంబైన „తమేత” మన్పదము బ్ర ♦ హ్మజ్ఞానముంగల్గఁజే
యమహాసాధనమాట, ధర్మసముదా ♦ యంబువిధించెన్సమో
క్షమునందుత్సుకుఁడైనమానితదపే ♦ క్షంజేసియేధర్మసం।
ఘమురూపించెనుగాని వేఱెదియునుం ♦ గాదంచునేనెంచెదన్॥

కం॥ అని శంకరసంయమిజై। మినిమునిహృదయమును సభను♦మృ
దువుగననమం। డనమిశ్రుఁడంతసంశయ। మునుగనియమివరుని
వినయ ♦ మునననిట్లడిగెన్॥ ౧౨౯

గీ॥ దమిప! సఫలంబులగుఁ గ్రియా ♦ ర్థకములగుట। శ్రుతులె,
యతదర్థకోక్తులీ ♦ క్షితినివృథలె। యనుచుఁదెల్పిన జైమిని ♦
మునిశ్రుతులకు। సిద్ధవస్తుపరత్వంబుఁ ♦ జెప్పనొక్కొ?॥ ౧౩౦

ఉ॥ ఈతెఱఁగొప్పనాఁడగయ ♦ తీశితపల్కుఁ, బరంపరాసద।
ద్వైతపరంబునైయు శ్రుతి ♦ వారమునాత్మవిబోధసత్ఫల।
ఖ్యాతనుకర్మమందు సల ♦ రారెడిఁగావునఁగర్మకాండగ।
ఖ్యాతసదుక్తిసంతతికిఁ ♦ గర్మపరత్వముఁజూపెమానితాన్॥

చం॥ అనవిని మండనుండి ♦ దాత్మపరత్వము వేదసంచయం।
బునకగుటిష్ఠమైనయెడఁ ♦ బూరుషభిన్నమునైన చేఁతకుఁ।
ఘనఫలదత్వముం దెలియఁ ♦ గాననిజైమినిమానివాసిఁబో।
ల్చినపరమేశుఁగూడనిర ♦ సించుటకుం గతమేమి చెప్పుమా॥ ౧౩౨

సీ॥ అనిపల్కు మండనుఁ ♦ గని శంకరయమీంద్రుఁ; డనియెఁ దా
నిటు సభ్య ♦ జనులు మెచ్చ। ననఘ! యీజగమెల్ల ♦ నగుఁగర్తృ
పూర్వక; మను ననుమానంబె ♦ యాగమోక్తి। తతిలేక యేప్రి
కాఁ ♦ శితుఁ జేయుఁ బరమేశు; ననువాదమాత్రంబు ♦ లాగమంబు।
లనికాణభుజులుఁ దా ♦ మనిరుపనిషదేక; గమ్యునీశ్వరున నా ♦
గమవిదులెఱుఁగ।

గీ॥ గుటకుఁదగరనినిగమవా ♦ క్కులెవచించు। నట్టిపరమేశునను
మాన ♦ మిట్టిదట్టు। లెఱుఁగుననిదృఢయుక్తిని ♦ కరమునశివ।
పరపుటనుమానమునుముని ♦ శ్వరుఁడుత్రెంచె॥ ౧౩౩

కం॥ వినుమప్పులె పరమేశా। నునివలన జగంపుభవము ♦ నుల్లయ
మును నిం।కనమలమగు ఫలమును జై।మినిమునినిరసించెమిగుల ♦
మెలకువతోడఁన్॥ ౧౩౪

శా॥ ఈనేనాడినమాని వాక్యముననెం ♦ తేనొప్పుగోప్యంబునఁ।
జ్ఞానుల్సుంతయుఁజూడనేరకననీ ♦ శప్రోచ్చవాదోత్సుకుం।
గానమ్మాన్యునిఁజెప్పుచుండెదరు దీ ♦ నంజేసియేయమ్మునీ।
శానుండౌనెనిరీశవాదిగఁ బరే ♦ శజ్ఞాగ్ర్యుఁడిమ్మేదినిన్॥ ౧౩౫

గీ॥ ఇంతమాత్రనె యతఁడుని ♦ రీశవాది। యగునెడ, నిశాటనా
హిత ♦ మైనతమము। నహములందున వెలిఁగెడు ♦ నహిమక
రుని। మహితమా ప్రభఁజేయదే? ♦ మలినఁగాఁగ॥ ౧౩౬

కం॥ అనిశంకరసంయమిచె। ప్పినజైమినిమానివచన ♦ విలసితభావం।
బునువినికనిరంబయుమం। డనుఁడునుసభ్యులును నుత్క ♦ టంబ
గుతుష్టిన్॥ ౧౩౭

జైమిని ప్రశ్నమునకై శంకరుపల్కులు సార్థకములనుట.

గీ॥ మొదటనుండంత జైమిని ♦ మతినెఱింగియు। నెదనునందియుమిను
మంత ♦ కదురఁగమతిఁ। దలఁచెనాతనిపల్కుచే ♦ తనునెఱుంగ
మునిని, మానియువచ్చె మం ♦ దునికడకు॥ ౧౩౭

కం॥ విను సుమతీ! యనిమునిమం। డనుతోడనవినువుమీాము ♦ నన్నం
శయము౯। ఘనుఁడీతఁడెద్దినాసూ। త్రినికరవుంభావమనియోఁ?♦
దఖ్యంబడెఁగూ॥ ౧౩౮

చం॥ యతివుఁడితండు నాదుహృద ♦ యంబునెకాదునుమీా, శ్రుతి
స్మృతి।
ప్రతతిఁగలట్టిభావముఁ ది ♦ రంబుగఁదానమెఱుంగుఁజుమ్మనా
గతమునతీతము న్మొదలు ♦ గాఁగలదెల్లనితండెఱుంగున।
ట్లితరుఁడెఱుంగనేరఁడుసు ♦ మీా, వలుమాటలతోడ నేమియా॥

గీ॥ శ్రుతిశిఖోక్తులకెల్లగు ♦ రుండు నచ్చి। దేకరసతత్వరణ నిర్ణ ♦
యించెనుగద। వారిశిష్యుండనగునేను ♦ వారికి విను। తముగనం
దునెయొక్క సూ ♦ త్రంబునేని?॥ ౧౪౧

కం॥ సుమతీ! మతిఁగలసందే। హమునున్విడివినుము గోప్య ♦ మగు
వల్కు భవా। బ్ధిమునుఁగుజనుఁబోత్రివఁగగూ। పముఁగనుపరము
నిఁగనితని ♦ భావింపుమెదర౯॥ ౧౪౨

సీ॥ కృతయుగంబున సజ్జ ♦ నతతికి విజ్ఞాన; మును గపిలుండను ♦
మునియొసంగుఁ। త్రేతయందున నవ ♦ ధూతవర్యుండైన;
దత్తుండు విజ్ఞానదాతయగును। ద్వాపరయుగమున ♦ ద్వైపా
యనమునీంద్రుఁ; డొసఁగు విజ్ఞానంబు ♦ ను సుమతులకుఁ।
గలియుగంబునను శం ♦ కరసంయమీంద్రుండె; జ్ఞానంబు నం
చిత ♦ సంతతికిడు।

గీ॥ననుచు శైవపురాణంబు ♦ నందు నితని। మహిమము వచింపఁ।
బడెఁగాన ♦ మతిమదగ్ర్య!। యిమ్మహితు సన్మతంబునీ ♦ విప్పు
డండి। భవజలధి నుత్తరింపుము ♦ భయమువీడి॥ ౧౪౩

—◆ జైమిన్యుపదేశమున నిస్సంశయుఁడై మండనుఁడు శంకరుని నుతించుట. ◆—

మ॥ అనుచున్ జైమిని మండనాఖ్యునకు దీ◆న్యద్బోధఁ గావించి యా
త్మనె యాశంకరుఁ గౌఁగిలించికనె నం◆తర్ధానమున్ వ్యాసుఁ డా|
కని కాయాగ్ర్యుఁడు మండనుండు యతి◆ఘ్రాణాఘ్రపా శంకరా|
ర్యునకు న్భక్తి సెలంగఁగా నెఱఁగి ని◆ర్దుష్టంబుగా నిట్లనున్॥ ౧౭౭

చం॥ అనఘవరా! నిరస్తసమ◆తాతిశయుండనటంచు నీజగం|
బునకును హేతువంచు నవ◆బోధయి దేహముగాఁ దెలంగుచు|
న్నన బుధసంచయోద్ధృతినొ◆నర్చఁగ నిమ్మెయిఁ జాల్చితంచు ని|
న్నును మతిగుర్తెఱుంగుదు జ◆నుర్లయముఖ్యవికారహీనుఁగన్॥

చం॥ యమివర! వేదశేఖర చ◆యంబులచే నుదితంబునైన యే|
కమగు పదంబుఁ "దత్త్వమసి" ◆ ఖండముఁ జేఁగొని నీవు ప్రోవను|
న్నమహిఁ బుమర్థహీనులె య◆సందగు బౌద్ధులపల్కులన్న సం|
తమసపుఁ గూపమందుఁ బడి ◆ తాలయమందక యుంటనేర్చునే?|

చం॥ కలను బ్రబుద్ధుఁడైనటులఁ ◆ గన్గొని మూర్ఖుఁడ శోకంబులోన నే|
మెలఁకువఁ గంటినంచు నెల◆మిం దలపోయు నుతీతిగా మతిం|
దలఁచెద రన్యలోకగతిఁ ◆ దాము విముక్తిఁ గనం గొందఱట్టివా|
రల నిరసింత్రు దేశిక! ని◆రాకృతమాయులుగాన మీజనుల్॥

శా॥ ధీరత్వంబున భేదవాదులనుము◆క్త్యాదిహాశేదం, జూడని|
స్సారంబై తగుకర్తృతాముఖరసం◆సారంబుఁ బోఁ ద్రోయమి|
న్నిర శ్రేష్ఠ! త్వదుక్తసుస్థిరవిము◆క్తిన్మోక్షచనంబాల సం|
సారాతీతననంత చిత్స్వపదభా◆స్వత్స్వస్థుఁ జేన్నె సదా॥ ౧౭౮

మ॥ మనుదైతేయ వధూసమాన్వితను భూ◆పుత్రింబ కేశపిప్రియన్|
హనుమత్ప్రఖ్యుఁడు సూచుమాత్రిజినను◆త్యత్వంబుఁ దానం దెన
న్ననవిద్యాఽసురనారి మిగ్గఁ గధృతిం ◆ దత్కుక్షి నిన్ వచ్చిపా
వనుసర్వేశునిఁ దెచ్చు నీవవని వి◆శ్వస్తుత్యతం గాంచవే॥ ౧౭౯

గీ॥ మున్నచింత్యమునీదృశ◆మునగుసీదు| మహిమ నెఱుఁగమినిపు
డస◆మంజసముగ| నేననినదెల్లఁ గరుణాబ్ధి◆యైన నీవు| తగ
క్షమింపుము జగదార్తి◆దమన! దయను॥ ౧౮౦

గీ॥ కపిలగౌతమకణభుఙ్ము ♦ఖమునివర్యు। లురుతరప్రతిభాఢ్యులై ♦
యునువిమోహా । మునుగనిరటన్న నిగమార్థ ♦ మునువచింపఁ।
బరశివాంశమునకె కాక ♦ యొరులకగునె?॥ ౧౫౧

మ॥ అమృతోద్గారమొనర్చునట్టి భవదీ ♦ యాస్యేందునందుద్భవిం।
చుమహాభావవదుక్తిసంచయసుధాం ♦ శుస్తోమమొప్పంగ నో।
యమివర్యా! యిఁకనేలచిత్తమలిన ♦ త్వాపాదికంబైనకా,
ర్దమపాదాంకకణాదభాషితచమూ ♦ ధ్వాత్సంతమశ్రేణితోన్॥

సీ॥ దేవునితోడ వి ♦ ద్వేషించుచును సాధు; గోగణంబులఁజీల్చఁ♦
గోరునట్టి। యభినవయవనచ ♦ యంబుచే నీజగం; బెల్లసంవ్యా
ప్తమ ♦ య్యెనిపుడుగన। నిట్టివారలఁగొల్చు ♦ నట్టి మర్త్యుల
కెట్లు; లలరెడినో మోక్ష ♦ మవనినకట!। తెలిసె నిర్జితకలి ♦
మలులౌచు విష్ణుత; త్త్వానురక్తులునౌచు ♦ నవనిఁబొల్చి।

గీ॥ సద్వదద్వర్యునిఁగొల్చి ♦ సద్విదగ్ర్యు । లగుచుఁదగుకౌశలిని
దగి ♦ జగతినిబ్రతి। దిక్కునందునఁదామైయె ♦ తేజరిల్లు। నట్టి
వారుండనాకేటి ♦ కట్టిచింత॥ ౧౫౩

గీ॥ అల్పబుద్ధులవివరణ♦లనెడుప్రబల। నాగములకాటులకునొచ్చ♦
నాగమములు। తావకోక్తిసుధాసేక ♦ మేవఁబలక। యాత్మవిధ్వ
తాశయంబులై ♦ యలరఁగలవె?॥ ౧౫౪

కం॥ తావకసూక్తిసుధాకిర। ణావళిఁగాకున్నఁదీవ్ర ♦ మైదుస్సహ
మౌ। నీవిపులభవఖరాంశుజ। మౌవిస్తృతతాపమెట్టు ♦ లార్య!
శమించున్?॥ ౧౫౫

గీ॥ కర్మయంత్రంబునెక్కి య ♦క్కట! తపశ్శ్రీ। తగృహకాంతా
తనూజభృ ♦ త్యధనతతులఁ । గడుదృఢపుమానమునుగని ♦
పడిననన్ను। విమల! యెత్తితిభవకూప ♦బిలమునుండి॥ ౧౫౬

కం॥ తొలిబాములఁజేసితిఁదప। ములనుసుకరములను, లేక ♦ మొన
యునె కరుణా। నిలయుఁడవై జగతీశత। నలరెడునీతోడఁగథమ ♦
హాత్మ! యిపుడొగిన్?॥ ౧౫౭

సీ॥ శమమనుతోలిఁ జేసి ♦ సమహితపుణ్యాబ్ధి; జమునకు మొలకయై ♦
యమరునదియు। దమసముల్లాసభూ ♦ జమునందునలరు శాం;
జిగురు నానుతిఁజేయఁ ♦ దగినదియును। వైరాగ్యవృక్షంపుఁ ♦
గోరకంబై యొప్పి; సహనతాలతకుఁ బు ♦ ష్ప మగునదియు।
నైకాగ్ర్యసుమపుట ♦ స్తోకమరందమై; శ్రద్ధనొప్పారెడు ♦
సత్ఫలమయి।

గీ॥ చెలువుఁగాంచినమీావగు ♦ పలుకులపరి। చయమునస్మత్సుపు
ణ్యాసం ♦ చయముచేత। నేఁటికందంగఁగలుగుట ♦దీటులేని। భా
గ్యముంగంటినిత్యవై ♦ రాగ్యనిలయ!॥ ౧౫౮

గీ॥ అమరులకునైనఁ బూరుషా ♦ ర్థములనిడుచు। భూరిసంసారపరు
లగు ♦ ముక్తినిడుచు। సత్కృపోర్మిళమైన యు ♦ష్మత్కటాక్ష।
ఝరినిధన్యుండనైతి నిఁకెడు ♦ గురువరేణ్య!॥ ౧౫౯

చ॥ నెలఁతలమేల్మిచన్గవల ♦ నీటగుపైటచెఱంగు గాలిసో।
కులలినెగాఁగిలింపుఁదమిఁ ♦గూడిన చంచలులున్న నేమి? ని।
స్తులఘనకీర్తికోశులయి ♦ తోఁచు భవజ్జనులన్న, మీాదుప।
ల్కులనుసుధాపయోధిఝరి ♦ లోపలనాడెదరోగుణోత్తమా!॥

సీ॥ వాసిఁబొల్చెడునట్టి ♦ వైశద్యమునవేగ; సజ్జానతిమిరంబు ♦ నప
హరించు। చింతాఖ్యసంతాన ♦ తంతుసంగ్రథితమౌ; తనభవ
త్సూక్తిము ♦ క్తాఫలముల। హారంబులనుదాల్చి ♦ హర్షసంభ
రితులై; చూచుమాత్రనెమన ♦ స్తుష్టినిడెడు। మహితమనస్క
లీ ♦ మహిలోన నెల్లెడ; విహరించు చుందురు ని ♦ ర్విషయు
లగుచు।

గీ॥ దండివర! మండనం బెన్నఁ ♦ బండితులకు। నింతకన్నను వేఱున్న? ♦
హృద్యమైన। విద్యయనుకాంత తనయంత ♦ వృత్రహాముఖ।
సురలనారించివారినే ♦ ధరణిఁగోరు॥ ౧౬౧

చం॥ శ్రుతులను శోభఁగూరిచి వ ♦ సుంధరనొప్పెడుమీాదుకీర్తిసం
చితులిలఁదుష్టిపుష్టినిభ ♦ జంతురుగావృతలోకబంధుభా।

నుతతిని గూబలట్లుకుజ ♦ నుల్కుమమోహముఁ గొంతు ద్రొతనీ|
క్షితి గురుసేవనే విగత ♦ కిల్బిషతం బ్రమదాబ్ధిమున్గెదన్ ॥ ౧౬౨

సీ॥ దమివర్య! మీదుచిం ♦ తనమె కోర్కెలనెల్లఁ| గల్పనంబొనరిం
చు ♦ కల్పతరువు| గురువర్య! మీపాద ♦ సరసిజయుగళంబు;
నను మొక్కుటయె నంద ♦ నమనువనము| శమిసార్వభౌమ!
యు ♦ ష్మత్సేవనాది సం; కల్పమే నిజముగఁ ♦ గల్పవల్లి|
జ్ఞానోపవీత! య ♦ శ్రాంతఁబు నెదమీదు; సుగుణవర్ణనమెయాఁ ♦
జుమిసురధుని|

గీ॥ యనఘ! నిరతంబు మీపద్మ ♦ జనమెకనుల| కగపడెను నిర్జరా
వాస ♦ మగుజగమునఁ| గానఁ దిరముగనెంచి నా ♦ కెమును
ధృణము| కన్నలఘువుగ మీవార ♦ లెన్నదరెద॥ ౧౬౩

కం॥ కాననిపుడేఁ గుమారుని| మానినినింటిని ధనంబు ♦ మఱియును
గృహబం| ధానేకకర్మములవిడి| మానితునినుఁ గొలుతుఁ జూడు ♦
మా; దాసునను ॥ ౧౬౪

మ॥ అనిసత్యోక్తిమదార్యసన్నుతగుణుం ♦ డై వేదియాశంకరుం|
డునునవ్విప్రుననుగ్రహంబునయమీం ♦ ద్రుంజేయఁగానెంచియా
తని ధర్మానుచరింగనుంగొనఁగ నం ♦ తం దన్మనోనిష్ఠభా|
వనిరూఢిజ్ఞస్తుతి తానెఱింగియనె నీ ♦ వాసిన్యమీశానుతోన్ ॥

—♦ ఉభయభారతి శంకరునకుఁదనభావిదశను దెల్పి వాదాభిముఖయగుట. ♦—

గీ॥ యమికులశ్రేష్ఠ! నీదుమ ♦ నమునెఱుఁగుదు| మున్ను నే ముని
ముఖమున ♦ విన్నయట్టి| జరుగఁబోవునదెల్ల నీ ♦ తరుణముననుఁ|
జెప్పెద సదస్యయుతుఁడవై ♦ చిత్తగింపు॥ ౧౬౬

ఉ॥ నేనొకనాఁడు నాదుజన ♦ నీసవిధంబుననుండ, మించులం|
బూని జయింపనొజడలఁ ♦ బొల్చుచుఁ దావెలిబూదిపూఁతనె|
మ్మేననెసంగఁగా సపర ♦ మిత్రుఁడొ నాఁజను దెంచెనత్తఱి|
న్మౌనియొకండు బ్రహ్మపర ♦ మానసుఁడోచు గృహంబు చెంతకున్॥

గీ॥ అర్ఘ్యవర! పాద్యముఖ్య స ♦ పర్యలనపు। డామునిని దృష్టిఁజేసి
మ ♦ దంబవినయ। మునశిరమునొంచి యంజలి ♦ నొనరిచి
యడి. గెనిటు మామకమైనదా ♦ నిని ముదమున॥ ౧౬౮

కం॥ మునివర! నాసుతదౌభా। వినినే గురుతెఱుఁగ నీవ ♦వేల తప
ముచే। వినెఱుఁగు దెల్లఁ గృపన।మునిమెడ మీబోఁటులందు♦రు
రహస్యంబుల్॥ ♦ ౧౬౯

చం॥ అనఘమతీ! మదాత్మభవ♦యాయువు నెంతనహించు నెట్టివా।
నిని బతిఁగానరించు నన ♦ నీస్థలి నెందఱుఁగాంచుఁ బుత్త్రిల।
న్ఘనధనధాన్యసంపదను ♦ గాంచి యొనర్చునె యజ్ఞసంతతి।
న్ఘనదయఁ దెల్పునుంచనుగఁ♦గాక్షణమాత్ర నిమీలితాక్షుఁడై॥

కం॥ ఆమునివర్యుఁడు ఎరుసగ। నామాతకుజరుగఁబోవు ♦ నాతెఱఁ
గునను। నామలదయతోఁ దెల్పుచు। నామెకుఁ దెల్పెను రహ
స్య ♦ మగునిద్దానిన్॥ ౧౭౦

సీ॥ క్షితిలోఁ బ్రబలబాహ్య ♦ మతవితానంబుచేఁ; దొలిచమవ్రుల
తెన్ను ♦ ఖిలముగాఁగ। మఱలదానినిదేర్ప ♦ నరవింపభవుఁడు
మఁ; డనకవీంద్రాభిఖ్యఁ ♦ గవిచెలంగు। నగజశంకరుఁగోలె ♦
హరిఁబయోధిజయట్లు; నీపుత్త్రియనుమాపు ♦ నాపురుషునె। పతి
నిగాఁబడసియం ♦ చితులఁ బుత్త్రులఁగాంచి; యెల్లజన్మంబుల♦
నెలమిఁజేసి।

గీ॥ ధర్మముల కెల్లనిల్లై ♦ తనహృదీశు। ననవరతమును నీడయ ♦
ట్లనుసరించుఁ। గలసతుల కెల్లఁ దలమాని ♦ కంబునగుచు। నెగ
డుఁ జిరకాలమానంద నిలయమగుచు॥ ౧౭౨

గీ॥ తన్వి! పత్రిబలంబులతో నమ ♦ తములనష్ట। మూ శ్రుతిశిరశ్శాస్త్ర
తాంతంబు ♦ నంతటఁ దట। స్థాపనముఁజేయుటను మర్త్య ♦ తను
వునంది। శివుఁడిలను నాత్మపదములఁ ♦ జెందుగాక॥ ౧౭౩

మ॥ శమివేషంబునగు నీశుఁడోసుజన భవ ♦ త్సన్మపుత్త్రికా భర్తవా।
దమునుంజేసి జయింపఁగాంచి యము ♦ కందైనభక్తిబ్రహం।

చముచం దెల్లగను న్వరణ్యుఁడగునా ♦ సద్వర్యునే స్వీయగే।
హా ముఖత్యాగముఁజేసి తాశరణము ♦ స్వార్థంబునంగాంచెడిన్॥

కం॥ ఇటులామునియని చనెని। ప్పటికంతయునద్యో నాకు ♦ భవ్య!
నిజముగా। నెటులను మునిపల్కిన నీ। పటుశిష్యపదంబితని క♦
భావముగమిహిన్॥ ౧౭౫

కం॥ మతిమద్వర! యైనను నా। పతికీవు సమగ్రముఁగ న ♦ పజయ
మునిడవే। నితనిమెయి సగముగాన వి। జితఁగాననుఁ జేసికొను
ము♦ శిష్యగనితనిన్॥ ౧౭౬.

గీ॥ జగమునకు నెల్లఁగారణ ♦ ముగఁజెలఁగుదు। సర్వవిత్త్వమునఁ
దగెదు ♦ సర్వగుఁడవుఁ। బరముఁడవునైయు గురుమతి ♦ కర
మువాద। మొనర నీతోనొనర్పవే ♦ డ్కనువహింతు॥ ౧౭౭

మ॥ అనుచుంబల్కిన మండనార్యసతి డా♦ నాయర్థవద్వాక్యరా।
జినగర్వాంచితశబ్దసంచయ విరా ♦ జిన్మంకరార్యుండుదా।
విని సమ్మోదరసాబ్ధిలోమునిఁగి యూ) విఖ్యాతరోమాంచుఁడై।
యనె నాసాధ్వినిగాంచి యిట్లుశరదిం ♦ ద్వంశుప్రభాస్మేరుఁడై॥

గీ॥ వెలఁది! నామదివాదంపుఁ ♦ గలహమును నా। నర్పవేమకఁగనె
నంచ ♦ నంగనీసఁ। దగదు, మహితయశస్కలీ ♦ జగతినంగ।
నాజనముతోడ వాదమొ ♦ నర్పరెఫుడు॥ ౧౭౮

కం॥ అనిపల్క శంకరాచా। ర్యునిసంతేవాసినిచయ ♦ యుతునింగ
నితా। ననెనిట్టులుభయభారతి। ఘనతరసద్యుక్తులెసఁగ ♦ గాఁ
దత్సభలోన్॥ ౧౮౧

గీ॥ ఎవరునిజమతమునువొంప ♦ నెపుడెదఁదలఁ। చెదరొ ? వారెన్న
నాతుల ♦ గుదురు, పురుషు లగుదు రెవరైన నవ్వారిఁ ♦దగు
జయింప। నాత్మమతరక్షణోత్సుకు ♦ లగుబుధులకు॥ ౧౮౧

ఉ॥ కావుననేయతిప్రవర! ♦గార్గియనంబడు సాధ్వితోడ న।
ద్భావుఁడు యాజ్ఞవల్క్యుఁడను♦తాపసవర్యుఁడొనర్చెవాదము।
న్భావిభుఁడై నమైథిలుఁడు ♦ మున్నులభాంగనతో వివాదముం।
దావిధిఁజేసె, వీరువసు ♦ ధం బ్రితిభానిధులార్య! కారొకో?॥

గీ॥ ఉభయభారతి పాయుక్తి ♦ నొప్పువచన। మునువిని ప్రహృష్ట
మతియై, శ్రు ♦ తినదిజలధి। యై వెలయుయోగివాగధి ♦ దేవత
యగు। నాపెతో వాదముఁ బలంచె ♦ నాబుధసభ॥ ౧౮౩

ఉభయభారతి శంకరుతో వివాదమునకుఁ గడగి శాస్త్రానములనడుగుట.

చం॥ జరిగెవివాదమత్తఱిల ♦ సద్గతినాబుధసత్సభం బర।
స్పరము జయంబెకోరెను వి ♦ భాస్వరబుద్ధుల నొప్పునట్టి చా।
తురినిరచింపఁగాఁబడెను ♦ దోషవివర్జితశబ్ద సంచయో।
ద్ధురినురువిస్మయంబుఁగను ♦ శారదకున్యమి చక్రివర్తికిన్॥
గీ॥ తగునుయుక్తుల నెసఁగుచి ♦ త్రిపుఁబదముల। వీరలొనరించు
వాదంబు ♦ విని సభికులు। శేషుఁగమలాప్తుగురుఁగవి ♦ నీపుఁ
బోల్ప। లేదనవనినేరిఁ బో ♦ ల్చెదరువారు? ॥ ౧౮౪
గీ॥తగునియతకాలమునఁదక్కఁ ♦బగటఁజేయు।నై ననువివాదకథశాంతి♦
నందదయ్యె। ధీరమతులిట్లు సమముగాఁ ♦ బోరుచుండ। నేగెఁ
బదునేను దినములు ♦ వేగమునను॥ ౧౮౫
గీ॥ అంత శారదనిగమాదు ♦ లైన నిఖిల। కలలచవిజేయుఁగాఁగశం
కరయమీంద్రు। నెడఁదనలతి భాగుగ ♦ నెఱిఁగిమఱియు। వేగ
నిట్లనిలోసభా ♦ వింటెనపుడు॥ ౧౮౬
చం॥ ఇతఁడతిబాల్యమందు నని ♦యియ్యమిభావముసందియుంటనం।
చితనియమంబులీయతఘు ♦ చెంతనె వాసముఁజేయుచుండుట
న్నతిహృదయేశ శాస్త్రనిక ♦ రంబునెఱుంగఁడుగాన వీనివా।
క్పతుకిమదీయజనమ్మరన ♦ శాస్త్రముతోనిపుడేజయించెదన్॥
గీ॥ అనుచు లోనెంచి శారదాం ♦ గనవివాద। మునఁగల ప్రసంగ
మును మాఁచి ♦ బుద్ధిచాతు। రినిబ్రసంగాంతరముఁదెచ్చి ♦ ఘన
సభయమి। వరునడిగెమారశాస్త్రత ♦ త్త్వంబులిట్లు॥ ౧౮౭
గీ॥ సుమశరునికెన్నికలలొ? చె ♦ ప్పుమువియెట్టి। వి? మహినే, యే
పదంబున ♦ వెలయుఁ? బత్తు। యుగళమునవెట్లు విలసిల్లు? ♦
యువతులందుఁ। బురుషులందునవెట్లెట్టొ ♦ప్పును? యమీంద్ర!

—♦ ...పను శంకరుఁడు గడువడుగుట. ♦—

మ॥ అనుచు న్నారదపృచ్ఛచేయవిని యం♦త్యాగుహ్యంబుప్రత్యుత్తరం|
బును బొసీయక పిజ్ఞుఁడౌటఁ దనదా ♦ బుద్ధిన్విచారించె ని|
క్కా, యుద్ధానివి చెప్పకున్న నగునా ♦ కల్పజ్ఞభావంబు చె|
ప్పినచో సంయమిధర్మసంక్షయము ప్రా♦ప్తించు న్విచారింపఁగన్

గీ॥ ఇట్లు తనమతియోజించి ♦ యిలఁగలట్టి| యతులనియమంబుఁ
గాపాడ ♦ యమివరుండు| నించువిల్తుని శాస్త్రంబు ♦ నెఱిఁగి
యునెఱుఁ | గనిమనుజునట్టులాపెతో ♦ ననియెనిట్లు॥ ౧౯౨

గీ॥ పడఁతియొకనెల నాకిట ♦ గడువునిడుము| వాదులొప్పెదరిట్టియ♦
వధినొసఁగఁగ| నంతవిద్యలనన్నిట ♦ నలరుపటిమఁ| బలెవిడుతు
వంగభవశాస్త్ర ♦ పటిమఁగూడ॥ ౧౯౩

మ॥ అనుచు న్శంకరయోగిపల్క సతితా ♦ నంగీకృతింజూపె నెం|
టనెయూఁగాకయటంచు, నంతట యమీ ♦ ద్వర్యుండుఁడానా క్రమిం|
చెనభంబుఁన్ శుభ్రవిగ్రహుండు శుభ్రతస ♦ చ్ఛిష్యుండునై యోగదృ|
ష్టినినామిన్ను తెఱంగునన్నడచె వా ♦ సింబొల్చుచుందానొగిన్॥

అమరకరాజమృతకళేబరమునఁ బ్రవేశింపనైశంకరుఁడు పద్మపాదుతోడఁజెప్పుట

సీ॥ చదలుతెన్నున నేగు ♦ శంకరసంయమి; వర్యుండు కనుఁగొనె ♦
వసుధనొక్క| ఱేయిని వేటాడి ♦ యాయాసమంది నం; దున
మహీజపుమూల ♦ మునగ తాసుఁ| డైయు నాకమునుండి ♦
యవనికిజారిన; వేలుపౌనానట ♦ వెలయువాని| గూఢకష్టమున
నా ♦ క్రోశించుచటనుండు; ప్రమదలచేఁ జుట్టఁ ♦ బడినవాని|

గీ॥ మహితమగు నార్తినందిన ♦ మంత్రిజనము| చేత నావృతుఁడగు
వాని ♦ భూతలపతి| నమరకాభిధునంతన ♦ య్యమివరుండుఁ|
బద్మపాదునిగనుఁగొని ♦ పలికెనిట్లు॥ ౧౯౪

గీ॥ అందఱుం జందమున కెల్ల ♦ లగుచు నూఱి। కెక్కుడగు తొయ్యలు
లగుమి ♦ యెవని కెసఁగు?। నట్టి యమరక భూపతి ♦ యక్కట!
శ్రీమ । మునమృతిని గాంచి యిలఁ బడెఁ ♦ బుత్త్రి! కంటె ౧౯౭

కం॥ మృతుఁడగు నీనృపుకాయము। సతిరయమునఁ జొచ్చి రాజ్య ♦
మండితనిసుతుం। బతిఁగా నొనరిచి యోగవు । గతిఁ దిరిగి యురాఁ
గ వేడ్కఁ ♦ గనెమన్మతియుఙా॥ ౧౯౮

శా॥ నేనీకాలమునందు నీయవనిజా ♦ నిస్తోమమూర్ధన్య, నా।
నానీరేజదళాక్షులందలరున ♦ న్యాదృగ్భయాశ్రిప్రికో।
పానందాదులసర్వవిత్త్వమును దా ♦ ర్ఢ్యంబొగతిం జేయఁగా।
సానందంబుగఁ జూడఁగోరెద నెద ♦ న్సచ్ఛాత్రిచూడామణీ॥ ౧౯౯

మ॥ అనుచు న్శంకరయోగి పల్కవిని శి♦ష్యశ్రేష్ఠుఁడౌ నాసనం।
దనుఁడీతీరుగఁ బల్కెన త్తఱిని సాం ♦ త్వంబెంత యేనొప్పను।
ర్వనిసర్వజ్ఞవతంస! సుంతయును భా ♦ వింపంగ లేదీ వెఱుం।
గనిదై నన్ఘనభక్తి యుత్తఱి ననుం ♦ గావించు వాచాలుఁగఙా ॥

—♦ పద్మపదుఁడు శంకరునకు మత్స్యేంద్రయోగి వృత్తముఁ జెప్పుట. ♦—

మ॥ మును మత్స్యేంద్రుఁడనంగ నొప్పెడుమహా ♦ త్ముం డొక్కఁడా
త్మీయశి। ష్యుని గోరక్షసమాఖ్య నంచితమనీ ♦ షున్స్వీయదే
హంబుఁ బ్రో। వని యోగించి గతాసుఁడైన యొకభూ ♦ ప్రశ్రేష్ఠు
నెమ్మేనియం। దునఁ దాఁ జొచ్చి తదీయపట్టణపునా ♦ థుండయ్యె
దివ్యన్మతిఙా॥ ౨౦౦

శా॥ ఆయోగీంద్రుఁడు భద్రపీఠకనుఁదా ♦ నాసీనుఁడై యుండఁగా।
శ్రీయోషాశ్రితమందిరమై ప్రిజలసం ♦ సేవించె నశ్రాంతము।
దోయధ్రింబులు నర్వాకాలములయం ♦ దుందాఘువర్షించెల।
క్ష్మీయుక్తంబయియొప్పె నప్పురి ఫలిం ♦ చెం బైరులిచ్ఛాగతిఙా॥

గీ॥ కణుఁదెలివినొప్పునట్టి పెరి ♦ గ్గడలుసంత ♦ తేనిమేమునఁ జొచ్చిన ♦
వానినొక్క। దీవ్యఁగానెంచి రాట్సుద ♦ తీమణులను। జెప్పివంపిరి
వానిన ♦ శిక్ష్యతికయి॥ ౨౦౨

మ॥ సచివప్రేరితులైన యావెలఁదులు ♦ న్సంగీతమున్నాస్యముం।
బ్రచురార్థాభినయాదులం బ్రమదమొ ♦ ప్పంజూపనయ్యోగిత
ద్రిచనాచాతురిపైనఁ బేర్మిఁగని పూ ♦ ర్వస్వార్థయోగంబువీ।
డిచిరంబున్సకలాత్మభావమునునుం♦డెంబ్రాకృతుంబోలెఁదాఁ॥

సీ॥ గోరక్షుఁడును దన ♦ గురువర్యుని ప్రవృత్తి; నంతయునెఱిఁగి తా♦
నంతనతని। దేహంబు నెన్నియో ♦ తెఱఁగులఁ బోధించుచు;
నటునివేషమునూని ♦ యలకునరిగి। శుద్ధాంతకామినీ ♦ స్తోమం
బునకు నాట్య; మునునేర్పఁగనియుక్తిఁ ♦ గని వరుసగ। నెకి
మీనికేంతయు ♦ నేకాంతమిత్రుఁడై; యొప్పిహితోక్తులఁ ♦ జె
ప్పుచునట।

గీ॥ తగినసమయంబువేచి త ♦ త్త్వంబుఁ దెలిపి। తనదుగురునినివృత్తి
రా ♦ గునిఁగఁజేసి। గొప్పయోగానుపూర్విని ♦ జెప్పిపూర్వ।
దేహముంజేర్చె నాతండు ♦ తెలివికలిమి॥ ౨౦౮

ఉ॥ అక్కట, దేశికేంద్ర! విష ♦ యంబులయందలిపేర్మియిట్టిదా।
మక్కువనూను వీర్యనియ ♦మంబున్ద్రోసినఁ బ్రాచితంబుమీ।
కెక్కుడుగాలభింపదె? మ ♦ హీస్థలిలో నపకీర్తిరాదె? స।
మ్యక్కగమీరనేర్తురు స ♦ మంజసకృత్యముఁ దెల్పఁగా నిలన్॥

గీ॥ క్షితినతులమైన మనదున ♦ ద్వ్రతమదేడ?। మిగుల నిందింపఁద
గిన యీ ♦ మీనకేతు। శాస్త్రమెట? దానిఁగూడనో ♦ సద్గు
రువర! మీరెతెల్పిన జగముశే ♦ మించునిపుడె॥ ౨౦౯

చం॥ లలిఁగఁడుమున్నెసంగి శిథి ♦ లంబగు నియ్యమిధర్మముస్థరా।
స్థలిఁ బ్రకటింపఁ గంకణముఁ♦ దాల్చిన మీకెటుఁగంగరానిదె।
స్నలవమునైనఁగల్గదయి ♦ న న్భగవత్పద! నాకు మీపయిం।
గలిగినపేర్మి నిట్లనితిఁ ♦ గాని మదోద్ధియుఁగాదుసుండిలన్॥ ౨౧౦

కం॥ ఆశంకరయమియంతఁగు। శేశయపదుమాటవిని వ ♦ చించె
నిటుల వ। త్సా! శస్తమె, నీవనినది। పేశలపరమార్థమునిట ♦
విను, చెప్పెదనేన్॥ ౨౧౧

— నిస్సంగునికిఁ బాపపుణ్యములంటవని శంకరుఁడు తెలుపుట. —

కం॥ సంగవిరహితునకీధర। ణింగామములుద్భవింప ♦ నేరవెపుడుఁగో।
పాంగనలతోడఁగూడియు। సంగెడుఁ శ్రీహరికిఁబోలె ♦ సచ్ఛాత్రమణీ!॥

ఉ॥ నీరజపాద! కోర్కులుజ ♦ నింపవసంగున కెన్నఁడేని నా।
భీరవధూసఖుండగు ను ♦ పేంద్రునకుంబలె నల్పభిక్షునా।
స్పారెడు నట్టియోగమున ♦ కౌ బ్రతిమేదినివజ్రమద్ది మా।
కీరసలోనఁజూడ నవ ♦ కీర్ణతదైన విపర్యయంబిదా॥ ౨౧౦

మ॥ కలకామంబులకెల్ల శిష్యవరసం ♦ కల్పంబె మూలంబు శ్రీ।
లలనేశానుసవు స్సముండనయిపో ♦ లంగల్గు నాకద్దయే।
కలుగంబోదిఁకఁగామమూలమగు సం ♦ కల్పంబు హానింగన।
జ్జలసంసృత్యఘదృష్టికైన భవపా ♦ శంబెల్ల నాశంబగున్॥ ౨౧౧

చం॥ జనుఁడెవఁడంగముఖ్యములఁ ♦ జక్కఁగనెంచక నేనెయంచులోఁ।
గనునభిమానమింగని జ ♦ గంబుననుండునో? చూడవాఁడెమూ।
ఢుఁడగుఁజుమీ! నిజంబుగన ♦ రోజపదా! యతనింగుఱించియే।
ర్పడెఁ బ్రతిషేధసద్విధివి ♦ భాస్వరశాస్త్రము లుర్విలోపలన్॥

చం॥ జగతిననాశ్రిముండునున ♦ జాతియునేకరసుండఁజుండు నె।
న్నఁగనవబోధమాత్రుఁడు న ♦ నంతుఁడవర్ణుఁడునైన యాత్మ నా।
త్మఁగఁగృతబుద్ధితానెఱఁగి ♦ ధన్యుఁడునై నిగమంపుమౌళిపైఁ।
దగనివసించుచు న్విధికి ♦ దాసుఁడుగాఁడెపుడేనిఁబానిలన్॥ ౨౧౩

గీ॥ మట్టినుండిజనించిన ♦ యట్టిఘటము। మున్నుగలదెల్ల మన్నులే ♦
కున్నలేని। యటులఁ బరమాత్మజన్యంబు ♦ నైయు జగము।
సఁగదు పరమాత్మలేక ది ♦ ష్టత్రియమున॥ ౨౧౪

చం॥ మనమునలోకమెల్ల నిది ♦ మాఱుటచేత ననిత్యమంచులో।
గనఁగొనువిజ్ఞుఁడేగతిని ♦ గర్మఫలంబులచే విలిప్తుఁడౌ?।
ననృతపుబుద్ధిచే నిహత ♦ మైనదిగావున స్వప్నకాలమం।
దొనరుచుపుణ్యముఖ్యమది ♦ యుర్విఫలంబునకౌనె? చెప్పుమా॥

మ॥ నియమంబొప్పఁగ సర్వదక్షిణలని ♦ ష్టిదశ్రిపరిభావంబునా।
హయమేధంబుల నెన్నిచేసినను బు ♦ ణ్యాంబుంగసంబోఁడు ని।

ర్భయుఁడై పాఱులఁజంపినంగనఁడు పా ◆ పంబున్స్వకర్తృత్వమం
తయుహానింగనియుంటచేతఁబరమా ◆ ర్థజ్ఞుండుతానిద్ధరన్॥

గీ॥ త్రిశిరసుంజంపెరుమను య ◆ తిప్రవరులఁ। బలుపురనువేగవృక
ములఁ పాలుచేసె। దాఁపఁగట! యిందుస్రినకులోమ ◆ హానియైనఁ
గలుగలేదని బహుస్రిచా ◆ గముపుఁబలుకు॥ ౨౦౮

కం॥ ఘనదక్షిణలా క్రితువుల। ఘనధనములజనక భూమి ◆ కాంతుఁడు
విబుధా। ళినిద్పృప్తిపఱచి యభయమె। కనెఁ,దనుగతిఁగనఁడ
టంచుఁ ◆ గాణ్వనచనమా॥ ౨౦౯

చం॥ గురుదురితాళిచేతఁ దఱుఁ ◆ గుంగనఁడెన్నఁడుఁ దత్త్వవేదిస్ప।
త్రిరిపుని మాద్రి, నాజనక ◆ రాజువిధంబున వృద్ధినందఁడీ।
ద్ధరసుకృతాళిచేత; సుకృ ◆ తంబులనేల యొనర్పనైతి? సీ।
దురితమునేలచేసితిని? ◆ తోఁపక, యంచుఁగనంపుతాపముల్॥

గీ॥ కానినీమేనితోడనే ◆ సూనశరుని। కలనెఱింగిన దోషంబు ◆ క
లుగదైనఁ। గోవిదులతెన్నుఁగాపాడు ◆ కొఱుకుమఱియు। కతను
వుంగనియత్నింతుఁ ◆ గలనెఱుంగ॥ ౨౧౦

మ॥ నుతియింపందగుకీర్తినొప్పెడు యతీ ◆ నుండాతఁడీరీతిసం।
స్మృతిభీతింబరిమార్చు సత్కథలఁదు ◆ ష్టిందెల్పుచున్శిష్యసం।
తతితోడంబదచారులౌ జనులకం ◆ దంజాలఁగష్టంబునౌ।
క్షితిభృచ్ఛృంగముఁజేరితామరలఁబ ◆ ల్కన్శిష్యవారంబుతోన్॥

—◆శంకరుఁడు స్వశరీరమునకు శిష్యులఁగావలియుంచుట. ◆—

చం॥ అలరెడుఁజూపఁడీరలుగు ◆ హాగ్రిమునన్నసుదేశమాఁచు భా।
సిలు శిలయొక్కెడఁశిలకుఁ ◆ జెంతనెయచ్ఛజలంబునై ఫలా।
వలిబహుభారనమ్రితరు ◆ వారమనోహరసత్తటంబునై।
చెలఁగుసరస్సకెందుసర ◆ సీరుహసంచయభాసమానమై॥ ౨౧౧

గీ॥ సూనశరవిద్యనెఱుఁగనౌ ◆ మేనినుండి। దర్పకునివిద్యనంతనేఁ ◆
దగనెఱుంగు। వఱకుమీఁరెటనుండియే ◆ మఱకనాదు। తనువునస
వద్గుణులార! ◆ మనుపవలయు॥ ౨౧౨

గీ॥ అనివినేయులశాసించి ♦ యాగుహానురు। యోగబలుఁడగుయతీ
నేత ♦ వేగఁదన శ। రీరమునువీడియమరక ♦ భూరమఃఖ శ। రీర
మునఁజొచ్చె లింగశ ♦ రీరమునను॥ ౨౨౭

మ॥ తనయంగుష్ఠముమున్నగాఁగదశమ ♦ ద్వారంబుదాఁకన్నమీ।
రునిఁదాఁజేర్చికరంధ్రిమార్గముచ ని ♦ ర్దుష్టార్హయోగంబెటం।
గిన యాయోగి బహిఃప్రిదేశమున క ♦ ళ్లేశంబునంజేరియ।
ల్లననా తెన్నునఁజొన్చెనామృతపదా ♦ గ్రింబేకధీకుండునై ॥

కం॥ మృతుఁడై సడేపిమెయివిచ। లితమల్లననయ్యె హృత్పస♦లిన్వరు
సగన। ల్లైతెఱచెనత్తులనాభూ। పతిలేచెంబూర్వమట్లు ♦ పరిజ
నులుకనఁ॥ ౨౨౮

చం॥ మొదటఁదదంగమందలరె ♦ మోమునరమ్యత, నాసికాంతని।
ర్యదనిలమంతఁజెన్నెసఁగె♦ నక్షి వికాసమెలర్చెనంతటం।
బదచలనంబెసంగెఁబిద ♦ పన్విలసిల్లెబలంబునంత భూ।
మిదయితుఁడాసుషుప్తిఁగని ♦ మేల్కనునట్టుల లేచె సత్తఱిఁ॥

చం॥ తిరిగియులబ్ధజీవునిఁబ ♦ తింగని హర్షభవద్రివంబులం।
గరక్షుపరిహృష్టరమ్యముఖ ♦ కంజములన్వెలఁదుల్చెలంగిర।
త్తఱినరుణోదయస్ఫురిత ♦ తామరసంబులసారసోద్ధృతిం।
దిరముగనొప్పునట్టి నలి ♦ నీలతలట్టులనవ్వనంబునఁ॥

మ॥ అమితంబై యలరారు నాసతులదౌ ♦ హర్షంబునుంగాంచిప్రా
ణమునుంగాంచినతేనిఁగూడఁగనియూ ♦ నందాత్ములౌమంత్రిన।
త్తములుం గాహళకంబుదుందుభిముఖో ♦ ద్యద్ఘోషముంజేసిర।
ద్దిమహీవ్యోమములంబొనర్చెనపుడే ♦ దిమ్మంగొనంగానఁ॥

—♦ శంకరుఁడు పరకాయప్రివేశమున నమరకరాజై వెలయుట. ♦—

గీ॥ అంతఁగృతశాంతికవిధులై ♦ హర్షమునఁ బు। రోహితామాత్య
ముఖ్యపౌ ♦ రులుతగుగతి। మంగళముఁజేయ భద్రిమా ♦ తం
గమునయి। నెక్కి భూపవరుంతుతా ♦ నేగెఁబురికి॥ ౨౩౦

కం॥ నగరంబుఁ జేరి నృపుఁడిలఁ। దగునాప్తులఁ జూచి సమ్మ ♦ తంబగు
సన్మం। త్రిగణముతోఁ జేఁ తలుతన। దగునాజ్ఞను మెలఁగఁ బ్రోచె ♦
హరిదివముఁ బలెన్॥ ౨౩౧

గీ॥ ఇట్లు నృపభావమునసంయ ♦ మీశ్వరుండు। మహిని బాలించు
చుండన ♦ మాత్యులెల్ల। నతనియెడ సంశయాత్ములై ♦ యప్ప
డేక। తంబునం జేసిరాలోచ ♦ నంబునిట్లు॥ ౨౩౨

ధ్రు॥కో॥ ప్రకృతిభాగ్యవశంబుచే జన ♦ పాలుఁడీతఁడు మిత్రిఁగాం।
చికడు వేగమె ప్రాణముం బడ ♦ సెన్ధరాస్థలినంత నె।
ట్లాకనఁగానటులేయె సంగెఁగ ♦ డున్నదివ్యలసద్గుణ।
ప్రకరుఁడై తొలిమాద్రిఁగాకతి ♦ రంపుసన్నుతిపాత్రతన్ ॥

గీ॥ అర్థులకు ధనమొసఁగు య ♦ యాతియట్లు। పలుకున గజ్ఞుఁడై బృ
హ ♦ స్పతివిధముగ। నరినృపాలురగెలుచుఁ దా ♦ నర్జునుబలె।
సర్వమునెఱుంగు నీతేఁడు ♦ శర్వరీతి॥ ౨౩౪

చం॥ అనిశవిస్తృత్వరంబులగు ♦ నట్టివియు న్మనులేని శౌర్యధై।
ర్యనియతి దానపూర్వములు ♦ నన్యులకుం గడుదుర్లభంబులై।
కనఁదగు సద్గుణంబులన ♦ ఖండమహీవలయేశుఁ డీతఁడో।
మిత్తమగుచు । దూరితోపాధియైన భ ♦ స్తుల్యమైన । యట్టి
నిత్యోపలబ్ధిరూ ♦ పాత్మ నేనె । ౬౦

గీ॥ ఉష్ణమనలంబుఁ జేరితా ♦ నొప్పనగిది। నిత్యబోధ స్వరూపత ♦
నెగడు నెవని । నద్వయు నబోధరూపేంద్రి ♦ యములు చేరి ।
యలరు నిత్యోపలబ్ధిరూ ♦ పాత్మ నేనె॥ ౬౧

గీ॥ ఆననాభాసకంబె యూ ♦ నద్దమందుఁ । గాంచఁబడునట్టి దా
స్యత ♦ కన్న వేఱు । గాఁగనెద్దియు లేదట్టి ♦ కరణి జీవుఁ। డుండు
మతులఁ జిదాభాస ♦ కుండగుచును । నట్టినిత్యోపలబ్ధి రూ♦
పాత్మ నేనె॥ (పంచపాది) ౬౨

గీ॥ ముఖమొకఁడు కల్పనాహీన ♦ ముగఁదలిర్చు । నద్దమది లేమి
నాభాస♦ హాని నట్లు। మతిలయింపనిరాభాస ♦ కతనగు నెవఁ।
డట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మ నేనె॥ ౬౩

గీ॥ చిత్తనేత్రాదికవియుక్తిఁ ♦ జెలఁగియొవఁడు । చిత్తనేత్రముఖ
మునకుఁ ♦ జిత్తచక్షు । రాదియైచిత్తముఖముల ♦ కనవగమ్యుఁ
డట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౪

గీ॥ ఎవ్వఁడు స్వతః ప్రకాశత ♦ నెంతయును వి । శుద్ధచిత్తుండు

నయ్యును ♦ బుద్ధుల బహు। భంగిగాఁదోఁచునీరస్థ ♦ భాను
పగిది। నట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౧

గీ॥ స్థిరములఁ జరంబులను నొక్క ♦ తిగ్మకరుఁడె। పలుతెఱంగులఁ
దోఁచెడు ♦ పగిది నెవఁడు। చలములుఁ బ్రిభిన్నములు నొంధి♦షణ
లనొకఁడె। యులరు? నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౭

గీ॥ అంబుదచ్ఛన్నదృష్టి క ♦ ర్కాప్తుఁడబ్ద। పిహితుఁడుగ నిష్ప్రి
భుండుగఁ ♦ బ్రథ్వఁదోఁచు। పగిదినతిమూఢదృష్టికి ♦ బద్ధుపగిది
నలరు నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౮

గీ॥ సకలవస్తువులందు నె ♦ సంగియున్న। నెవని నద్వయునిఖలవ ♦
స్తువులు దాఁక। వెవఁడు నభమట్లలచ్ఛ్యాడు ♦ ను విమలతను।
నట్టినిత్యోపలబ్ధిరూ ♦ పాత్మనేనె। ౬౯

గీ॥ మణులకును పాధులందునే ♦ మాడ్కి భేద। భావమగు విష్ణుఁ
డా భేద ♦ భావమట్లు। నీకునీభేదములనగు ♦ నీటఁ జంద్రి।
కలకుఁబలెనీకునగును జం ♦ చలతయెన్న॥ ౭౦

గీ॥ పాశియుందుండు నుసిరిక ♦ పండు పగిదిఁ। బరమగు పరాత్మ
తత్త్వంబు ♦ వఱలఁజేయు। కతన నాస్తామలక సంజ్ఞ ♦ గలిగి
శ్లోక। ములు చెలఁగెఁ దత్కవికిఁ బేరు ♦ వెలసెనదియె॥ ౭౦

చం॥ ద్విజవరుపట్టికి న్నదుప ♦ దేశమెలేక పరాత్మతత్త్వమా।
ద్విజననమందె సంగు సుకృ ♦ తాతిశయంబునఁ గల్గెనంచున।
క్కజమును సంయమీశ్వరుఁడు ♦ గాంచి స్వకీయ కరాంబు
జంబునా। ద్విజవరుబాలునొదల న♦వేల దయామతితోడ
నుంచెఁదాన్॥ ౭౧

మ॥ ఇటులాబాలుఁడు వల్కి యావలకుఁ దా ♦ నేగ న్యమీం
ద్రుండు తా। నిటులాబాలుని తండ్రితోఁ బలికెనీ ♦ కీ పట్టి
తోడాచును। డుటకునోగ్యుఁడుగాఁడువిప్ర!జడిమా ♦ ధ్యుం
డైన యాబాలుతో। నిటనీకయ్యెడు లాభమెద్దియునులే ♦ దిం
కేల నీకీతఁడున్॥ ౭౨

గీ॥ పూర్వజన్మ భవాభ్యాస ♦ మున నఖిలము। నెఱుఁగుఁ జెప్పఁ

డితండు తా ♦ నించుకయును। నట్లుగాకున్న నకట! ని ♦ రక్షు
రుండు। స్వానుభవముఖ్యతత్త్వ ప ♦ ద్యముల నను నె?॥ ౭౩
గీ॥ లేదితనికించు కేని గృ ♦ హాదివిషయ। సక్తి; స్వశరీరమందునె ♦
సంగడు భ్రమము। కతనఁదాదాత్మ్యత; యదిస్వాం ♦ గమునఁ
గల్గ। దన్నఁ జెప్పంగ నేల బా ♦ హ్యాములయందు?॥ ౭౪

తత్త్వజ్ఞహస్తామలకు న్వెంటఁగొని శంకరుఁడు శృంగగిరికిఁజేరుట.

చం॥ అనివచియించి యయ్యమి వ ♦ రాగ్రణి విప్రతనూజు వెంటఁ
గై। కొని తనయిచ్చవచ్చునెడ ♦ కుంజనెనంతట నాప్రభాకరుం।
డును నొక కొంత దూరముగ ♦ డు న్వినయంబున నయ్య
మీాందుత్రితో। డ నరిగియింటికిం జనెది ♦ టంబగు బుద్ధిని
బూని యెట్టులో॥ ౭౫
సీ॥ ఆత్మభృదంతరుం ♦ డగు ఋశ్యశృంగుఁడి; ప్పటికిఁ దపంబు
నె ♦ చ్చట నొనర్చు। నెటఁ బ్రివహించుఁదాఁ ♦ కుటనె సందా
పిత; భద్రదీవ్యత్తుంగ ♦ భద్రయలరి। సాంగవేదాధ్యేత ♦ ల
భ్యాగతార్చాల్పి;తసురభూజులు మహా ♦ ధ్వరకరులునుప్ర
శాంతాంతరాయుల ♦ శ్రాంతశాంతులువిజ్ఞు; లెటఁ దుష్టితో
వసి ♦ యింతురెలమి।
గీ॥ నట్టిశృంగ గిరికినిసం ♦ యమివరుండు। జలజపదముఖ్య శిష్యులు ♦
గొలువనంబు। జాహ్నవిబుధేంద్ర ముఖులచే ♦ నభినుతింపఁ। బహు
చుసమవాప్తకాముఁడై ♦ పయనమయ్యె॥ ౭౬
గీ॥ శృంగగిరిఁ జేరియచట వ ♦ సించుచు విను। టనెపుమర్థంబుల
నొసంగు ♦ టకు సముచిత। ములగు నిజభాష్యముఖకోశ ♦
ముల మనీషి। వరులఁ బఠియింపఁజేసె శం ♦ కరగురుండు॥ ౭౭
గీ॥ శేషులజ్జావినమ్రిగాఁ ♦ జేయుచుజన। దురితములమీాఱకుండఁ
బోఁ ♦ దోర్రియుచుగురు। నిర్విశేషముగా జీవ ♦ శర్వులకెపు।
డగు నిరస్త విశేషంబు ♦ యమివచించె॥ ౭౮
చం॥ యమివరుఁడా నగంబున సు ♦ రాధిపరమ్యవిమానకల్పహా।
ర్మ్యమును సమస్త శిల్పముల ♦ రంజిలఁ గల్పనఁ జేసివిష్టధా।

తృముఖ సురేడ్యమైన పర ♦ దేవతకున్సతతంబు పూజఁదా।
నమిత వినీతితో జరుగు ♦ నట్లుగ యోజనచేసెన త్తతిన్॥

ఉ॥ తీరుగఁదా నొనర్చిన ప్ర ♦ తిజ్ఞను బో్రవఁగ శారదాంబయు।
స్వైరను బూనిభక్తుల క ♦ భీష్టవరంబుల నిచ్చుచుండి శృం।
గేరి పురంబునందఖిల ♦ కిల్బిషహారిణి యాచునిష్ఠ నొ।
ప్పారెడు దేవిఁగొల్చుటకు ♦ న త్తతినుంచె సురేశ్వరార్యునిన్॥

కం॥ చిత్తానుసారియునునై। జోత్తమ ధర్మానుచారి♦యును భూత
దయా। యత్తుఁడు మితవచనుఁడునౌ। స త్తముఁడొక శిష్యుఁ
డుండె ♦ శంకరయమికిన్॥ ౮౧

సీ॥ వెలికేగుగురునకు♦సలిలాదికము నిచ్చుఁ; దనుమార్జవస్త్రమి ♦
చ్చును గురునకు। బాగుగాఁగని దంత ♦ పరిశోధనమునకుఁ
దగుకాష్ఠ మొసఁగును ♦ దమివరునకు। ముందుగనే స్నాన ♦
ముంజేసి నిత్యంబుఁ; గంబళ ముఖ్యవ♦స్త్రంబులఁ దగ। సమ
ముగ మృదుమహా♦సనమును గల్పించు; గురునకు సంతుష్టి ♦
వఱలునట్లు।

గీ॥ శ్రీయుతయమీంద్ర పాదవా ♦ రి జయుగళము। నొత్తునేర్పు
గ నీడయ ♦ ట్లుద్వి నీతి। ననుసరించుచు నన్వహం ♦ బును
బ్రమోద। భరితుఁ డానంద గిర్యాఖ్య ♦ వఱలునతఁడు॥ ౮౨

గీ॥ తావిజృంభింపఁ డొజ్జచెం ♦ తను నెపుడును। గూర్చుచుండఁడు
కాల్సాఁచి ♦ గురునిమొదుటఁ జెప్పఁదగుదాని సఁకు పే ♦ క్షిం
పఁడెక్కు। డుగఁ బలుకఁ డొజ్జకుం బ్రష్ట♦మగపఱపఁడు॥ ౮౩

చం॥ గురుఁడొకచోటఁ దావిడియ♦గొబ్బుననాగెడు నేగినేగునా।
దరమున నాలకించు విత ♦ తంపుఁగృపం గురుఁడానతిచ్చుదా।
ని, రహీనను క్తుఁడైయు నువి ♦ నీతుఁడునై హితముంబొనర్చున।
గ్గురున కనిష్టమాపనిని♦గూళతనంబునఁ జేయఁడెన్నఁడున్॥ ౮౪

గీ॥ శిష్యవరుఁడాతఁ డొకనాఁడు ♦ స్వీయశాటి। కాళినుదుకధునిం
గూర్చి ♦ యరుగవాని। రాకకై వేచుచును శంక♦ర యమి, భక్త
వత్సలతఁ జారముల విలం ♦ బము నొనర్చె॥ ౮౫

గీ॥ శాంతిఁ బాఠముఁ జేయున • సంఖ్యలైన । ఛాత్రులుద్యుక్తు
లగుచుండ • శంకరార్యుఁ । డుండెడు క్షణంబులో గిరి • యను
సమాగ । తుండగు నటంచుఁ బలికె స • ఖుండదయను॥ ౮౬

చం॥ గురువరుఁ డాడినట్టి పలు • కున్విని శాస్త్రమునందనస్తఁ డున్ ।
గరమును మందబుద్ధియు న • నందగు వాని నిమిత్తమేటికో ।
గురువర! వేచియుంటయని • కూడని భీతిని జూపెన త్తఱి ।
న్నరసి జపాదమానియను • ఛాత్రుఁడు దేశికవర్యుముంగటన్ ౮౭

గీ॥ అతనిగురుతర గర్వంబు • నపనయింప । స్వాశ్రితుల యందె
సంగు ద • యన్యతివరుఁ । డొసఁగె నానందగిర్యాఖ్య • నెసఁగు
శిష్యు । నకుఁ బదియునాల్గు విద్యల • నకలుషమతి॥ ౮౮

ప్రియశిష్యుఁడైన యానందగిరిని శంకరుఁడు సర్వజ్ఞుఁ జేయుట

ఉ॥ ఆతఁడు తత్క్షణంబున నె • యగ్ర్య గురూత్కరుణ న్వహించి వి ।
జ్ఞాత సమస్తవిద్యుఁడయి • సత్వరతత్త్వముఁ దెల్పుతోటక ।
ఖ్యాతసుసాధు వృత్తముల • నత్యతిభక్తి పరాత్ముఁ డౌచు నీ ।
రీతిని దేశికోత్తము బ • రిస్ఫుటమౌనుతిఁ జేయుచు న్వెసన్॥ ౮౯

తోటక॥ జనిమృత్యు జలంబును • సౌఖ్యవిప । ద్ఘన మీనము నైన
య • గాధ భవా । బ్ధిని పాతితుఖిన్నుఁ ద్వ • దీయపదం । బును
జేరననుగ్రహఁ • బ్రోవుగురూ! ॥ ౯౦

తోటక । కరమున్విషయంబునఁ • గష్టమునొ । తఱిని న్మరలించి
స • తంబుఁ దను । సిరబుద్ధినివీడి సు • నైక! పరా । త్మరతింగను;
మోహముఁ • దాల్పకుమీ ॥ ౯౧

తోటక॥ విదితాన్నమయాదుల • వీడుము నా । యది యిద్దదె నే
నను • నట్టిమతి । న్హృదయమునజుంగుణ • హీనుఁ బరా । త్మఁ
దలంపుము నేనని • ధన్య! సదా ॥ ౯౨

తోటక॥ జలభేదముచేత వె • సర్క న్రవికిం । బలెనే ఘటికాదిన •
భంబునకుం । బల బుద్ధి విభేదము • నం గలదీ । యిల నీకు
బహుత్వమ • హీనునకుఁ ॥ ౯౩

తోటక॥ దినకృత్ప్రభమౌ స్వచి • తిన్సతతం । బును లోకమనో

గత♦మునఁ కలంగఁ బూను నీవవికారివి ♦ బుద్ధి నెట్టిం గిన హేతు
వున నన్నద ♦ నింద్యుఁడవే! ॥ ౯౪

సీ॥ శ్రీ శంకరయమి దే ♦ శిక పాద నీరజ; యుగమ్మూల మైకడు ♦
నొప్పియంత । శంకర గురువరా ♦ శ్రయమును నంతటఁ గాంచి;
తత్ఖన కరుణామృ ♦ తంపుసేక । మున నెంతయు వివృద్ధిఁ ♦
గనినయయ్యానంద; గిరి మహాభక్తివ ♦ ల్లరి వసుసగ । బుధులను
బంభరం♦బులకుఁ జేరందగు; నామోదసుమమున ♦ నలరియంత

గీ॥ సకలసత్తమకీర సం ♦ చయముచేత । మాటి మాటికి నాస్వా
ద్య ♦ మానములగు । హృద్యతోటక వృత్త స ♦ త్పద్యములను ।
లలిత ఫలముల నెంతయు ♦ నలరె నపుడు ॥ ౯౫

చం॥ హితమగునట్టి యున్నతిని ♦ నెవ్వనిచేఁ గని ధాత్రిలోనఁ దాఁ ।
గృతపదయాచు నుత్పదము ♦ గింగన నెంచెడువానికభ్రిసం ।
గతమగు నిచ్చనొంచు భువ ♦ నత్రియమెల్ల నధఃకరించు స ।
ద్వ్యతివరుసేవయట్టిగిరి ♦ దాతమము న్విరళంబొనర్పదే ? ౯౬ ॥

గీ॥ వరసుపర్వోక్తి నెఱుఁగని ♦ వాఁడు నైయు । గురునిదయఁ జేసి
యానంద ♦ గిరియు నంత । నమలతోటక వృత్త ప ♦ ద్యముల
శుభిత శ్రీ । ఖార్థమ్ముం దెల్పెఁ దాసవ ♦ యస్యులుకన ॥ ౯౭

గీ॥ అమృతరసమ్మాధురీ ధురీ ♦ ణ మగుచు నెసఁగ । గునలయానంద
గిరివాక్య ♦ గుంభమువిని । జలజపదముఖశిష్య సం ♦ చయము
గర్వ । మును విడిచి కాంచి రక్కజం ♦ బును మనముల ॥ ౯౮ ॥

ఆనందగిరియే తోటకాచార్యుఁడని పేరందుట.

గీ॥ ఘనతరంబగు భక్తి నీ తని వలనను । దోటకాభిధ వృత్తసం ♦
దోహ మిట్టు । లుద్భవించుట శిష్టవం ♦ శ్యుఁడగునితని । నార్యు
లెల్లఁ దోటకా ♦ చార్యుఁడనిరి ॥ ౯౯

చం॥ ధరనిగమాంత వేద్యపర ♦ తత్త్వనివేదన మాయతీట్వరం ।
దరకృత భద్రితత్రకర ♦ ణంబడి నేఁటికి నింజెలంగవి ।
ద్వరచయ సంగృహీతమయి ♦ వాసినెసంగు పదాళినొప్పి భా ।
సురమగు నీతితో నలరు♦చుం బ్రిథితంబయి తత్సుసంజ్ఞతోన్ ॥

కం॥ క్షితిలోన నతఁడు శంకర। యతివలననికంతఁదోట ♦ కాభి
ధఁగనివి । శుశ్రితుఁడయ్యెనబ్జపదసద్మ । శత నలరియమీంఁద్రి
ముఖ్య ♦ సచ్ఛిష్యుండై ॥ ౧౧౧

చం॥ అలరెడు ధర్మముఖ్యపురు♦షార్థములొక్కొ-ఋుగాదికాగమం।
బులో?జలజోద్భవాస్యములో?♦ముక్తివిభేదములో!యటంచువి
జ్ఞులుకరమున్విమర్శనము ♦ నుంబొనరించి యెఱింగిరంతని।
మ్మఁలుషులఁ దోటకాదులను ♦ శంకరశిష్యులఁగొమనంబులన్॥

శా॥ స్ఫారద్వారల సత్రప్రఘూణగ మహే ♦ భవాఛ్రితగండస్థలీ।
వారోల్లోలమదప్రవాహమధులి ♦ ద్వారోరుసంగీతభం।
గీరావధ్వనితాశ సంపదను నిం ♦ దింతెప్పుడున్లోననా।
త్మారామార్యపదస్థిరోక్తి పరసం ♦ పత్సౌఖ్యలాభోత్సుకుల్॥

మ॥ ఉరుమంధాసకులాచలోన్మథిత సిం ♦ ధూద్భూతపీయూష ఫే।
నరుచింబోలెడు కీర్తినొప్పుచునస ♦ న్మార్గావరోధంబుని।
ద్ధరణిం జేయుచు నప్రధృష్యమతులౌ ♦ ధన్యైద్విగం తేవస।
ద్వరులంగూడిరహించె శంకరయమీ♦ డ్వర్యుండుసన్నుత్యుఁడై

ఉ॥ ధీరుఁడునా సురేశ్వర సు♦ ధీవరుఁడంతట నొక్కనాఁడువి।
స్తారపుభక్తి నాత్మద బు ♦ ధపప్రవరుంగురుఁజేరి మ్రొక్కిగం
భీరతరార్థభావమయి ♦ పృథ్వినారతముం జెలంగుశా।
రీరకసూత్రిభాష్యముక ♦ వృత్తినొనర్పఁదలంచి యిట్లనున్॥

శంకరభాష్యమున వార్తికమొనర్ప సురేశ్వరుఁడనుజ్ఞ నొందుట.

గీ॥ గురువర! భవత్ప్రమోదంబు ♦ కొఱకు నాకుఁ। జేయఁదగు
దాని నిపుడు శా ♦ సింపుఁడు దయ। నొజ్జయెడ భక్తిమంతుఁ
డై ♦ యొప్పనెవ్వఁ!డతని జీవితమే ధాత్రి ♦నంచితమగు॥

చం॥ అనుచు సురేశ్వరుండడుగ ♦ నార్యపదుండెదఁదాఁబ్రమోద
మున్। గనివచియించెనిట్టులన ♦ ఘా! ముదమ్ముందగ నాకొన
ర్పనీ! మనమున నెంచెదేని మహి ♦ మామకభాష్యమునందు
వార్తికం। బనెడునిబంధనంబునుబు ♦ ధావళిమెచ్చఁగఁజేయు
మిమ్మున్॥ ౧౧౭

చం॥ ఇటుభగవత్పదుండన సు ♦ రేశ్వరుఁడగ్గురుమూర్తి కంతను।
త్కటమగుభక్తిమ్రొక్కియనుఁ♦దర్కయుతాతిగభీరవాక్యసం।
ఘటిత భవత్సుభాష్యమును ♦గాంచనశక్తుఁడనైనమీకృప।
న్దిటముగనాదుశక్తికొలఁ ♦ దిన్గమకింతు నిబంధనార్థమై॥౧౦౮

గీ॥ అని సురేశ్వరుఁడట్లు రాఁగా ♦ ననెడు నార్యు। పాదుని సదభ్యను
జ్ఞఁదా ♦ సౌదలఁగొని। యరిగె; నేకతమున నంబు ♦ జాంఘ్రి
హితులు। చిత్సుఖాదులు గురునంతఁ జేరియనిరి॥ ౧౦౯

సీ॥ గురువర్య! తానొసం ♦ గును గర్మమేనాక; నరకాది కంబుల ♦
నరులకెపుడు। గాని ఫలప్రదుం ♦ డైన జగత్ప్రభుం; డెన్న
మశ్లోక్యండు ♦ సున్నయనుచు। సార్వకాలికుఁడైన ♦ సర్వేశ్వ
రునిఁ గూడ; యుక్తిచయుంబుచే ♦ నుత్తరజ్ఞుఁ। డై కర్మతత్పరుం
డై బోద్ధమై యెవ్వఁ; డెంతయు నిరసించె ♦ నిద్ధరిత్రి।

గీ॥ నట్టిమండనుచే నిప్పు ♦ డఖిలలోక। హితముకొఅకీరు సేయింప
నెంచు యత్న। మదిహితంబునకై శాక ♦ రొుదవఁజేయుఁ।
బటుతరానర్థ రూపమా ♦ ఫలముఁజాందు॥ ౧౧౦

గీ॥ లయముఁ బ్రత్యేకముగ నఖ ♦ లంబునకుఁ బు। రాణవార్తి
యనె, బాద ♦ రాయణుండు। దానికింగర్త; జైమిని ♦ మూని
వ్యాస। పక్షుఁదుల యావలంబిత ♦ చ్ఛిక్షితుండు॥ ౧౧౧

గీ॥ పృథ్విగురు శిష్యులకుఁ బక్ష ♦ భేదమొదవు। నెడల గురుశిష్య
తయు వారి ♦ కెట్లుపొసఁగుఁ? బొసఁగినను నాశ్రిపోక్తంబు ♦
పూర్వపక్ష। మగుగురూక్తంబెసిద్ధాంత ♦ మగు నిజముగ॥౧౧౨

సురేశ్వరుని నమ్మరాదని యితరశిష్యులు పట్టుపట్టుట.

మ॥ జననంబందిన దాదినేఁటివఱ క ♦ శ్రాంతంబుఁ గర్మంబున।
న్మనముంగూర్చి యొనర్చుఁ గర్మమును గ♦ర్మంబుంగడుసన్నక్తి
మీ।ఱుసు జేయుండు కడుంబ్రయత్నమున నా ♦ ర్యుల్స్వర్గ
ముఖ్యోత్సుఖం। బును జెందుండని యాతఁడన్యులకుఁదా ♦
బోధంచు చుండుంగదు॥ ౧౧3

సీ॥ మునుకర్మసక్తుఁడై ♦ యును నేఁడు సన్యాసి ముని తొద్దు

కారణం ♦ బున నివృత్తి। తత్పరుండగునంచుఁ ♦ దలఁపఁ బోల
దదెట్టు; లనిన సన్న్యాసంబు♦ నైనవాఁడ। మున సీతఁడో డితాఁ ♦
బూనెను గానిస్వ; బుద్ధిపూర్వకముగాఁ ♦ బూనెనో కా- ?
కానసీతఁడు నమ్మ ♦ కమున కనన్వహుఁడు; చును మాదు నెద
లఁదో ♦ చును సతతము॥

గీ॥ నట్లగుటవీనిచేత భా ♦ ష్యంబునను ని। బంధనం బును చేయించి♦
భవ్యసూత్ర। నిష్ఠపరమార్థమునకు హా ♦ నినిబొనర్చ। కుఁడు
పరి వ్రాజకాగ్రణ్య ♦ గురువరేణ్య!॥ ౧౧౪

చం॥ యమివర!యిట్టివాఁడు భవ ♦ దాజ్ఞను బూనినిబంధనంబు భా।
ష్యమున నొనర్చెనేని యని ♦ శంబును గర్మపరంబుగాఁగ భా।
ష్యము నొనరించుఁ గానఁదద ♦ [illegible] నవివృద్ధిని గోరుమీరుమూ।
లమునను గూడ విచ్యుతి ని♦లంబొనరింపక యుండుటొప్పగున్

చం॥ కరము నభీష్టమైయలరు ♦ కర్మము నెవ్వఁడొనర్పనోపునో।
నరుఁడతఁ డెప్డుఁ గర్మమును ♦ నామము నున్విడఁగాఁదగండు మ
స్కరవిధియందు నాగ్రహము ♦ సంగిన చో జనుమాంధమూకభూ
సురులుతదాశ్రమార్హుల ను♦చున్వచియింతురు భాట్టసంస్థితుల్।

గీ॥ ఇతఁడు తద్భట్టమత పక్ష ♦ రతుఁడుగాన। మీ కుసమ్మతుఁడైన
సు ♦ ధీ కలితు వి। ధి పుఁడీ సూత్రభాష్య వా ♦ ర్తికమొనర్ప।
మాదు నిర్బంధ లవమును ♦ లేదిటఁజుడి॥ ౧౧౫

మ॥ గురువర్యా!మును మేము వేడ్కదివిష♦త్కూలంకషాగ్రణ్యదా।
పరతీరంబున సంచరింపఁగను మా ♦ భక్తిప్రకారంబున।
త్వరమేలోఁ దెలియంగ నాఁగఁగరుణా♦ధామాత్మలౌ మీరుపా।
దరులైపిల్చిరి కాదె రండనుచు ను ♦ ద్యత్ప్రీతి మమ్మందఱన్

గీ॥ అప్పుడాపల్కునువిని మే ♦ మందఱమును। దరణిశోభాకాకులుల
మాచుఁ ♦ దిరుగుచుండ। నీసనందనుఁడ మర వా ♦ హిని దగు
రయ। మునకు నెదురుగ నడలేదాఁ ♦ బూర్ణధృతిని॥ ౧౧౬

గీ॥ ధాత్రి నాచార్యవర్యులౌ ♦ తమ యెదఁగల। యన్యమను
జాతపాళ్యసా ♦ మాన్యమైన। యితని భావంబుఁగని తుష్టి♦

నవసిగంగ । బంగరుందమ్ముల సృజించె♦బ్రతిపదమున॥ ౧౨౦

చం॥ అడుగుల నాజలేజముల ♦ యందుననుంచి సనందనుండు, దాఁ
గడురయ మొప్పఁ దావకస ♦ కాశముఁ జేరుట చేత బద్మ పా।
దుఁడనెడు పేరునీరు విబు ♦ ధుల్వినుతింపఁగ వానికిచ్చి రా ।
తఁడె తగుసూత్ర భాష్యమునఁ ♦ దజ్ఞులు మెచ్చఁగవృత్తిఁ
జేయఁగన్॥ ౧౨౧

గీ॥ ఎపుడు మీ కాలిదమ్ము ల ♦ నే కొలుచుట । నెల్లభేదంబులం
దోృచి ♦ యుల్లసిలుటఁ । జెలఁగెడు స్వభావమున నెతా ♦ సిద్ధుఁ
డగుట । నతఁడె తగునంచుఁ బల్కితి ♦ మార్యవర్య!॥ ౧౨౨

ఉ॥ ఎందును దీటులేకెసఁగు ♦ నెవ్వని కుగ్రతపంబుచే శతా। నం
దుని ధర్మపత్ని కరు ♦ ణామతితోడఁ బ్రసన్నయాచుని ।
చ్చెం దమవాఙ్ప్రబంధములఁ ♦ జెల్వగవాఖ్యలఁజేయుశక్తి। నా
నందగిరి ప్రధుండు బుధ♦నమ్రుఁడతండును దీనికిందగున్॥ ౧౨౩

గీ॥ క్షితిని సతతంబుఁ గర్మైక♦రతుని విశ్వ। రూపు నమ్మకుమయ్య
గు ♦ రువర ! పద్మ। పాదుఁడే చేయుఁగావుత ♦ భాష్యమునకుఁ।
డీకనని పల్కిరి వినేయు ♦ లేకతమున॥ ౧౨౪

చం॥ సరసిజపాదుఁడంతట వె ♦ సంజను దెంచి వచించునిట్లుశం।
కరగురుతోడ హస్తమునఁ ♦ గల్గిన యామలకంబుఁబోలెనో
గురువర! యద్వయంబు నెఱుఁ ♦ గుంగడుఁగావున వేగమీ రలే।
కరుణామెయిన్ గరామలకుఁ ♦ గానని రెవ్వని నాతఁడుందగున్ ॥

కం॥ అనిపల్కునట్టిపద్మ పాదునిఁ గనుఁగొని లేఁ తనవ్వ♦ తోముఖ
మెసఁగన్। దన శిష్యులెల్ల వినఁగాన నె శంకరసంయమీంద్రుఁ
డతికృపనిట్లల్॥ ౧౨౫

మ॥ వినుమో పద్మపదా! కరామలకుస ♦ ద్వైత్రత్వమన్యాదృశం।
బనసానైనసమాహితుండగుటశా♦న్యంబయ్యె బాహ్యప్రవృ।
త్తినరానీకమునందు నాతనికి ♦ సద్ధీమంతుఁడైనట్టితం।
డ్రినియోగింపఁగనొక్కయక్కరము నే♦నిందాఁ బరింపండహో॥

కం॥ ఉపనీతుఁడైయు నీతం। డెపుడును బరమార్థసక్తి♦నెసఁగు

టచేవే। దపఠనము గురుని కడ ధీ। సుపరిణతిని జేయఁడయ్యె
నుంతయు నేర్వఁ॥ ౧౨౯

ఉ॥ ఆతఁడు బాలురం గలిసి ♦ యన్నమునుం దినఁ గాఁ దలంపఁడే।
నాఁడును నైన సాధువచ ♦ నంబు నొకండును నోటినుండిరా।
నీఁడితఁ డట్టి వీనినవ ♦ నీస్థలిభూతనిపీడితాత్ముఁగాఁ।
బాడిగ నిశ్చయించికొని ♦ వచ్చిరి మాకడకుం దదీయులున్॥

కం॥ మముఁ గాంచి బాలుఁ డాతం। డమితంబగు భక్తిఁ బల్మ ♦ రా
నతులం జే। సి ముకుళిత హస్తుఁ డగుడు జ। నము తావశ్యజముఁగ
నెఘ ♦ నంబుగ నపుడే॥ ౧౩౦

ఉ॥ అత్తఱి మేము వీనిఁ గని ♦ యర్భక! యెవ్వఁడ వీవు? నీకు నే।
సత్తముఁ డయ్యెఁ దండ్రి గ? వె ♦ సన్నవదాగమ మేడ నుంటి? నీ
వి త్తఱిఁ జెప్పుమంచ వ న ♦ హీనసుపద్యమ యోక్తులన్ సుధీ।
సత్తముఁ డుంబ్రమోదఘన ♦ సత్త్వనిఁ గాముని తన్నుఁ జెప్పఁడే॥

కం॥ తనవీనుల నేనాఁడును। వినఁబడని తనూజవచన ♦ విభవంబును
నీ। తని తండ్రి యపుడు విని తు। ష్టిని జెంది వినయమెసఁగ వ ♦
చించెనిటులఁ దాఁ॥ ౧౩౨

గీ॥ జడుఁడని జనంబు చేనెంచఁ ♦ బడియు నీతఁ। డుర్విఁ బ్రజ్ఞోన్న
తులకైన ♦ దుర్విభావ్య। మైన పరమాత్మతత్త్వంబు ♦ నెఁద
మకడ। నననననఘ! మీ ప్రభావమే ♦ మనఁగవచ్చు॥ ౧౩౩

చం॥ యతివర! జన్మముం గనిన ♦ దాదిగ సంసృతి పాశముక్తుఁడా।
నితఁడు నజస్ముసుండ వయి ♦ యొంతయు నొప్పెడు నీ కెశిష్యుఁడై।
సతతమెసంగుఁ గాత విక ♦ సజ్జలజాతవనంబునందు సం।
తతముఁ జరించు హంసయెటు ♦ తాత్పుర కాటవిలో రమించెడిన్

గీ॥ అనుచు నీరీతి విన్నప ♦ మును బొనర్చి। యతఁ డరుగ నీతఁ డిట
నుండె ♦ నది మొదలుగ। శైశవమునుండి పరమాత్మ ♦ సక్తచిత్తుఁ।
డటు ప్రవర్తించెడుఁ బ్రబంధ ♦ ఘటనమున ను?॥ ౧౩౪

మ॥ అనుచు న్శంకరదేశికుం డనఁగఁ దా ♦ మాలించి శిష్యుల్ దగ
న్వినయంబొప్పఁగఁ బృచ్ఛ చేసిరిటులు ♦ ర్వద్దేశికాగ్రణ్య! తా।

ఘనవిజ్ఞానము నీతఁడున్న్రివణము ♦ ఖ్య ప్రిస్ఫుటోపాయరా।
జనౌకండేనియు లేక యేగతిని గాం♦చెం దెల్పుఁడీ బాగుగన్॥

క॥ అనవుడు వారలఁగనుఁగొని। యనఘుఁడు యమిసార్వభౌముఁ♦
డర్హాకృపంబొ। ల్చినమన మలరఁగ వినుఁడీ। విని చెదవని చెప్ప
నిటుస ♦ విస్తరఫణితిన్॥ ౧౩౭

చం॥ అమలతరంగయున్బహు వి ♦ ధాఘవిపాటనపాటవప్రసి।
ద్ధమహితసుప్రవాహయు బు ♦ ధప్రకర స్తవనీయతోయయున్।
గమలహిత ప్రభూతయును ♦ గంసనిషూదనపాదకంజచి।
హ్నమ హితసుప్రభావయును ♦ నౌయమునాధుని యొప్పు
ధాత్రిలోన్॥ ౧౩౮

చం॥ యమివర వాసయోగ్యమగు ♦ నయ్యమునా తటమందు
సాధువృ। త్తమున నెసంగువాఁడును స ♦ దాశివ వేదియునంగ
యోగవి। త్ప్రముఖుఁడును న్బధేడ్య గుణ ♦ భవ్యుఁడుసంస్పృతి
సన్నివృత్తుఁడు । న్యమకలితుండునైన యొక ♦ సంయమివర్యుఁ
డానంగుసిద్ధుఁడై॥ ౧౩౯

మ॥ ఒకనాఁడొక్కధరాసుపర్వసతియ♦యోగీంద్రమూర్ధన్యునం।
తికమందుం ద్రిశరద్వయస్కుఁడగునా♦త్మీయాత్మజుం డించియ।
ర్భకునిన్వీని నిమేషమాత్రము ద్విజా♦గ్రణ్యా! ప్రతీక్షింపుమం।
తకునే వచ్చెదనంచు నెచ్చెలులతో♦ స్నానార్థమైయేగెఁదాన్।

ఉ॥ యోగివరుండు నట్లయని ♦ యోగముఁబూనుచుఁ గన్మొగు
డ్చుచో। నాగళయంతలోపల నె♦ యల్లననల్లనఁబోయి బాలుఁడా।
సాగరగామినింబడి వె ♦ సన్విడెఁ బ్రాణములన్ దదీయుల।
య్యోగికి ముందుపట్టిమెయి ♦నుంచికడు న్విలపించిరందఱున్।

క॥ అమ్మునివారల యాత్రో। శమ్మును వినిఖిన్నుఁడై వెసందనదా
యో।గమ్మున నాబాలుశరీ। రమ్మునఁదాఁజొచ్చెనంత ♦రాణద
లిర్పన్॥ ౧౪౦

ఉ॥ ఆయన యేకరామలకుఁ ♦ డయ్యెను గానసెచెప్పకుండనా।
మ్నాయనికాయముల్ స్మృతి స ♦ మాజము శాస్త్రతతిన్బుధా

ఘుహా! రాయనఁదా నెఱుంగుమ ది ♦ రంబుగ నింతవచింప
నేల? యో! శ్రీయుతులార! లేదిరని ♦ చే నెఱుఁగంబడనట్టి
దుర్విలోకా॥ ౧౪౩

ఉ॥ కాన బహిఃప్రవృత్తి యయి ♦ కాఁలెడు భాష్య ప్రవృత్తి
యందు నుం।బూనికతో నియోగమును ♦ బొందఁ దగండిల్లఁ
దాదృశాత్మకుం। డైన యితండు; ధాతృహరి ♦ నాథ్యుల్లరు
సాక్షిక సర్వవిత్స్వఁడౌ। ధీనిధిమండ నుండౌ జగ ♦ తిందగు
బుద్ధ సుతత్త్వఁడౌటచేఁ॥ ౧౪౪

గీ॥ సకల శాస్త్రాంబునిధి పార ♦ సమవలోకి। యును సముజ్జ్వల
సత్కీర్తి ♦ యుతుఁడు నమల। ధర్మరతుఁడును నైన యీ ♦
తఁడె యనర్హుఁ। డైన యెవ వేఱొకండు జ♦గాననఁగలఁడె?॥ ౧౪౫

గీ॥ నేను బలువుర కిష్టంబు ♦ కానిచేఁత। నీప్రబంధంబు నందుఁ
జే ♦ యింపను సుఁడీ। యేకకార్యము నందున ♦ నేకవిఘ్న।
ములు జనించుట సంశయ ♦ ము కలుగునిట॥ ౧౪౬

పద్మపాదుఁ డింకొక నిబంధనమువ్రాయ ననుజ్ఞాతుఁడగుట.

చం॥ అనవిని యావినేయులిటు ♦ లాడిరి దేశికుతోడఁ దావకా।
జ్ఞనుగొని యానందనుఁడె♦సల్పెదు భాష్యమునందువార్తికం
బును గురువర్య! యిమ్మహితు♦బుద్ధిబలంబు నెఱుంగులోకమిా
యనఘుడుబ్రహ్మచర్యమునినం దెయమిప్రవరాశ్రమంబుదాల్॥

మ॥ అననాచార్యుఁడు వల్కుసజ్జనచయం ♦ బానందమందన్ననం।
దనుఁడీ భాష్యములోన వేఱొక నిబం♦ధంబుందగంగూర్పఁగా।
తనితాంతంబుఁ బరప్రతిజ్ఞమగు ను♦ద్యద్వార్తికంబెన్నఁ,దా।
ని నొనర్పంగ సురేశ్వరుండతఁడు పూ♦నెందీక్షఁదాఁగ్రొత్తగఁ॥

క॥ శ్రీశంకరార్యుఁ డిటులా। దేశంబును శిష్యసంత ♦ తికి నొసఁగి
రహా। దేశంబుఁ జేరి యంతసు। రేశుని గనుఁగొని వచించె ♦
నీతీరుగఁదా॥ ౧౪౮

ఆ॥వె॥ ఓవినేయ వర్య! ♦ యొనరింప కీవుభా। ష్యంబు నందువార్తి
కంబు నిఁకను। మిగుల దుర్విదగ్ధు ♦ లగుచు వీరెల్లరు। నీవొన

ర్చుటకు స ♦ హింపరైరి॥ ౧౫౦

సురేశ్వరాచార్యునదిమాని సతీర్థులు విశ్వసించుకోశము వ్రాయుమనుట.

చం॥ అనిశము గేహిధర్మముల ♦ యందున నీదగు భావమున్ గనుం।
గొనుటఁ దదీయసంస్కృతిని ♦ గూర్చితిరంబగు శంకనంది తీ।
తని రిటువార్తికంబును ద్వ♦దాజ్ఞను భాష్యమునందొనర్చి కూ
ర్చుని తఁడు స్వీయధర్మమగు ♦ చుందగ భాష్యమునార్య !
యంచొగిన్॥ ౧౫౧

సీ॥ వేదప్రసిద్ధంబు ♦ కాదు యత్యాశ్రమ; మనుమాట నీదు సి ♦
ద్ధాంతమనియు। వాకిట మెలఁగెడు ♦ వారిచే వారింపఁ; బడి
నీగృహంబులో ♦ పలికిఁ జేర। లేరైరినిగమాంత ♦ సారవిద్వరు
లైన; భిక్షాటకులు దామ ♦ పేక్షతోడ। ననియు నిదాదిగా♦
నగువాడు కనువిని; విశ్వసింపరు నిన్ను ♦ వీరలనఘ! ॥

గీ॥ కానఁ బార్తముఁగాంచుమా♦ త్రానసమ్మ। కంబు పేరలకెల్లను♦
గలుగునట్లు। వియతినధ్యాత్మ నిష్ఠమై ♦ నెగడు కోశ। మును
ధృతి రచించి వాకుఁజూ ♦ పుము వినేయ! ॥ ౧౫౨

ఉ॥ అయ్యెడ శిష్యవాక్యిధిలి ♦ తాత్మ మనోరథుఁడై సురేశ్వరుం
డయ్యనఁ దాస్వతంత్రి కృతి ♦ సల్పఁగనిట్లు నియుక్తుఁ జేసి లే।
దయ్యెనుసూత్రభాష్యమున♦నక్కట! వార్తికమంచుదుఃఖితుం
డయ్యె నొకింతకాలమెద ♦ నా భగవత్పదుఁ డేకతంబునన్॥

గీ॥ అంతట సురేశ్వరుండాజ్ఞ ♦ యానతిఁదన। శిరమునంబూని
నైష్కర్మ్య ♦ సిద్ధియనెడు। గ్రంథమును వేగఁజేసి శం ♦ కరు
న కొసఁగి। కనె సురేశ్వర దేశికా ♦ ఖ్యను వసుమతి ॥

సీ॥ అవని నిష్కర్మత ♦ త్త్వవిషయబోధ ప్ర; ధానమై సతతంబుఁ♦
దనరునదియుఁ।బూర్వ పక్షాలాప♦ములనెల్ల నొంచెడు; నిరవద్య
యుక్తుల ♦ నెగడునదియుఁ। గడు హృద్యములయి యొ♦ ప్పె
డు పదంబులడంబు; చేఁదుదివఱకును ♦ జెలఁగునదియు।
ఘనతర దీక్షను ♦ గొని పఠించెడువారి; కురుతరానందంబు ♦
నొసఁగు నదియు ॥

గీ॥ నైన నైష్కర్మ్యసిద్ధ్యభి ♦ ధానకోశ । మును మొదటినుండి
తుదిదనుక ♦ గని ప్రహర్ష । భరిత చేతస్కుడౌచు శం ♦
కర గురుండు । చూపె నద్దాని దనదు శి ♦ ష్యులకునెల్లఁగ౧౫౫॥

కం॥ అమ్మొయివారల కెల్లను । నమ్మకము సురేశునందు ♦ నంగలి
గెసుత । త్వమ్ము నెఱింగినవారౌరు । లిమ్మహిలే రేరుననుచు ♦
నెడఁదలలోనన్ ॥ ౧౫౬॥

శా॥ నిష్కర్మాత్మము నేఁడు నెచ్చటను దం ♦ డి శ్రోత్రియులాలింతురో
నైష్కర్మ్యంబదిదేని నెప్పుఁగనుట ♦ న్గన్యాలికింబొందనా ।
నిష్కాముండగు నా సురేశ్వరుఁడుదే ♦ నిండఁజేసెనా కోశమా ।
నైష్కర్మ్యజ్ఞవరోత్కృపంబరఁగెఁదా ♦ నైష్కర్మ్యసిద్ధ్యాఖ్యచేన్

సురేశ్వరుఁడు తా రచించిన నైష్కర్మ్యసిద్ధికి శాపమిడుట.

గీ॥ దేశికానుజ్ఞచేత వా ♦ ర్తికముఁజేయఁ । గడఁగవిఘ్నంబునిత
రులు ♦ కలుగఁజేయు । కతనబుధ రచితంబయ్యు ♦ క్షితిఁజె
లంగ । దిదియనుచు శాప మొసఁగె సు ♦ రేశ్వరుండు ॥ ౧౫౮॥

గీ॥ ఇట్లు నైష్కర్మ్య సిద్ధినా ♦ నెసఁగుకోశ । మును దగరచించి
యాచార్యపా ♦ దునకుభక్తి । తో సమర్పించియపుడు వి ♦ శ్వా
సముఁగని । మరలనిటులొజ్ఞతో సురే ♦ శ్వరుఁడువల్కె॥౧౫౯॥

శా॥ గుర్వాదేశము మీఱరాని దనియు ♦ న్గుర్వాజ్ఞ నున్నీయుచో ।
నుర్విన్దేశిక శిష్యభావమదితా ♦ నొప్పారదంచెంచియో ।
సర్వజ్ఞా! భవదాజ్ఞఁజేసితిని గో ♦ శంబింతయేకాని యీ
యుర్విన్నా భయశోర్చనంబులకుఁ గా ♦ న్నూహించి
కాదేమియున్ ॥ ౧౬౦॥

చం॥ యమికులవర్య! పూర్వము గృ ♦ హస్థుఁడనై యును నేఁడు
తత్స్వభా ।
వముగలవాఁడఁగాను సుమి ♦ వంజుల యీావననిష్ఠనెప్డు భా ।
ల్యమనుసరించునే? ముసలి ♦ యౌవనరుఁజేరు నెయౌవనంబు? నే ।
గుమనుజుఁడశ్లెపీడి యరు ♦ గుందనపూర్వపురీతినిమ్మహిన్ ॥

గీ॥ నేనుగృహినంచు యమివర్య! ♦ మానసమున । దలఁపఁగా

రాదువారుమా ♦ త్రంబుమున్న । కారె? బంధంబుననుము క్తిం ♦
గారణంబు । మనమె గృహియైన యతియైన ♦ మస్కరివర ।

గీ॥ శ్రుతులఁదుర్యాశ్రమములేని ♦ చో మనలకు । గురువర! తదా
ప్తివినివృత్తి ♦ పరశపథము। లల్ప సమయంబుతో నెట్టు♦లగుఁ
బ్రతిజ్ఞ । నెటు నిరోధింపకుందు న ♦ నిష్టమైన?॥ ౧౬౩

గీ॥ భిక్షమాణులు నాదగు ♦ వేశ్మపుంబ్రి । వేశముంబొందకున్న
నో ♦ దేశికవర! యెట్లుమీరందితిరి?భిక్ష♦ నెట్లునేనో। నర్పితిని?
మాయులోకాన ♦ నము నెవఁడిల॥ ౧౬౪

గీ॥ దేశికవరేణ్య! తత్త్వోప ♦ దేశమునఁబ। రాత్మతత్త్వంబునెఱిఁగి
స ♦ న్యాసమునిల । నూనితి విరాగమునఁగాని ♦ యోడికాదు।
తత్త్వనిర్ణయమునకు వా ♦ దంబగుఁగద॥ ౧౬౫

మ॥ మునుగేహస్థుఁడనౌచుఁగర్మముల సం ♦ బోధింపనైయూయిశా
దిని భూర్యర్థములౌ ప్రబంధముల బు ♦ ద్ధి ప్రాభవంబొప్పథా
త్రినినేఁజేసితినైన నిత్తఱి భవ ♦ ద్వ్యాంఘ్రినీరేజసే ।
వనముంబాసి యమీంద్ర! నామన మొన♦ర్పంగోరదెద్దానినిౕ॥

సీ॥ అద్వైతవస్తు బ ♦ ద్ధాదరులైనట్టి; విబుధులబుద్ధుల ♦ వెలయు
చుండు। దుర్వాది సంచయ ♦ గర్వవైశ్వానర; జ్వాల మాలా
సమా ♦ స్వాదితమగు। భూరితరశ్రద్ధఁ♦ గూరిమితోడ సూ;క్తా
మృతస్రువా ♦ హామునఁ దడిపి । నీ వహోయపుడయు ♦
జీవింపఁ జేసెద; వావనంబునఁ బరి ♦ హాసమలరఁ॥

గీ॥ గాన సంసారమనియెడు ♦ కడలిఁగడవ । సాధకంబైన నీవరి ♦
చర్యఁ జేయు। నెవఁడెదఁదలంపకుండునో ♦ యెనెఱుంగఁ।గోవి
దచయాగ్రిగణ్య! స ♦ ద్గురువరేణ్య! ౧౬౭

ఆచార్యుఁడు సురేశ్వరుచే శర్రితికాణ్వ భాష్యవృత్తు లొనర్పించుట.

చం॥ ఇటులని యూరకుండెను సు ♦ రేశ్వరుఁడత్తఱిశంకరార్యుఁడ
క్కట! తగువార్తికంబిచటఁ ♦ గాదుగదాయనుచట్టిలోనియు ।
త్కటమగు శోకశుష్మమును ♦ జ్ఞానజలంబున నార్పియెంచెనం।
తట శ్రుతిభాష్యవృత్తుల నొ♦నర్పసురేశునియుక్తుఁజేయఁగౕ

సీ॥ భావానుగుణ మృదు ♦ భవ్యవాక్యంబుల; విలసదర్థంబును
దెలుపునదియు। హృదయంగ మాత్మీయ ♦ పదముల గుమి
తోడఁ; బూర్వపక్షముఁదోసి ♦ పరువనదియు। సిద్ధాంతయుక్తు
ల ♦ చేఁ జొన్పఁబడినట్టి; సిద్ధాంతరూపమై ♦ చెలఁగునదియు।
ఘనతరాసక్తి తో ♦ డను గాంచువారల; కానందదాయకం ♦
బైనదియును।

గీ॥ నైననైష్కర్మ్య సిద్ధ్యభి ♦ ధానకోశ। మునపుడాశంకరార్యుండు
మొదటినుండి। తుదివఱకుఁ గాంచి మిగుల సం ♦ తుష్టినంది।
చిఱునగవెసంగనిటుసురే ♦ శ్వరుని కనియె॥ ౧౬౭

సీ॥ ఓవినేయవరేణ్య! ♦ నీవిప్పుడాడిన; యట్టిపల్కు నిజంబె ♦ య
గునుగాన। యాజుషామ్నాయ శా ♦ ఖాంత స్థితంబైన; మత్కృ
తభాష్యనా ♦ మకనిబంధ। మునకీవు వార్తిక ♦ మును నాదు
కొఱకు వేఁగ రచింపుము బుధసం ♦ ఘమునుతింప। నట్టులె భవ
దీయ ♦ యగు కాణ్వశాఖయం; దును నొప్పుమద్భాష్య ♦ ము
నకు వేగ।

గీ॥ బుధవరులుమెచ్చ వార్తికం ♦ బును రచించి। ప్రేమదమును
నాకుఁ గూర్పు మా ♦ పరహితైక। ఫలమగునుగాదె సజ్జనా ♦
వళికృతంబు। క్షితితలంబున మతిఁ బరి ♦ కించిచూడ॥

ఉ॥ ఆర్తులఁబాపువార్తికము ♦ నాయుగళంబున వేగఁజేయుమా।
కార్తిక చంద్రికాభనధి ♦ కంబగునున్నతిచే జయించు నఁ।
కీర్తి గడింపుమా! మొదటి ♦ తీరుగదుశ్శ్రుతవాక్యరోధము।
న్వార్తిలునంచు గెంచకుము ♦ నావచనంబు నెనమ్ముమాశ్రివా!॥

చం॥ అని భగవత్పదుండు తన ♦ కాజ్ఞనొసంగఁగ నాసురేశ్వరుం।
డును దనశేముషీగత ప ♦ టుత్వమునార్యచయుంబుమెచ్చఁగా।
ఘనతరభాష్యయుగ్మమునఁ ♦ గల్పనఁజేసెను వార్తికద్వయం।
బును; గురులిచ్చునానయది ♦ భూస్థలిలోనపచార్యమాఁగదా॥

చం॥ అనుచరులాత్మదేశికుని ♦ యానతిమీఱఁగరాదటంచు నెం।
చినిగమశేఖరద్వయికిఁ ♦ జెల్వగవార్తికయుగ్మముందగం।

భాసరిచి నిస్తులంబయిన ♦ బుద్ధినెసంగు సురేశ్వరుండొసం|
గెను దనదేశికాగ్ర్యునకొ ♦ గిందగు కానుకగాఁగన త్రజీన్ ॥

గీ॥ పంచపాదికనాఁబూర్వ ♦ భాగమొప్పు| వృత్తినాఁదద్విశిష్టం
బు ♦ విశ్రుతిఁగనఁ| జేసె భాష్యంబునకుఁడీక ♦ నాసపంద|
నాభిధుఁడు దేశికుని దైన ♦ యానఁ జేసి॥ ౧౭౪

గీ॥ ఆసరోజాత పాదుండు ♦ వ్యాససూత్ర| చయ వివేచనమునకు
నైన ♦ స్వయశమునకు| విజయడిండిమ మనుటీక ♦ విపులయుక్తి
కలితకొజ్జకు దక్షిణఁ ♦ గా నొసర్చె॥ ౧౭౫

గీ॥ దినకరాద్రిగ్రహాళిక ♦ తిని మతిఁదగ| నంతయోజించి వేగనే♦
కాంతమున సు|రేశ్వరునిఁ జేరి యామస్క ♦ రీశ్వరుండు| పలికె
విపులతర ప్రేమ ♦ మలరనిట్లు॥ ౧౭౬

మ॥ వినువత్సా! చరణంబు త్రిదెయ్యిచట ♦ న్విఖ్యాతినింగాంచునం|
డనుసూత్రద్వయయుగ్మ మేవసుధయం♦దున్భూరివిఖ్యాతిగాం|
చును నీవుందొలిసేఁత దాపరిణతి ♦ న్శోధించి మద్భాష్యటీ|
కను వాచస్పతివై యొనర్తువది సం ♦ కాశించు నెల్లప్పుడున్॥

ఆచార్యుఁడు శిష్యులందఱిని భాష్యముల నిబంధములువ్రాయుమనుట

మ॥ అనుచున్శంకరసంయమీంద్రుఁడు సురే♦శాభిఖ్యుతోఁబల్కి మీ
రును నద్వైతపరంబులౌ నటుల నా ♦ ర్యుల్సంస్తుతింపంగఁ బె|
క్కునిబంధమ్ములఁ జేయుఁడిమ్మహిని మీ ♦ కుకూలంకషప్రజ్ఞచే|
ననిహస్తామలకాది శిష్యులకుఁదా ♦ నస్థానతిచ్చెందగన్॥ ౧౭౮

గీ॥ వారలెల్లరునగ్గురు ♦ వర్యునానఁ| జేసిచేసిరి వసుమతి ♦ వాసి
మీఱ| నాత్మతత్త్వబుధునకు సూ ♦ ర్యాభనులగు| విశద
బహుకోశములనుగో ♦ విదులుమెచ్చ॥ ౧౭౯

గీ॥ పద్మపదుఁడంత సత్తీర్థ ♦ పర్యటనముఁ | జేయఁగాలోఁ దలం
చిదె ♦ శిష్యన కెఱఁగి| పలికె బహుతీర్థయుత దేశ♦ములనుజూడ|
నెంచెద ననుజ్ఞగురువర్య! యిమ్మటంచు॥ ౧౮౦

కం॥ శంకరసంయమివరుఁడా| పంకజ పాదోక్తినపుడు ♦ బాగుగ
వినియే | ణాంకసమాన మునస్మిత| మంకురితముగాఁగఁబలికె♦

నతిశయునిట్టుల్॥ ౧౮౧

చం॥ గురువరు చెంతనుంటయె య ♦ గుంజమి క్షేత్రనివాసమెన్నన
గ్గురుపద కంజతోయమెయ ♦ గున్మహితంబగు తీర్థమాసుధీ।
వరుని మహోపదేశమున ♦ వాసి నెసంగు పరాత్మదృష్టియే।
ధరణిఁ బ్రశస్తమానిఖల ♦ దైవత దృష్టియగున్ సదాశ్రవా!॥

గీ॥ ఒజ్జచెంగటనే శిష్యుఁ ♦ డుండవలయుఁ గాని వేఱొక్కయెడ
కరు ♦ గంగరాదు। వితతమార్గ శ్రమాతిక ♦ శ్రితున కెపుడు।
నిద్రక్రిమ్ముటచేఁ జింత ♦ నీయము న్నె?॥ ౧౮౩

శా॥ సన్న్యాసంబది రెండు తీరులుగ వి♦శ్వంబందుఁ జెన్నారు వి।
త్సన్న్యాసంబును నట్టులేవి విదిషా♦సన్న్యాసమున్నిమ్యమా।
ర్థన్యా! వీనిని బూనునిర్వురకునుం ♦ దత్త్వంపదార్థైక్యమే।
యసన్న్యాసంబగునట్టియత్నమునఁ జిం♦త్యంబౌఁ జుమీ యెప్పుడున్

చం॥ కనఁబడునొక్కచోటనుద♦కంబు; మఱొక్కటఁగానుపింపద్రిం।
కన్నొక్కటఁగాననాను శయ ♦ నస్థలమొక్కటఁగానరాదుగా।
వునఁగనఁజాలఁడధ్వమునఁ♦బోయెడుమర్త్యుఁడుశర్మముస్థరి।
త్రిని శయనస్థలీజలగ ♦ తృష్ణను దాఁగలుషీకృతాత్ముఁడై॥

మ॥ అతిసారజ్వరముఖ్యరోగచయము ♦ త్యంతంబు బాధించుచో।
ధృతివారించు నుపాయమెద్దియును నం♦తేవాసివర్యా! యసం।
గతమాఁద్రోవజరించు వానికిఁ జనం♦గానిల్వఁగా లేఁడువాఁ।
డతని న్వేగ సహాయుఁడైననుబరి ♦ త్యాగంబుగావించెదున్॥

ఉ॥ వేసవఁ గ్రుంకు జోడను ల♦భింపదు; దేవసమర్చనంబు శి।
ష్యా! కడుదుర్లభంబగును ♦ శాస్త్రసమీరితశౌచమేమియు।
న్లేకయెపోవు; మిత్రతతి ♦ నింగనరాదు; సమాధిశూన్యమా।
నాఁకలిగొన్న పాంథునకు♦ నక్కట! కూరయు దుర్లభంబగున్॥

కం॥ అని శంకరసంయమిపాం। థునకున్మార్గంబునడుమఁ♦దోఁచెడు
కష్టాళిని దెల్పఁబద్మపాదుఁడు। వినిగురుఁగనిపల్కెనిట్లు♦ వినయమెసంగన్॥ ౧౮౮

పద్మపాదుఁడు తీర్థయాత్రల కనుజ్ఞఁబడయుట.

చం॥ గురువరులాడువాక్యముల ♦ కుంబ్రతి లేదిలనైనఁ దెల్పుదుం।
బరమసుఖంబుఁగూర్చుగురు ♦ పార్శ్వనివాసమటన్న మీఁదువా।
క్సరణియె నిక్కమౌనయిన ♦ సంయమిశేఖర! దేశరాజిఁదా।
నరయక నామనంబకట! ♦ వ్యాకులత న్విడదేమి చేయుదున్?॥

గీ॥ ఉండదుదకంబదంతట ♦ నొక్కటియును । వెనుకముందువి
దిక్కులఁ ♦ దనర దెపుడు। త్రోవయును సువ్యవస్థమై ♦ తోఁచ
దనఘ!। పుణ్యమెపుడేని సుఖమునఁ ♦ బొందనగునె?॥ ౧౯౦

చం॥ యమివర! పూర్వజన్మమున ♦ నార్జితమైన యఘంబె ధాత్రిజ।
న్మముఁగను వ్యాధియౌచును ఘ ♦ నంబగువట్టి ఫలంబొసంగన
న్నమహిని వాదముండదు, స ♦ నాతన కర్మమభుక్తమై స్వదే।
శమునఁ బరస్థలంబునను ♦ జంతువునంటి చరించుచుండెడిన్॥

గీ॥ ఇటవసించిన నింక నో ♦ క్కటవసించి। ననువిడఁడు మర్త్యుఁ
గాలుండు ♦ తన సమయము। వచ్చునెడల మృతుండయ్యె ♦
వాఁడిచటికి। నరుగుటనటంట జనులమో ♦ హంబుననగు॥

కం॥ మనుముఖ్యమునులు శౌచం। బును గ్లప్తముగాఁ బ్రవృద్ధ ♦
ముగ దేశాదిం। గని చేయుఁడనిరి శాస్త్రం। బునఁ దద్గతిఁ
బోవుమమ్మఁ♦ బొందవఘంబుల్॥ ౧౯౩

గీ॥ పడయునీశుని దయయున్న ♦ యెడల నడవి। నున్నను నరుండు
కోరిన ♦ యన్నముఁదగఁ। గోలుపోవును విధిప్రతి♦ కూలుఁడైన
యెడ నెదుటనున్నదాని మ ♦ ర్త్యుఁడు రయమున॥ ౧౯౪

గీ॥ తన గృహముఁబాసి తీర్థద ♦ ర్శనమొనర్పఁ। గా విదేశగుఁడై
యు సౌ ♦ ఖ్యముగ నరుగు। దెంచు, గేహగతుండును
గాంచు మృతిని। నిట్టులగుటకు గురువర్య! హేతువెద్ది?॥ ౧౯౫

గీ॥ దేశకాలస్థితంబైయు ♦ దేశకాల। ముక్తమై యొప్పు బ్రహ్మ
ప్రమోదమునట। నటఁగనెదు వారికంతరై ♦ కాగ్ర్యమున్న
యెడ సమాధి పొసంగునె ♦ లైడల ననఘ! ౧౯౬

గీ॥ చిత్తమునుదేర్చు సత్తీర్థ ♦ సేవ, దేశ। ముఁగనుటఁగుతూహ

లము చిత్త ♦ మునకునగును । సుజనసంఘము నర్థాళిఁ ♦ జూరఁ
గొనుసు । గాన భ్రమణ మభీష్టంబు ♦ గాదెవసుధ॥ ౧౯౮

శా॥ విద్వాంసుఁడు విదేశ సంతతిననిఁ ♦ శ్వేదుండునై యుండితా।
విద్వన్ముఖ్యునిదైన సంగతినె కా ♦ వించుంజుమీ ! విజ్ఞుఁడే।
విద్వత్సంతతికెల్ల మిత్రుఁడగును ♦ ద్వేషమ్ముతో మైత్రి; యో
యద్వైతజ్ఞ! చిరంబు నిల్వదు వెస ♦ న్నానింగనుంజుమ్మిలన్॥

గీ॥ తావిదేశగతుండైయు ♦ భావమునను। గురు నిలుపుకొంటయే
గురు ♦ వరసమీప వాసమగు; భక్తిలేమి భా ♦ వముననోజ్జ
జేరఁడే నంతికగుఁడైయు ♦ దూరగుఁడగు॥ ౧౯౯

చం॥ తనదగు బుద్ధిదేర్చువసు ♦ ధన్బుధుతోడ బుధుండుకూడిబు
ద్ధిని దగఁదేర్చుకొన్న యెడ ♦ దివ్యవివేకముఁగాంచుమెల్లఁగా
ఘనతరమౌ వివేకమును ♦ గాంచినచో విదుఁజుండి యల్లన
ల్లనఁదన హేయమౌ గుణముఁ ♦ బాల్యముఁ బాయును దేశికోత్తమా॥

కం॥ ఉరునయమున నిటులోయజ। చరణుండు వచించువాక్య ♦
చయమును వినియు। ద్ధురమగు దయఁబొల్చెడుశం। కర యమి
వరుఁడనియెనిట్లు ♦ కంజపదునితోన్ ॥ ౨౦౦

చం॥ అమలమనస్క! నీకిటుల నాగ్రహమేటికిఁ? దీర్ఘసేవనా
ఖ్యసుహితపూరుషార్థమునఁ ♦ గైతవమున్వహియించినీకు వి
ఘ్నము నొసరింపలేదెడఁదఁ ♦ గల్గిన దార్ఢ్యమెఱుంగఁగానిషే
ధమున నినాఁడఁ బోకుము వె ♦ తంగలిగించెదునంతదూరముల్॥

మ॥ నలినాంఘ్రీ! యొకతెన్నె కాదు సుమి నా ♦ నాక్షేత్రతీర్థప్రియా
తలకుం గావునఁ జోరమార్గముఁ బరిత్యాగంబుఁ గావింపుని
స్థలసౌఖ్యంబున నొందుతోవఁ జనుమా! క్షోణీసురాగారము
ల్కలవేన్నిలు; లేనిచో హితులతో ♦ గమ్యస్థలిం జేరుమా॥

సీ॥ సలుపఁగవలయు స ♦ జ్జనులతోడుత మైత్రి; సుఖతత్త్వదియె
కూర్పునుసతతము। ఘటితోరు రసములై ♦ క్రాలునధ్యాత్మశాస్త్ర
కథలు ప్రశాంత సం ♦ ఘంబుచేత। శ్రావ్యమాణములై వె ♦ సందనుక్
లేశంబు; లనుదుంచి మిగులనొ ♦ ప్పును జగతిని। గానసే

యాకథల్లన భవభయవార; కములును బ్రశాంత సం ♦ ఘ
మునకెల్ల॥

గీ॥ విశ్రమ మహీజములును జి ♦ త్తశ్రవఃప్రి। మోదకరములుఁ
దృష్ణాప♦నోదకములు।త్సుత్కలంకాంతకములును ♦ జుమ్ము దేశి।
కాంఘ్రిసేవోత్కటామోద! ♦ యబ్జపాద!॥ ౨౦౪

శా॥ తోరివంజాల దినంబులం జనుచుఁ బా ♦ థోమాత్రముంగూడ
నం। తేవాసిప్రవరా! గ్రహింపఁ దగదా ♦ తీరెన్నఁగాదోషమా।
నావిఘ్నంబభిగమ్యదోష తతిక ♦ ప్లాటస్మనోద్దిష్టదే।
శావాప్తింగనియుండుసౌఖ్యముగఁగా♦ర్యప్రాప్తియానంతరుక్ ॥

ఉ॥ చేరఁగనొప్పలంబుఁదగఁ ♦ జేరక మార్గమునందె యున్నఁచో।
గారియనందునబ్జపద! ♦ కర్దము; సిద్ధికి మూలహానియాఁ
గోరినయట్టిస్థానమున♦కుం జన కుంటయు నొనుగావున।
న్దారినయుండ కేగఁ దగు ♦ స్థానముఁ బాంథుఁడు వేగఁజేరనౌ॥

మ॥ తమదోషంబుల సాధువేషములచే ♦ తంగప్పి వెన్వొంటమా॥
ర్గమునం జోరులు దైవమున్వసనముఁ ♦ గ్రంథంబునుందస్కరిం
చుమతిందాము చరింతురిగాన గుణసం♦ దోహంబు చేతంబ్రియ
త్నమునన్నోర్యులుసుమ్మొఋుంగనినరు:న్నమ్మంగరాదెన్నఁడున్॥

ఆ॥వె॥ శ్రోత్రవనదుమనైనఁ ♦ దోషవకునామడ। లోననైనభిక్షు♦లు
వెలయునెడఁ। జేరికొలుముచారి ♦ మీటితి వేనీఁ దవ్వ। తాత్కార్య
ములను జెరుపఁ ♦ గాఁవగుదురు॥ ౨౦౫

మ॥ క్షితిలో నెద్దియనాపదంబగుచుఁ దాఁ♦జెన్నారునో? దానిదా
మతముంజేరి భజింపు మెన్నఁడును దు♦ర్మార్గస్థులెనట్టికు।
త్సితులన్లోనఁ దలంపఁ బోకుము ధరి ♦ త్రిం గల్మష స్వాంత వి।
కృతిచేత న్సుఖివై చరింపుము సఖ ♦ స్థంబాఁజమీతుష్టియున్॥

చం॥ అనఘగురూత్తమాననమ♦హా ప్రభవంబగువాఙ్మయామృతం
బునిటులఁ గ్రోలియెంతయుఁ బ్రి ♦ మోదమయాంతరుఁడై ప్ర
యాణమ।వ్యోనలినపాదుఁడంతట సు♦ రేశ్వరముఖ్యులతోవ
సింహ కృం। గనగమునందుఁ గొంత దను ♦ కన్గురువర్యుఁడు

వానిఁ బంపితొగా॥ ౨౧౦

శంకరుఁడు యోగదృష్టిం దెలిసి మాతృసందర్శన మొనర్చుట.

ఆ॥వె॥ అప్పుడాత్మశక్తి ♦ దగునను భావంబు। చేతఁ దనదుతల్లి ♦
రీతి నెఱిఁగి। ఛాత్రతతికిఁ దెల్పి ♦ చదలు తెన్నునుబూని।
జననికడకుఁ జేరె ♦ శంకరుండు॥ ౨౧౧

ఉ॥ ఆతురమైనమాతఁ గని ♦ యార్యపదుండుఁ దదీయపాదకం।
జాతసమీపమందపుడు ♦ సాఁగిలి మ్రొక్కె-సుభక్తితోడన।
న్నాతియుసన్నిధింజెలఁగు ♦ నందనుఁగాంచి శరీరబాధఁదా।
నాతఱిఁబాసె గ్రీష్మసమ ♦ యార్దితుఁడబ్దముచేత నెట్లుటుల్॥

మ॥ అవనిన్సంగ విహీనుఁడై యును విమో ♦ హధ్వాంతముం
బాపు యో। గివరేణ్యుండు నిజాంబపై నలపుభ ♦ క్తిం జెం
తకుంజేరి యి। ట్లువచించె జ్ఞనయిత్రితోఁ; జనని! యా ♦ లో
కింపుమీ నన్ను; వే। గ విసర్జింపుము ఖేదముం దెలుపుమేఁ
గావింపఁగా నొపనిన్॥ ౨౧౩

చం॥ అనవిని చాలకాలమున ♦ కంతికముం గుశలంబుతోడఁ జే।
రిన సుతునాపెతాఁగని ప ♦ రిస్ఫుట హర్షమయాంతరంగయై।
కనుఁగవసమ్మదాశ్రువులు ♦ గారమెయిం బులకల్వెలంగఁబ్లు।
త్పునికనె మందమానెలుఁగు♦తో నిటులత్తఱినార్తితోఁ పఁగన్

మ॥ సుత! నీవీ దశయందునుంగుశలివౌ ♦ చున్నాకిటుల్గానిపిం।
చితి,విం కెయ్యదియింత కెక్కుడయివా♦సింబొల్చుకృత్యంబు?వృ
ద్ధతచే జీర్ణతఁగన్న యీమెయిని నే ♦ న్ధాత్రిన్భరింపంగ లే।
ర; తగందీని దహించి చేర్పుమిఁకఁ జే ♦రంబుణ్యలోకంబునన్॥

సీ॥ అనియిట్టులనుతన ♦ జననిదా వచనంబు; నాలించి యాశంక♦
రార్యుఁడంతఁ। బరమసుఖ స్వరూ♦పమును మాయామయ్యా;
శేషవిశేష దు ♦ ర్దోషరహిత। మును బ్రిమాణాతిగం ♦ బును
నేకమును స్వప్ర; భంబునున ప్రమే ♦యంబునగుచుండ్ల దనరు
నెయ్యది సనా ♦ తనమౌచు, నెటహాస్త్ర; పదముఖభాగక ♦
ల్పనము లేదో ।

గీ॥ మిన్నుఁబలెలోన వెలినెట్టి ♦ సన్నిహితము! గానెపుడు దాని
నాద్యంత ♦ మైనిరామ! యంబునై యొప్పఁ బరమగు ♦ నట్టి
బ్రహ్మ! మును జననికి నెఱుకపఱ ♦ చెను బ్రియమున॥ ౨౧౬
మ॥ తన యుండిట్లుపదేశమున్నలుప నం ♦ తన్నాధ్వియానా పెవ్వ
త్రునితోనిట్లను; సౌమ్య! నిర్గుణమునం ♦ దున్నిల్వఁగా లేదునా!
మనమున్బాట గుణాఖ్య నీశుని వచిం ♦ పంబూనుమస్సూలమా!
చునసూక్ష్మంబు నగోత్రమౌచు నెటుని ♦ ల్చుంద త్త్వమాత్రం
బెదగ॥ ౨౧౭
గీ॥ ఇట్లుపల్కెడు తన జన ♦ యిత్రివచన! మును గృపంబొల్చు
నయ్యతి ♦ ముఖ్యుఁడువిని! యా త్రిసంచయసూరు నష్ట ♦ మూర్తి
నపుడు! భక్తివిలసిల్లనిట్లని ♦ ప్రస్తుతించె॥ ౨౧౮

ఆచార్యకృత శివస్తవము.

మ॥ పరతత్త్వార్థమునై చిదాకృతియునై ♦ బ్రహ్మాండిరేశాదిని!
ర్జరమృగ్యంబును నైతురీయమునునై ♦ స్వాంతోక్త్యతీతంబునై
పరమాద్యంబున నాదిహీనియుఁ బర ♦ బ్రహ్మస్వరూపంబునై
కర మొప్పారెడు శైవహామహమును ♦ త్కంఠంబునం గొల్చెదన్
మ॥ నిరతంబుంగడుభక్తిఁ గొల్చెద భవా ♦ నీనాథ సంసారసా!
గరపోతంబును సేవనాగత మహో ♦ త్కంఠాఢ్యబృందారకా
సురసంతాన వినమ్రశీర్ష విలస ♦ చ్చోభాఢ్యమందారసుం!
దర సూనప్రచయాభిషిక్తమునునా ♦ త్వత్పాదరాజీవముల్!
శా॥ గౌరీశాన! జగత్రియాధిప! విరా ♦ గప్రోల్లసద్యోగిరా!
డ్వారాంతస్థలవాస! సంశ్రిత జన ♦ వ్యాప్తోరుకారుణ్య! సం!
సారాపద్వినివారకా! విపులతే ♦ జఃపుంజమూర్తీ! నమ!
స్కారమ్మొనసకలైక బాంధవ! తగం ♦ గావింతు నీకెప్పుడున్॥
శా॥ దేవాధీశ్వర! యాదిదేవ! మదన ♦ ద్వేషీ! పురారీ మహా!
దేవా! బాలసుధాంశుశేఖర! యమి ♦ ధ్యేయస్వరూపా! యుమా!
రీవిశ్వేశ! హరాయటంచు నిను న ♦ ర్థిన్లోన నెల్లపుడు!
న్భావింతుం గృపనింపు మట్లగుట నా ♦ పై సత్కృపావారిధీ॥

మ॥ ప్రమథాధీశ్వర! దానకాల మిది; పా ◆ త్రంబెన్న నే; నీవెదా
నమునుం బాత్రునకిచ్చుదాత; వటుగా ◆ నన్నిన్నె యాచించినాఁ
డ; మఱేవారిని వేడఁ బోవను దయా ◆ త్మా! సుస్థిరం బౌ భవ
త్పుమహద్భక్తిని నాకొసంగుమిల నా ◆ మూర్ధన్యుఁ డెక్కుడై

మ॥ పశుప్రుంగానను నెంచ దేనియదియే ◆ భవ్యాశ్వమేధంగా దెనీ
కుశేవా! పశ్యంగళంకింగా ననిసభ ◆ క్తున్నాసంగాఁ దాల్చెదే
వు శిరంబందున నానినే; ననువ్వి ◆ జహ్వంగాఁ గభాషించెదే
ని శుభస్త్రీవమకాదె? యెల్లకు నెహా ◆ నీచెప్పినద్ధన్యులే॥

మ॥ మృడ! నీకన్న మహింబ్రపన్నునకు నా ◆ త్రంబావఁ గానౌశర
ణ్యుఁడు లేఁడంచుఁ దలంచు నమ్ములఁ గృపా ◆ యుక్తుండవై
యోము; మిప్పుడ మాకైన్యముఁ బాపుమయ్య; దివిష ◆ త్పూ
జ్యాత్మ! నా లేసిచోఁ; జెడు నిక్కంబుగ భక్తవత్సలతల ◆ క్షిం
పంగ నీకిప్పుడన్ ౧౩౯

మ॥ శివ! నేనొక్కకు ద్రోహ లేశ మయినన్ ◆ జేయంగ లేనైతి నె
ట్టి విధిం బ్రీతుఁడవయ్యెదో? యెఱుఁగఁ దం ◆ డ్రీ! స్త్రీస్వపిత్రాత్మ
సంభవవిద్రోహులకైన నీప్పుదయ జెయ ◆ ప్పంగాఁ బ్రసన్నుండవై
తివి; నాకేటికిఁ గావు? తెల్పుము యమ ◆ ధ్యేయ ప్రభావా దయన్॥

శా॥ ధ్యానంబున్నుతి నర్చనంబును యథా ◆ న్యాయంబుగా సల్పనీ
శానా! నాకెఱుఁగింగరా దయినను ◆ త్సాహంబునం గొల్తుని
ర్మానుస్ఫీతియుతుంబురస్సితు నిమా ◆ ర్కండేయుని బ్రోవదు
ర్మానాథాంతక భంజకంబయిన యు ◆ ష్మత్పాదరాజీవముల్

మ॥ గళమందంకము మేనునందున భుజం ◆ గవ్రాతముం జేతిలో
పల వేధస్సుకపాలము, న్నుదుటిపై ◆ భవ్యానలాక్షంబు, నౌ
దల బాలేందుని; వామభాగమునఁ గాం ◆ తారత్నముం దాల్చి శో
భిలు దేవోత్తముఁ దక్క వేల్పు నొరు నే ◆ వేడంగఁ బోనెన్నఁడున్॥

ఉ॥ శంకరసంయమీంద్రుఁ డిటు ◆ సంస్తుతిఁ జేయఁగ దుష్టినందియే
ణాంకవిభూషుఁ డంత వికృ ◆ తాస్యుల శూల పినాకపాణులఁ
గింకరులన్ వ్రకేయుంన ◆ నింద్యుల నాపతి చెంతకంపినా

శంకరుమాత వారిఁగని ♦ చాల భయంబునఁ బుత్త్రితోఁ ననున్

క॥ తనయా! వీరలఁ గనినం । తనె భీతి జనించె నా మా ♦ దం
గంపిత మ । య్యెను మేచకగాన వీరల । మునుకొని చనఁజాలఁ
దెల్పు ♦ మ మతియొకగతిక ॥ ౨౩౦॥

క॥ అనుచుం గన్నభీతిని దన। జనయిత్రి వచించినంత ♦ శంకరయమిభూ
ర్యనుసయమున నాశివపూ। ఘనిచయముం బంపియంతఁ
దల్లికొఱకునై ॥ ౨౩౧॥

ఆచార్యకృత విష్ణుస్తుతి.

సీ॥ భోగిరాట్పర్యంక ♦ మున లచ్చి తొడలపై; కొమరారు పాద
కం ♦ జములవానిఁ । గరములఁ బభక్తిఁ జా ♦ మరములఁ బూని
భూ ♦ నీళలు వీవఁగా ♦ నెగడువానిఁ । బటుభక్తినంజలి ♦
ఘటియించి యెదుటఁబొ; ల్చెడు తార్క్ష్యుచేఁ గొల్వఁ ♦ బడెడు
వాని । ధృతమూర్తులగు నస్త్ర ♦ దేవతలేపురుఁ; జుట్టంగానదు
మఁ జూ♦పట్టువాని।

గీ॥ ఘనతమాలాభకోమల♦తనువువాని। మహితరత్నప్రభాస్ఫుర♦
న్మకుటుఁడగుట । బాల భానుమదగేందవ్రి ♦ నీలనగముఁ ।
బరిహసించు హరిఁ భక్తిఁ ♦ బ్రస్తుతించె ॥ ౨౩౨॥

చం॥ తన తనయుండు చెప్పిన వి ♦ ధంబున నొప్పెడు నంబుజాక్షునీ।
శుని నపుడా సతీమణి వి ♦ శుద్ధ మనంబునఁ జూచి భ ।
క్తిని మృతికాలమైనను మ ♦ తి ... రిపంబుజనేత్రు నెంచుచుం।
దనయుని మ్రోలయోగులవి♦ధంబున స్వామల దేహమున్ విడెన్ ॥

గీ॥ అత శరదైందవమరీచి ♦ కాంతియై వి । చిత్రవిచలద్ధ్వజాశ్వ్య
మై ♦ చెలఁగుచు సుమ । నోజ్ఞమౌ వ్యోమయానంబు ♦ నుం
గొని తగ। విష్ణుదూతలు ప్రాదుర్భవించిరపుడు ॥ ౨౩౪॥

చం॥ కనుఁగవకింపుఁ గొల్పుచును♦ గ్రాలెడు నా హరిదూతలం గనుం।
గొని పరితుష్టయై సతిత ♦ నూజుఁ బ్రశంసనొనర్చె నంత నా ।
పెను బహుమానపూర్వముగ ♦ విష్ణునిదేశగుఁ బావిమాన మం ।
దున నుపవిష్టఁ జేసి వెసఁ ♦ దోడ్కొనిపోవఁ జూడంగిర త్తఱి॥

గీ॥ అగ్నిదినశుక్లపక్షోద ♦ గయనమాస । వత్సరది నేశవిధుతటి ♦
ద్వరుణ జిష్ణు । కమల సంభవముఖ్యలో ♦ కములనాపె । వసు
నగా దాఁటి తానందెఁ ♦ బరమపదము ॥ ౨౩౬॥

శంకరుఁడు తల్లి కినుత్తరక్రియలఁ జేయుట.

మ॥ యమివర్యుండునిజాంబకంతఁ జరమం ♦ బౌ సేఁతఁదా నేయున।
ర్చు మతిన్బంధుల నెల్లరంబిలిచె, వా ♦ రున్శంకరుంగాంచి సం ।
యమి వౌనీకధికారమీజనని దే ♦ హంబుందహింపంగనో ।
కుమతీ! యున్న దె? యంచు దూరిరికడు ♦ న్గోపంబు దీపింపఁగన్

గీ॥ తననుబందుగు లెంత దూ ♦ రినను గోప । మును రవంతయుఁ
। జెందక ♦ యనలముని డఁగోరి। సంయమితనబందు ♦ గులను నెమ్మి
నెంత వేడిన వహ్నిఁదా ♦ మీయరైరి । ౨౩౭॥

గీ॥ దానఁబటురోష సంవృతాం ♦ తరుఁడగుచును। మిగుల నెండిన
కట్టెలఁ ♦ దగఁగడించి । చేతఁగరకంబుఁగొనియింటి ♦ చెంత
మాతృ। దక్షిణ కరంబునను వహ్నిఁ ♦ దామథించె॥ ౨౩౮

కం॥ ఆదహనంబునఁ దనజన । నీదేహంబును దహించె ♦ నిర్మమి
వర్యుం। డైదీపించెను భగవ। త్పాదుఁడు దివిజులు నుతింప ♦
బందుగులు కనన్॥ ౨౪౦

శంకరుఁడు స్వజనులకు శాపమిచ్చుట

చం॥ అడిగిన నగ్నినీయమని ♦ నార్యపదుండు సరోషుఁడౌచున।
ప్పుడు శపియించె బాంధవస ♦ మూహమునీగతి; నింతనుండియ
య్యెడుజడులార! సచ్ఛ్రుతిబ ♦ హిష్కృతిమీకు; భవద్గృహంబులం
దుడుగును భిక్షుసంయములు ♦ కుండెడు నిండ్లకడ శ్మశానముల్॥

గీ॥ అనుచు సంయమిశాపమి ♦ చ్చిన కతమునఁ। జదువరచ్చొటి ద్విజులుపాఁ ♦ జదువునిండ్ల। యతులు భిక్షులుగొనరు; గృ ♦ హం
బుల కడఁ। గట! శ్మశానంబులయ్యె ని ♦ ప్పటికి నచట॥ ౨౪౧

గీ॥ కలిగెఁ గాలటినున్న వి ♦ ప్రులకు నెల్ల; నిట్టి కష్టంబు శంకరు ♦
నెడలఁ దామొ। నర్చిన మహాపరాధము ♦ నను। మహితుల!
యెడలఁ జేసిన యపరాధ ♦ మిదు నె శుభము? ॥ ౨౪౩

మ॥ కడుశాంతుండని బాధసద్బుధునకుం ♦ గావింపఁగారాదు; శాం
తుఁడు దానయ్యును బాధనందు నెడఁ   బూ ♦ నుద్రోషముం
జల్లనై। కడుసౌఖ్యంబు నొసంగు చందనపు వృ ♦ క్షం బైన సంఘృ
ష్టమై। యిడు నత్యగ్నిక్రృశానుకీలలను గా ♦ దే! భూతలం
బందునన్॥ ౨౪౪

శా॥ తేజోవంతులొనర్చు కార్యములకా ♦ స్త్రీయంబు లెత్తోఁచినన్।
భ్రాజత్తత్కృత కార్య సంచయముదూ ♦ ర నాద్రిదు; నింద్యం
బునం। గాఁ జిత్తంబులఁ దోఁచు భార్గవుని దా ♦ కర్మంబు;
స్వీయప్రజా। రాజిన్మానులు కొందజేయరొకో కూర్రి ♦ రంబా
వృకాస్యాళికిన్॥ ౨౪౫

సీ॥ కరుణాళుఁడైన శం ♦ కరసంయమీంద్రుండు; మునిజనులును
గోరు ♦ కొనెడు నదియుఁ బెంపైన సౌఖ్యప ♦ రంపర చేనొప్పి;
వితమన్కమై పునః ♦ పతన రహిత। మగునదియునగు ♦ సు
గతికిఁ దనతల్లి; నిం జేర్చి దుర్మత ♦ పుంజమునుమ। హీతలం
బున నంత ♦ శాతనంబునొనర్చి; స్వమతంబు నిల్పఁ జి ♦ త్త
మునఁ దలఁచి।

గీ॥ దానికిందోడుగా నర్హుఁ ♦ డైన వాఁడు। దనకు శిష్యుండునగు
నవం ♦ దను సమాగ। మనమునకునై నిరీక్షించు ♦ చునుమతిని
ద।లంచిన సుకార్యమున నాల ♦ సించెనచట॥ ౨౪౬

పద్మపాదుఁడు దక్షిణదేశయాత్రి చేయుచుఁ గాళహస్తి కరుగుట.

చ॥ అనఘుఁడు పద్మపాదుఁడును ♦ నంతగురు ష్రివరాజ్ఞ చేనుదీ।
చ్యనిఖిలతీర్థసేవనము ♦ సల్పిపదంపడిఁ జేరెఁ గుంభమం।
దున జనియించి వార్ధినొక ♦ తోయకణంబుగఁ గ్రోలికట్టిన।
న్మునివరుఁడుండు దిక్కునకు ♦ మోదమెదన్విలసిల్లనల్లనన్॥

ఉ॥ ఆదిశరొప్య భూమిధర ♦ మైకనువాలికనారతంబు స।
మ్మోదదమై సమాశ్రితస ♦ మూహ హిమోహనివారకంబునా।
నాదురితేంధనాగ్నియుఁబి ♦ నాకినివాసముఁ గాళహస్తినా।
గాఁదనరారుక్షేత్రమును ♦ గాంచె సరోరుహపాదుఁడంతటన్॥

చం॥ కమలపదుండు దేవధుని ♦ కన్నను సెన్నఁగ మిన్నయౌ సువ
ర్ణముఖియనం జెలంగుధుని♦ స్నానమునుం బొనరించి చొచ్చె దే
వమునిజనార్తిహారియగు శ్రీ ♦ వాధన్రుఁడై తగుకాళహస్తినా
థుమహితమౌ గుడింబి వప ♦ ధూతకళంకు నుమేశునింగనెన్॥

మ॥ కనిసద్భక్తిని సంస్తుతించెను భుజం ♦ గ వ్రాతసంకాశితాం
గుని; బాలేందుకలా విభాసిత శిర ♦ స్కున్ భూరికారుణ్యతో
యనితాంతార్ద్రమనస్కుఁడౌ నగజచే ♦ నాలింగితుండైనవా
ని నమర్త్యస్తుతలింగ సన్నిహితునిన్ ♦ శ్రీకాళహస్తీశ్వరున్॥

చం॥ పలుమఱుభక్తి మ్రొక్కుచును♦ భావసుమంబుల చేభవానితో
నలరెడు కాళహస్తిపతి ♦ నర్చితునిం బొనరించి యంతనా
జలజపదుండు వేడ్కఁబల ♦ సత్ప్రథుభక్తిని తీర్థయాత్రల
న్నలుపఁగ వేడియందుకొనె ♦ శంకరదేవుని యానఁదానొగిన్॥

సీ॥ పార్వతియనుపేరఁ ♦ బరఁగెడునాదిమ; ప్రకృతి కదుంబ్రిహా
ర్షమునఁజూడ నవిరతంబును సదా ♦ శివుఁడు సాయంతనం; బున
నటించెడు నెట ♦ ఘనులు నమల హృదయులున్నైన మౌ ♦
నీంద్రులు దివ్యదృష్టిని శివుతాండవం ♦ బు నెటఁ గనెదరో?
జన్మమృతి ముఖో ♦ రు తర భీతిని బాపి; యెవరుఁగంటికిఁ దృష్టి♦
నెద్ది సేయు।

గీ॥ నట్టియుకుతర మహిమచే ♦నలరుపుండరీకపురమున కాపుండ ♦
రీక పాదుఁడరిగియిటఁగల తీర్థపు టఖిధయెన్న। టంచునటఁ
గలవారిఁ బ్ర ♦ శ్నించె వేడ్క॥ ౨౧౨

ఉ॥ వారలలోనశంభుపద ♦ వారిజభక్తుఁడొకండు వల్కెనీ
తీరుగ; నోయతీశ్వర! సు ♦ ధీవరులెల్లగ మున్ను వేడఁగా
వారలపై నెసంగెడు కృ ♦ పన్శివుఁడిచ్చట సంస్మరించె బ్రం
దారక వాహినిన్సనియుఁ ♦ దానిటఁ గూరిచె భవ్యతీర్థమున్॥

గీ॥ శివుని యాజ్ఞను నీతీర్థ ♦ ము వఱలెవను కతన దీనిబుధుల్
శివ ♦ గంగయందురిందుఁగ్రుంకిన వారల ♦ య్యిందుధరుని
తాండవముఁ గాంతురఘములఁ ♦ జెందుదురిల॥ ౨౧౪

కం॥ భువినాట్య ప్రాంతుండగు। శివునకు శ్రమముమపల్లోనఁ ♦ జిం
తించుచు నా। శివ; గంగనాఁగనిటన। య్యె; వెలసెవక్కతన
క్షేత్రి ♦ మిద్ధాత్రిదాఖ్యగ॥ ౨౧౧

సీ॥ సాయంతనమున ధూ ♦ ర్జటి నాట్యమును దివ్య; సంతతి విను
తింప ♦ సలుపుచుండ। నటనంబొనర్చెడు ♦ తటముచే నిహతమై;
చలియించుచుండెడు ♦ జలగతిఁదగి। స్వనికేతనంబునై ♦ వఱలు
చంచజ్జటా; వలినుండి యిరుపార్శ్వ ♦ ముల వినోద। వశమునఁ
ద్రిపథగా♦వారి, పర్యాప్తత;ద్బిందుకం బయిజారి; నందువలన।

గీ॥ సారసంవేద్యులైన స ♦ జ్జనులుకొండ। జీమ్మహాతీర్థమును వచి ♦
యింతురు; శివ। గంగయని; దీనఁగ్రుంకి శం ♦ కరపదాబ్జ। ములఁ
గని విశుద్ధమతి నాట్య ♦ ముఁగనుబుధుఁడు॥ ౨౧౬

మ॥ కదుభక్తిన్శివగంగమున్గి హిమ వ ♦ త్కన్యా మనోనాథుఁగాం।
చెదుమర్త్యోత్తముఁ డందుపుణ్య గరిమం♦జెప్పంగ నీశుండుఁజా।
లఁడన న్విశ్వములోనఁ దద్విభవ మె ♦ ల్లన్సంస్తుతింపంగ నె ।
వ్వఁడు శక్తుండగు? నార్యపాదజల జ♦ద్వంద్వద్విరే ఫోత్తమా।

చం॥ అని తనతోడ నిట్టటను ♦ మాధిప భక్తులలో నొకండు తె।
ల్పిన ముదితాంతరుండయి చ ♦ లింపని చిత్తము నీశునందుఁజే।
ర్చి నలినపాదుఁడంత విధు ♦ శేఖరజాహ్నవిలోనఁ గ్రుంకిలో।
కనిచయగోష్ఠమైన శితి ♦ కంఠపదాబ్జముల న్భజించెఁ దాన్॥

గీ॥ తామరసపాదుఁ డంతట ♦ రామసేతు। వునకు నేగఁగఁదఁ
చిత్త ♦ మునఁదలంచి। పలువురు వినేయులెంతయుఁ ♦ గొలిచి
రాఁగ। బ్రయతమానసుఁడౌచుఁ దా ♦ బయలువెడలె॥

సీ॥ క్షీరాబ్ధివాస ర ♦ సికుఁడు, హేమాంబరుం; డు నిఖలవ్యాప
కుం ♦ డునగు పద్మ। నాభ ముఖ్యాభిధా ♦ నవిరాజితునకిలఁ;
బూతమై తగుదేని ♦ పులినతలము। కరము సమ్మతమొచుఁ
గ్రాలెనో? యట్టికా; వేరి నాఁ బూతమై ♦ వెలయుధునిని।
జనుచు మార్గంబునఁ ♦ గని దానిలోఁ గ్రుంకి; తత్పుజలాభి
షి ♦ క్తుంబునైన।

గీ॥ కమల నాభు పదాబ్జయు ♦ గ్మమును భక్తి। నెదను ధ్యానించి
యంభోజ ♦ పదుఁడు విమల। మతియుతవినేయనిచయసం ♦
యుతుఁడగుచును। వెడలె నుచితస్థలిఁ గూర్చి ♦ వేడ్కతోడ॥

పద్మపదుఁడు మేనమామ యూరవిడియుట.

గీ॥ అంబుజపదుండా మార్గమ ♦ ధ్యంబునందు। వఱలు మాతుల
నింటికి ♦ నరిగెఁ జనుచు। ధీయుతుఁడు మాతులుండునా ♦ తో
యజపదు। సాశ్రువుని జూగుగాఁగని ♦ యలరెను గడు॥ ౨౬౧
కం॥ కలబందుగు తెల్లను మా। తుల గేహాగతునిగాఁగఁ ♦ దోయ
జపదునిం। దెలిసి చనుదెంచి కనుఁగొని। యలరిరి కనుఁగవల
సమ్మ ♦ దాశ్రులుగారన్॥ ౨౬౨
ఉ॥ ఒక్కఁడు మోదముంగనె మ ♦ ఱొక్కఁడు రోదనముంబొన
ర్చెనిం। కొక్కఁడు లేఁతనవ్వొలయ ♦ నొక్క మొయింగనె
వేఱొకండు తా నెక్కుడు పేర్మి మున్నుచరి ♦ యించినతీరు
వచించె, వేఱొకం। డెక్కుడు తుష్టితోడ వచి ♦ యించె; స్థల
ద్గతి క్రమొక్కనొక్కఁడున్॥ ౨౬౩
కం॥ అంబుజపాదునిఁ జిరకా। లంబున కగపడిన నిర్మ ♦ లమనస్
కుఁ బ్రమో। దంబలరఁ జూచి బంధుజ। నంబెల్ల వచించెనిటు
ఘ ♦ నంబగు వేడ్కన్॥ ౨౬౪

కం॥ చిరకాలమునకు మాకను। తెఱఁగును జేరితివి; నిన్నుఁ ♦ దిల
కింపఁ దలం। తురు; మైత్రి నెల్లబంధులు। కరుణాకర! మైనఁ
జూడఁ ♦ గారావుగదా!॥ ౨౬౫

కం॥ తనయులుఁ జుట్టలు నెచ్చెలు। లును లేరు మహీశు బాధ ♦
లోపించును। జోరనిచయ భయముండదు కా। వున ధన్యత్వా
స్పదంబ ♦ వు న్యతితమహిన్॥ ౨౬౬

ఆ॥ వె॥ పూలబండ్లగుమిని ♦ బాడుగు కొమ్మలనొప్పు। పెద్దతరువుఁ
జేరి ♦ పీడసేయు। రీతి; ధనికు నరు ద ♦ రిద్రులు బాధింతు।
రను దినంబు సద్బుధాగ్రగణ్య!॥ ౨౬౭

కం॥ అమితకుటుంబ పాలనప ♦ రాత్మతనుండెడు మాకు నెప్డుసౌ
ఖ్యమెసఁగ దక్లై నిద్దురయుఁ ♦ గల్గదు; దేవసమర్చనంబు నె।
ట్లమరును? తీర్థయాత్రయెటు ♦ లయ్యెడు? సంయమివర్య!
మిమ్ముఁబోలు మహితులైనవారి నిల ♦ లోనెటు గొల్చెడు
భాగ్య మబ్బెడిన్। ౨౬౮

కం॥ అంచితుఁడవీవు యతితం। గాంచుట నెఱిఁగితిమి మాదు ♦
గ్రామంబున కే। తెంచిన యొక పాఱునిచేఁ। బంచెనయా రా
త్ర్యలమున ♦ బ్రహ్మాదిటకునిన్॥ ౨౬౯

సీ॥ పరవివర్ధితములౌ ♦ తరువులపైఁ జేరి; సుఖమిడువానిఁ బ♦ క్షులు
విడుగతి। నన్యప్రశస్తంబు ♦ లగు మఠదేవాల; యంబులఁ జేరి
సం ♦ యమి వరుండు। నిజముగావీడు వా ♦ నిని దేటులెల్లఁ
బు; ష్పంబులఁ జేరి సా ♦ రంబనఁ దగు। రసమునే గ్రోలు
క ♦ రణిని సంయమియు సౌ; ఖ్యమునంది యింటింట ♦ నన్న
మెకొనుఁ॥

గీ॥ గాయమే దేహమగు నాత్మ ♦ గతికళత్రి। మగును; సంయ
తమే సౌఖ్య ♦ ముగరహించు। ఘనవిరాగయుతాత్రేవు ♦ లైన
యులట్టి । యమివరునికున్నె? యింకఁ గా♦మ్యము మహాత్మ॥

చం॥ మనుజ మనోరథాళికి స ♦ మాప్తియెసంగదొకండుగల్గఁగో
రును మఱియొండు కామ్యమున♦రుండు దివానిశలంబ్రియత్నముం
బొనరుచు భార్యఁగైకొనఁగ ♦ముద్దియచేకుఱనేనిఁగోరుఁదాఁ।
దనయులనట్టి కామిని క♦తంబునఁగాంచఁదలంచునొండుదాన్॥

ఉ॥ కోరిన వాంఛితంబులొన ♦ గూడకయున్నయెడన్నరుండు వి
స్తారపుదుఃఖముంగనును♦ తాకుఱియిష్టవియోగమందు;లో।
నారసిచూడఁగామవశు ♦ డందును దుఃఖము నెట్లు కావున।
న్భూరివిరాగము న్సతత♦ముంబురుషుండు వహింపఁగావలెన్॥

గీ॥ క్రాఱ హృదయ విశుద్ధి వి♦రాగమునకు। మూలమై; దానికిని।
మూల♦ముబుధసేవ। యని ఘనులు తెల్పి; రనఘ నీ।యట్టివార♦
లొరుల మేలున కై దానఁ♦దిరిగెదరిల। ౨౭౩

చం॥ తిరిగెదరార్యు లీవసు మ◆తీన్థలినెల్లెడ స్వీయగోత్రముం।
బరులకుఁ దాచుచు న్జడుల◆భంగినిలోకపుఁజూడ్కిఁదోఁచుచు
న్గురుకృపభూతకోటిపయిఁ◆గొల్పుచునోయనఘా!యథేచ్ఛఁజే।
కుఱిన పదార్థముంగొను చ◆కుంఠితమాగతిజ్ఞానతత్త్వులై॥

మ॥ అమలంబైతగునాత్మ విద్యను మహా◆హాస్యం హాతిఁగాల్చిశు।
ద్ధమతుల్కాలఁ జరింతురిలోక తతిఁదీ◆ర్థవ్రాతమున్సంగ్రహిం
ప మహాత్ముల్యతి సంచయుపవిపర!త◆ప్ప్వాత్మ సంజుష్టతో
యమునే తీర్థముగాఁగఁదెల్పుదురు వి◆ద్యావంతులెక్కాలమున్

చం॥ ముదమొనగూర్చెభవ్యమయి◆ పొల్చెడు నీదగుదర్శనంబు;కొ
న్నిదినములుండు నీవిటమ ◆ నీవరాగ్రణీ! యింకనెట్లా యే।
గుదువని యీజనప్రతతి◆ కుందెడు నన్న నసంగివైననీ।
హృదయమువీడి మేఁకనెడఁ◆బొందెడు దుఃఖముఁజెప్పశక్యమే?

సీ॥ అలజడి గుమియను ◆ మలమునకుంగోశ; మతిసాహసంబున ◆
కాలయంబుఁ। బరదోషసూచక ◆ త్వమునకు నాధార; మన్నృత
భాషావిశే ◆ షాశ్రియంబు, లమితహింసా మాంస ◆ లము
దుష్టసాంగత్య; యుక్తంబుచు ద్యజింప ◆ నుచితమునయి। యతి
నింద్యమగు గేహ ◆ మాశ్రియించుటఁ జేసి; ఘనధనాశంసఁ
గూర్చి ◆ రనియతులము॥

గీ॥ దురితయుక్తుల మట్టి మ ◆ మ్మురుతరదయ। నెనఁగెడు నపాంగ
ములఁ జూచి ◆ వెసవిశుద్ధ। మతులఁ గావింపుమిటనుండి ◆
నుతులఁబెక్కు।లాచరింతుము యతిసంచ◆యాగ్రిగణ్య!॥ ౨౭౭

కం॥ అని దైన్యమంది బాంధవ। జనమెల్ల వచించినట్టి ◆ సద్వాక్య
ములి న్విని యలరి పద్మపాదుం।డను వారలతోడ నిట్టు ◆ లధిక
కరుణతోన్॥ ౨౭౮

బంధువులకుఁ బద్మపాదుఁడు ధర్మోపదేశమొనర్చుట.

వతహృదయులార! వినుఁడు దైవమె నిఖిలముఁ। గూర్చు విడఁ
జేయుఁగా నవి ◆ జ్ఞులకు నిష్ట! సంగతి నివృత్తులొందవిన ◆ సమ
యములను। నిర్వికార మనస్కత ◆ నెగడుటొప్పు!' ౨౭౯

గీ॥ మిట్టమధ్యాహ్న మప్పుడు ♦ బెట్టిదంపు। టాఁకలిని దప్పికం దూలి నాకు నెవ్వ। రోగిరముఁ బెట్టుదురొ? యంచు ♦ నేగుదెంచు। మనుజుఁ దేర్చిన గృహిపుణ్య ♦ మన నలవియె॥ ౨౮౦

చం॥ అనుదినము స్వనీజలము ♦ వందునఁ గ్రుంకుచుఁ గేలదండముం। గొని హరిణాజినంబు మెయిఁ ♦ గాఁచి మాపును జేపు వహ్నియం దునఁ దగ వేల్చుచున్నియతి ♦ తో శ్రుతి వాక్యములాబఠించుచే చిన క్షుధతోడఁ దావకుగు ♦ సేరురయంబున గేస్తునింటికిన్॥

కం॥ అధ్యాత్మ వేదియై పః। వాధ్యయనముఁ జేయుచును య ♦ తాత్ముండగుచు। న్మధ్యాహ్నమునకు గృహి గృహ। మధ్యము నకుఁ జేరు నెపుడు ♦ మస్కరియు నొగిన్॥ ౨౮౨

గీ॥ జడలతాలుపు నింటిజేఁ ♦ డి డినయోగి। రమున మెయిఁ బెంచి కొనుచుఁ దీ ♦ వ్రమగు తపముఁ। జేయుటను దత్ఫలం బెన్నఁ ♦ జెందునిర్వు। రనని సత్స్మృతి ఘోషించు ♦ ననఘులార! ౨౮౩

గీ॥ తెలిపి నలరెడు నిల్లుజేఁ ♦ డలయ కుండ। దెంకినుండియె తీర్థ యా ♦ త్రికులఁ గొల్చి। పడయనగుఁ జందు పుణ్యంబు ♦ బహుళకష్ట। సాధ్యయాఁ దీర్థముఖసేవ ♦ జగములందు॥ ౨౮౪

మ॥ ధనికుండో నిలుజేఁడె యెల్లరకు నుం ♦ దానెక్కుడం చేదలం। తునుదాస్యంబున నొక్కఁడింకొకఁడు బం ♦ ధుత్వంబున న్వేఱొకం డునుజౌర్యంబున నింకొకండుఁ బ్రియయా ♦ ధ్యుండై మఱొకండుమై। త్రిని నన్యుండు బలంబుచే నతని జా ♦ శ్రీనంది జీవించుటన్॥

మ॥ నిగమజ్ఞుండగు విప్రునందెది విజా ♦ నీకంబు సొప్పారు నం। చుఁ గడు స్వేదమె తెల్పఁగాన నిగమ ♦ జ్ఞుండైన భూదేవు నె। చ్చుగు భక్తిన్ న్భజియించి హార్దకలితుం ♦ డొనర్పఁగా సల్పు భ వ్య గుణుం డెల్ల సురాళిఁ దన్పి నఘునుం ♦ డౌఁ జుందు ధాత్రీస్థలిన్॥

సీ॥ నియతాత్ములు స్వకర్మ ♦ నిష్ఠులు నిఖిలార్థ; విదులు, జితేంద్రియ వితతులు; నని। శమ నొడ్లకుపకృతి ♦ సలుపుట యే ఘన; వ్రతముగాఁ గొనినట్టి ♦ వారలైన। మహితులెల్లరును ని ♦ ర్మములై గృహస్థుని; తెంకిఁ గూర్చియె యెల్ల ♦ తీర్థములను। దగఁ

గొల్చియే తెంచె ♦ దరు; వారిఁ దన్పెడు; గృహియింటనున్నన♦
కిల్బిషుఁడయి।

గీ॥ కమనఖల తీర్థసంసేవఁ ♦ గలుగుఫలము। గాన నతనికిఁ దీర్థ
మెు ♦ క్కండె తీర్థ। మని వచించిరి బుధులు; ధ ♦ వాఢ్యుఁడైన।
యిల్లు తేఁ డొండెడకునెప్డు ♦ నేగరాదు॥ ౨౮౭

కం॥ ఎలుకలు మొదలగునవి; లో। పల మెలఁగుచు బ్రిదుకు; ధే
ను ♦ పక్షిమృగముఖం।బులు బ్రదుకు బయటఁగావున। నిల
యిమోఘమఁడెల్లరకు న ♦ ని తలంచెద నేఁ॥ ౨౮౮

మ॥ పురుషార్థంబులకెల్లమూలమయిరయి♦ప్పాన్మోనుసూ; దానికో
గిరమేమూల మటంచు వేదముల ల ♦ క్షింపంగనా; నద్దియు।
న్వాలు న్గేస్తుహితంబునందె; యటుగా ♦ నన్నత్ఫలంబెల్లసా।
దరగేహాధిప భూరుహశ్రియమె యాఁ♦దథ్యంబుగానిస్మరీఁ

చం॥ మఱియువచింతు నాదరము♦మైవినుఁడీరలుసు క్కిమీాదుమం।
దిరములఁజేరినట్టి యతి ♦ థిం గొలువుండు; సముద్ధరించు వి।
స్ఫురితభవత్కులంబును సు। పూజితుఁడైన; నతండుఁదానిరా
కరణమునందె నేనియగు ♦ కష్టముఁ జెప్పను దెల్పరామిచేఁ॥

గీ॥ చేయుఁడు ఫలాభిసంధివ ♦ర్జించి శుద్ధిసి। మీారితంబగు కర్మం
బు ♦ మీారలెల్లఁడు। జగదధీశుఁడు సంతుష్టుఁ ♦ డగుతమంచు।
దానమీామానస విశుద్ధి ♦ దనరెడునొగి॥ ౨౯౦

చం॥ చెవులకునింపుగాఁ బలుకు ♦ చేడెలనక్కుశఁ జేర్పవారిచ।
న్గవలపయిన్విరాజిలు సు ♦ గంధమహాగరుపంకయు క్తిమా।
దు విపులచిత్తకంజమతి ♦ దూషితమైనను సంయమీంద్రపా।
దవనజసేవఁ జాసెదురి ♦ తంబులు ధన్యతఁగంటి మీామెడన్॥

గీ॥ బందుగులకిట్లు బోధించి ♦ పద్మపదుఁడు। సలిపె భిక్షను మా
తులు ♦ సదనముననె। యడిగె భుజియించు యమిని శి ♦ ష్య
కరమందు। నలరుకబ్బమిదేమటం ♦ చపుడు మామ॥ ౨౯౧

స్వయంకృత శంకర భాష్య టీకను పద్మపదుఁడు మేనమామకిచ్చుట

మ॥ ఇది భాష్యంబునకైన టీకనుమిసూ ♦ రీశాన! యంచంబురు।

ట్పదుఁడాడెం, బరికింతునొక్కతరి క • బ్బంబిమ్ము నాకంచు వే
డఁ, దమి నాృతులుఁ డంతనయ్యామియునా • టీకాసుకోశంబుని।
చ్చెదయన్మామకశంక; నాతఁడునుఁ జూ • చెందానిసాంతంబుగన్॥
మ॥ భవనాధీశుఁడు కబ్బమందెసఁగునం • భస్సంభవాంఘ్ర్యుచ్ఛ్రకో
శవినిర్మాణ విచిత్ర కౌశలికి నా • శ్చర్యంబునుంగాంచె; లో।
నవిషాదంబుఁ గనెన్మతాంతరులనా • నాయుక్తి జాలంబుచే।
తవెసన్మాకులఁగా నొనర్చుటకునై • తానేకకాలంబునన్॥
గీ॥ కడుఁదనకభీష్టమా పరి భా • కరమతమది। యును నిరాకృత
మయ్యె స • ద్యుక్తివితతి। నందుఁ దాను సమత్సరుం • డైయు
సాభ్య। సూయుఁడైయును గోశసం • స్తుతి నొనర్చె॥ ౨౯౭
చం॥ కమలపదుండు మాతులునిఁ • గన్గొని యంతవచించునిట్లు; పా
త్రము భవదీయ గేహమున • దాచియభీతిని బోయెదన్బుధో
త్తమ వరసేతువుంగఁటిచి • తానిట మామకజీవముండు; కో
శముపయి మాకెసంగుగతి • సక్తి గృహాదులఁగల్గదొడ్లకున్॥
కం॥ ఈతెఱఁగున నయ్యామి తన। మాతులునకుఁ దెల్పి హృష్ట •
మతియై శిష్య। వ్రాతమది తన్నుఁగొలువఁగ। సేతువునకుఁ
బయనమయ్యెఁ • జెచ్చెరనంతన్॥ ౨౯౮
సీ॥ వెడలంగఁబోవ్రవ • ప్పు డయాసరోజాత; పదునకు నెడమ
క • న్నదరె మొదటఁ। బిదపనాతీరున • నదరెనుదనకైన; యెడమ
భుజంబును • నెడమతొడయు। నెదురుగావచ్చెన • య్యదనున
నొంటరి; పాఱుండుమదిని వి • చారమొదవ। మనుజుఁడొక్కండు
ముం • దున కేగుదెంచి య; త్తఱి పీనులవియ బిగ్గరగఁదుమ్మె॥
గీ॥ నిట్టిదుశ్శకునములు చూ • పట్టెవచ్చు। నట్టియలజడి సూచింప •
నట్టివాని। నెల్ల నెదనెన్న కయ్యతి • వల్లభుండు। వేగమువఁ
గోవిదుండాట • నేగెఁదాను॥ ౨౯౯
పద్మపదకృత భాష్యటీకను మేనమామ తనయింటఁ బెట్టి తగులఁబెట్టుట.
మ॥ భగినీ సంభవుఁడేగినంత నిటు లో • భావించెనమ్మాతులుం।
డగు నన్మద్గుహ పత్రహాని మహిఁగో • శాగ్ర్యంబిదున్నట్లుగా।

నఁ గడున్వేగమె యిద్ధదగ్ధమయిన ♦ న్నద్దేశికాంచన్మతం।
బాగిఁదాఁగాంచుమహాప్రచారమును; గా♦దు క్షిందొలంగింపఁగన్
గీ॥ స్వమతనాశంబుకన్న వే ♦ శ్మమిది హాని। నందుటయె మేలు;
గాన గృ♦ హంబుతోడఁ। గబ్బము దహింతుననియెంచి ♦ కడు
నొగినలు। గడల నింటికిఁ జిచ్చిడి ♦ యడలెనతఁడు॥ ౩౦౧
సీ॥ నలుకెలంకులమహా ♦ నల మంటుకొనిసాదు; భవనంబు నఖిల
వ♦ స్తువులతోడ।దహియించుచున్నది ♦ త్రతతి నక్కటకట! నా;
కివియెల్ల నెటులభ♦యించునిఁక ను। స్థావస్తువులువోయి ♦ నను,
గుందకుండుదుఁ! గాని శంబాంఘ్రి నా♦ కడ సువచన। రచనల
మిగుల వి ♦ రాజిల్లుచుండెడు; గ్రంథంబు నొకఁడుంచి ♦
పాత్రితుల్య।
గీ॥ మిదిసుమీ; భద్రముగనుంచు ♦ మేనుమరలి। వచ్చి కైకొందు
దీనినం♦ చిచ్చఁజనియె। నతఁడిటకు నేగుదెంచి "యో ♦ యన
ఘ!కోశ। మిమ్మనిన వానికెటువచి♦ యించువాఁడ?॥ ౩౦౨
చం॥ జనులు వినంగ నిట్లతఁడు ♦ సంతతమా కమఁ జేర్మిఁబోలెరో।
దనమునొనర్చెఁ, బల్కుదుసు ♦ ధాత్రి జనుల్వినినట్టిదానినే।
కొని; యిదెమూలమే యనుట♦కుం బొనరించిన వారికన్న ధా
త్రిని బ్రకటించువారికిరు ♦ రెట్టులఁ బాచితమంచునెంచుచున్॥
చం॥ కమలపదుండు స్వాశ్రవని ♦ కాయముతో నరుదేరభూరిపా।
పములను గాంచుమాత్ర నొగిఁ♦ బాపెడుపుల్లమహామునీంద్రు
నాశ్రమమునుజేరి శిష్యునిక ♦ రంబున కెల్లను దన్మహాస్థలం।
పుమహిమ మెల్లఁ దెల్లముగ ♦ బోధపడన్వివరించెనీగతిన్॥

పద్మపాదుఁడు శిష్యులకు రామేశ్వరమహిమకై రామకథచెప్పుట.

మ॥ వినుఁడీ రెల్లరు; మున్ను రావణుఁడు సా♦ ధ్వీశిర్షమాణిక్యభూ।
తను సీతన్హరియించి పట్టణపుటు ♦ ద్యానంబునందుంచెనం
చును శ్రీరాముఁడు వానిఁజంపబ్లవగ♦ స్తోమంబునునోదవుర
డును దోడంజనుదేరరాఁగడలియె ♦ డ్డుంజేరెనుత్కంఠతోన్।
చం॥ పుడమినె పప్పులెత్తైదుఁగ♦పుల్లదుఁ గాని మహాసముద్రముం।

గడవఁగఁ జాలరేగతిని ♦ గాంతును సీత? నటంచు రామచం
ద్రుఁడెదఁగడుంగడుందలఁచి ♦ తోయధిదాఁటిమహీజఁగాంచన
య్యెడు సదుపాయముంగనక ♦ నీచలపర్ణపుఁజెట్టుక్రిందఁ దాన్

గీ॥ తనదు వింటి నొకట నైచి ♦ దర్భలపయిఁ గూరుచుండఁగ నంత
వి♦దూరగతము మునిసురార్ఘ్యము సుఖ శీత ♦ మునగు తేజ
మూర్వినెల్లను వ్యాపించు ♦ చొకఁడగపడె॥ ౩౦౬

గీ॥ తనకు నభిముఖముగ వచ్చు ♦ దానిఁ జూచి యురుపరాక్రము
లైన యం♦దఱును లేచి రంత నా సుప్రభామండ♦లాంతరమున
నలఘు పురుషాకృతిఁ గనంగ ♦ నయ్యెనొకఁడు॥ ౩౦౭

గీ॥ ఆప్రభామండలంపు మ ♦ ధ్యంబునను ని ఖిల తపోమయమహా
శివాకృతి యగపడె దానిలో పాదిముద్రితోఁ ♦ దనరు కుంభ
సంభవమునీంద్రుఁ గాఁగ పి ♦ చయమెఱింగె॥ ౩౦౮

ఉ॥ ఆకులశోద్భవుంగనిన ♦ యంత నె రాఘవుఁడంతరోద్ధమా
లించి వెస। న్ఘవభక్తినంతఁ బంచా। ర్చన పరుఁడును నద్వ
యార్థ ♦ సక్తుఁడునయ్యెన్॥ ౧౮౬

సీ॥ అంతట శార్ఙ్గపా ♦ ణ్యభిధానుఁడగుమఱో; క్కఁడిటులనియె
మ ♦ స్కరివరుఁగని। సారజ్ఞవర! "నమో ♦ నారాయణాయ"
య; నెడుమంత్రమును నేము ♦ నిరతముఁ దగ। జపియించుచు
ను శంఖ ♦ చక్రముఖ్యములైన; లక్ష్మీశులక్ష్మంబు ♦ లనుదనువునఁ।
దాల్చి సంసార బం ♦ ధమునుండి ముక్తుల; మైశాశ్వతంబయి ♦
యలరునదియు।

గీ॥ నిఖిలభూత ప్రతతికిని ♦ నిలయమగుచు। గురుసుఖదమునునైన
వై ♦ కుంఠమునొగిఁ। జేరెదముసుమ్ము వినుమిఁకఁ। జిహ్నధార।
ణమునకుఁ గలట్టి సత్ప్రమా ♦ ణంబు నిపుడు॥ ౧౮౭

చం॥ చెలువుగఁగంఠమందుఁ దుల ♦ సీనలినాక్షసుమాలికల్భుజం।
బులఁదగ శంఖచక్రములుఁ ♦ బొల్పగునట్టి లలాటసీమయం।
దెలమిని నూర్ధ్వపుండ్రముర ♦ హించెడు నెవ్వనికాతఁడేయమీ।
టుక్కులవర! వైష్ణవాగ్రిణియ ♦ గు న్క్షితిఁబూతఁగఁ జేయునాతఁడే॥

కం॥ అనెడు పురాణవచోబల। మునఁ దాల్తుము మేనఁ జిహ్న ♦ ముల
యతివర! మీ। రును నట్లొనర్చి మోక్షం। బును గనుఁడని
యతఁడన యతి ♦ పుండీటులనియెన్॥ ౧౮౯

సీ॥ ఓశార్ఙ్గపాణినీ ♦ కుచితంబుగాదిటు; పలుకఁగ నామ్నాయ ♦
మలరమినిటుఁ। బరికింపఁగా "నత ♦ ప్తతనుఁడొ నరుఁడు మో,
క్షమునందఁడను" శ్రుతి ♦ కలదటన్నఁ। గిష్బ్రహహానిదై ♦ కృచ్ఛ్ర
తపోముఖ్య; మానిజ కర్మంబు ♦ గాని యీశ్వ। రధ్యానఁగాని
తి ♦ రంబుగఁ జేయక, కనఁజాలఁడు విముక్తి ♦ మనుజుఁడంచు।

గీ॥ దానికర్థమగుంగాని ♦ తప్తచిహ్న। ధారణము కార్యమనికాదు ♦
తథ్యముగను। గానఁ జిహ్నంబులను దాల్పఁ ♦ గాఁ దగదిల।
మోక్షముంగోరునట్టి స ♦ త్పూరుషులకు॥ ౧౯౦

కం॥ "కనుబ్రహ్మంబు నెఱింగిన । మనుజుండె విముక్తినెందు" ♦
మహితశ్రుతిఁ జె। ప్పెనుగడు బోధయె మోక్షం । బునకు స్సాతు
వయి నిరత ♦ ముని శార్ఙ్గశయా!॥ ౧౯౧

కం॥ ఒగిఁ జేరుదురు సుకృతముత । ఱఁగిన యెడన్బ్రా నవులు ధ ♦
రిత్రికి ననువాక్య గతిం జేసి మఱొందుతె। అఁగుననగుంజుమ్ము
సంస ♦ రణమునరునకుఁ॥ ౧౯౨

గీ॥ కడుబృహన్నారదీయ ము ♦ ఖ్యంబులగు పు। రాణములఁ దప్త
చిహ్న ధా ♦ రణ నిషేధ । మగపడెడుఁ; జిహ్నధృతిని నే ♦
హరి సముండ! నగుదుననుట మనోరాజ్య ♦ మగునిజముగ॥

గీ॥ వినుమవని శూద్రుఁడు శిఖోప ♦ వీతముఖ్య । ములధరించిన
మాత్రి వి♦ప్రుండుగాని। యట్లుగాఁదప్తశంఖచ ♦క్రాదిచిహ్న।
ములఁ గొనినమాత్రి విష్ణుస ♦ ముండుగాఁడు॥ ౧౯౪

కం॥ బ్రహ్మాత్మ బోధమున నే। బ్రహ్మప్రాప్తి యగునవెను ♦ ప్రా
మాణ్యమునన్। "బ్రహ్మహమస్మి" యనుచిటు। బ్రాహ్మణ!
చింతింపు మెపుడు ♦ భావమునందున్॥ ౧౯౫

కం॥ అనవరత బ్రహ్మవిభా। వనఁ జేసి నశించు భేద ♦ వాసన వెసనం।
తనె శార్ఙ్గపాణి! జీవుఁడె। తనరుఁజుమ్మి శివుఁడగుచుఁ ♦ దథ్య
ముగాఁగఁ॥ ౧౯౬

గీ॥ అనిశము "శివోహమస్మి" యం♦ చనుకొనియెడు। మనుజు నెవ్వ
నినైనఁ బే♦ర్మిని శివుండు। వేగఁదనతోడఁ దాదాత్మ్య ♦ భాగిఁ
గాఁగఁ। జేయునని శివగీతలఁ♦ జెప్పఁబడియె॥ ౧౯౭

సీ॥ అనుచిట్లు పలుకు సం ♦ యమివర్యునకు శార్ఙ్గ; పాణిప్రణామ
ము♦ల్భక్తిఁ జేసి। పలుకునిట్టులయతి♦ప్రవర! ధన్యుఁడ నైతి; దివ్యమా
భవదుప♦దేశమునను నద్వైత నిష్ఠుఁడ♦నయ్యెద నిప్పుడు; నావుడు
ముక్తుఁడ♦నై వెలసెద। వటులేని యనుచు సం ♦ యమిసార్వభౌ
ముండు; పలికె నాతనిఁ గూర్చి♦పరమకరుణ।

గీ॥ నతఁడు స్మార్తసదాచార ♦ రతుఁడుఁబంచ। యజ్ఞపరుఁడును।

బంచార్చనానురక్తుఁ । డునయియంత స్వదేశీయ జనులనెల్ల। భాసురాద్వైతనిరతులఁ జేసెనల్ల॥ ౧౯౮

గీ॥ అంత మాధవనామకుం డైనవైష్ణ। వుండొకఁడు సంయమీంద్రుని దండకరుగు। దెంచి సాష్టాంగనతిని గావించితనదు । మత పుఁదెలుఁగునిటుల వచిం పందొడంగె॥ ౧౯౯

ఉ॥ బాగుగఁదప్తశంఖముఖ పాళులఁదాల్చి నమర్త్యుఁడందుఁదా। వేగమె విష్ణులోకమును విష్ణుని దాకృపనంచుఁబొంచరా। తాగ్రిగమమందుఁ జెప్పఁబడె నట్టిప్రమాణము తావకోక్తిచేఁ। దాఁగనెనాశమిత్తఱి యథార్థముగా యమివర్య ! నావుడున్॥

మ॥ యమివర్యుండిటుపల్కునాగమశిఖోక్తాచారమానందగుం। జమియామ్నాయవచోనుకూల్యమునసంచున్వేదవాక్యానుకూ। ల్యము లేకుండిన నానరాదనియుఁదె ల్లంబాగతింబోక్త్రమ। య్యెమహోచ్చంబుగఁగాన వేదవిహితం బేయాచరింపన్వలెన్

గీ॥ సంతతమతీంద్రియార్థ విజ్ఞానమునఁబ్ర। మాణమై యొప్పునట్టిదామ్నాయమెకద। శ్రుతిసదాచారమేమను జులకునానఁ । జెల్లుఁ దగదాగమాచార మొల్లఁగనిల॥ ౨౦౨

కం॥ ఎటవేదవిరుద్ధంబగు । నటమానమొకప్పుడైన నలరదుగానం గుటిలంపుఁదెన్ను విసుమం । తట బ్రాహ్మణ్యాప్తికైయొ నర్పనిజకృతిన్॥ ౨౦౩

కం॥ దానన్ముష్టుఁడవై సు। జ్ఞానముఁ బడసెదవు దానఁ గలిగెడు నీకు। న్వైనిశ్రేయస, మొండొక। దానంగలుగదువిముక్తి తథ్యమిదిసుమా॥ ౨౦౪

ఉ॥ ఈవిషయంబునంగలశ్రు తీరితమున్వినుమీపుసర్వభూ। తావళియందు నాత్మనన యంబునునట్లెయాత్మనందుభూ । తావళిఁగాంచుచున్మనుజుఁ డందుఁ బరంబగు బ్రహ్మముద్ధరి। శ్రీవిబుధుండు వేఁడొకగ తింగనఁ జాలఁడుమాధవాభిధా!॥

గీ॥ కానఁబాషండచిహ్నాళిఁ గడునొగివిడి। మోక్షసంసిద్ధికొఱకు నొప్పుగసదద్వ। యావిరతనిష్ఠతాసము పార్జనంబుఁ। జేయ

యత్నింపుమింక వి♦శేషముగను॥ ౨౦౬

చం॥ అనుచు యమీంద్రుఁ డాడఁగర♦యంబున మాధవనాముఁ డంతఁ
దిన దగు వేడ్కచే స్వపర ♦ దేశకులస్థులతోడ నద్వయ। [జెం
త్వనిరతినూని సాంధ్యనతి ♦ వహ్నిసమర్చన ముఖ్యకర్మపా।
ళిని బొనరించుచుం గనె ల ♦ లిన్యమివర్యు కృపన్విశుద్ధుఁడై॥

విఖనసమునాచార్య బోధవలనఁ జక్కఁబడుట.

ఆ॥ వె॥ అంత వ్యాసదాసుఁ♦డనెడు వైఖానస। మతగురుండొకం
డు ♦ మస్కరీంద్రు। చెంత కరుగుదెంచి ♦ యెంతయు రుషతోడ।
నిట్లు పలికె సంయ ♦ మీంద్రుఁ గూర్చి ॥ ౨౦౭

కం॥ ఓ యతి! నాదగుమతమును। నాయజుఁడును మరలుపంగ♦
నసమర్థుఁడు నా। రాయణుఁడే పరదైవం। బైయనిశము నామ
నంబు ♦ నందుండుట చేన్ ॥ ౨౦౮

కం॥ కవ "తద్విష్ణోః పరమం। పద" మిత్యాది శ్రుతిని వి ♦ భాస్వ
ల్లక్ష్మీ। ట్పదపు వరిష్ఠత్వమె కో। విదవర! చెప్పంగఁబడియె♦
విశ్రుతరీతిన్ ॥ ౨౧౦

గీ॥ బ్రహ్మయును రుద్రుఁడుజని నా ♦ రాయణువల। న నెకనిరటం
చుఁ దెలుపు నా ♦ మ్నాయమహిత। వచనములఁ జేసి హరియె
స ♦ ర్వంబునకును। హేతువని తెల్లమౌను యతీంద్ర! జగతి॥

కం॥ కావున నంతర్యామియు। నై విశ్వోత్పత్తివృద్ధి ♦ హానికృతి
చణుఁడై వెలయునట్టి మాధవు। నే విడువక కొల్వవలయు ♦
నెపుడు వరునకున్ ॥ ౨౧౨

గీ॥ అట్టి భక్తున కర్హమై ♦ నట్టిలక్షణంబు వైఖానసమతంబు ♦
నఁదెలుపఁబడె। విపులముగ; శంఖచక్రవ ♦ విత్రతనుతయు
ను ధృతసదూర్ధ్వపుండ్రత ♦ యును నటంచు ॥ ౨౧౩

చం॥ అనుచిటులాతఁ డాడవిని ♦ యార్యపదుం డువచించు నిట్లు పా।
లన మొనరించువాఁడు కమ♦ల ప్రభవుండగుఁగాక విష్ణుఁడై।
ననునగుఁగాక యెవ్వరయి ♦ నం గలహం బిట నేల? తత్త్వబో
ధనె ధ్రువమౌ పదం బమరుఁ♦ దామఱియొక్కటఁ గల్గ దెప్డున్॥

గీ॥ విష్ణుభక్తుండవగుచో న ♦ విరతము సలుపు మిలఁదత్ప్రీతికొఱ
కుఁ గ♦ర్మముఁదగుగతి। గాని త ప్తరథాంగశం♦ఖముఖచిహ్న।
ధారణాబు నొవర్పంగ♦దగదునీకు ॥ ౨౧౪

మ॥ హరికిన్భక్తుఁడవౌచు నీవెసఁగుచో ♦ నశ్రాంతముంగర్మమా ।
హరి సంప్రీతికినై యొనర్పుమ యన♦ ర్హాంబౌఁజుమీ తప్తశం
ఖరథాంగాదికచిహ్నధారణము మా ♦ నంబెన్నఁగాలేమి భా।
స్వరవేదోక్తివిరుద్ధమాగమమిలం♦బ్రామాణ్యముంగాంచమిన్॥

గీ॥ ఆగమాచార సక్తుఁడ♦వయ్యె దేని। గలుగు విప్రత్వమున కెభం♦
గము నిజముగ। ననుచు యమివర్యుఁడు వచింప ♦ నాలకించి।
వ్యాసదాసుఁడు మరలఁదాఁ♦బలికెనిట్లు॥ ౨౧౬

ఆ॥ వె॥ ఓయమీంద్ర! పూర్వ ♦ యుగమునఁ బంచము। దావి
ముద్రితుఁడయి♦తనరె ధరణిఁ। గరముఁ బరుఁడుయోగి♦వరుఁడు
దత్తాత్రేయుఁ। డనుచువిజ్ఞులాడ♦వినమె మనము॥ ౨౧౭

ఉ॥ కాన ముముక్షులౌబుధులు ♦ గైకొని నట్టితెఱంగు నేనరు।
ల్పూనవలెంజుమీ మఱియు ♦ భూరిగతిన్వినవొఁ బురాణసం।
తానమునందుఁ జక్రిముఖ ♦ ధారణ మట్టులఁగానిచోనగు
న్హానితమో వైష్ణవత్వమున ♦ కల్లగుటన్హరిచిహ్నమూననొ॥

చం॥ అనవుడు సంయమి ప్రవరుఁ ♦ డాతనితోననునిట్టులోయి! న్యో।
మనఁదగు నీవివేకమిల ♦ నర్భకులేనియొఁదత్త్వదర్శి; యో।
గినిచయమాన్యుఁడున్నిహత ♦ భేదుఁడునై తగుదత్తయోగికం।
కనమున సుప్రయోజనము ♦ కల్గునొ కల్గదొగు ర్తెఱుంగఁగన్॥

కం॥ పుడమిన్మను దత్తాత్రే। యుఁడు ముద్రాంకితతనుఁడయి ♦
యుండెననుచు మాఱుర్వ్యుఁడెవఁడుఁ జెప్పవినమె। న్నఁడుఁగావున
మూఢమతాను ♦ నంబును విడుమా॥ ౨౨౦

కం॥ వినఁబడుఁ బురాణతతియం। దునఁజిహ్నపుధారణంబు ♦ తోరం
బుగఁగా। వునదె తూకనిశము మహి। ఘనతరవిధియంచుఁ
బల్కఁ ♦ గాఁదగదుసుమా॥ ౨౨౨

తు॥ ధరఁబ్రహ్లాదునకు న్విభీషణునకు ♦ న్దంతావళస్వామికి!

స్సరయంబాగతి బాలుఁడౌ ధృవునకు ♦ న్స్వామీ రికిన్ ద్రౌపదీ
తరుణీశేఖరకున్ వ్రజౌకసులకుం ♦ దథ్యంబుగానోయి యె।
వ్వరుచక్రాంకనముం బొనర్చిరి విభా ♦ స్వద్వైష్ణవత్వాప్తికై॥
మ॥ కానన్నీవొగినిట్టి మూఢమతిని ♦ ఖండించి పాషండచి।
హ్నానీకంబుఁ బరిత్యజింపుమిఁక బ్రే ♦ హ్మం బైతినంచెప్పు డెం।
దావన్నాభవనముం బొనర్చికొనుమా ♦ దానన్సుఖంబొప్పఁగా।
వేనిర్వాణపదంబుఁ గూర్చి చనుమా ♦ విద్వద్గణేడ్యుండవై॥
సీ॥ అటుగాక నీకవ ♦ శ్యము చిహ్నములఁదాల్ప; వలసిన యెడఁ
జెక్కి ♦ ళులఁగళమున। శేషునిచేతఁబ ♦ క్షిపతివరునిచేత; శంక।
సుంతయులేక ♦ యంకనమ్ముఁ। గావించికొనుమయ్య ♦ కర్ణేంద్రి
యప్రథా; నమగునట్టి భుజద్వ ♦ యముఁదగుగతి। జ్ఞానేంద్రియ
సమీప ♦ గతమౌకపోలద్వి; తయమునునటు చిహ్న ♦ తమ్మ
గునడఁ॥
గీ॥ బశువునుంబోలెనీవు వి ♦ బంధనుండ। వైచరింపంగ నర్హుఁడ ♦
వగుదువుసుమి। యిట్టినిజకర్మహీనుఁడై ♦ నట్టి వైష్ణ। వునకు దిం
గలునుసితపటం ♦ బుల ధరణమె॥ ౨౨౭

కం॥ అనుచిటుయమివర్యుఁడువ। ల్కినవిని యాతండువేగఁ ♦ గేల్మో
యిని మో।డ్చి నితాంతభ క్తితోనిటు। లనునయ్యమివరునిఁ గుఱి
చి ♦ యపుడా ర్తిమెయిన్॥ ౨౨౮

శా॥ స్వామీ! మీకృపచే వివేకమొదవె।న్గర్వాది చిహ్నంబుల। న్నే
మేనన్వహియింపలేదుమును మ ♦ న్నింపుడు లక్ష్మంబులు।
దామున్మో జ్ఞవహించెనంచు వినియే ♦ తదీ్రితినున్నాఁడన।
న్నేమౌ న్యాధ్వయనిష్ఠుఁ జేయఁగమిము ♦ న్నేమాఱు ప్రార్థించెదన్।
మ॥ అనుచున్విన్నపముంబొర్చుచునుసా ♦ ష్టాంగంబుగా మ్రొక్కి మ్రో।
లనుగేలుంగవమోడ్చి భక్తిఁదలప్రా ♦ లంగాగ్రిలు నావ్యాసదా।
సునివీక్షించి కృపాబ్ధియై తగుయతీ ♦ శుండానవాబ్జంబునం।
దున లేనవ్వలరంగఁ బల్కెవిబుధ ♦ స్తుత్యంబుగాఁ దానిటుల్॥
గీ॥ వ్యాసదాస! వచింతునా ♦ యాసరహిత। మౌతెఱంగున మోక్షం

బు ♦నందువిధము। సావధానమనస్కుండ ♦ వై వినుమికc। సర్వ
వేదాంత సారమా♦ నుర్వినిదియె॥ ౨౨౯

గీ॥ అరయ సంసారిcగాను బ్ర♦ హ్మంబనేను। ముక్తుcడనటంచు భావ
న♦ మునొనరించు। కొనుమనిశమట్టివిధినళ ♦ క్తుcడవగునెడ। వా
కొనుచునుండు మెపుడునీ♦ వాక్యమెతగ॥ ౨౩౦

గీ॥ ఇట్టుల భ్యాసవశమున ♦ నీమణతిరి। కంబుద్వంద్వాళినూర్మమ♦
ట్కమును విడిచి। సత్సుcబరమాత్మునెఱcగి మో ♦ క్షంబుcగ
నెదు। గాని వేఱొండు తెఱcగునc♦ గానలేవు॥ ౨౩౧

గీ॥ యమివరుండిట్లు బోధింప ♦ వ్యాసదాసుc। డేనుధన్యుcడననివచి
యించుచు దృఢ। గతిని "బ్రహ్మహ" మనెడు వా ♦ క్యమె
తలcచుచుc। జనియెనిజభృత్యయుక్తుcడై♦ సదనమునకు॥ ౨౩౨

ఆ॥ వె॥ అంతనామతీర్థుc♦ డను వైష్ణవుcడుకర్మ। హీనుcడొక్కcడయ్య♦
తీంద్రుచెంత। కేగుదెంచి సంయ ♦ మీశ్వర। నామతం। బును
వినుండటంచు ♦ ననియెనిట్లు॥ ౨౩౩

శా॥ "సర్వంవిష్ణుమయం జగత్తు" నెడుభా ♦ స్వద్వాక్యసంపత్తినీ।
యుర్వెందినిని ద్రోయ శేషునకుcగా ♦ దూహింపcగా నొజ్జయే।
సర్వేశాన! మదీయశిష్యునొగియు ♦ మ్మత్పాదకంజాతము।
న్నిర్వేదంబును బాపిచేర్పుమనియెం♦ తేవేడ్కc బ్రార్థించుcదాc॥

క॥ గురుcడిట్లు వేడ జగదీ। శ్వరుcడబ్లై యొనర్చుcగాన ♦ జనివెండి
యునీ। ధరనాకుంగలుగదు, యతి। వర! జీవన్ముక్తుcడనయి ♦
వఱలెద నెపుడుc॥ ౨౩౫

గీ॥ ఇట్లు వేమోక్షరతులగు ♦ నీరుc గర్మ। ములcదొరcగి సర్వమ
యు నివి ♦ భుంబ రేశు। విష్ణునెదనూనుకొనునెడ ♦ వెనవిముక్తి
నందెదరు నిక్కువంబుగా ♦ యమివరేణ్య! ॥ ౨౩౬

చం॥ అనవుడు వానిcగాంచియిటు ♦లార్యపదుండువచించు;నీమతం।
బు నిజముగా వచించితివి ♦ ముక్తుcడవేసుమి జీవితుండవ।
య్యనునిలcగర్మముందొరcగి♦యొప్పుట,నింద్యమనింద్యమున్మ
నం। బునcగనకే పిశాచమటు ♦ భూమిcజరించెదులజ్జcబాసి మో।

సీ॥ కర్మమార్గంబు నాఁ ♦ గను జ్ఞానమార్గము; నంగఁ దెన్నులు రెండె ♦
సంగునవని। ఫలమునకై శ్రుతి ♦ విహితసత్కర్మ; గణము
నొనర్చుట ♦ కర్మపథము। వేదోక్త సత్కర్మ ♦ వితతి నొనర్చి తత్;
త్ఫల సమర్పణమెప్డు ♦ బ్రహ్మమందె। చేయుటయే సుస్థ ♦
సిద్ధమై కారెడు; జ్ఞానమార్గంబనఁ ♦ గాఁదగుఁగదు।
గీ॥ రెండుపథములనుండి భ్ర ♦ ష్టుండవగుట। నుర్వినిజముగ దండ
నీ ♦ యుండవైతి। ప్రకట కపటాకృతివిగాని ♦ యకుటిలమతి।
నెన్నశ్రీవిష్ణు భక్తుండ ♦ వీవుగావు॥ ౨౩౮
మ॥ అమలంబౌ నిజవర్ణ ధర్మమును బా ♦ యండెవ్వఁ డశ్రాంతము।
న్సమబుద్ధి న్స్వసుహృద్విపక్షజనప ♦ క్షుద్వంద్వమందెవ్వఁడో।
ప్పు మహింసనొనర్పఁ డెవ్వఁ ♦ డెవడెప్డుం జౌర్యముంబూనఁడో।
దమియా నాస్థిత మానసుండెహరిభ ♦ క్తశ్రేష్ఠుఁడౌనిమ్మహిన్॥
గీ॥ చెలఁగెడు మదాజ్ఞలే శ్రుతి ♦ స్మృతులువాని। మీఱియెవఁడు
చరించు భూ ♦ మిని మదాజ్ఞఁ। ద్రోయువాఁడగు? నతఁడెవి ♦
ద్రోహినాకు। వైష్ణవుఁడతండుకాఁడు మ ♦ ద్భక్తుఁడయ్యె॥
గీ॥ చెలఁగెడు మదాజ్ఞలే శ్రుతి ♦ స్మృతులు వాని। మీఱియెవఁడు
చరించు భూ ♦ మిని మదాజ్ఞ। ద్రోయువాఁడగు నతఁడు వి ♦
ద్రోహినాకు। నరకముంబొందు నాతఁడ ♦ నారతంబు॥ ౨౪౧
కం॥ ఇత్యాదివచనములఁగ। ర్మత్యాగము విప్రునకస ♦ మంజసమె య
గున్। క్షిత్యమరుఁడు కర్మంబును। నిత్యముఁ జేయంగవలెన ♦
నెడు నిగమోక్తిన్॥ ౨౪౨
శా॥ భూగీర్వాణుల కెన్నఁడుం దదిలనె ♦ ష్పుంజుమ్మ దేవాంతర।
త్యాగం బేనియు; "జిహ్వాయేద్విజాలకుం ♦ దైవం" బటన్నట్టివే।
దాగణ్యోక్తిని జేసి; కావున నకా ♦ ర్యంబేయగుం గర్మసం।
త్యాగం బిమ్మహిబ్రహ్మచర్యముఖనా ♦ మాథ్యాశ్రమౌఘంబునన్।
కం॥ విను సంధ్యాతిక్రియలకు। బున నైన యఘంబు కృచ్ఛ్ర ♦ ములఁ
దొలఁగునుగా। పున సాకర్మత్యాగం। బునఁ దనరదిలం ద్విజ
త్వ ♦ ముజ్జనావళికిన్॥ ౨౪౪

సీ॥ యతిసార్వభౌముఁడీ ♦ గతిఁబల్కఁగా విని; నామతీర్థుండు ప్ర
ణామశతము। చేతనయ్యమిని సం♦ప్రీతుని గాఁ జేసి; క్రాలెనంత
యుఁ గర్మ ♦ శీలుఁడగుచుఁ। దమపక్షపువిఖండ ♦ నము నెల్ల
రుంగని; యట్లె నిష్కృతినిన ♦ ష్పష్టఁజేసి। భూతిత్రిపుండ్రస ♦
మేతులై పావనా; ద్వైతావలంబులై ♦ పూతులునయి।
గీ॥ వేదవిహిత సదాచార♦ సాదరమతు। లై సతతమయ్యతీంద్రుని♦
భాసమాన। దయకుఁ బాత్రతఁగాంచి యెం♦తయునుభక్తి।విను
తిఁగావించి రార్యపా।దునిఁ గరంబు॥ ౨౮౫

హైరణ్యగర్భ మతనిబర్హణము.

సీ॥ అంతట శంకర ♦ యతిసార్వభౌముఁడం; తేవసచ్ఛయముభ♦క్తి
మెయిఁ దన్నుఁ। గొలిచి రానటనుండి ♦ గుహాసముద్భవభూమి;
యైనసుబ్రహ్మణ్య ♦ మనెడు పుణ్య। భూమినేను దివసం ♦ బు
లకుఁ జేరికుమార; ధారనాఁజనుధునిఁ ♦ దగసశిష్యుఁ।డగుచుఁ
గ్రుంకి సుభక్తి ♦ యలరఁగ శేషరూ;పియగు షడాస్యునో ♦
పికభజించి।
గీ॥ భవ్యకాషాయవసనస ♦ భాజితుండు। దండకరకల సత్కర♦ద్వ
యుఁడు భూతి।భూషితాఖిలతనుఁడునై♦పొలుపుమీఱె। నపరరు
ద్రునిఁబోలెఁ దా ♦ నటఁగరంబు॥ ౨౮౬
మ॥ పలుదేశంబులనుండి విప్రతతి సు ♦ బ్రహ్మణ్యముం గూర్చివ।
చ్చిలసజ్జ్ఞానమహోధనుండయిన యా ♦ శ్రీశంకరాచార్యునా।
స్థలమందుంగని విస్మితాత్ములయి వి ♦ స్తారంపుభక్తిన్నమ।
స్సులఁగావించివచించి రత్తఱియతీ ♦ శుంగూర్చి తారీగతిన్॥
గీ॥ యమికులవరేణ్య! మేము బ్ర♦హ్మన్వయప్ర।భవులమగు విప్రు
లముమను ♦ ప్రముఖ విహిత। కర్మసక్తులము హిరణ్య ♦ గర్భ
సేవ। నాత్తహృచ్ఛుద్ధులమయి స్థై♦ర్యముఁగనితిమి॥ ౨౮౭
సీ॥ కడునెసంగె హిరణ్య ♦ గర్భుండు జగదాది; నాతఁడొక్కఁడె
భూత ♦ నేతయయ్యెఁ। దవిలియాద్యావాప్ప ♦ ధువుల రెంటిటి
ధరి; యుంచె సంతతమా వి ♦ రించియొక్కఁడె। యట్టిబ్రహ్మను

వీడి ♦ హవిరాదికంబునే; దేవునికొఱకు వి ♦ ధింతుమింక। నను
నివి మొదలగు ♦ మనుబలంబునఁ జేసి; యఖిలంబునకుఁ గర్త ♦
యబ్జభవుఁడౌ।

గీ॥ పాలకుఁడు నాతఁడే మహా ♦ ప్రళయమును న। తండె కావిం
చు సర్వోత్త ♦ ముండతండె। రూఢి సర్వాధికానంద ♦ రూపుఁ
డాతఁ। డేయగు నటంచుఁ బ్రొమిన్కు ♦ లెపుడుఁబల్కు॥

ఉ॥ ఈసకలంబునా జగతి ♦ నెక్కుడు వేడుకతో సృజించితా।
నేసకలాత్మతంగడు ర ♦ హించెడు నాతఁడెదానఁ జొచ్చియం।
చాను "తదైక్షతే" తిముఖ ♦ రాధిక వేద శిఖోక్తిసంఘము।
ల్లాసముతో వచించెఁ బ్రబ ♦ లంబుగ సంతతమున్యతీశ్వరా!॥

కం॥ అతఁడె యొనర్చెడు లక్ష్మ్య। పతినింబశు పతిని గూడ ♦ బా
హుల నని స। ద్ఛ్రుతులు వచించెడుఁ గాన జ। గతి కాతఁడె
యతివరేణ్యా! ♦ కారణతఁగనుఁ॥ ౨౫౧

గీ॥ జ్ఞాన నిష్ఠులమును గర్మ♦సక్తులమును। గూర్చకరకశ్రితులమున ♦
జార్చనపరు। లము నయిన మేము నిన్నుసం ♦ యమివరేణ్యుఁ।
గాంచి మిగులఁ గృతార్థతఁ ♦ గంటిమనఘ!॥ ౨౫౨

ఉ॥ ఐనను సంయమీంద్ర! వినుఁ♦ డాదర మొప్పఁగమానుడిన్లవం।
బైనఁ బ్రయోజనంబుఁగన ♦ నద్వయ విద్యను; గల్గడంబుదు।
ర్యోనికతంబున న్లయము ♦ నొందుచు జీవగణంబు దుఃఖదం।
బైన భవంబుమాటికిని♦నందుస్వకర్మము చేతఁగావునఁ ॥ ౨౫౩

మ॥ సువిచారార్హ్య! విరించికుక్షిఁదగఁజొ♦చ్చుందాలయంబందుఁబ్రా
ణివితానంబుల యంబునందు; విలయా♦నేహంబునన్మోక్షము।
బ్బువెసన్ బ్రహ్మవిదగ్ర్యుఁడవ్విధిపదం♦బున్మక్తుఁడై చేరు 'బ్ర
హ్మవిదాప్నోతి పర'మ్మటన్నని గమ ♦ వ్యాహార మేమ్మానమా

కం॥ కానంధదండముఁ గరకము। నూనినెగడు మస్కరినిచ ♦ యో
త్తంసులు స। ద్ధనిధులునయి చెలఁగుమీ। రానలువ జగంబుఁ
జేర ♦ నర్హులరుసుఁడీ॥ ౨౫౫

చం॥ అనవుడు వారలంగుఱిచి♦యార్యపదుండు వచించుబ్రహ్మము।

ఖ్య నిఖిల భూతముల్లనిని ♦ గాంచెదు నెవ్వనినుండి యట్టివా।
నిని ఘనబోధమై నెఱుఁగ ♦ నిత్యవిముక్తి లభించునంచువా।
కొనఁబడె సర్వవేదచయ ♦ కోటులచే నవని ష్ఠసంబుగన్।

గీ॥ కాన నెప్పుడు నెఱుకకుఁ♦గారణమయి వఱలు। వేదాంత వాక్య
శ్ర ♦ వణముఖంబు। ననిశము నొనర్పవలయు ల♦యంబుముక్తి।
యనఁ బడదుసుండు నిజముగ ♦ వినుఁడొకండు॥ ౨౫౭

గీ॥ కార్యమైయుండిన హిరణ్య ♦ గర్భునిభజి। యించుటను నిత్య
ముక్తి ల ♦ భింపదుసుఁడి। కాన మోక్షంబుఁ దొరఁగియుం♦
క నొగిశుద్ధ। మైన యాత్మవిబోధంబు ♦ నందుఁడీరు॥ ౨౫౮

గీ॥ అనుచుయమివర్యుఁడు వచింప ♦ నాలకించి। వారలాత్మీయ చి
హ్నము♦లెల్లశమవిడి। ప్రవిమలాత్మ విబోధత♦ త్పరులగుచును।
శిష్యులై కాఁలిరయ్యతి ♦ శ్రేష్ఠునకును॥ ౨౫౯

వహ్నిమతనిషూదనము.

గీ॥ అంతవహ్నిమతాసక్త ♦ లగు సుహోత్రి। ముఖ్యులరుదెంచి
యయ్యతి ♦ ముఖ్యునకును। వందనంబులొనర్చి యా ♦ చంద
ముగను। బలికిరెంతయు వినయ మొ ♦ ప్పంగఁదారు॥ ౨౬౦

సీ॥ సృష్టికంటెను బూర్వ ♦ దిష్టమందున వేల్పు; లకునెల్లనొక్కరూ-
పా ♦ వకుఁడె ప్రథముఁ। డై యొప్పెనయ్యగ్ని ♦ ననుసరించి
జనించి; నట్టి సుపర్వుల ♦ యందు విష్ణుఁడుత్తముండయ్యె నా♦
హుతవహుండుయజమా; నునికొఱకై యజ్ఞ ♦ మునరయమున।
నాజ్యాదికహవిస్సు ♦ ననురక్తిని గ్రహించి; చేర్చుతవిబుధరా♦
జినిగుఱించి।

గీ॥ యనెడు నిగమవచోబలం ♦ బుననలుఁడె। సర్వకారణమగుట
ని♦జంబు మఱియు। నగ్నిద్విజులకు వేల్పను♦ నట్టివాక్య। బలము
నంజేసి యతఁడె వి♦ ప్రులకువేల్పు॥ ౨౬౧

గీ॥ జాతవేదుండు మిగులఁ బ్ర♦జ్వరిలినాడు। పాపపురుషునిద్రుంచి
కృ♦పంబశువుల। సుఖవసతి జీవనంబుఁ గూ ♦ ర్చుతమటన్న।
శ్రుతి వచనమునఁ బాపహా ♦ రుండతండె॥ ౨౬౨

ఉ॥ కావున నెల్ల విప్రులుఁ దగ్ + గన్నతతంబును పీతిహోత్రసం।
సేవనముంబొనర్చుచుని + పిద్ధము వేవిడివిస్ఫులింగవి।
ఖ్యావిలతావిహీన శక + లాంచి తఫాలతలాఘ్యులైనచోఁ। గేవ
లమున్విమోక్షమునొ + గింగవనొదు రిలంధ్రువంబుగాఁ॥

చం॥ యతివర! మేము వేదనిచ + యప్రతిపాదితుఁడౌటఁ జేసియా।
హుతవహునే యనారతము + నుత్కటభక్తిఁదగ న్భజించిధ।
వ్రతముల మైతి మీరు నిఁక+ నట్టులెయాతనిభక్తిఁగొల్చిధ।
వ్రతవెసనందిము క్తిఁగనుఁ+డంచు వచింపయమీంద్రుఁడిట్లనున్

చం॥ వినుఁడిపుడీరలెల్లరును + వేల్పులలోనవముండువహ్నియం।
చును బరముండు విష్ణువను + చున్నరలెల్లరుఁ దద్యగాంతరం।
బున నెపుడుందురంచు శ్రుతి + మూర్ధమువాకొను చుండ నెట్టుల।
య్యనలుఁడు సర్వహేతువగు+నారసిచూడ జగంబులోపలన్?॥

ఉ॥ పావకుఁడెల్లవేల్పులకు + భాగదుఁడైతగు కర్మదైవతం।
బైవిలసిల్లుఁ గానికన + నాద్యుఁడుగాఁడు; కృశాను హేతువా।
శ్యావళిసర్వభూతనిచ + యాత్మకృశాను పరంబగుంజుమీ।
కావున వహ్న్యధీనముగఁ + గర్మమొనర్చుచు విష్ణుఁగొల్చుచున్

కం॥ శుద్ధాద్వయమందెప్పుడు। బద్ధాదరులగుచు మీరు+ బ్రహ్మం
బును సం। శుద్ధయగు బుద్ధినెఱుఁగుఁడు। సిద్ధంబగు దానముక్తి+
శీఘ్రమెమీకున్॥ ౨౬౭

గీ॥ యమివరుండిట్టుల వచింప + నాసుహోత్రి। ముఖ్యులాలించి
యయ్యతి + పునకు భక్త్యు।పేతముగ మ్రొక్కి స్వీకృతా+ద్వైత
నిష్ఠు। లై మిగులధన్యతఁ జెలంగి + రంతనుండి॥ ౨౬౮

సౌరమతదూరీకరణము.

గీ॥ అంతరక్తసుమాళిచే + నలరిపూర్ణ। మండలాకార తిలకంబు +
మానుగఁగొని। కరము రవిభక్తులౌదివా + కరముఖులపు। డచటి
కరుదెంచి యతిపుగు + ఁజూచి యనిరిటు॥ ౨౬౯

చం॥ ధ్రువమగుమామతంబును య + తిప్రవరా! వినుమీసమస్తలో
కవితతికిన్నుచక్షువయి + క్రాలెడు భానుఁడెయన్న యట్టివే।

దవచన ప్రత్ప్రమాణమునఁ ♦ దామరసోద్భవముఖ్యరూపుఁడై
యవిరతముద్భవస్థితి ల ♦ యంబులకారవికారణంబగున్॥

కం॥ వేదంబక్కతన"నసా। వాదిత్యోబ్రహ్మ" యంచు♦ యమివరు
లవర! యా। మోదము రహింపఁగాన నె।భూదేవప్రతతి డెంద♦
మున నెఱుఁగంగన్॥ 320

గీ॥ కన "ఘృణిసూర్య ఆదిత్య" ♦ యనెడుమనువు। కలదు వేదము
నందాని ♦ ఘనులు రక్త। గంధమును ఫాలమునఁ బెట్టి ♦ కంధర
ములఁ। రక్తసుమమాలికలఁదాల్చి♦భక్తి నెంత్రు॥ 321

సీ॥ దండివరా! తూర్పు ♦కొండయందుదయించు; తరణిమండలముఁ
గొం ♦ దఱు సుహేతు। వగుబ్రహ్మరూపమం ♦ చుగణించి
భజియింత్రు; మఱికొంద ఱాకాశ♦ మధ్యనిష్ఠుఁ। డౌరవిసంహార♦
కారణుండునునుప; సంహారబలమున ♦ జగదుపకృ। మణకార
ణుండునా♦ స్మరహరుఁగా నెంచి; కొలుచుచుందురుమఱి♦కొంత
అవని।

గీ॥ నస్తమయ భానుబింబంబు♦ నఖిలపాల। కుండు ఆనివృద్ధిలయకా
ర ♦ ణుండును బర। తత్త్వరూపుఁడు నారమా♦ధవుఁడటంచు।
నెంచి కఱ భక్తితోడ సే ♦ వించుచుంద్రు॥ 322

సీ॥ ముప్పొద్దువందుఁ దిృ ♦ మూర్త్యాత్మకుండౌటఁ; దరణి బింబ
మును గొం ♦ దఱు భజింత్రు। మఱికొంద ఱెపుడుఁద ♦ న్మండ
ల లేక్షణదీక్ష; నూని హేమశ్మశృ ♦ యుతుఁడుఁగనక। కేశ
భాసితునద్భి♦నేశమండలమందె; సఁగుపూరుషుని భక్తిఁ ♦
దగభజింత్రు। వారిలోఁ గొందఱా ♦ సూరమండలవీక్షణముఁ
జేసి పాద్యాది ♦ కములఁ గొల్చి।

గీ॥ యేభుజింతురు; కొందఱ ♦ హీనభక్తిఁ । దప్త లోహంబు చే
ఫాల ♦ తలమున భుజ । ములనురమునందు మంతల ♦ లలిత
చిహ్న । ములనొవర్చి భజింతురు ♦ పూషు నెడను॥ 323

చం॥ యతివర! వీరి కెల్లరకు ♦ సారయఁగా ననిశంబునీసమీ।
రితమనువేయుపాస్యము త ♦ రింపఁగ నెల్లరకిద్ధియే యనా।

రతము నుపానసీయము తి ♦ రంబుగఁ దద్రవివిమండలంపు సం
స్తుతి నెవచించు సచ్ఛ్రుతులుఁ ♦ దోరముగానలరారెడుంగడున్॥
గీ॥ పురుష సూక్తంబు నందును ♦ గరము భానుఁ డేనిరూపింపగాఁ
బడి ♦ యెను మఱియును "ఋతగు" మనురుద్ర మంత్రమం ♦
దెసఁగు పురుష శబ్దమును సూర్యపరమై యె ♦ సంగుఁజుండు॥
గీ॥ అరుణుఁడును సూర్యుఁడును భానుఁ ♦ డర్యముఁడును రవి
యు విష్ణుండు నగ్ని హి ♦ రణ్యరేతుఁడుఁ దపనుఁడుఁ జం
దుఁడును మిత్రుఁ ♦ డును దివాక రుండు విష్ణుండు ద్వాదశ
చండకరులు॥ ౨౭౬

ఉ॥ సత్యముగాఁగ పేరలనె ♦ సంగెడు విష్ణుఁడె విష్ణుఁడెన్న నా
దిత్యులయందు విష్ణుఁడన ♦ "దీప్తివహింతును జ్యోతిరాశిలో
నత్యధికాంశుమంతుఁడన ♦ నౌర వినాఁగరహింతు" నంచునో
యత్యధినాథ! కృష్ణుఁడుద ♦ యున్మనువర్జునుఁగూర్చి తెల్పెఁదాన్॥
చం॥ జననము సూర్యునుండియె య ♦ జప్రముఖుల్గని రెల్లరున్నమ
స్తనిగమసన్నిరూప్యతనె ♦ సంగుటసర్వసు హేతుభూతుఁడౌ
టవనిశము న్విము క్తికిఁగ ♦ డంగెడు నెల్లరకీర్తి యీామయుం
డవఁబడుసూర్యుఁడే కొలువ ♦ నర్హుఁడగుంజుమి సంయమీశ్వరా!॥
చం॥ అన నిటు సంయమిప్రవరుఁ ♦ డాడు "దివాకర! యూథ! నానుడి
న్విసుము మనంబునుండి జని ♦ నింగనెఁ జంద్రముఁడియ్య హాస్కరుం
డును నయనంబునుండి యెజ ♦ నున్నమవాప్తినిగాం చెనంచుఁ బ
ల్కెను నిగమంబు దీని బరి ♦ కింపుము డెందమునందు బాగుగాన్॥
గీ॥ ఏది జన్యంబగునొ? యది ♦ యే యనిత్య త యగునను
తర్కవాక్య సి ♦ ద్ధాంతమునన నిత్యునం దెట్లు బ్రహ్మర ♦
నెగడె? నిగమ బలమున నటన్న వినుఁడిర ♦ లలుకఁదొఱఁగి॥
మ॥ సకలామ్నాయ నికాయమెన్నఁగవిన ♦ స్వన్నిష్ఠ సద్బ్రహ్మబో
ధకమౌఁజుమ్ము నిజమ్ముగా మఱియువా ♦ తమ్ముంగృశానుండును
ష్ణకరుండున్బలవైరి మిత్రియును వి ♦ శ్వస్వామి దౌనానఁ జూ
నె కడున్ భీతినిపీచుఁబొల్చుఁదిరుగు ♦ న్వీక్షించు వెన్నాడెడున్॥

మ॥ అనుచున్స్పష్టముగావచించె నిగమం ♦ బర్కుండుదానన్బ్రమిం
చును విశ్వేశునియాన నెప్పుడు నటం ♦ చుండెల్లమాఁ గాదె?యీ
శుని భానంబుననే రవిప్రముఖులై ♦ చ్చుంగా విరాజిల్లుచుం
ద్రను వేదోక్తినిజేసి సూర్యునకు వే ♦ దాత్మీయమౌభానమున్॥
ఉ॥ స్రష్ట్రుదినాది యందున ని ♦ జంబుగ సర్వవియచ్చరాళికిన్
సృష్టియగుం; దదంతమునఁ ♦ జేటగువారికి నెల్ల నట్టిదా
దిష్టపుటాదియుందుదియు ♦ ధీయుతులందురు కల్పమంచునా
సృష్టకుఁగల్ప యుగ్మమున ♦ రాత్ర్యహమాదివసంబగుంజుమీ॥
కం॥ అనుచు జ్జ్యోతి శ్శాస్త్రం బున రవిముఖ్యులకు నిక్క ♦ ము
గ నిత్యత లే దని తెల్పఁబడియె నిట్టిత పనునకు నజముఖ్య
జనక ♦ భావమెటులగుఁ? ॥ ౩౦౫

ఉ॥ అంబుజగర్భనిష్ఠుఁబర ♦ మాత్మని నొక్కని నేవచించు వే
దంబులు గాన మీరలెడ ♦ దన్మతి నింగొని వేగఁబూర్వచి
హ్నంబుల నెల్లమున్విడి స ♦ దాచరణోత్సుకులై కడున్విశు
ద్ధంబగునట్టి యద్వయవి ♦ ధంబు నెఱింగి విముక్తినందుఁడీ॥ ౩౦౬
కం॥ అని శంకరసంయమితె ల్పినవిని వారెల్లరపుడు ♦ పృధుతర
మౌ భ క్తిని గురున కెఱఁగి వినుతిం చి నెగడి రమ్మహితు
నకు సు ♦ శిష్యులయికదుర్॥ ౩౦౭

శ్రీ శంకరసంయమి గణవరమునకు సశిష్యుఁడై పయనమగుట

గీ॥ అంత శ్రీశంకర యమీంద్రుఁ ♦ డచట నలరు విప్రవర్యులచే
గౌర ♦ వింపఁగఁబడి యాశ్రివచయంబు తోడరా ♦ నచటినుండి
యేగెఁబవనాశగుఱిచి జ ♦ యేచ్ఛతోడ॥ ౩౦౮
మ॥ త్రిసహస్రాశ్రవులెల్లఁ గొల్చిరురు భ ♦ క్తిస్వంఖరావాళిచే
త సువాద్యంబులచేతఁ దాళముల హృ ♦ ద్యస్తోత్రవాక్యంబుల
న్లసదచ్ఛవ్య జనానిలంబులను ఘం ♦ టారావపాళి న్నిర
స్త సుఖక్లేశుని నయ్యతి ప్రవరు హ ♦ ర్షంబొప్ప వేర్వేఱుగన్॥
శా॥ తత్తద్దేశ సమాగతుల్ద్విజులు వి ♦ ద్వద్వంద్యుఁడౌ నయ్యమీ
శో త్రంసున్భగవత్పదుంగని సుధా ♦ ర్థోపేత విజ్ఞానసం

వర్తింగూర్చెడు తత్పదుక్తి గతమా ♦ భావంబు నాలించి వే।
చిత్తస్థైర్యమునందిపాల్చిరటఁ ద ♦ చ్ఛిష్యాగ్ర్యులై యెల్లరున్।

శా॥ ఆదండ్యగ్రణియిట్టులాశ్రవసమూ ♦ హంబెల్లఁ దోరాఁగనా।
యాదేశంబుల కవ్వహంబుఁజని యం ♦ దందుంగడుందుర్మతి।
స్థాదీనాత్ములఁబాఱులన్నిజ శుభ ♦ వ్యాహారరాజింబరా।
మోదోపేతులఁగానొనర్చుచునుస♦మ్మోదాత్ముఁడైయంతటన్

గీ॥ ఆశ్రిత శుభదమునుగణే ♦ శాశ్రమంబు। నైన గణపరమను
పురి ♦ కరిగియచటి। కౌముదీధునిఁ గ్రుంకి వి ♦ ఘ్నపతినవ్వ।
యుని భజించుచు నొకనెల ♦ యుండెనచట॥ ౨౯౧

సీ॥ గణనీయసద్గుణ ♦ గణులును బరవస్తు; వారణోద్యుక్త భ ♦
వ్యవశనులును। బౌద్ధవాదులఁ బర ♦ పటుతర విద్యా ప్ర;
భేదులఁ బంచార్చ ♦ నాదరులును। నగు పద్మపాదము ♦ ఖ్యా
శ్రీవృద్ధగణం; బులను విఖ్యాతిని ♦ బొందిరికడు। గురువాక్య
మును మాళిఁ ♦ గూర్చి శిష్యుండను; డు నియతుండై యాశ్ర♦
వనిచయమున।

గీ॥ కెల్లఁ బాకాదికముసల్ప ♦ నుల్లమందు। మోదమెసఁగంగవారి
జ ♦ పాదుఁడుఁబర। మాత్ముఁడగు దేశికునిఁగొల్చి ♦ యంత
నమ్మ। హాత్మునకు భిక్షమిడు భక్తి ♦ నవ్వహమును॥ ౨౯౨

కం॥ పిమ్మట సదాసనంయు। క్తమ్ముగనొగిరముశిష్య ♦ తతికెల్లను
ని। త్యమ్మును బ్రహ్మార్పణమని। నెమ్మదిఁదలఁచుచును దుష్టి ♦
నెగడఁగ నొసఁగున్॥ ౨౯౩

మ॥ యమివర్యుండగు నార్యపాదునకుసా♦ష్టాంగంబుగాఁగ్రన్బణా।
మములనాన్యయమునందుభక్తిమెయిన♦మ్మాన్యాశ్రవుల్సల్పిహృ
త్కమలమ్ముల్వికసింప హస్తములధ ♦ క్కాతాళముల్వాపినిత్య
త్యముఁ గావింతురుసచ్చిదద్వయు శివుం♦దారిట్లుకీర్తించుచున్।

మ॥ పరిపూర్ణంబయి నుత్యమత్యసు ఖరూ♦పంబై చిదానందమై
కరముసాక్షిజలు బ్రహ్మమేనగుదు లో ♦ కంబిద్ధనాయందునన్।

వ్వఁ అలు న్ముక్తిని రౌప్యమట్టులటుగా ♦ నన్మిథ్యయిద్దంచు నే।
దిరమారీతిని నిశ్చయించితిని బు ♦ ద్ధిప్రాభవం బొప్పఁగన్॥
గీ॥ నింగియటు స్థూలకారణ ♦ లింగతనువు। లందు నుప్పృష్టుఁడనయి
నే ♦ నుండు నెపుడు। నట్టినాయందుఁ దారసు ♦ తాదికమగు।
నట్టి సంబంధమేరీతిఁ ♦ బుట్టఁగలదు?॥ ౨౯౬
సీ॥ జలకణావళిచేత ♦ జనసింబునంటఁగాఁ; బడనట్టి వారి జ ♦
పత్త్రిమట్లు। నేనుందు నెపుడును ♦ నానుండి పుట్టెన; నంత
యా ప్రకృతి య ♦ నంతరంబు। పుట్టెను దద్గర్భ ♦ మున మ
హత్త్వాగి దాని; కి సగుణయా నహం ♦ కృతిజనించె। నయ్య
హంకృతికి బ్ర ♦ హ్మయు విష్ణుఁడునురుద్రుఁ; డును జనించిరి
గుణా ♦ ధ్యులయి వరుస।
గీ॥ సృష్టిసంస్థితిలయములా ♦ సృష్ట్రవిష్ణు। రుద్రులవలనఁ గడునయ్యె ♦
రూఢిగాఁగ। మేను కార్యార్థులగువీరి ♦ చేనయినను। దద్బ్రద
యగుఁడనగు పర ♦ దృష్టనేను॥ ౨౯౭
గీ॥ లోనవెలినల్లయెడలను ♦ నేనయుంటి। నురుతరజ్ఞాన ఫలమును
♦ నొసఁగుదేన। నేనెసర్వమయుండను ♦ జ్ఞానమేన। సర్వ
మునసుందు ♦ బ్రహ్మంబు సత్యమేన॥ ౨౯౮
శా॥ సర్వాధారుఁడ సర్వసంగతుఁడ నే ♦ సర్వైక హేతుండ నే।
సర్వాతీతుఁడ సర్వవాసుఁడను సు ♦ జ్ఞానస్వరూపుండ నే।
సర్వంబే నిలమండలాంతర విరా ♦ జత్పూరుషుండన్నదం।
తర్వేదిస్థుఁడ నద్వయుండ విగత ♦ ద్వంద్వుండ నేనాద్యుఁడన్॥
గీ॥ ఈశ్వరుండను నిత్యుండ ♦ శాశ్వతవిభు। వుండ సదుపాసక
విముక్తి ♦ దుండనేన। శ్రుతులు నధ్వరములునన్నా ♦ రతము
నన్నె। తెలుపు నద్వైతునజునిఁగాఁ ♦ బలుతెఱఁగుల॥ 300
కం॥ వేదాదులచే నెఱుఁగం। గాఁదగు నమసత్యు నెదఁద ♦ గ న్న
తతము నీ। మేదినిధ్యానించు సుధీ। మేదురులకు ముక్తియణువు ♦
మెయిలభియించున్॥ 301
మ॥ సమమన్నింటను నద్భుతంబును బ్రశ ♦ స్తంబున్నదద్వైతమా

ద్యము నుత్కృష్టమునై యెసంగెడుమదీ♦యంబైనసంవిత్స్వరూ।
పమునున్లోన యమాదియుక్తుఁడగుచు ♦ న్భావించునాతండు శీ।
ఘ్రమెసర్వాత్మకుఁడై సమత్వమున సం♦కాశించు నెల్లప్పుడున్

గాణాపత్యమత విపాటనము.

మ॥ ఇటుల న్పాడుచు నృత్యమున్సలిపి వా ♦ రెల్లశ్రమంబందియుం।
తట నాచార్యసమీప భూమినిఘనా ♦నందాఢ్యులై విశ్రమిం।
చుటయు న్వారలఁగాంచి దేశికుడు తు♦ష్టుండౌచు నిత్యంబునో
ప్పుటయున్గన్గొని తత్పురీ నిలయ వి♦ప్రుల్పల్కిరీ రీతిగన్॥ 303

సీ॥ అంబరంబటు నిరా ♦ లంబమానద్వయ; బ్రహ్మంబు వాఙ్మనః♦
ప్రముఖవృత్త్యగోచరంబిలను న ♦ గుంగాదె యజ్ఞబో; ధముఁ
జేయ నిట్టి మ ♦ తమెటు యోగ్య। మగుఁగాన మీమతం ♦
బార్యుల కున్భాగు; గాఁదోఁపదింతని ♦ కృంబుసుందు। వెస
దాని విడిరొయాటు ♦ విధముల నలగిగా; గాపత్యమనఁగఘ ♦
సత్వముఁగని।

గీ॥ యెల్లవేదార్థములచే వి ♦ హితమ్మునై మ। నుజులకురుశాంతి
మోక్షంబు ♦ నుంద్రుతముగ। నొసఁగికడుఁ గ్రాలుమాధగు ♦
నసదృశమత। మును శుభావాప్తికై గ్రహిం ♦ పుఁడిపుడీరు॥

గీ॥ అవనీఁదుండైక దంతచి ♦ హ్నద్వయాంకి। తుఁడును శక్తియు
తుండునై♦తోఁచెడుగణ। పతిని దన్మాలమంత్రిజ ♦ పము సలు
పుచు। భక్తిధ్యానించు పాఱుండె ♦ పడయుముక్తి॥ 304

మ॥ కమలభ్రాజిత హస్తయాచు సదలం♦కారాఢ్యుడై స్వీయయా।
రమణీశేఖరఁ గౌఁగిలింపఁగఁ గడు ♦ నంజిల్లి విశ్వంపుస।
ర్గము వృద్ధిన్విలయంబుఁజేయుటకున♦శ్రాంతంబుఁదా హేతువౌ।
చు మహాభీష్టదుఁడైన విఘ్నపతి నీ♦శున్భక్తి ధ్యానింపనౌ॥

చం॥ అనువచనంబునందునను ♦ హాగణనాథుఁడె సృష్టిముఖ్యకా
ర్యనిచయ కర్తయంచును ది ♦ రంబుగ నీరితమయ్యె నంబుజా।
సనముఖహాని యందునను ♦ శాశ్వతుఁడై తగునీగణేశునం।
దున నిది యుక్తమేయగు శు ♦ తుల్వినుతించెడు నీగణేశునే॥

చం॥ తగుగణనాథుఁడొక్కఁడె బుధ♦తంబుగ మున్ననితెల్పు వేదవా
క్యగతినిజేసి యీగణపుఁ ♦ డయ్యజముఖ్యుల కాదికారణం।
బగు జగదీశులౌ విధిము♦ ఖామరులెల్లఁ గ్రమంబుగా సృజిం।
పఁగఁబడి రమ్మహామహుని ♦ మాయ నెనిక్కముగా యతీశ్వరా!
కం॥ అని పల్కెడు గిరిజాసుతుఁ। డనుగాణాపత్యునుడి♦ నాలించి
సుధీ। ఘనుఁడార్యపాదుఁ డిటుప । ల్కెను వానింగటిచితానో♦
గిన్యుక్తముగాన్॥ ౩౦౯
కం॥ ఓగిరిజాసుత గజముఖుఁ। డౌగణపతిరుద్రపుత్త్రుఁ ♦ డగుటను
నగుఁడా। నేగతిఁగారణముగ సుతుఁ । డేగతిఁ దనజనకుజనికి♦
హేతుతఁ గనెడిన్? ॥ ౩౧౦
ఉ॥ కావున బ్రహ్మమే నిఖిల ♦ కారణమైతగు భవ్యవేదవా।
క్యావళి సత్ప్రమాణమున ♦ నారయనీవనినట్టి పల్కుఁడాఁ।
బావనమైన బ్రహ్మమునె ♦ బాగుగఁదెల్పెడు బ్రహ్మవేత్తిము।
ఖ్యావిల హీనవాక్యనిచ ♦ యంబునఁజేసి ♦సునిశ్చితంబుగాన్॥
చం॥ అనియనునార్య పాదుఁగని ♦ యగ్గిరిజాసుతుఁడిట్లుపల్కమీ
దునుడియమీంద్రనిక్కముగఁ♦దోఁచెడునైననునంకశూన్యడౌ
జనుఁడు నిజేష్టదైవతము ♦ సన్నిధికింజన నెట్లు యోగ్యతం।
గనునో వచింపుఁడంచనఁద ♦ గన్యతివర్యుఁడు పల్కనీకతిన్
మ॥ వినుమోహమూఢమనస్క!బ్రాహ్మణకులా♦విర్భూతి వేదోక్తకృ।
త్యనికాయాచరణోత్సుకత్వము శిఖా ♦ యజ్ఞోపవీతాదిధా ।
రణమున్విప్రతఁగూర్చు విప్రుఁడుఁగృతా♦ర్థత్వఁబుఁడానింతమా
త్రనెకాంచున్గుమిధాత్రిఁజిహ్వాధృతిచేఁ♦దానందుఁబామండతన్
గీ॥ వేదబాహ్యంబును బురాణ ♦ వితతినిందిl తంబునగువట్టి కర్మం
బు ♦ ధాత్రిలోన। ముక్తిపదమునఁ గల యర్థ ♦ మును నెఱుంగు।
బుధున కొనరింపఁ జనదుసు ♦ మ్ము నిజముగను॥ ౩౧౪
సీ॥ దళచతుష్కమునరా ♦ జిలి హేమనిభమైన; యట్టి మూలా
ధార ♦ మనెడు చక్రి మునగణేశుఁడు వసిం ♦ చుచు విద్రుమా
కార; మైన స్వాధిష్ఠాన ♦ మనఁగనెసఁగు। షడ్దళభ్రాజిత ♦

చక్రింబునందునఁ; జతురాస్యుఁడెసఁగు దశదళ మగుచు। నీలవర్ణంబునఁ ♦ గ్రాలెడు మణిపూర; కాఖ్యచక్రమునందు ♦ హరివసించు।

గీ॥ ద్వాదశ దళాఢ్యమగుచు నెం ♦ తయును బింగ। శోభనొప్పున నాహత ♦ మనెడుచక్ర। మందు నిరతంబు భూతచ యప్రభుఁ డగు। రుద్రుఁడు వసించుఁ జుమ్మ ని ♦ ర్నిద్రుఁడగుచు॥ 3౧౫

సీ॥ షోడశదళాఢ్యమై ధూమ్ర ♦ శోభతోడఁ। గ్రాలెడు విశుద్ధ మనెడు చక్రమున జీవుఁ। డలరుఁ గర్పూరరుచియాస ♦ హస్రదళయు। తమగునాజ్ఞాఖ్యమున నొప్పుఁ ♦ దాఁబరాత్మ॥ 3౧౬

ఉ॥ మేననెతావసించెదుఁ జ ♦ మీగణనాథుఁడు దానఁజేసి సుం। త్రైనఁ బ్రయోజనంబు మహి ♦ నంకమున న్లభియింపదెన్నఁడుం। దానివసించుఁ జుమ్ముసత ♦ తమ్మఁ బరేశుఁడు వేయి రేకులం। జానగునట్టి చక్రమున ♦ సర్వనియామకుఁడయ్యు సాక్షియై॥ 3౧౭

గీ॥ నిర్గుణుఁడు సచ్చిదానంద ♦ నిత్యరూపుఁ। డు నఖిలాతీతుఁ డఖిలాత్ముఁ ♦ డు నఖిలోత్త। ముఁడు నఖిలవేద సంవిహి ♦ తుఁడగు నప్ప। రేశుఁజింతింపుము విముక్తి ♦ నెనయఁగలవు। 3౧౮

చం॥ యమివరుఁడీగతి న్దెలుప ♦ నగ్గిరిజా సుతుఁడాలకించి శీ। ఘ్రమె నిజచిహ్నమున్విడిత ♦ గణ్ణ సంయుతుఁడౌచునగ్గురూ। త్తముఁడగు శంకరార్యునకుఁ ♦ దావరశిష్యతనంది పంచయ। జ్ఞములను బంచపూజనము ♦ సక్తినొనర్చుచు నుండెనచ్చటన్॥

హరిద్రాగణ పతిమత నిరసనము

గీ॥ వేగముంగ నంతటనుహరి ♦ ద్రాగణపతి। మతవివాది యగు గణ కు ♦ మారుఁడనెడు। మఱియొకండరుదెంచి యు ♦ మ్మస్కరీంద్రుఁ। గాంచి కడురుష్టుఁడగుచు నీ ♦ గతివచించె॥ 3౨౦

సీ॥ ఓయతివర్య! మీ ♦ రోపికతోడఁగా; జ్ఞాతృత్వ మ్మతమిదె ♦ న్నఁగన యుక్తమని తెల్పి చిరకాల ♦ మునన్నుండి సుమతసం; స్థుఁడగు నీగిరిజా సుతుని దదాశ్రి। తులంగూడ విపుదుష్క్రి ♦ ష్యులఁజానొనర్చితి; రిది మీకుఁదగునొకొ ♦ యిట్టులేగు। దెంచిన

తన్ను వా♦దిగణగర్వఘ్ను ని; గణకుమారాభిధు♦గా నెఱుఁగుఁడు॥
గీ॥ గణపతి మతంబునందునఁ ♦ గలదె న్యాసl భావము వినుండు
తత్ప్రీతి ♦ పాదకమగు l మంత్రమునకుంగలట్టి స ♦ మంజస
మగు। నర్థమును సావధానమై ♦ యలరుమతిని॥ ౩౨౨
సీ॥ బ్రహ్మేంద్రవిష్ణు రు ♦ ద్రముఖామరగణంబు; లతఁ బతియు
నుపదే ♦ శకులయితగు। భృగుగురుశేష ప్ర ♦ భృతులకు
నుపదేశ; కుఁడు నొక్కమాఱు బా ♦ గుగవినుటనె। విద్యల
నెల్ల స ♦ విస్తరంబుగ నెఱిం; గెడి వారిలో నుత్త ♦ ముఁడును
విశ్వ। కర్తలకెల్ల ని ♦ క్కముగ జ్యేష్ఠుండును; బ్రహ్మలకుం
గూడఁ ♦ బ్రభువయితగు।
గీ॥ నట్టి గణపతి ధ్యానింతు ♦ మమితభక్తి। నతఁడు మానంస్తు
తులనెల్ల ♦ నాలకించి। వేగమాకార్య వితతి ని ♦ ర్విఘ్నముగ
నో। నర్చుఁగావుతఁ బ్రీతిన ♦ నారతంబు॥ ౩౨౩
మ॥ ఇదిమంత్రింబునకైన యర్థమగుదం ♦ డీశాన! కానన్మహేం।
ద్రదివౌకః ప్రముఖాఖిల ప్రజకు నీ ♦ దేవుండె కార్యాళి నె।
ల్లఁదగన్సేవ్యుఁడుస్కందమందెనఁగుఁదే♦ల్లంబాగతిన్ధ్యానమీ
త్రిదశాగ్రణ్యుని దిద్దియేసుఁడి విము♦క్తింగూర్చునిక్కంబుగన్।
ఉ॥ పచ్చని పుట్టము న్మొయిని ♦ బాగుగఁదాల్చినవాని నాద్యునిం
బచ్చని జన్నిదంబుగల ♦ వానిఁ జతుర్భుజునింద్రినేత్రుని।
న్విచ్ఛయవంద్యు నావనవ ♦ నేజవిలిప్త హారిద్రుసంకుశా।
త్యచ్ఛసుతుండపాశు నభ♦యోజ్వలువిఘ్నపు నెన్నముక్తియా।
సీ॥ పీతవాసోధరుఁ ♦ బీతయజ్ఞోపవీ; తునిఁ జతుర్భుజుఁ త్రినే♦త్రుని
హారిద్ర। చూర్ణవిభ్రాజన్ము ♦ ఖార్ణోజుఁ బాశాంకు; శధరు దం
డాభయ ♦ శయసరోజు। నిఖిలబుధస్తవ్యు♦నిఖిలామరాగ్రిణ్యు;
నిత్యునింగణపతి ♦ ని నవిరతము। భక్తితో సెవఁజెద♦ భావించి
పూజించు; నతఁడు ముక్తుఁడసంశ ♦ యముగఁ బుడమి।
గీ॥ నీతఁడే విశ్వమునకెల్ల ♦ హేతువగున। జముఖులంశస్వరూపులై
సంభవంబు। నితనినుండియె కాంచి ర ♦ క్కతనవిఘ్న। పతిని
సర్వ పితామహు ♦ భక్తిఁగొలుఁడు॥ ౩౨౪

గీ॥ ఏకదందమురీతిఁ దుం ♦ డాకృతిఁ దగఁ। దప్తలోహంబుచే భుజ♦
ద్వయమునందుఁ। జిహ్వతుండగు వానికే ♦ చెలఁగునిక్క।
ముగ విముక్తి మఱొండ్లకుఁ ♦ బొసఁగదద్ది॥ 3౨౭

చం॥ అనవుడు సర్వవేదియు ద♦యాబ్ధియునై తగునార్యపాదుఁడా।
తనిఁ గనిపల్కె నిక్కరణిఁ ♦ దథ్యమునీవనినట్టి దప్పరా।
త్మునకె సమస్వయించెను వి ♦ భుండతఁడాతఁడె విశ్వకర్తయా
వనిశము సర్వనాముఁడు గ♦ ణాధిపవాచ్యుఁడు నమ్మహేశుఁడే

గీ॥ అంశకంశికిని విభేద ♦ మమరకునికిఁ। జేసి సర్వాత్ముఁడగు తా న♦
చెలఁగురుద్రి। సూనుఁడై సర్వవిఘ్నసి ♦ షూదనుండు। సర్వ
దుండును సర్వ సం ♦ స్తవ్యుఁడు నయి॥ 3౨౯

చం॥ ఇలగణనాథ ముఖ్యులగు ♦ నేవ్వరుమోక్షము నందఁగోరువా।
రలకు భజింపనర్హులు తి ♦ రంబుగఁ గానిశ్రుతుల్పురాణమం।
డలియునుదూ తెడిజ్జుమిషు ♦ నంబుగఁదుండముఖాంకసంచయం
బెలమిమెయింధరించునను♦ నెప్పుడుఁగానఁదొ అంగుమంకముల్।

గీ॥ పంచపూజా పరత్వఁబుఁ♦ బంచయజ్ఞ। తత్పరత్వమునందియ♦
ద్వైతనిరతుఁ। డవయి 'బ్రహ్మహమస్మి' యం ♦ చవిరతంబు।
నెదను భావింపుము విముక్తి ♦ నెనసెదీవు॥ 33౦

చం॥ కడుదయ నిట్లులయ్యతి శి ♦ ఖామణిపల్కఁగ నాలకించి యా
తఁడునురుభక్తి నగ్గురు ప ♦ దద్వయికింబ్రణమిల్లితాఁ ఖవి।
తుడు నిలఁబంచ పూజనప ♦ రుండును దత్కృపనై విశుద్ధ
మా। నెడఁదనునయ్యమిాశు భజి ♦ యించుచునందె సుఖంబు
నెంతయున్ 33౧

గీ॥ గణకుమారకుఁ డిట్లు మ ♦ స్కరివరేణ్యు। చేత నిరసింపఁబడి
చన ♦ క్షిప్రముగఁ బ। రమగురునిఁ జేరి యంతహే ♦ రంబ
సుతుఁడ। నేడు మఱొక్కండు వల్కెన♦ ప్పుడిటులాను॥ 333

ఉచ్ఛిష్టగణపతిమతనిరాసము.

సీ॥ యతివర్య! హేరంబ ♦ సుతుఁడను వాఁడనేఁ; జనుదెంచితిని
గణే ♦ శమతమునిట। నొంచితీరనుచు నా ♦ లించినిన్ను

జయింపు; గణపతి మతమయు • క్తనును చెప్ప గాఁబల్కితివి మఱి • గణపతి మతమొక్కఁడును హరిద్రాగణే • శుని మతము మఱియొక్కండు మఱియును • నుచ్ఛిష్ట గణపతి; మతమును ఁ యొక్కండు• మఱియును నవ।

గీ॥ నీతగణపమతంబు వె • డియు సువర్ణ। గణపమతమును సంతా న• గణపమతము। నఁగ నాఱు తెలుఁగుల నై • వాగమమున। గణపమత మొప్పునని చెప్పఁ•గా బడేదగ ॥ 334

గీ॥ ఇవియుఁ బదిరెండు తెఱఁగుల• నెసఁగెడుఁజుమి। వామదక్షిణ ముల నెడు • నామములను। వామమనజ్ఞానమార్గమై • వఱలు దక్షిణమనఁ గర్మపథంబు సం•యమివరేణ్య!॥ 335

శా॥ నేనుచ్ఛిష్ట గణేశు సన్మతము స • న్నిష్ఠన్భజింతున్యమీ। శా నా! దక్షిణ వామమార్గము లజ • స్రంబొక్కఁడై తీరు గా దీనంగ్రాలుటఁ జేసి ధాత్రినిస ము • క్తిపించె నుచ్ఛిష్ట వి। ఖ్యానంబాదిని దీనికి న్నతము సే • వ్యంబిద్ది యేసుమ్మిలన్॥

గీ॥ పాశమంకుశమును గదా • భయములుఁగర। వనజములనొప్పఁ గ్రాలువా • నిని ద్రిణయను। మహిత తుండాంచలనిపీత • మధుకు భుజచ। తుష్టయుగణేశుని భజియిం • తు నెపుడేను॥

గీ॥ మహితమఃశిపీఠ నిష్ఠువా• మమగు నంక। మునరహించెడు దేవి నిం • పు మెఱుఁగొఁగి। లించి తుండమున భగము స్పృ•శించు వాని। భక్తినత్యాంతమును గణ • పతిని గొలుతు॥ 336

మ॥ అనుచుం దక్షిణవామమార్గములసు•ధ్యానంబు ధాత్రింగ్రమం। బునఁ జెప్పంబడె నంగమంగియునునై • హొల్చారు నీరెంట నె। ప్లును వామాతిశయంబెక్రాలుటనునొ• ప్పంజుమ్మీజీవేసులం దునఁ బోలెన్నతతైక్య సిద్ధిమతిసం•దోహాగ్ర్య! వీక్షింపఁగన్॥

ఉ॥ కావున నిట్టి సన్మత యు • గంబును గైకొని కుంకుమంబునా। దావర ఫాలమందలఁది • యాత్మ కధీనముగా నెసంగు క। ర్మావళి నాచరించుచు గ • ణాధిపుఁగొల్చుచు నిట్టి సన్మతం। బీవసుధం జెలంగదను• చెంతయు సంతసమున్వహించెదన్॥

గీ॥ మఱియు నీమతమందు ధ ♦ ర్మమొకఁడెసఁగుఁ। బురుషులెల్లను
నొకజాతి♦యు రమణులిల। నెల్లనొక జాతియాఁటచే♦నెల్లనాతు
లును♦ బురుష సంతతికి భోగ్య ♦ లన యతీంద్ర॥ ౩౬౧
చం॥ పురుషుల కంగనాతతికిఁ ♦ బొందువియోగమును న్మహీన్యతీ।
శ్వర! దురితంబుఁ గూర్పవు ని ♦ జంబుగనీఫికితండెనాథుఁడం
చరయఁగ లేదు సుమ్మొక ని♦యామక మెన్నఁడుగానియుంబర
స్పరవరసంగజంబయి యొ♦సంగు ముదా ప్తియె ముక్తియైతగు౯
శా॥ ఆనందాత్మకుఁగాగణేశ్వరుని బ్రి ♦ హ్మాదుల్లదంశోద్భవు।
ల్గానాహ్నాయమునందుఁ దెల్పఁబడెను♦ తత్కర్షంబుగాఁగస్గణే।
శానుల్భారి గణస్వరూపులు నజ♦ స్రంబైన మీకుంబ్రీణా।
మానీకం బని యంశకంశికిని భే♦దాభావమానానుడి౯॥
చం॥ యమికులవర్య!రుద్రుఁడుగ ♦ ణాధిపరూపుఁడెకానియొండుగా
దు మహి"నకర్మణా" యనెడు ♦ తోరపువేదసదుక్తిచేతఁగ।
ర్మమునకు మోక్షహేతుతవి♦రాజిలుఁ ద్యాగసహిష్ణుతాదిచి।
హ్నములనుగూడువృత్తియుఁద♦నర్చు విముక్తికిఁగారణంబుగ౯।
కం॥ ఈదృగ్వృత్త్యవలంబన। మోదండీశ! యనుకూల ♦ మచ్ఛి
ష్టగణోట్సాధుమతంబున కగుటను। మేదినినిదె ముక్తిరతస♦ మి
తికిఁగొనఁదగు౯॥ ౩౬౨
సీ॥ అనిపల్క హేరంబ ♦ తనయునితోనిట్లు; పల్క సంయమి
సార్వ♦భౌముఁడంత। సురఁగ్రోలఁగారాదు ♦ పరనారిఁగవయ
రా; దనునివి మొదలైన♦యట్టి బహుని । గమవాక్యములచేఁ ♦
గడునింద్యమగుదాని; నూనిన మతమును ♦ నొగిసుఖంబుఁ।
గోరువారలు కడు♦ దూరంబుగాఁద్రోయ;వలయును మఱియుఁ
ద♦త్త్వవిదుఁడగుయ।
గీ॥ శివరున కెతా 'నకర్మణే' ♦ తి శ్రుతివచి। యించు మోక్షంబుఁ
గాని మ ♦ హిన్సురాపుఁ । డుఁ బరనారీరతాత్మకుం ♦ డునగు
పాపి కలితునకుఁగాదు సూవె ని ♦ క్కముగనెన్న॥ ౩౬౩
సీ॥ మద్యపానాదులొ ♦ నుదఁమంబులచేత; ముకిఁగాంతుమటం

చు ♦ మురిసిపలుకు। కెన్న దార్ఢ్య మెయ్యాన ♦ హీనదుఃఖము నిచ్చు; గాన నీమతము శీ ♦ ఘ్రముగ వీడి। భూ సుపర్వుల వాక్య ♦ ముల వారిదయచే వి; నిష్కృతిఁ జేసికొ♦ని నిగమార్థ్వ। గాములుఁ బంచపూ♦జామనస్కులుఁ బంచ; యజ్ఞాది నిరతులు ♦ నగుచుమీర।

గీ॥ లనిశమాధార ముఖ్యంబు ♦ లైన చక్ర। ముల గణేశాదుల నుధ్యాన♦మునొనరించు। చునజపామంత్ర నిరతులౌ ♦ చును విముక్తి। నందుఁడీఁడెందముల నంది ♦ యంబువీడి॥ 328

గీ॥ అనుచు యమివర్యుఁడు వచింప♦ నాలకించి। రయమున ద్విజాను మతిని హే♦ రంబనూను। ముఖులు కృతనిష్కృతులయి యొ ♦ ప్పుచు యమీంద్రుఁ। గొలిచితద్దయ వ్రిపతఁ ♦ జెలఁగిరపుడు॥

నవనీతసువర్ణ సంతాన గణపతి మతత్రియ విధమునము

గీ॥ అంతమిగిలిన మూఁగుర ♦ య్యతివరేణ్యు! చెంత కేతెంచి మ్రొక్కి వ ♦ చించిరిట్లు। దేవ! జగమెల్లను గణప♦ తి స్వరూప। ముగను భావింతుమెప్పుడు వి ♦ ముక్తిగుఱిచి॥ 329

గీ॥ ముక్తినిరతులకెల్ల సం ♦ పూజ్యమైన। యీమతత్రియమును నెట్టు ♦ లీరలు నిర। సించితిరొ తెల్పుఁడనఁగ వ ♦ చించె సంయ। మీశ్వరుఁడు వారిగుఱిచి తా ♦ నివ్విధముగ॥ 330

సీ॥ కడుమూఢులీరల ♦ క్కారణంబుననిశ్చి; తంబగు శాస్త్రత ♦ త్త్వంబు వినుఁడు। పుట్టెఁ బూర్వంబునఁ ♦ బూరుషాధిష్ఠిత; యగు సత్త్వకృతికి మ ♦ హత్తనుండు। కలిగెదానికి నహం ♦ కారంబు; త్రిగుణాత్మ; కమగు నద్దియెరుద్ర ♦ కంజజహరి। రూపమై తగెనందు ♦ రుద్రపుత్త్రులుగణే; శుఁడుఁ గుమారుఁడు భైర ♦ వుఁడు ననంగ॥

గీ॥ ఖ్యాతినింగని స్వస్వాధి ♦ కారనిర్వ।హణ నిరతులౌచు ధాత్రిఁ బూ♦జ్యతమగాంచి। రందుగణపతికమరనృ♦బృందసాధ్య।కార్యములనాదిపూజ్యత ♦ క్రాలుఁజూడు॥ 331

గీ॥ కానఁనాధారముఖములు♦గణపతిసిద్ధి। విష్ణుజీవపరాత్ముల ♦ విపు

లనిశ| ముదగుభజియింపఁదగు జ్ఞాన♦ముపాసఁగనిమె| డనిను
హరి గణపు శివు మృ♦డానిఁగొలువ|| ౩౯౨

మ|| అనుచున్సంయమివర్యుఁడాడవినితా♦రవ్వీరభద్రాదులో| య్యా
నఁ జిహ్నంబులనెల్ల పీడియమి శి ♦ ష్యత్వంబునుం జెందితు|
ష్టినినద్వైతమతాభిమానమునున♦ క్షీణంబుగానందిథా|
త్రిని బంచామరపూజ నాదిరతులై ♦ దీపించిరెంతేనియున్||

శా|| శ్రీమచ్ఛంకర సంయమీంద్రుఁడిటుకాం ♦ చీమండలస్థప్రజా|
స్తోమంబున్వవశంబుఁ జేసి విబుధ ♦ స్తుత్యంబుగాఁగాంచిపూ|
ర్ణామోదప్రదమై తనర్చుపరవి♦ ద్యాంఘ్రిబ్రహ్మచిత్రము|
న్శ్రీమీఅనర్చియింపఁ జేసియటఁ జే♦ సెందేవి కర్చన్విధిన్||

మ|| యమివర్యుండు నిజాంఘ్రివారిరుహసే♦ వార్థాగతాంధ్రప్రజా|
సమితిన్సత్కృపఁజూచి వేంకటనగే ♦ శానుంగడున్భక్తిధ్యా
నముఁ గావించి విదర్భరాణ్ణగరికా ♦ నందంబుతోఁ జేరిభూ|
రమణార్చంగొని భైరవార్చకులన ♦ ర్హప్రజ్ఞులంజేసెఁదాన్||

దిగ్విజయార్థ మాచార్యుని కర్ణాటదేశ గమనోద్యమము.

కం|| కర్ణాటదేశయాత్రా| నిర్ణయుఁడగు సంయమీంద్రు♦ నిఁజూచి
విద|ర్భార్ణోధిమేఖలాపతి| తూర్ణంబుగ మ్రొక్కి-భక్తి♦తోనిటు
పల్కెన్|| ౩౯౬

చం|| యమికులసార్వభౌమ!వినుఁ♦డాదృతితోడుతనానుడింబ్రియా
ణము నిపుడీ రొనర్పఁగ మ ♦ నంబున నెంచిన దేశమద్దితా|
నమిత కపాలిభక్తయుత ♦ మైతనరారుటమీకగమ్యరూ|
పమగునటెట్టులా ననినఁ ♦ బల్కెద నేఁగనినంత వట్టనున్||

చం|| శ్రుతులయెడన్వహించెదర♦ సూయజగంబులకెల్లఁదామనా
రతమును హానిఁగూర్పఁగఁగ ♦ రంబుసముత్సుకతన్వహింతురం|
చితుల యెడన్విరోధము వి ♦ శేషముగా నెదఁబూనుచుందుర|
కృతమున మీదుసద్యశముఁ| గాంచిసహింపరటంగపాలికుల్||

గీ|| ఇట్లుధాత్రీధవుఁడు వచి ♦ యింపఁగవిని| యొగినధిజ్యసుధన్వ
డై ♦ తగుసుధన్వుఁ| డనె యతీశ్వర! త్వద్భక్తుఁ♦ డనయినేను|

సంగ నెటుదుష్ట భీతినొ ♦ సంగునసుచు॥ ౩౫౯

కం॥ సకలాశ్రవయుతుఁడై తీ। ర్థకరాగ్రణియంత వెడలెఁ ♦ దగ
నొగిఁ గాపా। లికజాలము గెలువఁగనది । క్రకచాఖ్యకపాలిదే
శి ♦ కవరుఁడు వెసితాన్॥ ౩౬౦

ఆ॥ వె॥ వల్లకాటిభూతి ♦ నెల్లమేననలంది। కేలశూలముంగ♦ పాల
మూని। తన్నుఁబోలురీతి♦నున్న పల్వురతోడ। వచ్చిపలికెదండి
వర్యుఁగాంచి॥ ౩౬౧

క్రకచుఁడను కాపాలికునితోడి వివాదము.

ఉ॥ మేననుభూతిదాల్చితిరి ♦ మీరిదియుక్తమెకాని పావనం।
బైనకపాలముంగరము ♦ నందునఁ బూనక హేయఖర్పరం।
బూనితిరేల? యెక్కరణి♦ నుర్విఁగపాలిభజింతురీడు? మీ
పైనదయాపయోధియగు♦భైరవుఁడెట్లు కృపన్వహించెడిన్॥

గీ॥ రుధిరయుత మానవశిరస్స ♦ రోజములను। మద్యమున భైరవ
సపర్య ♦ మహితభక్తిఁజేయకున్న యెడం బ్రిహా♦ర్షించునెట్లు?
స్వసమయాను మతోనొప్పు♦భవ్యుఁడతఁడు॥ ౩౬౩

మ॥ అనుచున్భైరవతంత్రితత్త్వమునన♦ య్యత్యగ్ర్యసాన్నిధ్యమం
దున నాతండు వచింపఁగావిని సుధన్వుండాతనిం "దుష్ట" యం।
చును నిందించి నిజాధికారి పురుషస్తోమంబుచేఁ ద్రోయఁజే।
సెనొగిన్నత్సభనుండి దూరముగ వి♦ స్తీర్ణంపుఁగ్రోధంబునన్॥

కం॥ దానన్భ్రుకుటీభీతిక। రాననుఁడయి పెదవులదుర ♦ నతఁడు
పరశువుం। బూనియొగిమీశిరంబుల। నేనఱకక పేరనుందు ♦ నే
యనుచరిగెన్॥ ౩౬౫

చం॥ ఇటులతఁడాత్మవాసమున ♦ కేగిలయాంబుద భీకరార్భటు।
ల్పటుగతితోనొనర్చుచుఁ గృ♦పాణముఖాయుధధారులౌచునెం।
చుటకునసంఖ్యులౌచునున ♦ నూనరుషాంతరులౌకపాలురం।
బటురుమఁబంపె భూసురుల ♦ పైకిరయంబునఁదజ్జిఘాంసచే॥

ఉ॥ వారలఁగాంచి భూసురుల♦ వార్యభయాకులు లౌటఁగాంచి వే।
దాశధియున్నిషంగియును ♦ ధన్వియుఁగంకటియున్మహారథ।

ఘోరమణోత్తముండనని ♦ సంగుసుధన్వుఁడు సాళుగుండునై।
భూరితరంపురోషమునఁ। ♦ బోయికలంచె శరాళివారలన్॥

చం॥ అరితతితో సుధన్వుఁడుర♦యంబుననొక్కటఁబోరుచుండ భూ।
సురహననార్థమింక నొక ♦ చోఁగ్రకచుండవినీతుఁడంపస।
త్వరముగనే గుదెంచిరని ♦ వార్యులువేపురుసాయుధుల్యతీ।
శ్వరునెదఁ గొల్చుచుండెడు ద్వి♦జన్ములచెంతకురోషయుక్తులై॥

గీ॥ శమివరానీకినీసకా♦శమునకేగు। డెంచునట్టి కపాలభృ ♦ త్సంచ
యంబు। దూరముగఁ గాంచి వ్యధితచి ♦ త్తులయివిప్రు। లెల్ల
శంకరగురునాశ్ర ♦ యించిరపుడు॥ 3౬౯

చం॥ అసిముసలాదికంబులగు ♦ నాయుధపాళినిబూని పాఱుల।
న్వెసవధియింపఁగాఁ దలఁచి ♦ విస్తృతమారుషతోడనట్టహా।
ససమితిఁజేయుచుందనదు ♦ సన్నిధిఁజేరినయూకపాలుర।
న్వసితముఁగానొనర్చెయతి ♦ వర్యుడు రోషభవాగ్నిచేనొగిన్॥

గీ॥ పుడమిఱేఁడును నొగిహేమ ♦ పుంఖములగు। తనశరంబులచే
ఖండి♦తములగునరి। వదనజలజపఙ్తిచేతఁ♦గదనమహిన।
లంకరించియతికడక ♦ లరుచువచ్చె॥ 3౭౦

గీ॥ అంతఁగ్రకచుండు దనవారు♦ హతులగుటయుఁ। జెక్కుచెదరక
ద్విజులెల్లఁ♦జెలఁగుటయును। గనికడువిషణ్ణచిత్తుఁడై ♦ చనొగి
మస్క। రివరుచెంతకు మరలన ♦ రిగె నతిరుష॥ 3౭౧

చం॥ ఒగిఁగనె దివ్యసుమ్మిచట♦ నోకుమతాశ్రియ! నాప్రభావము
న్బగఁగొని తిట్టెయిప్పనికి ♦ బాగుగనర్హఫలంబునందె దం।
చుఁగరమునంగపాలమును ♦ జోద్యముగాఁగొని తాక్షణంబున
న్నుఁగవనుమూసిచేసెనుఘ♦నుండగుభైరవుఁగూర్చి ధ్యానమున్॥

ఉ॥ భైరవ తంత్రవేదియుఁ గ ♦ పాలియునొక్రకచుండుధ్యానమీ।
తీరున సల్పఁగానొగి సు ♦ ధీవరులక్కజమంద మద్యసం।
పూరితమైకపాలమది ♦ పొల్చెఁద దర్థము త్రోలిశిష్టమా।
వారుణినుంచి లోఁదలఁచె ♦ భైరవునాక్రకచుండువెండియున్॥

ఉ॥ మోళిలఁబ్రసన్నుఁడయ్యెహుత♦ భుక్షుమహేతి సమస్ఫురజ్జటా।

జాలి పృథు త్రిశూలి నర ♦ సంచయశీర్షకపాలమాలి మ
ర్త్యాలి భయప్రదాతి వికటారవయుక్ప్రకటాట్టహాసనం
శాలి మహాకపాలి క్రక ♦ చప్రిఘతుండు తలంచుమాత్రలో॥

గీ॥ కరికచుఁ డవ్వేల్పునకు బ్రిహ ♦ ర్షమున నెఱుఁగి । త్రుంపుము
భవత్సుభక్త వి ♦ ద్రోహినితని। దేవ! యనవాడు నాత్మయం♦
దేవిధినప। రాధినైతని యతని శి ♦ రం బెత్రుంచె॥ ౩౭౬

గీ॥ పరమగురుఁడంత సంహార ♦ భైరవునకు। నమితమగుభక్తితోఁ
బ్రణా ♦ మములసల్పి। వినయమెసఁగంగ నెల్లరు♦ వినుచునుండఁ
బలికె నవ్వేల్పుతోయుక్తి ♦ కలితముగను॥ ౩౭౭

సీ॥ స్వామి! యిమ్మహివేద ♦ సంచయంబునఁ బురా; ణములందు
నెట్టి క ♦ ర్మము వచింపఁ । బడెనొ దానినె మానవ♦వుఁడువిధి
గాఁ జేయ; వలెనెప్పుడునుభక్తి♦ కలితముగను। గర్మంబు చేత నే♦
ధర్మంబుద్విజులకు; సాధ్యమాననినాదు♦ సన్మతంబు। ధర్మంబు
చేదురి ♦ తంబులెల్ల నశించు;నఘహానిఁ జిత్తంబు ♦ నమలి
నమగుఁ ।

గీ॥ జిత్తము విశుద్ధమగు నెడఁ ♦ జెలఁగువేగ। నాత్మసాక్షాత్కృతి
తగన ♦ టంచునెల్ల। విప్రిలసదస్సులందేను ♦ విపులరీతిఁ। దెలి
పితిని యెల్లరకుఁదగఁ ♦ దెలియుభంగి॥ ౩౭౮

ఉ॥ అంతట నీదుభక్తుఁడన ♦ నొక్కరుఁడుండు రమన్ద్రుడుక్తుల।
న్నంతముమీఱఁ బల్కుచు న ♦ భాజనభాజన మిద్దికాదటఁ।
చెంతయుఁ గోప మొప్పఁగన ♦ హీనతఁగొట్టిరి మామకాశ్రవు।
ల్సంతయుమేల్మిలేమిఁగ్రిక♦చుండునునాగతుఁజేసెనిన్నుఁదాఁ

కం॥ ఈవయిసత్య మసత్యము। నోపరమదయానిధాన ! యొగి
నీవె మది । న్గోపింపక తగనారసి । యాపయిశాసింపుమనను
నందటు నెఱుఁగన్॥ ౩౮౦

చం॥ ఇటుయమిచంద్రముండువచి♦యింపఁగభైరవుఁడిట్లుపల్కు నీ।
విటకుయతీంద్రసత్తమ! మ ♦ హీసురులన్నియమించివేగఁబ్రో।
చుటకరుదెంచినట్టి సువి♦ శుద్ధదయుండగు శంకరుండవె।

ప్పటికిని బూజనీయుఁడవు ♦ భాసుర వేదపదార్థగుండవుర్ ॥
కం॥ నీచేఁగృతమగుకర్మము। నా చేతంగూడఁదగనో ♦ నర్వఁబడినయు
ల్లోచెలఁగుఁగాన బాహ్మ। ణ్యాచారతఁగూర్పమీద ♦ య
స్వీరికాగి ॥ ౩౮౨
గీ॥ వికలమగు కలియుగముద్భ♦వించినంత। నేయతీశ్వర! వారల♦
కిచ్చవచ్చు। మాదిరినయ్యెను వృత్తినే ♦ మంత్రబద్ధు। డనయు
తోఁచితిఁగాని బా♦ధ విధిగాదు॥ ౩౮౩
సీ॥ అనుచు సంయమివరే ♦ ణ్యునితోడఁబలికి ప్రై; రవుఁడ త్తఱిన
గోచ♦రత్వముఁగనె। నమ్మహామరునివా ♦ క్యమ్ములనాలించి;
కాపాలికమతాను ♦ గతులగువటు । కముఖులెంతయుభీతిఁ ♦
గని శంకరయమీంద్రు; పదకంజయుగళికిఁ ♦ బదియురెండు।
తెలుఁగులనెఱఁగియో♦ దేవ! మూఢులమైన; మమ్ముఁబ్రోవుఁడీ
రాద♦రమునననుచు॥
గీ॥ దీనులై వేఁడఁగాఁ గృపా ♦ బ్ధియగు శంక। రయమిదయఁ బావ
నులఁగవా ♦ రలనొనర్చ। శిష్యులకునాజ్ఞనిడె; సర ♦ సిజపదా
డి। శిష్యులునుదేశికానుజ్ఞ ♦ శిరములఁగొని ॥ ౩౮౪
ఉ॥ వేరువఁగ్రుంకఁగోరుసట్టు♦ విప్రపసదధ్వగులౌనటు త్రిసం।
ధ్యాకరణవ్రతంబు సత ♦ తంబుదృఢంబుగ నూనునట్లుగా।
రీకమలాప్తవిఘ్నపహా ♦ రిప్రమథేశులఁ గొల్చునట్టుల।
వ్యాకులచిత్తులౌనటుల ♦ వారినొనర్చిరిశిష్యులైకడుర్ ॥
కం॥ వారును శంకరగురుపద। నీరజయుగమున్ననుభక్తి♦నింబావను
లై। మీఱినతులఁ జేసివెన। న్ధారుణిఁదాసెల్ల శిష్య♦తంగని
రెలమిర్ ॥ ౩౮౬
గీ॥ అంతనచటికిఁగడుదారు♦ణాకృతియగు। నట్టికాపాలికుండొక్కఁ♦
డరుగుదెంచి। శిష్యవర్యులనదుమనా ♦ సీన్నుఁడైన। శంకరయ
మిఁగనియనెని ♦ శ్శంకనిట్లు॥ ౩౮౭
సీ॥ వరీకింపఁగలదెకా ♦ పాలికమతమందు; న్యూనత్వముమునమఱి♦
యొక్కమతము। నందునాధిక్యంబు ♦ నక్కటవటుకాదుష్ లుని

జమతభ్రష్టతనుగనిరిట। జాత్యభిమాన సం ♦ సక్తులౌటను
నాకు; జాతితోడుత(బ్రయోజనములేదు। దేహంబులెల్లభౌతిక
ములౌటనుజేసి; జాతిభేదము(జెప్ప(♦జాల(డెవ(డు(॥

గీ॥ గానమాకు(బ్రమాణము ♦ గ్గావు బాప్రహ్మ। ణత్వముఖజాతు
లెపుడునె ♦ న్నంగరెండె। జాతులెన(గెడు(జుండు స్త్రీ ♦ జాతి
యన(గ(। బురుషజాతియునన(గనీ ♦ పుడమిలోన ॥ 3౮౧

మ॥ పరికటానందము దేని(గూడుటనుసం ♦ ప్రాప్తించునోయట్టిభా
వుకమౌ హేతువు(బట్టి శ్రేష్ఠమయియొ ♦ ప్పంగామినీజాతియుం।
చుకయుంగమ్యయిదిద్దగమ్యయనుచీ ♦ క్షోణిన్విచారింపనే।
రికినింగూడదు సమ్మతింపము పర ♦ స్త్రీసంగనిందోక్తిని(॥

ఉ॥ ఎల్లరుస్వీయలేయగుదు ♦ రీక్షితిలోయమివర్య! కూడుట।
న్గల్లయఘంబుకల్గుట త ♦ గన్బమదంబును బొందజీవు(డుం।
డెల్లముగా(గ(జర్మమును ♦ నిత్యము(జర్మముతోడ(గూర్చియే।
యల్లరినందు(?దృప్తియదె ♦ యా(జమిజీవునకెన్నముక్తిగ(॥

శా॥ నారీపూరుషసంగతిం గలుగునా ♦ నందంబెయాభైరవ।
శ్రీరూపంబగు దేహపాతమున(దు ♦ ష్టింజీవు(డవ్వేల్పునే।
చేరున్మోక్షమనంగనిద్దియె యమి ♦ శ్రేణ్యగ్రణీ! కావున।
న్మీరుం గైకొను(డీ మతంబునొగి(బే ♦ ర్మిన్శిష్యసంఘంబుతో(॥

చం॥ అనవుడుసంయమీంద్రు(డిటు ♦ లాతని(గాంచివచించునోనిజం।
బునెవచియించి నా(డవిట(♦ బొందికతో(బ(గ నీదుతల్లియో।
వ్వనిసుతయో వచింపుముధృ ♦ వంబుగనావుడు "దీక్షితుండునా।
జననికి(దండ్రి" యంచత(డు ♦ సంయమివర్యునితోడ(దెల్ప(గ(॥

కం॥ అత(డిట్టు లిమ్మహినిదీ। క్షితు(డయ్యెనొ నీవొగిన్వ ♦ చింపు
మనుచున।య్యతిపు(డతనినడుగ(గనీ।గతివాత(డు దెల్ప(దొడ(
గె(♦ గౌతుకమెస(గ(॥ 3౮3

సీ॥ తాళముఖావనీరుహగ ♦ తంబగు మద్యము నాహరించితా(।
గోరిలే(దుసుంతదానీదన ♦ కునరిసవిత్వమదెంతయున్నదా।
త్యాలికినమ్మునెప్పుడత(♦ డక్కు-లవన్మహిదీక్షితుండునా(।

గాలలిఁగాంచెఁజమ్మునజన ♦ కాండము తన్నునుతింప నెంతయున్॥

గీ॥ యతికులవరేణ్య! యాతని ♦ సుతయె నాదు। తల్లి యానంద
ముంబొందఁ ♦ దలఁచి చెంత। కేగుదెంచిన వారికి ♦ నెల్ల మేని।
నిడితనువుచుండునాపె యె ♦ ప్పుడునువారి॥ ౩౯౫

గీ॥ అవని నన్నునున్మత్తభై ♦ రవుఁ డటంచు। జనులుపలికెదరనఘ!
నా ♦ జనకుఁడును సు। రాకరుండనఁ బరఁగు ది ♦ వౌకసు
లును। మద్యగంధమునఁ జలాయ ♦ మానులగుట॥ ౩౯౬

గీ॥ కానఁ బూజ్యుఁడఁ జూడి సత్కు ♦ లీనుఁడనగు। నేను మీరెల్ల
రకు సమీ ♦ చీనమైన। యీమతంబు నెకైకొని ♦ నీమమువిడి।
నిత్యరానందముఁగనుండు ♦ నిర్భయులయి॥ ౩౯౭

గీ॥ అనుచుఁ బల్కెడు కాపాలి ♦ కుని గుఱించి। పలికె సంయమి
వర్యుఁడి ♦ ట్టులిఁకనింత। నుండి చరియింపుమీ మహీ ♦ మం
డలమున। మూఢ! కాపాలిక! యథేచ్ఛ ♦ ముగను నీవు॥ ౩౯౮

గీ॥ రసనుదుష్ట మతస్థులౌ ♦ బ్రాహ్మణులను। దండన మొనర్ప నే
నాగ ♦ తుండనైతిఁ। గాని యొరులను శాసింపఁ ♦ గాదు కాన।
దూరముగఁ బొమ్ము తగదు నీ ♦ తోడఁ బలుక॥ ౩౯౯

చం॥ యమివరునోటనీనుడి బ ♦ యల్వడు నంతనె శిష్యులెల్ల దు।
ష్టమతిని వానినెంతయు వె ♦ సన్గడు దూరముగాఁగఁ బట్టి లా।
గిమహిఁ బడంగఁ ద్రోచిరతి ♦ కిల్బిషమా మతినంత వీడి య।
య్యమివరశిష్యవస్త్రనిచ ♦ యంబువహించుచునుండెనాతఁడున్॥

చార్వాక మతఖండనము.

గీ॥ అంత నాశ్రవ వితతి త ♦ న్నావరింపఁ। బ్రమథ సంవృతుఁడౌ
ఖండ ♦ పరశుఁబోలె। వఱలు సంయమి వసునిఁ జా ♦ ర్వాకుఁ
డొకఁడు। దూరమునఁగాంచి తలఁచెనీ ♦ తీరుగనెద॥ ౪౦౧

సీ॥ అక్కటా! దేహము ♦ ఖ్యాతీత శూన్యాత్మ; వాదులౌమూర్ఖు
లీ ♦ వసుధనెల్ల। నావరించిరివారి ♦ దౌసంగతిని జేసి; యన్యు
లుఁగడు మూర్ఖు ♦ లైరి కాన। మాకుఁగూడను దుష్ట ♦ మతి
యగుఁ జేరిన; నైనమ వారిలో ♦ నగ్రచారి। యగునట్టి సన్యాసి ♦

యటనుండెనొక్కఁడ; య్యతియెట్టిఁడో యిప్పు♦దరయవలయు।

గీ॥ వాకతఁడు లేశమేని వి ♦ వేకవంతుఁ। డైనటులఁదోఁచెనేనియ♦ వ్వానియెదుట। నుండి భాషింతుసుంత లే♦ కుండెనేని। జనెద వచ్చిన తెఱఁగున ♦ సత్వరముగ॥ ౪౦౨

కం॥ అనుచిటులాతఁడు డెందం। బునఁ గడుయోజించి వేగ ♦ మున మస్కరి నా। ధుని సభఁజొచ్చి యతీశా। నునితో వచియించె నిటు జ♦నుల్వినిమెచ్చన్॥ ౪౦౩

సీ॥ యమివర్య! నీవు త ♦ త్త్వము నెఱింగితివేని; మోక్షలక్షణముఁ దె ♦ ల్పుము తగుగతి। ముందు నాదువివేక♦ మును దెల్పెదను విను; మహోదిమాపిష్యె ♦ యలరుజీవు। నకు దేహాలయమె యో♦ న్నఁగమోక్షమగుఁగాని; వేఱొద్దియుంగాదు ♦ వెల్తులు మృతి। నందినదేహాయి ♦ లందనువును వెండి; యును బొందిచేరు నం♦ చును వచింతు।

గీ॥ రద్ది నిక్కంబుగా దబ్ధి ♦ యందులయముఁ। గనినధునులకు మరల నా ♦ గమనమెదవు। నెడలమృతుఁడగు వాఁడును ♦ బుడమిఁబుట్టుఁ। గానదేహికి మృతియె మో ♦ క్షంబుసుండు॥

ఉ॥ చచ్చిన యట్టివారికిల ♦ శ్రాద్ధముఖంబుల నాచరించు-చో।
హెచ్చుగఁ దృప్తికల్గునని ♦ ప్రీని దొఱంగివచించు మూర్ఖ్యుల।
న్మెచ్చఁగవచ్చు స్వర్గమును ♦ నిర్భరమా నరకంబుఁ బుణ్యుల।
త్ప్యచ్చతరాఘముల్వరుస♦నొందెదరంచును బల్కుచుంద్రహో॥

గీ॥ పుణ్యులును బాపులును స్వర్గ ♦ మును నరకము। బొందిని దొఱంగి నంతనే ♦ పొందితదను। హూప సుఖ కష్టములను వ ♦ రుసనటఁగని। యవి తఱుగధాత్రిఁజేరుదు ♦ రందురహహా!॥

గీ॥ స్వర్గసుఖమును నరక క ♦ ష్టంబనంగఁ। గలదె యిటకంటె నింక నొ ♦ క్కట సుఖంబు। వసుధఁగనువాఁడు పరఁగుఁదా♦ స్వర్గియనఁగఁ। గ్లేశ భోక్తయె సుమి నార ♦ కియనఁగనిల॥

ఉ॥ వృక్షమునుండియింక నొక ♦ వృక్షముఁజేరెడు పక్షిఁబోలెదే।
మోక్షముఖంబులెల్ల నుల♦ యంబునుభూతములందుఁబొందఁగా।

నాత్మ ణమునందె జీవుఁడుర ♦ యంబున నేగెడు నొందుచోటికి।
న్దపుత నంచువాకొనుట ♦ తప్పగునట్లు ప్రసంగదెన్నఁడున్॥

సీ॥ రూపయుతవకాటచే నేగ ♦ నోపుఁబక్షి। గాని జీవుఁడనఘటా♦
కాశమట్లు। రూపహీనుండగుటఁజేసి ♦ యోపఁడరుగఁ। గాన
మాదుమతంబె యు♦ క్తమగుఁజుమ్ము॥ ౪౦౯

కం॥ అనుచుంబల్కెడు చార్వా। కుని నవలోకించి యోగి ♦ కుం
జరుఁడీరీ। తిని బల్కె నెల్లరును విన। ఘనమగు సద్యుక్తివటులఁ♦
గాఁదానచటన్॥ ౪౧౦

సీ॥ శ్రుతిబాహ్యమగు నీదు ♦ మతమట్లుగావున; వినుమీవు నా
మతం ♦ బును దగుగతిఁ। బరమాత్మ నాఁగఁదె ♦ ల్పబఁడు
జీవుఁడు దేహ; ముఖ్యంబుల విభేద♦ముంగను నెడ। నాతండె సర్వ
భూ ♦ తాంతఃకరణ సాక్షి; యై యొప్పి కూటస్థుఁ ♦ డనఁగఁ
బరఁగు। నంతఃకరణవృత్తి ♦ యందుఁగూటస్థుని; దగు భాసమే
జీవుఁ ♦ డన నెసఁగు।

గీ॥ నెప్పుడంతఃకరణవృత్తి ♦ యెంతయునువి। శుద్ధమై లింగదేహం
బు ♦ సోలఁజేయు। నపుడె జీవత్వవిభ్రాంతి ♦ పోని జీవు। నక
గునని తెల్పు నెల్లనా ♦ మ్నాయములిల॥ ౪౧౧

గీ॥ దేహపాతమున నె విము ♦ క్తియగు ననెడు। నీదునుడియప్రమాణమహా ♦ వేదమువచి। యించె జ్ఞానంబున నెముక్తి ♦ యంచుఁగాన। నతఁడుయత్నింపవలయు జ్ఞా ♦ నంబునంద॥ ౪౧౨

సీ॥ జ్ఞానాగ్ని యెవ్వారి ♦ కర్మంబులను నెల్ల; దహియించునో సనా
తనమయితగు। బ్రహ్మంబు వేగ వా ♦ రలు చేరుదురటన్న;
నుడియమానంబంచు ♦ నుడివెదేని। నీనుడిమాత్రమె ♦ న్నిక
నెట్టులందెవు? ; మిగులఁగుచ్ఛితమవఁ ♦ దగునుగావె। యగ్ని చే
స్థూలదే ♦ హము దగ్ధమైనను; జీవుండు లింగ వి♦ శిష్టుఁడగుచు

గీ॥ నరుగుఁ బరలోకమును గూర్చి ♦ యరయమాన। ముగఁదన
రెడి జ్యోతిష్టోమ ♦ ముఖ్యవాక్య। గణముచట జీవుఁ డేగుఁదా♦
గడ్డిజలగ। పగిది నింకొక మెయిశంచుఁ ♦ బలికె శ్రుతియొ॥

ఉ॥ వానికి నైనుతాదులగు ♦ వారలు శ్రాద్ధముఖార్హ కృత్యసం।
తానమొనర్పఁ గావలయు ♦ దారుణమై తగు ప్రేతతత్వడం।
గానురుపుణ్యలోకములఁ ♦ గాంచఁగఁ బిండములన్వయాదిని।
ర్వాణమునందనీదగుఁ బు ♦ రాణములందిటు తెల్పఁగాఁబడెన్॥

గీ॥ అక్కతంబునఁ బదునేడు ♦ నంశములనె। సంగులింగతనువుతో
వి ♦ హంగమట్లు। చనును జీవుండు పరలోక ♦ మునకటంచు।
రూఢిగాఁ దెల్పఁబడెఁగాన ♦ మూఢ! చనుము॥ ४०६

చం॥ యమివరుఁడిట్టులాడవిని ♦ యాతఁడు వేసము బాసనంత వే।
గముగఁ బరిత్యజించి యవి ♦ ఖండదయాంతరుఁడైన యగ్గురూ।
త్తమునిపదద్వయంబునకుఁ ♦ దానురుభక్తిని మ్రొక్కితత్సుకో।
శముల భరమ్ము మోసెడుల ♦ సన్మతి రాజిలెనంతనుండియున్॥

సౌగతునితోడి వాగ్వాదము.

గీ॥ అంత బలిసిన మేనితో ♦ వింతదోఁప। సౌగతుండొక్కఁడయ్యతి
సత్తముకడ। కగుగుదెంచి ప్రణామమ్ము ♦ లాచరించి। పలికె
నెల్లరు వినఁగని ♦ ప్పగిది నపుడు॥ ४०८

చం॥ యమివర! మాధభావమున ♦ నక్కట! యాజనమెల్లఁగర్మశీ।
లమగుచు నుండెఁ జూడఁగఁ జె ♦ లంగదుభౌతికమైనయాశరీ।
రమునకు స్నానదానముఖ ♦ రంబులచేత విశుద్ధి యెప్పుడు।
న్నిమలుఁడుజీవుఁడో మెయిభ ♦ వింబడుమాత్రినెమర్త్యుఁడోఁజుడీ॥

చం॥ తనువుఁ బోటుంగి పెండియును ♦ ధారణిజీవుఁడుపుట్టు దారుణం।
బున ననికొందఱందు రతి ♦ మూఢులు వారు ధనంబనంగ మే
దినిఁ దనుముఖ్యజంబగున ♦ దృష్టము చే నొగిలభ్యమానుగా।
వునబుణభీతిఁడెందమునఁ ♦ బొందఁగనక్కర లేద యెరికిన్॥

కం॥ తనుహానికలుగనవల। క్షణమైననులేదు బుణము ♦ నలిపియు
నాజ్యం। బునుకో లవలయున నెడువ। చన మేమానమగుఁజుమ్ము
సంయమివర్యా॥ ४२०

ఉ॥ కావున మేనిఁ బెంచికొనఁ ♦ గావలయుంజుమీ నంతతమ్ము మే।
ధావికిలన్ బుణంబున సు ♦ ఖారముగా నఖిలాదనోత్సకుం।

డౌ విమలాత్ముఁ డేసుఖము ♦ నందుసుఖాప్తియె సూవిముక్తినా।
గావిలసిల్లుఁగావున సు ♦ ఖంబును బొందునరుండె ముక్తుఁడౌ॥
మ॥ అనుచుం బల్కెడు సౌగతుంగని యతీ ♦ శాగ్రేణ్యుఁ డిరీతిఁ బ।
ల్కెను నీవాడినదెల్ల వ్యర్థమను న ♦ క్కీలంబునౌ ధాత్రిఁ జే।
సినదౌ కర్మఫలంబునంద నిగమ ♦ స్మృత్యాదులంబోక్తమ।
య్యెనిరూఢింబరలోకయానముఖమా ♦ యీదేహభృత్పాళికిన్॥
గీ॥ కాన ఋణముఖ్యములఁ జేయు ♦ వానికి జన। నము మరల ధాత్రినగుట ని ♦ క్కము దురిత పిహితమయినయట్టియజ్ఞాన ♦ మతినొగివిడి। నిలుము సత్పథమునననఁ ♦ బలుకునతఁడు॥ ౪౨౩
సీ॥ మునుసుగతుండను ♦ మునివర్యుఁడిలనెల్లఁ; గనుఁగొని మిగుల న♦క్క జమునంది। జగమునకెల్లలో♦సత్త్వంబుఁ జింతించి; ప్రాణిసేవాతత్ప ♦ రత్వమూని। ధర్మంబులందు ను ♦ త్తమ ధర్మ మననొప్పుఁ; జాముమ్మ ప్రాణ్యవిహింస ♦ నమ్మనంగ। నట్టిధర్మంబుఁ జే ♦ పట్టి కపాలవి; వర్తనంబునఁ దగ ♦ వఱలెదేని।
గీ॥ నొగివిముక్తుఁడవగుదంచు ♦ నురుకృపనుప దేశ। మొనరించె నాకు న ♦ దిమొదలుగను। నమ్మహాత్ముని యానతి ♦ రమ్మనఁ గొని। దేహులందెల్లఁ గరుణ వ ♦ ర్తింతు నెపుడు॥ ౪౨౪
చం॥ అరయనహింసకన్న ఘన ♦ మైనసుధర్మము లేమిఁ జేసి యీ।
ధరణిని నెల్లవారికి స♦ తమ్మను నాదగు నీమతంబె సా।
దరముగ నూనఁగాఁదగుఁ డి ♦ దండివరేణ్య! యటాటనీవు స।
త్వరముగ దీనినూనికడు ♦ ధన్యతనందుము శిష్యపాళితోన్॥ ౪౨౫
కం॥ ఇటులా సౌగతుఁడు వచిం। చుట వినిసంయమివరుండు ♦ చోద్యంబుగ నం। తట నాస్య మెఱుపుఁగన పి। స్ఫుటముగ వచియించె నిటుకు ♦ బుద్ధివిడంగన్॥ ౪౨౬
ఉ॥ పేర్మిలకు మూఢ! సౌగత! ధ♦రిత్రిని ధర్మమెంబానహింసకే వే।
దాలివచించె "జన్మముల ♦ నౌపశుహింస సుధర్మ" మంచు నె।
చ్చోలలి సోమముఖ్య సవ ♦ నావళిలోఁ బశుహింసనాకడం।
బీలలివేదవాగ్గతుల ♦ కేయగు నొడ్లనవేష్ణులిమ్మహిన్॥ ౪౨౭

మ॥ శ్రుతినిందాపరులై సదాచరణ సం♦శూన్యాత్ములై వారలీ
క్షితిఁ బాషండులనంబరంగెదరు ల ♦ క్షింపంగ వారెల్ల స
త్క్షితిదేవోద్భవులయ్యు నన్నరకముం ♦ జెందంగ లారజ్జజ
క్షితి దాకన్వసియింతురందని మను ♦ త్సూత్రభర్తమున్నాఁడు చేఁ?॥

గీ॥ కాన బ్రాహ్మణ ముఖ్యంబు ♦ లైన వర్ణ । ములకు నెల్లను నా
మ్నాయ ♦ ముఖ్యములని। రూపితంబగు నాచార ♦ మే పరమ
సు। మానమధముండగును నది ♦ లేని నరుఁడు॥ ౪౨౯

కం॥ యతివరుఁ డిది విని యాసా। గతుఁ డభిమానముఁ దొఱంగి♦ కడు
భక్తి యతీ। శితకేళిఁ గీకరముఁ దచ్చి। వ్వ్రతతి సేవించుచుండె ♦
నది మొదలుగఁ దాన్॥ ౪౩౦

క్షపణకునితోడి జైనమత ఖండనము.

గీ॥ గోచి మాత్రంబు దాలిచి ♦ గోల యంత్ర। మొక్క కేలను
బూని వే ♦ ఱొక్క చేతి। చేఁ దురీయంత్రముఁ గొనియ ♦ చ్చెరు
వుగ నొకఁ। క్షపణకుండంత వచ్చి శం ♦ కరయమికనె॥ ౪౩౧

సీ॥ యమివర్య! వినుము చి♦త్రముగ నై పరమశోభ; నమునై యెసం
గెదు ♦ నాదుమతముఁ। బూర్ణసమయనామ ♦ మున నొప్పునే
నీసు; యంత్రంబులను సమ ♦ యప్రవర్తకుండయి క్రాలుమా♦
ర్తాండుని బంధించి; కాలమొఱఁగి ముజ్జ♦గంబువందు। శుభము
నశుభము విస్ఫుటముగాఁ దెల్పెదఁ; గాలంబు దైవమై ♦ క్రాలు
నాకుఁ।

గీ॥ జాలఁ డీశుండు నాదు ప ♦ క్షంబు నొంప। ననవుడు యతీంద్రుఁ
డాతని♦గనిత గవచి।యించితి వ వైనని మఁ జరీ ♦ క్షింపవలయు।
నంతవఱకిట నుండుమీ ♦ వనివచించె॥ ౪౩౨

కం॥ దానికి క్షపణకుఁ డునునటు। లేనిలిచెదనిచట సంయ♦ మీశ్వ
ర! మీఁద। నానతినని యంగీకృతి। నూని యతీశాంతికమున ♦
నుండెనయమునన్॥

సీ॥ మెయి యెల్లఁ గడుమల ♦ మయమౌచుఁ దోఁపఁ గా; పీనమాత్ర
ముఁ దాల్చి♦జైనుఁడంత। శూన్యలాంఛనుఁడును ♦ శూన్యపుంద్ర

కుఁడునై; బిందుపుండ్రముఁనాస్య ♦ మందుఁ బూని। చూచు నెల్ల
రకుఁబి ♦ శౌచమట్లరుభీతి; గొలుపుచు శిష్యులఁ ♦ గలిసినతత।
గర్హితకర్ముఁడై ♦ "యర్హాన్నము" యటంచు; బిగ్గరగాఁగడు ♦
నుగ్గడించు॥

గీ॥ చనుయతీశ్వరునంతిక ♦ మునకువచ్చి। యెదుటనిలఁబడి ప్రణ
తులఁ ♦ బొదలఁ జేసి। యతికులవరేణ్య! వినుము మా ♦ మతవిధంబు।
ననుచునీరీతి నెల్లరు ♦ వినఁగఁ బలికె॥ ౪౩౪

సీ॥ జీవాత్మతనుజన ♦ దేవుండె సకలదే; హులడెందములయందు ♦
నొప్పుముక్తి యుండయి యతఁడు ము ♦ క్తుండగు జ్ఞానమా; త్రి
ముచేత దేహాప ♦ తమగుపిదప। జీవుండు శుద్ధుఁడై ♦ చెఁగు
నెప్పుడుదేహ; మనమలపిండమా ♦ నట్టిమేను। స్నానాది
కృత్యసం ♦ తానంబు చేనెప్పు; డునువిశుద్ధినిగాంచ ♦ దునిజ
ముగను।

గీ॥ గానస్నానాదికముఁజేయఁ ♦ గాఁదగదిల। నించుకయుసార్థకత
లేమి? నేటికేని। ననుచు నాజైనుఁడు వచింప ♦ నాలకించి। పలికె
శంకరసంయమి ♦ ప్రవరుఁడిట్లు॥ ౪౩౫

మ॥ కుమతీ జైన! యసంగతంబులుత్వదుం ♦ క్తుల్ సుమ్ము స్థూలంబుసూ
క్ష్మమునుం గారణ నామకంబునునసం ♦ గానంగములున్మాఁదుని।
క్రమొగా జీవునకుండెడి న్గ్రమముగాఁ ♦ గాంచున్నయంబెప్డుదే।
హములీమూఁడును నస్సెజీవుఁడగుని ♦ త్యానంద చిద్రూపుఁడై॥

గీ॥ ఈశ్వరునికంటె భిన్నుఁడ ♦ నేననుమతి। యేయవిద్యయగు
న్బద్ధుఁ ♦ జేయునదియె। యదితొలఁగ ముక్తియొదవు శ్రే ♦
యమిటుదుర్లభమగుఁ గావునఁదీరదం ♦ గము పదుట నె॥ ౪౩౬

మ॥ యమివర్యుండిటువల్కనానుడులఁదా ♦ నాలించివేశిష్యసం।
ఘముతో బాసను వేసముందొలఁగిరా ♦ గత్యాగముంజేసిని।
త్యమునుం దేశికసంచయంబునకు థా ♦ న్యాకర్షణం బజ్ఞపా।
దముఖానుజ్ఞఁదదాదిజైనుఁడు వణి ♦ గ్ధర్ముండునై చేసెదుః॥

శబలుండను బౌద్ధునితోడి వాదము.

కం॥ అంతట నయ్యమివర్యుని। చెంతకు శబలుఁడను పేర ♦ జెలఁగెడు భౌద్ధుం।డంతే వాసియుతుండయి। యెంతయు వేగముగవచ్చి ♦ యీగతిఁబలికెన్॥

సీ॥ యమివర్య! నీకుబో♦ధమునిరర్థంబగు; మనుజశృంగముతోడ ♦ మహినభేద। మెన్నఁగాసామ్యంబు ♦ నెనయును సర్వోత్త; ముఁడవేటికిటు పల్కు ♦ త్తుఁడవయితివి?। చూడఁబహుఫలంబు♦ వీడికానఁగరాని; ఫలముఁగోరెదవునీ ♦ విలనుదృష్ట। విద్రోహి వై కట! ♦ వెలయదు సూపరో; క్షమున ఫలంబులే♦ శమును నీకు।

ఆ॥ వె॥ నరయశూన్యమైన ♦ యట్టి పరోక్షంబు। ఫలముకోఱకుఁ గాదు ♦ తలఁపనీదు। మతమిదెన్నజీవ ♦ యుతముగామినిరర్థ కమ్మెయగు నిదియెని♦ జమ్ముసుమ్ము॥ ౨౨౦

ఉ॥ నాదుమతంబునందున స ♦ నాతనుఁడే కుఁడునయ్యు నాత్మచిత్తాదులకెల్లఁ బ్రేరకత ♦ నందు ననేకుఁడుఁజేతనుండునై। తాఁదనరారు, ద్వైతరహి ♦ తత్వమున న్సుఖరూపియుంబరా। మోదుఁడు శాశ్వతుండుఁబరి ♦పూర్ణుఁడునై కడునిత్యముక్తుఁడై॥

గీ॥ నేనె కర్తను భోక్తను ♦ నేనె; నేనె। గాపరానందమయుఁడనై ♦ గ్రాలుదు; నని। తలఁచుచు నభీష్టమెసఁగునం ♦ తకుఁదనువులు। నాడుచు విముక్తుఁడగును దే♦హంబుఁదొఱఁగి॥ ౨౨౨

కం॥ అనుచాశబలాఖ్యుఁడువ। ల్కిన విని సంయమివరుండు ♦ లేనగవుననా। ననమలరఁ బలికెనపుడా। తనితో నీతీరుగాను ♦ తంబగు ఫణితిన్॥ ౨౨౩

గీ॥ సత్యశౌచపరుండునై ♦నిత్యమెవఁడు। దేవతాతిథివ్రాజ భ ♦ క్తి మెఱుసల్పు। నతఁడు విధిలోకమునకేగి ♦ యటవసించుఁ। బదునలుగు రింద్రులుండెడు ♦ వఱకుఁజుమ్ము॥ ౨౨౪

శా॥ దేవప్రీతిదమై శతంబెలఁగుజ్యో ♦ తిష్టోమముం జేయుభూ। దేవుండందును నాకలోకమును దృ ♦ ప్తిన్బౌండరీకంబునా।

గావిశ్వంబున ఖ్యాతినింగనినయా • గమ్మోందగంజేయుచో।
దావిభ్రాజిత సత్యలోకమునకు • ద్వ్యద్రీతిగా నేగనా॥ ౪౪౫
కం॥ స్ఫురదురుభక్తిని ధరలో।నరుఁడేయేవేల్పుఁగొల్చు • నయము
మెయిందా। దురితములఁ దొలఁగి యా-యా। సురవర్యునిలోక
మునకు • సొంపుగనరుగున్॥ ౪౪౬
శా॥ ఏయేభక్తుఁడు శ్రద్ధతోనెసఁగియే • యేవేల్పునర్చింప నెం।
తోయుక్తంబుగఁగోరు నిర్మలహృద • ర్ణోజంబు నంజూడనే।
నాయాభక్తునకుంబొనర్తునచలం • బైరాలఁగా శ్రద్ధఁజా।
మ్నాయా వేలుపునందు నిక్కముగ జా • ద్యంబెల్లహానింగనన్
కం॥ ఇవిమున్నుగ నెసఁగెడు వచ। నవితతినింజేసి జీవు • నకుఁ బర
లోకా। ప్తి వఱలుఁగావునరాదు త। నువువడుటనె మోక్షమగు
జ • నుమ్మ త్తతికిన్ ౪౪౮
సీ॥ తనయందునఖిల భూ • తములఁదన్నఖిలభూ; తములయందున
నార • తంబుఁగనుట। నేపరబ్రహ్మంబు • నొప్పుఁబొందనరుండు;
గాని యొండొక్క మా • ర్గమునఁజెందఁ। గానోపఁడనుటాది•
గానొప్పుశ్రుతివచో; నికరంబుజ్ఞానంబు • లేకముక్తిఁ। గాంచ
రాదంచువ• చించెఁగావునఁగల్పి; తమగుజీవతనుస•త్వరమెవిడి।
గీ॥ తన్నుఁబరమాత్మఁగ నెఱింగి • ధాత్రిలోన। సచ్చిదానందతఁ
గడు నె • సఁగుట ముక్తి। యగుచు గావునమూఢత • నొగిఁ
దొలంగి । నిత్యముక్తుండవగుచును • నీవెసఁగుము॥ ౪౪౯
కం॥ తగసంయమివరుఁడిటు వ। ల్కఁగ నాశబలాఖ్యుఁడువిన• కడు
భక్తియొల। ర్పఁగగురునకెఱఁగితద్వశ। మునగిరచెదువంది వేమ•
ముంబూనె వెసన్॥ ౪౫౦

మల్లపురంబున మల్లారిభక్తుల మల్లించుట

చం॥ యమివరుఁడంత శిష్యయుతుఁ • డైచనిమల్లపురంబుఁజేరివా।
సమునటనిర్వదొక్క దివ • సంబుల దాఁక నొనర్చియందువా।
సముగలపాఱులంగని ప్రి • శస్తపువేరువనీరొనర్చుకృ।
త్యముఁదగఁదెల్పుఁడంచడుగ•నండఱుమొక్కివచించిరిట్లనన్॥

సీ॥ యతివర్యమల్లాఖ్యుఁ ♦ డగు దైత్యుమడియించి; మల్లారినాఁబ
ర ♦ మపురుషుఁడీల। నెనసెఁబ్రసిద్ధి నే ♦ మెల్లరమవ్వేల్పు; నను
దినంబునుభక్తి ♦ దనరఁబూజ। నొనరించియతనివా ♦ హన
మైనశ్వానంబు; యొక్క వేసముబూన ♦ నూనికంఠ। ముల
యందు గవ్వపే ♦ రులఁదాల్చి నిశ్శంక; మూఁడువేళలనిత్య ♦ ము
నువిభుఁడగు।

గీ॥ నట్టి మల్లారినాట్యవా ♦ ద్యాదికముల। చేఁబ్రిసన్నునిగానొన ♦ ర్చి
తదనుగ్రహంబుచే మించిదురితసం ♦ ఘంబుఁద్రుంచి। యిటని
వాసమొనర్తు మ ♦ హీనరక్తి॥ ౪౫౩

చం॥ అనిశముఁ దత్కటాక్ష జని ♦ తామితమోదసుధాపయోధిలో
మునుఁగుచునీజగంబఖిల ♦ మున్విలసిల్లుఁదదీయకుక్షినం।
చునుమదినెప్పుడూఁదలఁచు ♦ చున్సుఖవాంఛఁదొఱఁగియుందుమే
మనఘ! వచించెవేదమఖి ♦ లాత్మత నీతనికొక్కకుక్కరుల్॥

గీ॥ కానసీరునువేదోక్త ♦ మైనయట్టి। యీసదాచారముసశిష్యు ♦ త్రై
సతమ్ముఁ। గైకొనుఁడోసంగెదముమంచి ♦ గవ్వపేరు। లనొగి
వానినిదాలిచి ♦ కనుఁడుముక్తి॥ ౪౫౪

కం॥ అనుచప్పుర నిలయులువ। ల్కిన పల్కుల నాలకించి ♦ లేనగ
వాస్యం। బునఁజెలఁగ నార్యపాదుం। డనియెవ్వారలగుఱించి ♦
యత్తఱినిట్లుల్॥ ౪౫౫

సీ॥ ఒక్కండు నద్వితీ ♦ యుఁడుసర్వసాక్షియు; నిఖిలకారణుఁడునై ♦
నెగడుఁదాఁబ। రేశుఁడంచునువచియించె ♦ "సదాదిక;" శ్రుతి
వచోనిచయము ♦ చ్చతరరీతి। నట్టిపరబ్రహ్మ ♦ మఖిలవిశ్వమునుని;
జేచ్ఛానురూపమై ♦ యెసఁగుప్రకృతి। చేసృజించెను విరిం ♦ చి
హరిరుద్రాఖ్యులా; ప్రకృతిగర్భమున సం ♦ భవమునంది।

గీ॥ సృష్టిముఖకర్తలైరింకఁ ద్రిదశులన్యు। లనఁగఁదత్తద్గుణానుకూ ♦
ల్యమునఁదత్తదంశజులై యొకానురనెడు ప్ర ♦ ఖ్యాతివేద। వచన
సంసిద్ధమగుచును ♦ వఱలుకతన॥ ౪౫౬

చం॥ కలరెటనేనియు. న్విలయ ♦ కారణమానెడ వీరభద్రము॥

ఖ్యులు షలుమంది రౌద్రిమయి ♦ యొప్పెడునంశమునందుఁ బుట్టినా
రలు మహి వార్నిందఱుఁ ది ♦ రంబగురీతి నెఱుఁగము క్తితోఁ
జెలఁగెడు నంచనంజనదు ♦ జీవశివైక్యమె ముక్తి యం టచేన్ ౭౫౭
సీ॥ శ్వానవాహారూఢుఁ ♦ డైన మల్లారి సాఁ; బడు వేల్పు రుద్రాంశ ♦
భవుఁడు శ్రుతిస మీరితుండౌటచే ♦ ధారుణిఁ దన్మతఁ; బూన
సౌన నెడు మీ ♦ దైన నుడియు మంచిదిగాఁ దోఁప ♦ దెంచ
నేకాదశ; రుద్రసంస్తుతి నోన ♦ ర్చుటకుపక్రమించెడు నమ
కమ ♦ దెంచె నా మల్లారి; "శ్వపతిభ్య" యను నెడ ♦ వఱలు బహుత
గీ॥ రుద్రబాహుళ్యతం జేసి ♦ ప్రోక్తమయ్యెఁ బూర్వవాక్యంబు
నందునఁ ♦ బర్వు "శ్వభ్య" యనెడు నుడియందుఁ దద్వాహ ♦
ననతికలద టన్న నద్దియు నైన గ్రా ♦ హ్యంబు గాదు॥
సీ॥ రుద్రులకెల్లని ♦ రూఢంబుగా జగ; ద్వ్యాపకత్వంబు తా ♦
వఱలుకొలకు గ్రాలెనా వేదవా ♦ క్యముసుండ దెట్టులా; ననిన
"నమశ్శ్వభ్య" ♦ యనఁగ శ్వాంత రగతు లైయొప్పరు ♦ ద్ర
ప్రఖ్యులకు నమ; స్కారమటంచును ♦ శ్వపతులనఁగ శ్వామ
శబలముఖ్యు ♦ లైన వైవస్వత; వంశసంభవులును ♦ శ్వానవిప్ర
గీ॥ మాత్రమాంసాదులును శ్వమా ♦ సాశనులగు సట్టి చండా
లుగనగుదు ♦ రట్టివారి దెందముల నొప్పు రుద్రుల ♦ కందఱకు
న మస్కృతి యటంచు నర్థమా ♦ మ్నాయమునకు
కం॥ వేనిందాఁకి నచోమ్నాతా మ్నాయము విప్రులకు నీరి ♦ తంబయ్యెనో
యా శ్వానముల వేషముఖముల నూనుటచే మిగులదోష ♦
మూర్వరఁగాదే? ॥ ౭౬౦
చం॥ ఇటులఁగుల ప్రవృత్తిని మ ♦ హీతలమందు శ్వవేషముఖ్యమూ
నుటయును నిత్యముఖ్యముల ♦ నుత్యసుకృత్యములందొఱంగియుం
డుటయును మూఁడు వేళలఁగ ♦ మంగడు నాట్యసుసక్తితో మెలం
గుటయును నెల్ల మీఁకతల ♦ గుంజుఁడి బ్రాహ్మ్య ఘాతుకంబులై
ఆ॥వె॥ కాననిట్టి మీముఖంబులఁ గాంచుచో భానుఁగనుట సెప్పఁ ♦
బడియె శాస్త్రమందు జగతిమాన ♦ మందుచే కర్తవ్య మగు

బుధులకు నిక్క ♦ ముగనుజుండు॥ ౭౬౩

మ॥ యమివర్యుండిటుపల్క-సానుదులఁదా♦మాలించి వేశ్రుత్తమూ।
లముతొావృక్షములట్లు భూధవుని మోాఁ ♦ లాదప్పఁగావించిన।
ట్టి మనుష్యావళిపోల్కి నమ్రహితదం ♦ డిశ్రేష్ఠపాదాబ్జమూ।
లము నందుంబడిరెల్లరుం గరుణ్రగా♦లన్ప్రోవుఁడంచాడుచున్॥

కం॥ కరుణాయుతుఁడై శంకర । గురుఁడవ్వారిఁగని 'నిలుఁడు♦ కుం
దకుఁ'డని వే। పరిశుద్ధులఁ జేయుటకిడె। సరసిజపాదాది శిష్య♦
చయమున కానన్॥ ౭౬౪

సీ॥ అంతటఁబద్మపా♦దాది శిష్యులుదేశి; కాజ్ఞచేవారల♦కంతఅకుశి।
రోముండనము నబ్ధి ♦ గామినియందయు; తస్నానములును
నం♦తనొాగిమృత్స్న। చేముండనము మృత్తు♦చే వెండియునుశత;
స్నానమ్ములునిఁక నా♦మ్నాయవిహిత। మగునట్టిరీతిఁ బ్రా ♦
యశ్చిత్తముఁదగఁజే; యించి బ్రాహ్మణ్యాద్య ♦ వెనయఁజేసి।

గీ॥ రంతగురునకుఁ గడువిన ♦ యముఁనవారు । నెఱఁగి సచ్ఛిష్య
భావంబు ♦ నెనసిశౌచ। ముఖనిరతిఁ బంచపూజాభి ♦ ముఖత
వేడ। సక్తి గురుదయ ముక్తిభా ♦ జనతగనిరి ॥ ౭౬౫

మరుంధాపురము సేరి విష్వక్సేన భక్తులకు సద్బోధ కావించుట

గీ॥ అంతనటనుండి పశ్చిమా♦ధ్వానుగామి। యై యతీంద్రుండుసేరె
థ♦కాద్యవాద్య। కలితకరులును జితప్రవా♦ గ్గలితపద్య।లైన
శిష్యులతో మరుం♦ధాఖ్యపురము॥ ౭౬౬

సీ॥ ఆపురినున్న తం♦త్రైన విష్వక్సేన; గోపుర మొకఁడె సం♦గులలి
తమయి। దానికి ముంగలఁ♦దనరు నెంతయునువి; శాలమాచును
ప్రపా♦శాలయందు।యతివరుండంతర్గృ♦హాదికల్పనమునొ;నర్చి
సద్దర్భాస ♦ నస్థుఁడై మ। నోన్మనీ నామకాం♦ గుష్ఠమాత్రసు
లక్ష్యుఁ; బూర్ణమండల సుహా♦పుఁబరమాత్ముఁ ।

గీ॥ గాంచిపీయూషబిందుసం♦ఘాతపాన। తృప్తమతిమాచు వెండి
యు♦దివ్యకుండ।లినొాగి నాధారమును జేర్చి ♦ ఘనుఁదదీశు।
గణపతినుతించి యుండెను ♦ ఖంబుగనట॥ ౭౬౭

మ॥ శమిలోకేశ్వరుఁ జేరి పల్కెనిటు విష్వక్సేనభక్తుల్భుజా ।
గ్రములన్ శంఖరథాంగచిహ్నములె సంగన్నొమ్ములం దూర్ధ్వపుం ।
డ్రములొప్పన్ గరపాళిఁ దోత్రమును దండంబు న్విరాజిల్లనా ।
సమునాయూరనొనర్చువారలు నమస్సంఘంబు ముందొప్పఁగన్ ॥

మ॥ వసుధన్మాదుమతం బెమంచి వగు విష్వక్సేనుఁడే దైవమా ।
ట సతమ్మాతఁడు విష్ణులోకమున దండస్వామియై యాన్నట్టివే ।
ల్పు సమీచీనపుభక్తిఁ గొల్పుమనుమనల్పుండౌయమ్ముండించు కే
ని సెదం బెట్టఁగ జాలఁడెప్పుడును దండిశ్రేణిశీర్షోన్మణీ ॥

కం॥ మేచువశమమ్మువిష్వ । క్సేనుఁడు వైకుంఠమునకుఁ జేర్పఁగ భట
సం । తానమున కానిదుదం । డీనా ! చేర్చెదరువారు నెంతయుఁ
గరుణన్ ॥

కం॥ కానీన్మనుమవిష్వ । క్సేనుని చిహ్నములనిఁకనొ గిన్భక్తిమెయిం ।
బూనిభజింపుఁడు మోక్ష । వ్మానిజముగఁ గరతలస్థి తామలక
మటుల్ ॥ ౮౭౧

సీ॥ అననిట్లు పల్కిన యత్యతినేతవారితో; మహీమీదను మలస
మంజసము లెయగు నేకతంబున ననినవిష్వక్సేనుఁ; దనకు మాధ
వుని భక్తుఁ డంచునుడువఁ । బడెనట్లె శ్రీహరిభక్తులుఁగలరు వై;
కుంఠంబునందుఁ బెక్కురు తలంపఁ । దద్భక్తులును మహిఁ దద్భ
క్తులకుఁ బూజ్యులను ననుజ్ఞామాత్రమున నెవారి ।

గీ॥ కెల్లస్వాతంత్ర్యముగ మాన మొసఁగమిని బా । సఁగునెటులఁ
బూజ్యభావంబు సగుణుఁడగుట । హరియెతల్లోకజిగమిషు లగు
జనులకు । పాస్యుఁడు విముక్తిదుఁడుఁ బరం పరతనతఁడు ॥ ౮౭౨

ఉ॥ పాయనిభక్తిఁ డెందమునఁ బ్రీత్యగభిన్ననిఁగాన తమ్మనా ।
రాయణు నొక్కనిం బరుఁ దిరంబుగ ధ్యానమొనర్చునట్టి స ।
ద్ధీయుతుఁ డందుముక్తిసుదతీపరిరంభణకార్యమందునా ।
రాయణుఁ డేమతండయి కరమ్ము రహించు నసంశయమ్ముగన్ ॥

గీ॥ కానమీరలు వేగ మోక్షంబునందఁ । దలఁతురేని వఖండునద్వ
యుని నిద్దు । రువరశాస్త్రోపదేశంబున విపులముగ । నెదనుధ్యా

నింపుఁడొగిముక్తి♦నెనయఁగలరు॥ ౪౭౪

మ॥ అనుచుం బల్కి-న సంయమీశ్వరుని వ్యా♦ హారంబు నాలించి వెం।
ట నె వారెల్లరుఁ జిన్నలందొఱఁగి గా♦ఢంబైన భక్తిన్యతీ ।
శునకున్మ్రొక్కి- తదీయమైన దయ సం♦శుద్ధాత్మవిజ్ఞానముం।
గనియొప్పారిరి సాధువృత్తినిగమో♦క్తస్వచ్ఛకర్మేచ్ఛులై॥

క్రౌంచాదిమన్మథభక్తులఁ బంచపూజనపరుల నొనర్చుట.

కం॥ అంతట నాసంయమివరు। చెంతకు మదను నెడభక్తిఁ ♦ జెలఁ
గెడువార। ల్వంతమున వచ్చి వందన। సంతతిఁ గావించి ముదమె♦
సంగ ననిరిటుల్॥ ౪౭౬

చం॥ యతివర! మామతంబు వినుఁ♦డద్భుతమానిది సర్వచిత్తసం।
గతుఁడను సర్గవృద్ధిలయ♦కర్త యుఁగామితదుండు సర్వస।
మ్మతుఁడను నెట్టి నెల్లరకు ♦ మన్మథుఁడే యనిశమ్ము సేవనీ।
యతముఁడుఁజుండతంజెపర♦మాత్ముఁడు మోక్షమొసంగు నాతఁడే॥

గీ॥ హృదయసంస్థితవర్తులా ♦ కృతివిభూష। ణద్వయము చేతనొగిన
ధీ♦నముగ జగముఁ। జేసికొనఁగ సుదతులద♦ర్శించుటను స్పృ।
శించుటను సౌఖ్యమొదవుల♦భించుముక్తి॥ ౪౭౭

కం॥ కావున నీరును మదనుని। దావిపులోత్సవమునందు ♦ నంచిత
తచ్చి। హ్నవళిఁ దాలిచి సౌఖ్యము। తో వెలసి విముక్తిఁ గనుఁడు♦
తోడఁగడంక॥ ౪౭౮

చం॥ అనవుడుఁ బల్కి-నయ్యతికి♦ లాగ్రణి యిట్లిటు లప్రమాణరీ।
తినుడువఁ బోకుఁడీ ఁకను ♦ తింపబడెన్జగదాఘసృష్టిపా।
లనలయకార్యరాజికి జ ♦ లప్రభవోద్భవవిష్ణురుద్రులే।
యనిశముఁ గర్తలంచు నెటు♦ లాజనురాదులకర్తకాముఁడౌ? ॥

చం॥ సుమశరుఁడన్న విష్ణునకు♦ సూనుఁడె కావునఁ బాలనాధికా।
రము సతతమ్ము నాతనికి ♦ రాజిలునంచు వచింపఁ జెల్లద।
ర్యమునిమహాత్తరప్రభత ♦ దాత్మజుఁడౌ శనియుం దెసంగునే?
సమధికమైన తండ్రిదగు♦శక్తి తనూజునకున్నె? చూడఁగన్॥ ౪౮౧

మ॥ అవనీమండలిఁ గామినీప్రకర♦వశ్యంబుండగన్నల్పఁ జా।

లువసంతోత్సవకాలసంభృతఘనా♦లోకాఢ్యభూషాళిఁదా।
ల్పవలెంజూ"మ్మనఁజెల్లదంగనలలో ♦ లత్వంబుతత్సంగిమా।
నవసంగంబునుగూడ దూరముగసం♦త్యాజ్యంబులౌనంటచేన్॥
సీ॥ శివఫాలవహ్నిభ♦స్మీభూతుఁడైనట్టి; యతనుఁడేగతిని ని♦ర్వృతిని
గూర్చుఁద్రిపురాంతకునిరతీ♦దేవి వేఁడఁగఁదద్వ; రంబుననొకమా
ద్రి♦రాణనందినట్టిప్రద్యుమ్నున♦కమరునే తెఱఁగున; సృష్ట్యా
దికర్తృత♦చేఁజెలఁగుట। మీఁదుమతంబెన్నఁ ♦ గాదుష్టమగును
బ్ర;త్యహాదికివిరుద్ధ♦మగుటఁజేసి।
గీ॥ యనుచుమునివర్యుఁడు వచింప♦నాలకించి। క్రౌంచవిన్మ్రఖ్యు
లోకఁజిహ్న♦రాజిపీడి। నిగమవిహిత సదాచార ♦ నిరతిఁబెంచి।
పూజనాసక్తినింబొంది♦రాజిలిరిల॥ ౨౮౨

మాగధపురమునఁ గుబేర భక్తుల నద్వైత సక్తుల నొనర్చుట.

గీ॥ అంతనటనుండి శిష్య చ ♦ యంబుతోడ। నుత్తరపు మార్గ
మున యతి ♦ సత్తముండు। వెడలి మాగధ సంజ్ఞచే ♦ వెల
యు పురముఁ। జేరిగుడిసుండె శిష్యసం ♦ సేవితుఁడయి॥ ౨౮౩
మ॥ నవనిధ్యాత్మక హేమతత్పదక సం ♦ తానంబు కంఠంబులం।
దువిరాజిల్లఁ గుబేర ముఖ్యులగు శ్రీ♦దుంగొల్చునేతత్పురీ।
నివసద్బ్రాహ్మణులయ్యుమి ప్రవరుసా ♦ న్నిధ్యప్రదేశంబుఁజే।
రివెసన్వందనములొనర్చి యనిరీ ♦ రీతి న్స్వకోత్కర్షమున్ ॥
చం॥ నిధులకుఁ దొమ్మిదింటికిని ♦ నేతకుబేరుఁడెయాటఁజేసిన।
ర్వధనివరేణ్యులందును గ ♦ రమ్మను నాతఁడెమేటి యట్టివా।
నిధర భజించుమా కొదవ ♦ నేరదురిక్తతయెప్డుఁగాననో।
బుధవరబ్రహ్మరూపమగు♦పూర్ణసుమోదముమా కెసంగెడున్
ఉ॥ కర్మములర్థమూలములు ♦ గావున నర్థపుఁడౌకుబేరునే।
కర్మకులెల్లమంగొలువఁ ♦ గావలయున్నుఁడి ముక్తికాముకా।
నిర్మముఁడున్నతమ్మునత ♦ నిన్భజియించుట మంచిదాతఁడే।
శర్మదమాధనమ్మిడుట ♦ సర్వజగద్విభుఁడున్నుధేంద్రుఁడున్ ॥
కం॥ నిరతముఁ గుబేరసేవా। పరయాయక్షిణియొకర్తు ♦ భాసిలు

సురసుం। దరియనఁగ నాపైఁగొల్చిన। నురుసంపల్లబ్ధికల్గు♦నుర్వి
జనులకున్॥ ౭౮౫

ఉ॥ వారలు మందభాగ్యులు ధృ♦వంబుగ నర్థపుఁడౌ కుబేరునే।
వ్వారు భజింపరన్యసుర♦వారముఁగొల్చుచు ముక్తినందఁగాఁ।
గోరెదరో యనారతము♦క్షోణిని గావున మోక్షకాంక్షులౌ।
మీరుఁగుబేరసేవనమె♦మేలని సల్పుఁడనన్యచిత్తులై॥

మ॥ అనుచున్వారలు వల్కసంయమివరుం♦డాలించి తానిట్లు ప।
ల్కెను మీదామత మప్రమాణమగున♦క్రీణంబు నానోధనం।
బునకున్నేతకుబేరుఁడౌతనోరుఁడౌ♦ప్పంగాత నెవ్వాఁడుతృ।
ప్తిని దానంగనెడి న్నిధిస్థధనరీ♦తిన్గల్గుమోదమ్మొటుల్॥

శా॥ హెచ్చౌగర్వమునూనియుంతునెపుడు♦న్హెచ్చౌధనమ్మున్నవాఁ।
డుచ్చంబౌనధికారమన్యమనుజ♦వ్యూహంబుపైఁజూపుచు।
న్వచ్చున్లోఁదలఁపండు మేలుదొసఁగు♦న్సంపాదనంబందెతా।
నిచ్చన్జొన్పునొసంగఁడర్థులకు సుం♦తేనింగడున్లోభియై॥

శా॥ ఖర్వంజేయు నదీహఁబాపభయముం♦గాంచంగనీదెప్డు నా।
శర్వప్రీతిదమైన భక్తిలవము♦న్సల్పంగనీదర్థమై।
యుర్విన్గ్రాలెడు పెద్దలంగనఁగ నీ♦దూనంగనీధీమని।
న్సర్వజ్ఞేయదకార్య కార్యమతి న♦ప్రఖ్యాతిదార్థంబహో॥

శా॥ కామంబుంగలిగించు రోషమునెసం♦గంజేయు లోభంబును।
న్వ్యామోహంబునుగల్గఁజేయుమదము♦న్మైళంబచేకూర్చునెం।
తోమాత్సర్యముఁగూర్చెడిర్థనమదెం♦దుంగాన సౌఖ్యంబులే।
దేమాత్రంబునునిందనర్థమగుఁజు♦మ్మెన్నం ధనంబిమ్మహిన్॥

గీ॥ ధనమునకు ముక్తికిని జాల♦ దవ్వుగలదు। గావునఁ బ్రియత్న
మున విమో♦క్షమతులకున। నర్థరూపమనందగు♦ నర్థ
ముందొలఁగఁదగు వియోగహీనమూ♦నఁగఁదగునొగి॥

చం॥ తలఁపఁదగు న్ధనమ్మునుస♦తమ్మనసర్థముగా నెదన్ధన।
మ్మలవడినట్టి మానవున♦కాత్మజునుండియునున్భయమ్మఁదాఁ।
గలుగుటఁజేసి సుంతయును♦ఖమ్మునిజమ్ముగదానలేమిని।

స్తులముగుసీసునీతి యెవ♦సుంధర నెల్లవచింపఁగాఁ బడెన్॥ ౭౯౫

గీ॥ ధర్మమైనను నర్థసా♦ధ్యమగునసిన। యెడలనగుఁగాత ధనముఁ
గో♦రెడునరునకు। సేవ్యుఁడుకు బేరుఁడే కాఁడు♦భవ్యపూర్వ। పు
ణ్యమునమర్త్యులకు ధనం♦బుఁగనఁదగుట॥ ౭౯౬

సీ॥ గణ్యుఁడౌ బ్రహ్మహి♦రణ్యగర్భుండనఁ; గేశవుండెసఁగుల♦క్ష్మీ
శుఁడనఁగ। నార్యాపతిహిరణ్య ♦ విర్యుఁడైయొప్పునిం; దుఁడు
హేమశైలగ♦తుఁడయి క్రాలు। నిట్టివారాయక్షు♦రాట్టుడౌధనము
న; నెసఁగెదరనుట నా ♦హాసముగుఁగదు। నీకమీఁదమీఁకుఁబ ♦
లుకఁగాఁజనదుమహా; న్నిందార్థకోక్తుల♦ నెందునేని।

గీ॥ నంకముల నెల్లఁదోఁచఁగిమీ♦రింకనుండి। స్నానసంధ్యాదితత్పరు♦
లైనిరతముఁ। బంచపూజానిరతులరై ♦ యంచితమగు। నట్టియ
ద్వైతవిద్యఁజే♦పట్టిమనుఁడు॥ ౭౯౭

కం॥ అనవినివారగ్గురువ।ర్యునిపాదాంబుపరిభూత♦యుగళమునకుభ।
క్తినెఱఁగిచిహ్నంబులవిడి। తనదరిపంచార్చనాది♦తత్పరులగుచున్॥

ఇంద్రప్రస్థమున నింద్రమతస్థుల సత్పథస్థులఁజేయుట.

ఆ॥ వె॥ అంత శిష్యయుక్తుఁ♦డగుచునింద్రప్రస। మనఁగఁదనరు పు
రికి♦యమివరేణ్యుఁ। డేగనచటనుండు ♦ నింద్రమతస్థుల। య్యాన
ఘుఁజేరి మొక్కి♦యసిరిటులొగి॥ ౭౯౯

శా॥ ఓ సంయమ్యధినాథ! యెల్లరకుసే♦వ్యుండింద్రుఁడేసుమ్మతం।
డేసర్గాదివిధాతధాతయునుల♦క్ష్మీశుండు రుద్రుండునాఁ।
దాసంకాశిలునెపునొక్కరుఁడెత♦త్తచ్ఛబ్దసంవాచ్యుఁడై।
యాసద్వేదమెచెప్పెసర్వదతస♦ర్వాధీశతన్వీనికిన్॥ ౮౦౦

ఉ॥ ఈతనితమ్ముఁడేసుమియ♦మీశ్వర!వామనుఁడాసుధాదివి।
ఖ్యాతసమస్తవస్తునిచ♦యంబునునీతనియింటనెప్ప నీ।
నేతనెవేల్పులెల్లరువి ♦ నీతిభజింతురు నిర్వశేషుఁడౌ।
నీతఁడె యాత్మసర్వమున♦కీతఁడధీనుఁడతీతుఁడంతకున్॥ ౮౦౧

సీ॥ ముక్కధికమైనరుషనరు♦న్ముఖ్యులైన। యతులసాలావృకంబుల♦
కైయొసంగె। యతులకెల్లను శిక్షకుం ♦ డగుటనితఁడె। శ్రేయ

ముంగోరుమీఁకు సం♦సేవ్యుఁడుసుఁడీ॥ ౯౦౨

కం॥ అనుచుంబల్కెఁడునయ్యుం। దుర్గ్రని భక్తులనుఘులయతివి ♦ ధుఁడు
వినియాస్యం । బునలేనగవలరఁగని।ట్లని యెన్వారలగుజించి ♦
యంచితరీతిన్॥ ౯౦౩

సీ॥ ఇందిరీశబ్దంబుర♦హించెఁదానింతయు; బ్రహ్మాదిశబ్దాంత♦రస్థమ
గుచుఁ। గానవౌజగముపా♦దానకారణమింద్రుఁ; డే'యనుమీను
డీ♦యెన్ననప్రి। మాణంబగుటనస ♦ మంజసంబగుసదే; వేత్యా
దివాక్యాళి♦నెద్దినెప్పుఁ। బడియెనోయాపర ♦ బ్రహ్మంబుసత్య
మా;నదియెజగద్ధేతు♦ వదెపరాత్ముఁ ।

గీ॥ డాతఁడిచ్చనుజగముఁజే ♦ యంగఁజేసెఁ। బ్రకృతినానొప్పునది
మహ♦త్ప్రిముఖతత్త్వ। పూర్వకంబుగజగముఁబొ♦ల్పుగనొనర్చె।
నందుఁద్రిగుణాత్మకంబౌన♦హంకృతితగు ॥ ౯౦౪

గీ॥ ఆయహంకారమందుబ్రి♦హ్మహరిరుద్రి। లేర్పడిరివారిలోసృష్టి ♦
నేర్పరించు। బ్రిహ్మవలనఁ గలిగెనింద్ర ♦ పావకాది। సకలనా
కౌకసులదైన ♦ సంభవంబు॥ ౯౦౫

ఉ॥ సృష్టికిఁగర్త యింద్రుఁడని ♦ చెప్పినఁ దక్కినలోక పాలురున్।
స్రిష్టలిఁకేల కారితని ♦ సర్వద భావము నట్టిదా విని।
దృష్టసుధాసుపానమునఁ♦దోఁచెను బ్రహ్మతయన్న బ్రహ్మలున్।
వ్యష్టినెనేకులాదురిఁక ♦ వ్యర్థమెయా నొకఁడన్న వేదమున్॥

సీ॥ కృతమాదిగానెసం ♦ గెడు నాల్గుయుగములు; నొకమహాయు
గమునా ♦ నొప్పునమ్మ। హాయుగంబులు వేయి ♦ యగునెడఁ
జతురాస్యుఁ; డగు బ్రహ్మకొకపగ ♦ లనఁగఁబరఁగు। నట్టిపగ
టిలోని ♦ దగు పదునాల్గవ; పాలుకాలముదాఁక ♦ బ్రిదుకు
నింద్రుఁ। డట్టివాఁడెన్నఁదా♦ నెట్టులనశ్వరుం ; డగుపరమేశ్వ
రుం♦ డనరహించుఁ॥

గీ॥ గాన ఘర్వంబులయమందఁ ♦ గామిగులుచు। సర్వమునకును
నాదినాఁ♦ బర్వు విశ్వ। హేతువైనట్టి బ్రహ్మంబు♦నేభజింప।
వలయు వేదప్రమాణంబు ♦ వలులుకతన॥ ౯౦౭

మ॥ అని సంయమ్యధినేతసెప్పవినితా ♦ మావీర భద్రాదులో
య్యనఁజిహ్వాంబులవీడి యగ్గురువరే♦ణ్యాంఘ్రుల్భజియుగ్రాభిధం
దనముస్భక్తినోనర్చి తత్కరుణస్మా ♦ ర్త్రప్రక్రియాసక్తిఁ బా
వన పంచార్చనముఖ్య రక్తిఁగనిభా ♦ స్వచ్ఛిష్యులైరెల్లరున్॥

యమిశేఖరుండు యమప్రస్థంబునకేగి యమభక్తుల మఱలించుట.

గీ॥ అంతనటనుండి శిష్యుచ ♦ యంబు వెంట రా వెడలిదండి పతి
యము ♦ ప్రస్థమననె సంగుపురమున కరిగియ ♦ చ్చటవసించె
మాసమితకాల మమిత స ♦ మ్మదమెసంగ॥ ౧౦౯

గీ॥ అత్తఱిభుజాగ్రములమహి ♦ షాత్మతప్త లోహచిహ్నంబు
లూని పౌ♦ల్పుగనటించు చయ్యతిపుచెంత కుంగింక ♦ రాఖ్య
ముఖ్యు లు యమభక్తులువచ్చి మొ ♦ క్కియనిరిట్లు॥ ౧౧౦

కం॥ యమిశేఖర! యముఁడేవిల యమునకు హేతువగుఁగాన ♦
నాతఁడెసృష్టి ప్రముఖములకుఁ గర్తయుని కమ్ముగానగు
నతనివారె ♦ శాంతురుము క్తిన్॥ ౧౧౧

సీ॥ యమునికై మీరుసో ♦ మముఁగూర్పఁడీ హవి; స్సును వేల్వఁ
డీరుశ ♦ మనునికొఱకు ననిశంబు యముని పొం ♦ దునునిక్క
ముగను శ్రౌ; తస్మార్తరూపమై ♦ తనరుముఖము దూతయై
యయ్యము ♦ చేతనోనర్పఁగాఁ; బడెఁ జూడ వీతిహో♦తుృఁడు
సతమ్ము ననియిట్లు ప్రామిస్కు ♦ లందుఁజెప్పంబడె; యజ్ఞ
భోక్తృత్వమ ♦ య్యమునకె తగఁ॥

గీ॥ గానసీతండె సృష్ట్యాది ♦ కఘన హేతు వౌపరబ్రహ్మమగు
నట్టి ♦ యమునిమూర్తి శ్వేతకృష్ణ విభేదంబు ♦ చేతమిగుల
రెండుతెఱఁగుల రాణించు ♦ చుండువినుఁడు॥ ౧౧౨

గీ॥ ఎద్ది శుక్లంబగుచు నొప్పు ♦ నద్దినిక్క ముగఁ బరబ్రహ్మమని
యెదు ♦ నిగమవాక్య బలమునంజేసి శుక్లమై♦చెలఁగుమూర్తి
యాఁబరబ్రహ్మ మదెనిర్గు ♦ ణాఖ్యయముఁడు॥ ౧౧౩

సీ॥ నిర్గుణరూపమై ♦ నెగడెడు యమునుండి; మహదాదితత్త్వసం♦
భవ ముఖముగఁ దగఁబుట్టెరుద్రాభి ♦ ధానయమావతా;

రము దానఁగృష్ణవ ♦ ర్ణయుతుఁడగుచు। జనియించెఁదావిష్ణు♦
సంజ్ఞుఁడై యవ్విష్ణు; నాభికంజమున ర♦క్తాభుఁడగుచు। బ్రహ్మ
నాఁబుట్టెనా ♦ బ్రహ్మనుండిజనించి; రష్టశక్తులు గ్రి ♦ హ
ప్రకరము॥

గీ॥ వ్యక్తమయ్యె జనించె స్థా ♦ వరచరాత్మ। కముగు జగమెల్ల
నిట్లు త ♦ గంబానర్చి। దండపాణియు మహిషని♦ష్ఠుండునగుచు
దక్షిణదిగీశుఁడయ్యెఁదా ♦ శిక్షకొఱకు॥ ౧౧౪

ఉ॥ ఆరయస్వాంశతాహరిహ ♦ యాదులమధ్యను భస్మమధ్యనం।
గారముఁబోలెవాయువునఁ♦గాల్చిలుహుతాశనుమాడ్కి-సంబుభృ।
ద్వారసమావృతుండగు ది ♦ వాకరుపోలిక సృష్టిముఖ్యుల।
త్కారణమయ్యు దానవ ♦గమ్యతనుండు యముండతండిలన్

సీ॥ కావుననిఖిలజ♦గత్కారణసువాక్య; తాత్పర్యరూపమైతత్పదార్థ
మైశుద్ధబుద్ధము ♦ క్తాది రూపంబునా; బ్రహ్మంబునాగుణ ♦
రహితయముఁడె। యగు సంయమీశ! త♦దంశుఁడౌసగుణుండు;
నిర్గుణుండౌయము ♦ నిన్నుఁజింపఁ। గాశక్తులేరును ♦ గామి మే
మనిశంబు; నీలాభుఁడౌయము ♦ నింగొలుతుము॥

గీ॥ దానవేగహాని ♦ నూనుమూలాజ్ఞాన। మంతయముఁడెసర్వ ♦
మనెడుబోధ। మెసఁగు శుక్లయముని ♦ యెఱుకయా పిమ్మట
మోక్షమొదవు నిక్క ♦ ముగను బిదప॥ ౧౧౬

గీ॥ కాన మోక్షార్థులగుట నిం♦కనొగిమీర। లెల్లరు ననన్యచిత్తులై
యెసఁగుభక్తి। నయ్యమోపాస్తి సలుపుఁడీ ♦ యము నెఱిగ ని।
పొందెదరు మోక్షసామ్రా♦జ్యమును నిజముగ॥ ౧౧౭

కం॥ అనుచుంగింకరముఖ్యుల। మనమతనిష్ఠలు వచింప ♦ మస్కరి
పతితా। వినిపల్కెనిట్టు లత్తఱి। ఘనతరసద్యుక్తు లెసఁగఁగావా
రలతోన్॥ ౧౧౮

కం॥ మీదునుడు లియ్యవెల్లను। వేదవిరుద్ధంబులగుట♦ విజ్ఞావళికా।
మోదంబెపుడునుగూర్పం। గాదక్షంబులిలలోనఁ♦గావెన్నంగన్

నాచికేతోపాఖ్యానము

సీ॥ మును నాచికేతాఖ్యఁ ♦ దనరెడు విప్రుండు; జనకప్రదత్తమౌ ♦
శాపమునను । యమునిపురంబున ♦ కరిగి యయ్యమునింట;
నశనశూన్యత మూఁడు ♦ నిశలవలను । వసియించెఁ గడు బ్రహ్మ ♦
వర్చస్సు దీపింప; నట్టి యతిథివర్యు ♦ యముఁడు సూచి । తానెంత
యును వేప ♦ మానుఁడై యద్ధరా; మరుఁజేరి మిగుల న ♦
మ్రత్వమెసఁగ ।
గీ॥ బలికెనిటు లీవు మూఁడు రా ♦ త్రులు నిరశనుఁ । డవయియిచ్చట
నిష్కృపుఁ ♦ డవగు చతిథి । వైవసించినకతనభూ ♦ దేవ! మ్రొక్కె ।
దనువరత్రియమును గోరు ♦ కొనుమటంచు॥ ౨౦

క॥ నతిపూర్వకముగ శమనుఁడ ♦ కితవతనిటు వల్కనాచి ♦ కేతుఁడు
వినిము । ద్యుతుఁడయి మనోహరంబగు ♦ గతినయ్యమునాగ్రి
జాతుఁ ♦ గనియిట్లనియెన్॥ ౨౧

ఉ॥ అల్పముగాని మీఁదగు ద ♦ యన్విలసిల్లుత నింక శాంతసం ।
కల్పుఁడు పీత భీతియు వి ♦ నాశితమన్యుఁడు సన్మనస్కుఁ డౌ ।
నల్పుఁడు నొచుమజ్జనకుఁ ♦ డై తగు గౌతముఁడిద్ధరిత్రిలోఁ ।
బొల్పగు ఖ్యాతితోడ సత ♦ ముందొలి యావరమౌత నిద్దియే॥
ఉ॥ నావుడుఁ బల్కనిట్లు యము ♦ నాథునిసోదరుఁడార్యవంద్య! మీ ।
దౌవిమల ప్రభావమున ♦ నార్యుఁడు మీజనకుండు నిర్భయుం
డై విగతస్వమన్యుఁడయి ♦ యంచితచిత్తుఁడు నై యనీహుఁడై
దేవచయేడ్యుఁడై మహిన ♦ తి ప్రమదంబున నొప్పునెప్పుడున్
క॥ కావున రెండవ వరమును । వేవరియింపుమికనీవు ♦ విప్రోత్తమ!
యం । చావేలుపుతగఁ బలుకం । గావినియిటు పలికె ద్విజుఁడుఁ ♦
గడువినయమునన్॥ ౨౨

గీ॥ నీవెఱుంగుదు స్వర్గ్యవ ♦ హ్నినిగరంబుఁ । దద్విధముఁ దెల్పు
మొగిశ్రద్ధ ♦ ధానుఁడనగు । నాకొఱకుఁ బేర్మితో; స్వర్గ ♦
లోకము తను । నమృతతనుదానఁ గనెదరు ♦ శమన! బుధులు॥
మ॥ అనుచుం గోరెడు నాచికేతునకుఁ దా ♦ నగ్నిస్వరూపంబుఁ బే

ర్మని గాలుండువచించె నంతట ధరి ♦ త్రీ దేవుఁడాధర్మజే।
వునితో దేవ! పరేతుఁడౌనరునకు ♦ న్బొల్పొందుఁజూడన్ని కి।
త్స నిశాంతమ్మని కొందఱాడెదరు స ♦ త్యంబందురింకొక్కిలన్

క॥ ఈవిద్య నాకుఁగూరిమి ♦ దైవాఱఁగ దెల్పినన్ను ♦ ధన్యుఁగ
జేయుం। గావేడెనిద్దె మూఁడవ। డావరమగుఁగాత మనుచు ♦ నర్థితఁబలుకన్॥ ౨౯

చ॥ వినియముఁడవ్వరంబుఁ బృథ ♦ విన్నడుగోప్యముగాఁదలంచియా।
తనికి ధనాధులన్నువిత ♦ తంబగులోభముఁగల్గఁజేయఁజా।
లునుడులఁబల్కి యాతనిని ♦ లోభవిముక్తుఁగ విద్యఁగోరువా।
నినిగ నెఱింగియర్హుఁడని ♦ నెమ్మదినంచివచించె గోప్యమున్॥

ఉ॥ అనిశము నెల్లవేదముల ♦ వారసిదేనిఁదలంచు సంతతం।
బనువచియించునెల్లతప ♦ ముల్గడుదేనిని బ్రహ్మచర్యము।
న్మనులొనరింత్రు దేనిఁగనఁ ♦ గాననయంబును నప్పదంబువా।
కొనియెద సంగ్రహమ్ముగసు ♦ గోప్యమునీకు ధరామరాగ్రణీ!॥

గీ॥ బ్రాహ్మ్యమును క్షత్త్రమును నజ ♦ స్రంబునోద। నమగునెవనికి
నుపసేచ ♦ నంబుమృత్యు। వెవనికొనట్టి విభునిన ♦ హీనువతను।
సర్వతన్నుగతునాత్మ నెం ♦ చనగుము క్తి॥ ౩౦

క॥ ఇవిమున్నుగఁగలనుడుల। న్నివితనయుఁడు సెప్పనద్ధ ♦ రాదేవత
నూ। భవుఁడువినిధన్యుఁడగుచుని। జవసతికిం జనియెఁదా నె ♦ సన్దద్విదుఁడై॥ ౩౧

మ॥ ఘనుఁడైనట్టియముండువిప్రునకువ ♦ క్కాణించె బ్రహ్మోపసే।
చనమామృత్యువటంచునిట్లుశ్రుతిఁగాం ♦ చంగానగుంజామ్మ, తాఁ
దనకున్నృత్యముగాఁగఁజెల్లమిని ప ♦ త్యంబౌపరబ్రహ్మమే।
యనిశంబున్సకలాదిహేతువుఁబరం ♦ బౌఁగాలుకం బెన్నడున్।

చ॥ అనిశమునట్టి బ్రహ్మమె ప్ర ♦ యత్నమునన్విధివిష్ణుశర్వము।
ఖ్యనిఖిలరూపతంగొలువఁ ♦ గాఁదగునెల్లరకైననోపసే।
చనికమ్ములైనచిహ్నముల ♦ సంతతమున్ధరియింపమూ క్తిక।
ల్గననుట సాహసంబనన ♦ గున్గడుఁగాతవబోధలేశమున్।

కం॥ వినుఁడీమార్కండేయుం। బనెడు పురాణమున నుక్త ♦ మగు కత
భక్తావనుఁడైన మహేశ్వరుఁడు। యమునిదండించి నిజభక్త♦
పోషణుఁడయ్యెన్॥

సీ॥ సుందరుండనఁగవ ♦ సుంధరఁగలఁడతఁ; దురితాత్ముఁడైనమ♦
ర్త్యుండొకండు। ధనవాంఛఁ జేసి యా♦ తఁడు జాగరణ మొక్కఁ;
శివరాత్రియందొన♦ర్చెఁ దెలియక । కొంతకాలంబున ♦ కుంగృ
తాంతునిదూత;లరుదెంచి మెయినుండి ♦ యతనిలాగి। పాశ
బద్ధుఁగ జేసి♦ వేశమనుని ప్రోలికిం గొనిపోవుచుం♦డఁగనంత।

గీ॥ శివునికింకరులపు డెదెంచి♦ వెసవారి। నెల్లరను బారఁ ద్రోలిమ♦ హే
శులోక। మునకు నాసుందరాఖ్యుఁ గొం♦ పోయిరతఁడు। క్రాలె శివ
భక్తులందున ♦ గణ్యుఁడగనచట॥ ౧౩౧

చం॥ మఱియు నజామిళాఖ్యుఁడను ♦ మంజనమై తగు విప్రకృత్యము ।
న్బాఱఁగ యనీచజాతియగు ♦ తొయ్యలితోడుత సంచరించి యే।
పురఁడనుజన్ములంగనిక ♦ ప్రాఁగిట వారలఁ బెన్మెఁ జేర్చుచు।
న్నిరతముఁ డన్మనస్కృతన♦ నేహము నెంతయుఁ బుచ్చెనీచుఁడై॥

ఉ॥ ఆయఘమూర్తియు స్మరణ♦ మాతఱిఁ దాఁగడ సారిపట్టినా।
రాయణ! యంచుఁ బిల్చుచును ♦ ప్రాణములన్విడ యామ్యులాభటు
లీయతు వానిఁ బట్టికడుఁ ♦ బీడితుఁ జేయుచునుండ నంతనా।
రాయణుదూతలచ్చటికి ♦ నాగతులైరి రయంబు మీఱఁగన్॥

గీ॥ వచ్చి యమకింకరులనునా ♦ వలకుఁ దోసి। కూర్మి నవ్విప్రు వారువై ♦
కుంఠమునకుఁ। దోడుకొనిపోయిరయ్యమ ♦ దూతచయము। భగ్న
సంకల్పమైయేగె ♦ భవనమునకు॥ ౧౩౨

శా॥ కానన్మీరికఁ బూర్వచిహ్నములవే ♦ గన్వీడి యద్వైతవి।
ద్యానిష్ణాతులరై యనారతము వే ♦ దప్రోక్తసత్కర్మసం।
తానంబుం బొనరించి శుద్ధులయి యం ♦ తన్నైశికోద్యత్కృపా।
జ్ఞానంబూని సుశాంతులై కనుఁడు మో ♦ క్షంబున్సుధీయుక్తులై॥

చం॥ యమివరుఁడిట్లు తెల్పఁగర ♦ యంబున వారలు భక్తితోఁ బ్రణా
మములనొనర్చి చిహ్నధృతి ♦ మానియతిప్రవరోక్తమైనమా।

ర్గమునఁ జరించుచు న్విగత ♦ కల్మషులై సతమయ్యమీాట్పదా।
బ్జముల నెదం దలంచుచుల ♦ సన్నుతుల్మై పిలిసిల్లిరెల్లరున్॥

సంయమీంద్రుండు ప్రయాగలో వరుణభక్తుల నద్వైతులఁ గావించుట.

చం॥ యమివరుఁ డంతశిష్యనిచ ♦ యంబుగఁ దోనవు దేవగంగకు।
న్యమునకును సరస్వతికి ♦ నారయసంగము దేశమాప్రియా।
గము నెడి పుణ్యదంబగుచుఁ ♦ గాశిలసుక్షేత్రముఁ జేరి యందు వా।
సమునొనరించె శిష్యచయ ♦ సంయుతుఁడై ప్రమథేశుఁడో యనన్॥

ఉ॥ అంతటఁ బాశచిహ్నధరు ♦ లావరుణ ప్రియులుద్ధ్వజాంకులా
చెంతయుమీరు వాయుభజ ♦ నేప్సితులు న్మృతపూర్ణచిహ్నులై
వింతగ నొప్పునట్టి పృథి ♦ వీభజనేహులు బిందుచిహ్నసం।
క్రాంతశరీరులైనయుద ♦ కప్రియులు న్దమదెంచిరొయ్యనన్॥

ఉ॥ వారలలోపల న్వరుణ ♦ భక్తులఁ బెద్దవచించె నయ్యమీ।
డ్వారవరేణ్యుతోడ యమి ♦ సర్వవిచిత్రముఁ బుణ్యదంబునై
మీాఱెడు మానుతంబె పుడ ♦ మిన్వరుణుం డఖిలోత్తముండు బ్రం
దారక ముఖ్యవంద్యుఁడు స ♦ తమ్మును జీవనదేశుఁ డౌటచేన్

ఆ॥వె॥ అంతఁ బ్రాణనాథుఁ ♦ డను వాయుభక్తుండు। నతులసంయ
మీశు ♦ నకుఁ బొనర్చి। పలికె నఖిలమునకుఁ ♦ బ్రాణమైయె
సఁగు న। మారుఁ గొలువఁ గలుగు ♦ మేలటంచు॥ ౫౪౪

కం॥ అంతట భూమ్యర్చాని ర। తాంతరుఁడై తగుననంతుఁ ♦ డను
వాఁడు నమ। స్సంతతి యతిపతి కొసఁగిచి। సంతత సుక్షిలోత్త
మేల ♦ సంసేవ్య యనెన్॥ ౫౪౫

ఉ॥ జీవనదాభిఖుండు యమి ♦ శేఖరుతోనిటుపల్కె ప్రమొక్కియో
దేవ! భజింపఁగావలయుఁ ♦ దీర్థము నెప్డు సుఖంబుఁ గోరు మ।
ర్త్యావళికి న్ద్రివేణిగత ♦ మైతగు తీర్థము బిందుమాత్రము।
పాపితతి న్వెసన్నుసుమ ♦ నోపును భక్తిమెయి న్భజించినన్॥

ఉ॥ చూచినమాత్రఁ దీర్థమది ♦ శోషణముంగనఁ జేయు సర్వమా।
పాచితముల్దలంచి యని ♦ పల్కుచు రాఘ్నలుకొంద అంబ! నిం
జూచిననే విముక్తియగు ♦ చోఁ బరిశుద్ధమతి స్స్నానముంగఁగాఁ।

దోఁచుఫలం బెఱుంగనని ♦ తొల్లి వచించెను నారదుండు తాన్॥

సీ॥ తనరు "నాపోవా ఇ ♦ దం సర్వ"మనునట్టి; వేదోక్తిఁ జేసి భా ♦
వింపజలమె। సగ్వాత్మకంబై యు ♦ జస్రంబుఁ గావున; బ్రహ్మత్వ
మెనఁగుఁ దీ♦ర్థమున కెపుడు। నట్టితీర్థంబునే ♦ మనిశంబు సేవింతు;
మిటఁ బరంబుననులే ♦ దించుకయు వి। చారంబుమదిని మో ♦
క్షంబు మాకమరు హ। స్తామలక ప్రాయ ♦ మైరయముగఁ।

గీ॥ గావున ననారతము మోక్ష ♦ కాంక్షులైన। మీరలెల్లరు నిఁక
భక్తి ♦ మెయి నిదీర్థ। సేవనమొసల్పుఁడీ దానఁ ♦ జెలఁగు మీకు
మోక్షసామ్రాజ్య వైభవం ♦ బు తిరమగుచు॥ ౪౮౭

కం॥ అనుచిట్లు వారునలువురు । ననశంకర సంయమీంద్రుఁ ♦
డాలించి రయం। బున వారినెల్లరఁ గనుం। గొని యుక్తి మెలర్పఁ
బలికెఁ ♦ గోవిదులలరన్॥ ౪౮౮

సీ॥ వినుఁడు నానుడులీరు ♦ విశ్వహేతూక్తి వి ♦ రుద్ధంబులగుటని ♦
రూఢముగను। మీమతంబులివెన్నఁ ♦ గామానములు గావు;
తనకు జగద్ధేతు ♦ త వెలయుమిని। మొదలవ్వరుణునెనం ♦ పూ
జింపఁగారాదు క్షరమైన భూతపం ♦ చకములోనఁ। జేరుటఁ జేసిస ♦
మీరుననకుఁ బరమ; త్వేము లేదు జన్యభా ♦ వముగలుగుట॥

గీ॥ నన్నైధరకును జన్యమా ♦ నదియనిత్య। మనెడు ననుమానమునఁ
దీర్థ ♦ మునున నిత్య। మగునిఁకేమన భూతచ ♦ యంబునదుమఁ।
దీర్థము త్తమమను చాశ్రు ♦ తివచియించె॥ ౪౯౦

మ॥ క్షరవిజ్ఞానము చేతనక్షరవిరా ♦ జద్బ్రహ్మసంప్రాప్తి లే।
మిరహింజెందెడి మోక్షమబ్బదుసుఁడీ ♦ మీకెప్పునే నైహికా।
ద్ధరలాభంబున నిత్యసేవనముచేఁ ♦ దోఁపంగఁ బోదట్లుగా।
నరయంబొగతి మోహమున్దో ♦ అఁగి యూ ♦ నంగోరుఁ
డద్వైతముల్॥ ౪౯౧

కం॥ విశ్వసుఖాతి క్రాంతమ। నశ్వరమున మేయమునయి ♦ యల
రెడు బ్రహ్మం। బౌన్న శ్రేయస మొనఁగుట। శశ్వన్నతినూని
ముక్తసంగులరగుఁడీ॥ ౪౯౨

కం॥ అని శంకర సంయమితే । ల్పినవిని వారెల్లహృష్టమ్మ♦లినత విశ
రయం। బునఁ జన్నెలఁదొలఁగికడు। న్దనరిరి శుద్ధాద్వయపర♦ తఁ
దహాశ్రిప్రులై॥ ౫౩

ఆచార్యుండు శూన్యవాదితో వాదించుట.

ఆ॥ వె॥ అంత నయ్యతీంద్రు♦ చెంతకు శూన్యవా । దియరుదెంచి
మ్రొక్కి♦దేవ! తోవ । యందుఁగంటినొక్క♦యక్కజమద్దానిఁ
దెలియ మంచు నిట్లు♦ పలుకఁదొడఁగె॥ ౫౪

మ॥ మృగతృష్ణన్విలసిల్లు శుద్ధమగు వా♦రిన్స్నానముం జేసి వే।
గగనోద్భూత సుమాళి శీర్షమున సం♦కాశింపఁగాఁ జేసి విం।
తగఁ గేలన్శశశృంగమూని చనువం♦ధ్యాపుత్త్రునిన్ దేవబు।
ద్ధిఁగడున్భక్తి భజించివచ్చితినొగి♦స్థి వర్య! మీచెంతకున్।

ఉ॥ సంబరమొప్పనిప్పగిది♦శంకఁదొలంగి వచించువానివా।
క్యంబులనాలకించి విబు♦ధాగ్రణి నీకుఁ గలట్టినామధే।
యం బెటువంటి దంచడిగె♦నయ్యతినేతయతండు నేనిరా।
లంబనసంజ్ఞతోడుతఁ జె♦లంగుదు మత్పితశ్లప్తనాముఁడా।

కం॥ కడుఁగీర్తితోఁ జెలఁగునా। తఁడె చెప్పెయతీంద్ర! మన్మ♦తంబును
నిలనా। ప్రుడు నవ్వియయ్యమీశా। నుఁడువల్కెను వానిఁదాఁగ♦
నుంగొనియిట్టుల్॥ ౫౭

ఉ॥ నీదుమతంబిదెన్నఁగడు♦ నింద్యముశూన్యముగానశూన్యమా।
నేదదికాదు బ్రహ్మము మ♦హీస్థలిలోనదమేవభారతే।
త్యాదిక వేదమానమున♦నక్కతనన్విడు మూఢతన్సుఖా।
పాదకమైన యద్వయవి♦భాస్వరవిద్యనెయూనుమిత్రజిత్॥

సీ॥ అనియమీందుఁడు వల్క♦విని వెండియునతండు; యమివరేణ్య
నితోడ♦ననిమెనిట్టు। లాకాశమునకు బ్ర♦హ్మతసెప్పఁగాఁదగు;
వ్యాపకమాట సం♦యమివరేణ్య!। కడుఁబెద్దయన్నిటి♦కన్న
నాకాశంబె; యాకాశమేవరా♦ యణముసతము। నాకాశముసె
చొచ్చు♦నఖిలంబుననుశ్రుతిఁ; గాలుబ్రహ్మత్వమా♦కాశమునకె॥

ఆ॥ వె॥ కానసీమతంబె♦యూనంగఁదగు నెల్ల।రకును ముక్తినందు♦
టకుఁదలంపు। కలుగునెడలననుచుఁ ♦ బలుకంగనయ్యామి। పరి
వరుఁడంతనగుచుఁ♦ బలికెనిట్లు॥ ౫౫౯

శా॥ ఓయీ నీవిటులాడకింకగుణసం♦యుక్తంబగునంతత।
మ్మాయాకాశము కానదానికిని బ్ర♦హ్మాత్వంబు లేదెన్నఁగా।
వాయూత్పత్తికిహేతువయ్యుజనిభా♦వంబద్దియూనెంబర।
మ్మైయొప్పారునుమిన్ను నాఁగఁజనున♦య్యాకాశశబ్దంబిలన్॥

చం॥ నిగమములెల్ల లెస్సగ గ ♦ ణించెదు ఖాదులకన్న దేనిఁబె।
ద్దఁగనెది ద్వైతవర్జితముఁ♦దత్పదరూప మనాదిహానికం।
బగణిత భూరిహర్షమయ ♦ మైతగు బ్రహ్మమదాకసంబు నాఁ
గఁగరముఁ గ్రాలునద్దియగుఁ ♦ గాదెనభస్సిటనాశసంబునన్॥

మ॥ అనుచు న్నంయమినేత తెల్పఁగనతం ♦ డాలించి సంతుష్టుఁడై
యనునాదేశికవర్యుఁ గాంచి యధికం ♦ బౌభక్తితో నిట్లు పా।
వనతంగంటిని మంటిఁదొంటిదగుదు♦ర్వార్యాఘముం గెంటికొం।
టినిమిమ్మంగనుఁగొంటముక్తిఁగనఁదు♦ష్టిద్దెల్పుఁడీబ్రహ్మమున్॥

ఉ॥ పేశలమైన పేర్మిభవ ♦ భీతిని బాపియపాపుఁ జేయుమో।
దేశికవర్య నన్ననయ ♦ తిపత్రివరుండను నిట్టులెన్నునా।
కాశసమాఖ్యనద్వయము న♦ ఖండునిభక్తి భజింపు మీవునీ।
కౌశివమోసుధీ! యనుడు ♦ నయ్యమిశిష్యత నందెనాతఁడున్॥

లక్ష్మణుండను వరాహభక్తుని విదేహముక్తి గఱపుట

శా॥ అంతన్లక్ష్మణ సంజ్ఞకుం ♦ డగు వరా ♦ హస్వామిభక్తుండనే।
కాంతేవాసియుతు న్యతీంద్రుఁగని సా♦ష్టాంగంబుగా మ్రొక్కియ
త్యంతంబు న్ప్రణతియమాసుఁడి మదీ ♦ యాంబామతంబిద్దివి।
న్పింతు స్మీకు యతీంద్ర! విన్మనుచుఁ జె♦ప్పెన్దానుదత్సన్నిధిన్

చం॥ పరిశయజలపరితీనను ధ ♦ రన్మను దక్షత నుద్ధరించెవి।
ర్మల కృపనెవ్వఁడా దిమవ ♦ రాహుని సర్వవిభుభక్తితో భుజం।
బులనొగిదంష్ట్రిచిహ్నములఁ♦బూనిభజింపుఁడుముక్తిఁజెందమీ।
రలు తగనెల్లరున్నరుఁగ ♦ రంబును నింక సమాహితాత్ములై॥

చం॥ అనవుడు సంయమీందు్రఁ డిటు ♦ లాతనితో ననుఁ, లక్ష్మణాఖ్య! నీ
వ్వనుడివినట్టి పల్కిడియ ♦ వ్వుంగడు నింద్యము శ్రివవర్యచే।
తనొక తపంబె సేయఁగ స ♦ దాతగుఁ జిహ్నధృతి బ్రిమాణ తే।
చ్ఛ నెగడెనేని మేనను ఝు ♦ షప్రిముఖాంక ములస్ధరింపుమీ॥
మ॥ వినుమీ లేదు ప్రియోజనంబులవము ♦ న్వేదోక్తకర్మంబుకం।
టెనునన్యంబగుదానిచే సగుణత ♦ నీపించు బ్రిహ్మంబుఁగో।
ల్వనగుంజుమ్మనెదేనిఁజిహ్నముల న్నె ♦ ల్ల న్వీడిసేవింపు తు
ష్టిని శ్రీవిష్ణుశివాది రూపమగుచుం ♦ జెన్నారు నాబ్రిహ్మమున్
ఉ॥ మేదినిదండ మందఁదగు ♦ మిక్కిలి భూదివిజుండుఁ ద్యక్తసం।
ధ్యాదికకర్ముఁడైన యెడ ♦ నట్లగుట న్వసమూఢబుద్ధి నీ।
వాదె నఁదోప్రిలిచిహ్నముల ♦ నన్నిఁ బీడి కులార్హ్యకర్మమే।
యూదృతి సల్పశుద్ధిఁగని ♦ యుండెదు భవ్యము మోక్షలబ్ధిచేన్॥
కం॥ అనియతివర్యుఁడు దెల్పఁగ। విని దేశిక ముఖ్యువలన ♦ విమల
జ్ఞానం। బును గనియతఁడు దదాశ్రివ। తనెగడె నిరతంబుఁ
బరమ ♦ తాపసుఁడగుటన్॥ ౧౬౯
సీ॥ అంతటఁ గామక ♦ ర్మాభిఖ్యుఁడగులోక; సేవకుండయగుదెం ♦ చి
యమివర్య! నకు్రమెక్కి యనియెన ♦ నారతంబు నెసంగుఁ;
గడుఁ బరేశుండు లో ♦ కములగుమినె। కానమోక్షాసక్తు ♦ లైన
మీరలనన్య; మతులౌచు దానినే ♦ సతముఁ గొల్వఁ। డగుముక్తి
సత్యలో ♦ కాత్మక తత్సేవ; నమున నే కానియ ♦ న్యముఁ గాదు।
గీ॥ నావుడున్దండి నేత యో ♦ ధీవిహీన। సత్యరూపవిముక్తి య ♦
నిత్యసేవ। వలనఁ గలుగదటంచన ♦ వాఁడు గురున। కెఱఁగి
యద్వైతవృత్తిర ♦ హించెఁగరము॥ ౧౭౦
సీ॥ అంతటగుణసేవ ♦ నాసక్తులయ్యతీ; శ్వరునకు మొ్రక్కి ప ♦ ల్కిరి
టు లపుడు। సంయమీశ్వర! యెవ్వి ♦ జగముల కెల్ల హే; తువు
లెవ్వికర్తలు ♦ ద్రుహిణముఖుల। కట్టిగుణంబుల ♦ ననిశంబు
సేవింపఁ। దలఁచెదు మేమతి ♦ ధన్యులమిల। సర్వమయము ♦ లై యొ
పంగుట నవియె మోక్షముఁ గోరుమీకు సే ♦ వ్యములు సతము।

గీ॥ ననుడు మోక్షోపేక్షితులకు భవ్య భజనంబ । దెంతయును యుక్త
మని సంయ మీంద్రుఁడాడ । వినిమతిపీడి వాలెల్ల విమల
భాష్య । దద్వయానక్తిఁ గనిరి త దాశ్రిపులయి ॥ ౭౭౧

సాంఖ్యుల నద్వైతమతావలంబులఁ గావించుట.

గీ॥ అంతటఁ బ్రధాన సంవాది యైనసాంఖ్యుఁ । డెంతయుఁ రయ్యం
బు మొయినట శేగుదెంచి । యతికుల శ్రేష్ఠునకు నమస్కృ
తులఁ జేసి । పలికె స్వమతాభిమాన మొప్పంగనిట్లు ॥

గీ॥ దండివర! విశ్వమునకు పాదానకారణమయి రాణించుఁ జుమి
ప్రధాన మనుపరిమాణ । మగును మన్వాదిక స్మృతులట్లు
స్మృతిమ । హాన్మఖ సుహేతుగుణ సామ్య మగువదనఁగ ॥

గీ॥ పరఁగునవ్యక్తమనవ్యక్త భావమనఁగఁ । బరమునకుఁ బరమొ
కఁడు ప్రపంచమందు । దాని సేవించుమాత్రనే మావ
పులకు । సన్నిహితమయి కాల్రిలు మోక్షమునిజముగ ॥

కం॥ ఇత్యాది స్మృతులనిశము । యత్యధినాయక! రహించు
వక్కాణమునస । న్మత్యంచితులగు బుధులకు । సత్యంబగ నీమ
తంబె చనుఁ గైకొనఁగన్ ॥ ౭౭౨

కం॥ అన విని సంయమీంద్రుఁడిట్టు లాడెదు, వేదవిరుద్ధమాటని ।
ట్లవఁ జనదెప్డు, సాంఖ్య! విను మారయ శ్రుత్యనుకూలమైనతం ।
బునువిలసిల్లు సత్స్మృతి యె పొందుఁ బ్రమాణతఁ బాడగాఁ జగం ।
బునకుఁ బ్రధానమెప్పుడును పొందదు కారణతత్త్వంబుగన్ ॥

చం॥ జడమననొ ప్రధానమిద శబ్దమునాఁబడు నీక్షితృత్వమె ।
న్నడుఁ గనరామిఁ బ్రాఁజడుపునంగననొన్నిటు కారణత్వమున్ ।
బడయదిద ట్లుగానఁ బరమంబు సదాత్మక మవ్యయంబునాఁ ।
బడి యెదు బ్రహ్మమే సతతము భాసిలుఁ గారణమై యనంతరున్ ॥

గీ॥ కావున విమూఢమతివి నీవే గనుగవీడి । ప్రవిమలాద్వైతనిష్ఠఁ
గరంబు నెనసి । సుఖివినీవిపుడనుటయుం చ్చుయమితర్యుఁ । డాద
వినిసంయమీంద్రుతో నతఁడిట్టులనె ॥ ౭౭౩

చం॥ దఖిలుకుల వర్య! చూడఁగఁ బ్రధానమె శబ్దముగాదనుచున్నవా ।

సి మొనయు వేద మేయిటన ♦ చింత్యమరూపమనంతమవ్యయం।
బుమహదభిఖ్యత త్త్వపర ♦ మునసహీనమగంధ్యనాది వ్య।
క్తమనఁగ రాని ద్వైతగుప♦దంబు నెఱింగితొఱంగు మృత్యువున్॥
మ॥ అనుచున్వేదమునం బ్రధానమిటులే ♦ యవ్యక్తశబ్దంబుచే।
తను జెప్పంబడెనంచు నాతఁడనినా ♦ దండీందుఁడాలించితా।
ననునవ్వానికి నీగతి న్ప్రకరణా ♦ ద్వ్యవ్యక్త శబ్దంబుచే।
తను బ్రాజ్ఞుండెవచింపఁగాఁబడి యెసూ♦తథ్యంబుగా వెండియున్॥
మ॥ ధరలోన న్గుణసామ్య సేవనముచే♦ తన్న త్త్వవిస్తారభా।
స్వరరూపంబగు జ్ఞానమెప్పుడును నెం ♦ చంగల్గదట్లాటఁ బా।
మరబుద్ధీ! యొగినీమతంబు విడి ని ♦ ర్మాలిన్యమై బ్రాలునీ।
పరమాద్వైత సువిద్యనూని సుఖివై♦ భాసిల్లు మీ వెంతయున్॥
కం॥ అనియమివరుఁడాడరయః। బున సాంఖ్యుండతఁడుఁ దనదు ♦
పూర్వమతముఁ। డి నెగడెనద్వైతాస। క్తినియమి పాశవత
చేసు ♦ ధీకలితుండై॥ ౭౧

కాపిలాఖ్య యోగితో వాదించి శ్రీమ్మతించుట.

ఆ॥ వె॥ అంతఁగాపిలాఖ్యుఁ ♦ డగు యోగవిత్తముం। డయ్యె
మీఁదుఁ జెంత♦ కరుగుదెంచి। వినయమెసఁగ నెఱఁగి ♦ విజ్ఞాప
లికి వింతఁ। గొలుపు విధముదోఁపఁ ♦బలికెనిట్లు॥ ౭౩
కం॥ యమివర! యోగమునను మో। క్షము నేకుటు సాధములకు ♦
సత్యంబుగనం। చునుదీయ ప్రామాణిక। విమల మతంబు
సుమి దాని ♦ విధముఁ దెలిపెదన్॥ ౭౪

సీ॥ విమలమైచెలఁగు వి ♦ వి క్తదేశమునందు; శుచియునుఖాసన♦
స్థుండునగుచు। సమకంఠశీర్షదే ♦ హామహితుండై యూర్ధ్వ; మా
తిగుండై యింద్రి♦యముల నెల్లఁ। దగనిరోధించి యెంతయుభ క్తిఁ
దనగురు;ముఖ్యున కెఱఁగిహృ♦త్పుండరీక। మునురజో విరహితం♦
బుగవిశుద్ధముగ భా;వించి తన్మధ్యను♦విశదునివిభు।

గీ॥ శాంతునవ్యక్తు నాదిమ♦ ధ్యాంతరహితు। నమృతునినచింత్యు
శివు నేకు♦నఖిలభూతు। యోనినఖిలేక్షితను బ్రహ్మ♦ యోనినద్భు।

తునిఁజదానందునిఁద్రిణయ♦నుసినవాపు ॥ ౬౮౬

గీ॥ మహితుఁబరమేశునభవును♦ మాసహాయు। నీలకంఠునశోకు
ధ్యా♦నించిమునివరుఁడుఁదమఃపారమునొగిఁజే♦రుననుటాది।య
గునిగమవాక్యతిఁబ్రమాణ♦మగుమతమిది। ౬౮౭

చం॥ మఱియుయమీంద్ర!యాగపుస♦మాజమునందజపాఖ్యవిద్య
వి।స్తరముగఁజెప్పఁగాఁ బడియె ♦ దానవిధానమునన్బుధాళికిం।
గరమును జక్రషట్కముఁద ♦ గన్మహిమోదనముంబొనర్చుచో।
వఱలు విముక్తిము క్తిరతి♦ భాసిలు మీకిదెయూనఁగాఁదగున్॥

చం॥ అనవ్రతు సంయమిప్రవరుఁ♦డాతనితోనను నిట్లులోయి!నీ।
దునుడియిదప్రమాణము యి♦తోఁచుజమీదహరాభిధానవి।
ద్యనెవచియించెనా స్మృతిని♦తానను ముక్తిదమైకాసని!
వనిశనుఁబల్కుయోగమెద♦నారయహేతువుకాదు ముక్తికిన్॥

మ॥ అజపాభావుకమూలమంత్రమునకో♦యప్రాజ్ఞ!"సోహం"మ్మటం
చుజగన్మండలి నర్థమొప్పెసఁగుటం♦జూపండజీవేశభే।
దజహాగంధలవమ్ములేదుగద పం♦తంబొప్పఁగానెట్టుల।
య్యజపావిద్యమెయోగమంచనఁగశ♦క్యంబయ్యెడిన్దెల్పుమీ॥

సీ॥ సక్రమంబుగఁజక్ర♦షట్కంబునంగుండ; లినిచేతభేదించు♦ట
నెవిముక్తి। యగునననుడియను♦నప్రమాణంబగుఁ; దగఁదన్ను
సర్వభూ♦తములయందుఁ। దనయందు సర్వభూ♦తములనీక్షించు
నేఁర్పరియెచేయునుబర♦బ్రహ్మమునొగిఁ।గానియన్యంబగు♦ తార
ణంబునఁగాద;టన్న యామ్నాయవా♦క్యమువఁజేసి।

గీ॥ శాంతిదాంత్యుపరతితితి♦క్షులనెసంగు। శుద్ధమతియైనయధికారి♦
చూడవలయు।నాత్మయందాత్మఁగేవల♦మనుశ్రుతివచ। నములఁ
దావకమతముపే ♦ క్ష్యమిఁకసుమ్ము॥ ౬౯౦

కం॥ అనుచుంబల్కెడుయతివ। ర్యున కాశాపిలసమాఖ్య♦ యోగమ
తస్థుం। డనె"నపరిజ్ఞానవశం। బునఁబల్కెదుదండి!నిక్క♦ ముగ
విను"మనుచున్॥ ౬౯౧

సీ॥ పుడమినిఖేచరీ♦ముద్రనెఱుంగక; యునుధునీత్రితయసం♦యోగ

ముందిరి కూటంబటంచెదఁ ♦ బాటింపకయు నుర్విం గాటకంబును
లోఁపఁ ♦ గఁ దెలియకయు। బ్రహ్మమండలమార్గ ♦ మనోమనోన్మని
దాస్వ; మాపంబు నెఱుఁగ సేఁ ♦ ప్పాంగనకయు। సంసుప్తమాతురిఁ దై
యలరెడు పురుషుని; యునికి గుర్తెఱుంగక ♦ యుపాసితము।
గీ॥ నెవఁడు "బ్రహ్మాహమస్మి" యం♦ చెప్పఁగనను। నతని నాల్కను
వేగఁగో♦యంగవలయు। నిలనవస్థాత్రికస్థాన♦ మెఱుఁగకే నె♦ బ్రహ్మ
మనువానిశిరముఖ♦రంబనవెస॥ ౫౨

మ॥ లయయోగజ్ఞుఁడుఁ దాఁ బరంబనఁ గఁ జె♦ ల్వొంబన బ్రహ్మంబు నెం
తయు వేగంబుగఁ జేరెడి స్వాంతమనం♦ గానొప్పు యోగంబుబు।
ద్ధియుతుండెవ్వఁడెఱుఁగునో యతఁడుఁదా♦ దివ్యద్గతిం జేసున।
వ్యయమై క్రాలు సనాతనంబయిన బ్ర♦హ్మంబుఁ బ్రాపించు న్వేసట॥
కం॥ అనునివి మొదలగునట్టి వ। చనముల బలమునను జెసి ♦ సంయమివర
మో। కనిరతులగుమోకదక్షె। కొనఁదగు యత్నమున యోగి ♦
కోటినుతింపర్ ॥ ౫౪

మ॥ యతివర్యుండిటులంతవానికనుఁ నీ ♦ వయ్యారెయజ్ఞానమో।
హితచేతస్కుఁడనౌచు వ్యర్థముగనే♦ హెచ్చైగతిన్వాగెదీ।
క్షితినష్టాంగికయోగమెన్నఁగవిము♦ క్తింగూర్పదెప్పున్విశు।
ద్ధతనైకాగ్ర్యముశౌరితమార్గమిదుశు♦ ద్ధంబౌక్క వేదంబెయా॥
సీ॥ ఆమ్నాయమెపుడు బ్ర♦హ్మజ్ఞానమున ముక్తి; కలుగునటంచును♦
బలుకుచుండ। మోక్షంబు ఖేచరీ♦ముఖ్యవిజ్ఞానంబు; లేనిమానవు
లకు♦ లేదటంచు। ననుటయత్యంతసా♦హసమున నేకాని; కాదుమ
ఱొక్కఁడౌకారణమునఁ। గాన వేదప్రోక్త ♦ కర్మనిష్ఠుండవై;
చిత్తశుద్ధిని నెన♦సిసువివేకి।
గీ॥ వైవిరక్తినిగనిశమా♦ద్యములనొప్పి। యొగిముముక్షుండవగుచు
నం♦తముఖుము। వలనఁదత్త్వమసియనుస♦ద్వాక్యమువిని।
యాత్మగతినివిచారింపు♦మధికముగను॥ ౫౬
ఆ॥ వె॥ అంతనీవుసచ్చి♦దానందమయపర। మాత్ముఁడద్వితీయుఁ♦డ
తఁడె యేన। టంచు నెఱిఁగి యపున♦రావృత్తికంబగు। ముక్తిఁగ

నెదునిక్క • ముగనుసుమ్ము॥ ౫౯౭
కం॥ అనియత్యు త్తంనుఁడు పేర్మినిదెల్పఁగవినియతంబు • మిగులఁ జెలఁ
గుభ। క్తినిదత్పదాబ్జయుగ్మం। బున కెఱఁగి తదాశ్రవత్వ • ముం
బొందెవెస౯॥

పరమాణువాదులతోడి వివాదము

గీ॥ అంతఁబరమాణువాదస • మాశ్రితులగు। ధీరశివనామకాదులే •
తెంచి పంయ। మీంద్రుపదకంజయుగమున • కెఱఁగివేగ। స్వీయ
మతరీతిఁగడఁగిరి • చెప్పనిట్లు॥ ౫౯౯
ఉ॥ ఎన్నఁగఁగ ర్తనాఁబడుప • రేశుఁడు సర్గమునందు నిత్యతం।
జెన్న గుభూముఖాణువులఁ • జేర్చు లయంబునవాని వేఱుసే।
యున్ని పుణత్వ మొప్పసఁగ • నోయమి!లోకగురుండులోకముల్।
చెన్నుగఁజేసిజీవులస్రు • జించిచెలంగును సాక్షియట్లుతా౯॥
చం॥ అనవుడు వారికయ్యతి చ • య ప్రవరుండిటుపల్కె నెన్నమీ।
దునుడు లివప్రమాణతను • దోఁచెడు వేదవిరుద్ధరీతిచే।
వినుఁడీక ఖాదిసర్గ మొద • వెన్బరమాత్ముని వల్లనంచు వా।
కొనె నిగమంబటన్న నొన • గూడెడు నిత్యతఖాదులందెటుల్
మ॥ అగునిత్యుండు పరేశుఁడొక్కరుఁడె జ • న్యంబైనయీవిశ్వమే।
ల్లఁగనుంగొన్ననిత్యమేయగుచు వా • లాయంబజన్యత్వమా
జగదీశానునికంటెఁ గొన్నిట విరా • జద్రీతిమై నున్నఁజె।
ప్పఁగ రాదెప్పుడు నంతకు న్జనకత • న్బాసిల్లమిన్వానికిన్॥
కం॥ గౌతమశాస్త్రముఁజదివిన। యాతఁడు సాగ్రాలయోని • నం
దున నెడు వి। ఖ్యాతవచనమున మీఁరొగి। నా తెఱఁగుందొఱఁగి
యూనుఁ • డద్వైతంబున్॥ ౬౦౩
గీ॥ అంతగురుభక్తి సంజాత • మై యెసఁగెడు। ఘనవిశుద్ధాత్మ
విజ్ఞాన • మున విముక్తు। లగుఁడనుచుఁదెల్ప ధీరశి • వాదు
లార్య। పాదునకు మ్రొక్కిశిష్యులై • పరఁగిరపుడు॥ ౬౦౪

యమివరుండు కాశికిఁజేరి కర్మవాదులకుఁ గళవర్మముందెల్పుట.

చం॥ యమివరుఁడంతవేకువఁ బ్ర • హర్షమెసంగఁ ద్రివేణిలోనస్నా

నము నొనరించి యాత్రవజ♦నంబులతో నటనుండి ప్రాక్పుమా।
ర్గమునను విశ్వనాయక చ ♦ కాసికిఁ గాశికిఁ బక్షమాత్రది ।
ష్టమునకు శిష్యసంస్తుతులై ♦ సంగఁగనేగి యటన్వసించెఁ దాన్

గీ॥ మూఁడుమాసంబులవఱకు ♦ నాడశిష్య। సేవితుండౌచు సం
యమి♦ శేఖరుఁడు వ। సింపఁ గొందఱు కర్మసం ♦ సేవకులరు।
దెంచి యతిపతి కెఱఁగి వ ♦ చించిరిట్లు॥ ౬౦౬

సీ॥ యమికులవర్య! క♦ర్మమున నేకలుగు లో; కములకు సర్గము ♦
ఖ్యము నిజముగ। రమ్యమై యెసఁగు క♦ర్మముచేత రమ్యమా;
విప్రాదియోని భ♦వింగనెదరు। పాపకర్మంబునఁ ♦ బాప
రూపులగు; శూద్రాది యోనులఁ ♦ జొరనగుదురు। జనక
ముఖ్యులు కర్మ♦మున నె సంసిద్ధిని; గనిరనుటాదిగాఁ ♦ గలుగు
నుడులఁ।

గీ॥ జేసి యనిశంబుఁ గర్మమే ♦ సేవ్యమగుము। ముముక్షువులకెల్లఁ
గడుయత్న ♦ మున విమోక్ష। మనఁబడు సుఖాప్తియే కాన ♦
ననిశముఁదగు।కర్మమునొనర్చి కనుఁడు మో♦క్షంబునీరు॥ ౬౦౭

చం॥ అనియిటు కర్మవాదులన♦నార్యపదుండు వచించె వారితో।
డనిటు,భవద్వచస్తతి క♦టా! కడుఁజూడఁ గనప్రమాణతఁ।
గను;నిగమంబువాకొనె జ♦గంబఖిలంబును బ్రహ్మకార్యమం।
చనిశమునట్టికారణమె♦యార్యులకున్భజనీయమాఁగడున్॥

గీ॥ స్థూలమును సూక్ష్మమునయితోఁ♦చుజగమునకు। నెల్లఁగారణ
మైబ్రహ్మ♦ముల్లసిల్లు।నని“ఋతం’ చేతిముఖ్యవే ♦ దనిగదితము।
లుఁదగవచియించెడిన్నైక్క ♦ లుగడునెపుడు॥ ౬౦౮

ఉ॥ కావునసర్వవిజ్ఞఁతయి♦కాల్లుపరేశుఁడొకండెకారణం।
బైవిలసిల్లు విశ్వమున♦కంతకుఁ, గర్మముతాజడంబగుం।
జూవె;యటాటఁగారణత♦నుంగనదెన్నఁడునద్దీ; దానిసం ।
సేవన మేరొనర్చెదరొ♦ సిద్ధమువారలుమందులిమ్మహిన్॥

కం॥ అనియతిసేతవచింపఁగ।విని వారెల్లనునుదొల్లి ♦ విధముఁదొఱఁ
గివేఁగనె పరమాద్వైతసువిద్యనుబూని తదాశ్రవాగుస్థి♦లై

చెలఁగిరిలన్ ॥ ౬౧౧

చంద్రసేవాచరణుండగు శివాభరణు సద్వ్యయజ్ఞఁజేయుట.

ఉ॥ అంతయతీంద్రుదు చెంతకుశి ♦ వాభరణాభిధుఁడాశ్రవాళిత।
న్నంతయుఁగొల్చి రాఁగడురహించుచువే చనుదెంచి ధీరశి।
ష్యాంతరభాసమానుఁడగు ♦ నయ్యతి నేతకుభక్తితో నమ।
స్సంతతి నాచరించికడుఁ ♦ జాతురిమీఱఁగఁ బల్కె నీగతిన్ ॥

శా॥ దండిశ్రేష్ఠ! సుధామయాంశువులచే ♦ తన్సర్వవిశ్వంబుఁ జం ।
ద్రుండార్కుండై రహింపఁ జేయు సురసం ♦ దోహాత్మసంతృప్తినా।
తం డేకూర్చు స్వగాత్రనిష్ఠసుధచే ♦ తం గావు నస్మద్భక్తిమ ।
ర్త్యుండా వేలుపుఁ బూన్కి మాదిఁ గొలువ ♦ న్మోక్షంబు గాముక్తుఁడౌ ।

ఆ॥ వె॥ కానవింక మోక్ష ♦ కాంక్షులౌ మీరలు। సదమలామృతాంశు
సాంద్రుఁ జంద్రుభక్తితోడఁ గొల్చి ♦ ముక్తులరగుఁడన। నాలకించి
పలికెఁ యమివరుఁడిటు॥ ౬౧౪

శా॥ ఓ పాండిత్యవిహీన! మోక్షమిదని ♦ త్యోపాసనన్గల్గది ।
ష్టాపూర్తాదికకర్మముల్సలిపిన ♦ క్షుద్రేశలోకంబుఁ బు ।
ణ్యోపేతుండయి చేరికొంతవఱకా ♦ ర్యుల్మెచ్చఁగా నుండి తా ।
నీపృథ్విస్థలి కేగుదెంచుమఱల ♦ న్నిష్ఠానస్వపుణ్యుండునై ॥

గీ॥ ధూమము నిశయునసితమై ♦ తోఁచునట్టి। పక్షమును నాఱు
మాసము ♦ ల్దక్షిణాయ। నంబుఁ జాంద్రమసమగులో ♦ కంబు నట
కు। యోగిచని ధాత్రికిని వెండి ♦ యుమఱలుఁ జామి ॥ ౬౧౬

చం॥ దివిజులకిమ్మఁడన్న మని ♦ తెల్పఁబడెన్ శ్రుతియందుఁ గానము।
క్తి వెలయ నెప్డు నట్టియుడు ♦ దేవు భజించుటఁ జేసి ధాత్రిమా।
నవులకు వాని సేవనము ♦ నందగు సంచితలోకనిష్ఠగా ।
న నెసవిమూఢ తన్విడి య ♦ నశ్వరతంగనుమద్వయజ్ఞతన్ ॥

కం॥ గురువరుఁడిటు తెల్ప శివా। భరణాభిధుఁ డాలకించి ♦ భక్తిఁ
దదంఘ్ర్యం। బురుహాముల కెఱఁగి యెంతయు। వఱలెద దాదిగఁ
దదాశ్రి ♦ తత్వమున మహిన్ ॥ ౬౧౭

అంగారకాది గ్రహార్చకుల కద్వైత బోధసల్పుట.

సీ॥ అంతభౌమాది గ్ర ♦ హభజన పరులరు; దెంచివినతులఁగా ♦
వించి గురుకృ । పానిధియగు నార్య ♦ పాదున కనిరిట్లు; యమి
వర్య! యంగార ♦ కాది కగ్ర। హోపాస్తి నేమోక్ష ♦ మొదవు
నంచును వేద; మునఁ జెప్పఁబడియెఁ గా ♦ వునమునుముక్షు।
వులగు మీరలిఁకను ♦ బూనికను భజింపుఁ డవ్వారినే భక్తి ♦
యలరఁగఁగడుఁ।

గీ॥ నావుడు విమూఢమతులార! ♦ నరులకు గ్రహ।పీడ తొలఁగుట
కొఱకుఁ జె ♦ ప్పెను గ్రహార్చ। నంబు వేదంబుగాని మో ♦ క్షంబు
కొఱకుఁ। గాదు చైతన్యబోధనే ♦ కలుగుముక్తి॥ ౭౧౯

గీ॥ అది “సదేవేతి” ముఖ్య వా ♦ క్యంబులఁగడు। వేదమునఁజెప్పఁ
బడె”నన ♦ వినిసమూఢు। తి నొగివారెల్లఁ దొల్లిఁటి ♦ తెఱఁగుఁ
దొఱఁగి। సంయమీంద్రున కెఱఁగి శి ♦ ష్యతనుగనిరి॥ ౭౨౦

చం॥ క్షపణకుఁడంత వందనము ♦ సంయమివర్యునకుంబొనర్చియి।
ట్లుపలికె నోయమీశ్వర! యె ♦ టొ నెలతాఁజేటిమిమ్ముఁజేరియి
ట్టిపగిది వెళ్లఁజేసితి గ ♦ డింపను సుంతయుఁ గాలమిద్ధియే।
యపరిమితంబు బ్రహ్మమగు ♦ నర్బ్యుముమీకిఁక వృద్ధినందఁగన్।

గీ॥ అనుడు యతినేతవచియించె ♦ నతనికిట్లు। ధన్య! సంవత్సరో
జాయ ♦ త” యనుశ్రుతి వ। చనమునంజేసి కలదు ది ♦ ష్టము
నకు జని। సజనియగుదానిఁ గొలువమో ♦ క్షము గలుగదు॥

గీ॥ కావునఁ గుబుద్ధిఁ దొఱఁగి యుం ♦ క నొగినీవు। విమలమైయొప్పు
నద్వైత ♦ విద్యనాశ్ర। యించి ముక్తిఁగను మననా ♦ లించి
యాతఁ। డద్వయబ్రహ్మరతుఁడయ్యె ♦ యతిపుఁగొలిచి॥

సత్యశర్మాదులగు పైతృక వ్రతుల మోక్షగతుల నొసర్చుట.

ఉ॥ అంతట సత్యశర్మముఖు ♦ లా పితృసేవకులేగుదెంచి భ।
క్త్యంతరులై ప్రణామముల ♦ నయ్యతి వర్యునకుంబొనర్చి యి।
ట్లెంతయు వింతదోఁపవచి ♦ యించిరి సంయమివర్య! యామినీ
కాంతునిమండలంబు పయి ♦ గాఁ బితృదేవతలుందు రెప్పుడున్॥

కం॥ ఓదమివర! యగ్నిష్వా। త్తాదులువారేడ్వురు సుధీ♦యవ్వా
రలలో। నాదిఁదగు ముగురుఁ బరమా। మోదులమూర్తులును
నిత్య♦ముక్తులుఁదలఁపన్॥ ౬౨౮

చం॥ మిగిలినయట్టినల్వురును ♦ మేలగుమూర్తులనొప్పుచుందు రివా।
రిఁగడుఁ బ్రపత్తిఁగొల్చుట ధ ♦ రిత్రినిధర్మముఖోత్ఫలప్రదం।
బగును నజస్రముక్తిదము♦నౌనని వేదములంగడున్వచిం।
పఁగఁబడెఁగానయత్నమున♦మర్త్యులకర్చ్యులుసుమ్మువారిలన్॥

చం॥ జగతిని శ్రాద్ధకర్తయును ♦ సత్యవచస్కుఁడునైనగేస్తము।
క్తిఁగనును జాంద్రమానపుమి♦తింబిత్ృపాళికి మధ్యవాసరం।
బగునమఁగాననద్దినము♦నందునఁదత్ప్రియదార్థమైయొన।
ర్పఁగఁదగు శ్రాద్ధముఖ్యముతి♦రంబగుభక్తినిమర్త్యపాళికిన్॥

కం॥ అనుచుంబల్కెఁనువారలఁ। గనియమివర్యుండుఁజిఱున ♦ గవ్రవె
న్నెలనా। ననచంద్రిబింబమొంతయుఁ। దనరఁగవచియించెనిట్లు♦త
ద్జ్ఞులుమెచ్చన్॥ ౬౨౯

మ॥ వినుఁడీమానుషులివ్వియుక్తముగ భా♦ వింపన్మదిందోఁపవెం।
దును గర్మంబుపిముక్తినందుటకు హే♦ తుత్వంబునుంగాంచదం।
చునునాత్మజ్ఞుఁడె బ్రహ్మతంగనునటం♦చున్గట్టిగాఁదావచిం।
చెనునమ్మంగ“నకర్మణా”యనుశ్రుతి♦శ్రేష్ఠంబుసుమ్మంతయున్॥

గీ॥ కానఁగర్మముల్లవే♦గముగఁదొఱఁగి। యకలుషమనస్కుఁడగు
చుదే♦శికునిమోము।నుండి పరమేశునివినియ♦నూనరీతి।మైవిచా
రించిముక్తుఁడౌ♦మనుజుఁడుచుఁడీ॥ ౬౩౦

మ॥ యమివర్యుండిటు తెల్పగాఢముగఁదా♦ మాలించియాసత్యశ।
ర్మముఖుల్శంకరదేశికేంద్రునకు సా♦రంబైనభక్తిన్నమ।
స్కృతింజేసి తదీయమైనయుపదే♦శపోల్లసత్సూక్తిచే।
తమహింగాంచిరి సత్వరంబుగఁగృతా♦ర్థత్వంబు నెంతేనియున్॥

గరుడానంతభక్తులకు సద్బోధ గావించుట.

శా॥ ఆభిక్షుప్రవరాంతికంబున శనం♦తార్చేచ్ఛుఁడౌశంఖపా।
లాభిఖ్యాకలితుండునుం గరుడపూ♦జాసక్తుఁడౌకుబ్జపీ।

డాభిఖ్యుండును నంతవచ్చి యోగిసా♦ష్టాంగంబుగాఁ బ్రొక్కి యి।
ట్లాభాషించిరి సక్రమంబుగను దా♦మా సంయమీశానుతోన్

కం॥ యమివర్య! యెవఁడు భూమిత। లము నెల్లవహించు నొఁద♦ లన్విష్ణుఁడజ।స్రము నెవనిపయిఁ బరుండెడు। సుమహితుఁ డాశేషుఁడొకఁ డె♦సుమి సేవ్యుఁడిలన్॥ ౬౩౩

గీ॥ కుక్షిసంగత సర్వలో♦కుఁడయి యలరు। నట్టి నారాయణునకు వా♦హనమయి యని।శము నెసంగుటఁ జేసి సం♦యమివరేణ్య!।గరుడుఁడే సేవ్యుఁడు సుఁడి మో♦క్షంబునంద॥ ౬౩౪

చం॥ అనవిని వారితోఁడ నిటు♦లార్యపదుండను మీఁదుపల్కు లె।న్ననవని నప్రమాణముల♦ నంజను వెన్ను సకు న్నుతల్పవా।హనతలఁ గన్నపన్నగగ♦ణాధిప తార్క్ష్యులఁ గొల్చుటల్లభిం।చునొకొ గివిముక్తి నానసుట♦ చోద్యముగాఁ గనిపించె నెంతయున్॥

ఉ॥ ఏయనఘుండు విశ్వమున ♦ కెల్లను గారణమైతనర్చు నిం।కేయమలుండు బ్రహ్మమున ♦ కెన్నఁగ నంశతనొప్పునట్టి నా।రాయణునే భజింపుఁడు ప ♦ రంపరగా నెదశుద్ధినంద వే।ధీయుతుఁడొగు రూత్తముఁడు ♦ తెల్పుగతిం జనిముక్తినందుఁడీ॥

కం॥ అనుచున్మస్కరిపతి తె । ల్పిన వినియిర్వురును వారు ♦ పృథుతర మాభ। క్తిని దత్పదాబ్జ యుగ్మం । బున కెఱఁగి తదాశ్రవత్వ♦ ముంబొందిరొగిన్॥ ౬౩౭

సిద్ధార్చనాసక్తుల మఱల్చుట.

కం॥ అంతట నయ్యమి వర్యుని । చెంతకుఁ జిరకీర్తి ముఖ్య ♦ సిద్ధార్చనస। క్తాంతదు లరుదెంచి నమ । స్సంతతిఁ జేసియనిరిట్టి ♦ చందము దోఁపన్॥ ౬౩౮

సీ॥ సంయమివర్య! శ్రీ ♦ శైలాది గిరులందు; భవ్యమంత్రాదులఁ ♦ బడసి సత్య। నాథాది సిద్ధులెం ♦ తయుఁ గృతార్థులుఁ జిర; జీవులునై విరా ♦ జిల్లిరికడు। నమ్మహాత్ముల దొఘు ♦ నమ్మగు నుపదేశ; మునసట్టి పగిది నే ♦ మునిలమిగులఁ। జెలఁగెదము మఱియుఁ ♦ జిత్రాంజనాదివి;ద్యలఁ జేసి యెఱిఁగెద ♦ మఖిలముఁ దగఁ।

ఆ॥ వె॥ గాన మామతంబుఁ గలఁచుట కేరును। గాను శక్తులెన్నఁ
గా నెపుడును। గాన మీరలిఁకన కల్మషమైకాన్రిలు। మాదు
మతమునూని మనుఁడుచిరము॥ ౬౩౯

మ॥ అనుచున్వారలు వల్క మస్కరివరుం డాలించి యిట్లాడె "దో।
షనిదానంబు ఘలేప్సు లౌజనులతో సంభాషణంబాఁ బ్రయో।
జనమావంతయులేదుచిత్స్తరవే వస్వీకృతిన్దోష మే।
కననౌఁజుండు పరార్థలాభమున ని ష్కార్షంబుగా నిమ్మహిన్॥

చం॥ అనిశము మేనుదుఃఖమయు మాట మహింజిరకాల జీవనం।
బునలవమైనయ్యస్ఘం ఘటిల్లభియుంప దొకప్పుడేనిఁ గా।
వుననుసుబుద్ధి యూమని భవుండు శరీరము వీడుటన్వాము।
క్తిని గననానుపాయముఁనొ గింబొనరింపవలెన్పూర్వఁబుగన్॥

ఆ॥ వె॥ యతివరుండు యుక్తి యుతముగా నిటుపల్క। నాల
కించి వార లంత నెంత। యేనిభక్తిసం యమీనున కెఱఁగిత
చ్ఛిష్యులగుచుఁ గరముఁ జెలఁగిరవని॥ ౬౪౨

గంధర్వార్చక పరులకు బ్రహ్మాంబుఁ గఱపుట.

ఆ॥ వె॥ అంతనయ్యతీంద్రు చెంతకు గంధర్వ భజననిరతమతుల
గు జనుఁ డరుగు। చెంచ యతిపునకు నతి ప్రణతింజేసి। యెల్ల
రవ్రుడు పలికి రివ్విధముగ॥ ౬౪౩

మ॥ వినుఁడోసంయమవర్య! యీవసుమతి న్విశ్వావసూపాసనం।
బున నాదక్షతచేత బిందుసుకలా బోధంబునన్యత।
స్గనఁగాఁ జాలితిమేము గాప్రన నిఁక స్గాంధర్వ విద్యాశ్రిమం।
బునుగావింపుఁడుముక్త్యపేక్షులగుచుం బొల్పొందుమీ రెప్పుడున్

ఉ॥ నావుడువారికి న్యతిజ న ప్రవసండను న ప్రమాణవా।
మీవచనంబు దాశ్రుతికి మెండు విరోధమునందుటన్వం।
బైవిలసిల్లు వేదనిచ యంబున బ్రహ్మము శబ్దమాదిగా।
నావిమయాళి కెల్లనన యంబు నతీతమటంచుఁగాన నౌ॥

గీ॥ శబ్దముఖ్యంబులకు నగో చరము నాద। బిందుకళల కతీతమై
వెలయుబ్రహ్మ। మెఱుఁగునాతఁడె వేదజ్ఞుఁ డెన్న ననుచు।

స్మృతిని గడురూఢముగను బ ♦ చింపఁబడియె॥ ౬౮౬
గీ॥ కాన నాదాద్యగోచరం ♦ బైన బ్రహ్మ। మును భజింపుఁడు
మీరును ♦ ముక్తి గనిన। గను డని యతీశ్వరుఁడు తెల్ప ♦ విని
రయమున। వారిత్రైపు కేషణ్రేషా ♦ వఁబు గనిరి॥ ౬౮౭

భూతశేతాళ భక్తులఁ బంచార్చనాసక్తులఁ గావించుట

సీ॥ అంతఁ జితాభసి ♦ తాను లిప్తాంగులు; లాలాటతిలకకజ్జ ♦ లయు
తులస్థి। భూషణతాళకీశా ♦ భూతసేవారతు; లయ్యతీంద్రుని చెంత ♦
కరుగుదెంచి। మస్కరీంద్రునకున ♦ మస్కృతులం జేసి; భూత
నేతలు జగంబునకు నెల్ల। ప్రభువులవ్వారల ♦ భక్తితోడ
భజింప; నగు శత్రుజయమును స ♦ ర్వార్థసిద్ధి॥
గీ॥ మేము తదుపాసనమున కే ♦ మి ఫలశక్తి। సర్వలోక వశీకృతి ♦
సలుప దక్షు। లమని వచియించ నాలించి ♦ యమివరుండు।
పలికె వారలతోడ ని ♦ ష్పగిదనవుడు॥ ౬౮౮
మ॥ వినుఁడీమీదు మత బయుక్తమగు నః ♦ ద్వంద్వాడభూతాద్యుపా
సనవిప్రాళికిఁ జెప్పఁగాఁ బడమి వే ♦ సర్వంసహానిష్ఠభూ।
తనికాయంబుఁ దొలంగుఁ గాత నొగినం ♦ తం బందుఁ గాతన్నివా।
జ్జను విఘ్నప్రద భూతరాజియను భా ♦ స్వద్వ్యాక్తతిం జేసియున్
శా॥ కానన్భ్రిష్టతఁ గూర్చు నాచరణమిం ♦ కన్నీడి మీరెల్ల నెం।
తేనిన్నుద్ధతఁ గాంలిన నవ్వయము భ ♦ వ్యేషాన్యులై చేరి భూ।
ర్యానందంబున సల్పుఁడయ్య నిజవ ♦ ర్ణాచారంబుతో కర్మము।
ల్యాన్ననందె ష్ట్రపు స్వకర్మహీనుఁడు గతిం ♦ గాదేధరామండలిన్॥
మ॥ అనుచు న్నయమి నేత తాఁ దెలుప వా ♦ రాలించి యాశంకరా।
ర్యుని పాదాంబు భవద్వయంబునకు భ ♦ క్త్యార్ద్రస్వాలంబైనబు।
ద్ధిని నంతంబ్రిణమిల్లి హాల్పిరి కెన ♦ ద్దివ్యత్స్వకర్మానుర।
క్తిని బంచార్చనసక్తి నెంతయును నం ♦ తేవాసిమూర్ధన్యులై॥

ఆచార్యుండు పశ్చిమాంభోనిధి ప్రాంతముం జేరుట.

శా॥ ఆయాచోటులనుండు భూసురుల న ♦ త్యంతంబుఁ బాషండులన్
ధీయుక్తుండగు నయ్యతీంద్రుఁడిటు వా ♦ దివ్రాత దర్పఘ్నుఁడా

త్రియంబా మతమూనఁగా సలిపి యం ♦ తేవాసి సంసేవితుం।
డై యంతన్వెసఁ జేరెఁ ♦ బశ్చిమమహా ♦ యాదోధిసాన్నిధ్యమున్॥
గీ॥ దుందుభిధ్వని గెల్చును ♦ ద్ధురరవమునఁ। జలదుగుతరంగములను
హ ♦ స్తములచేత। నతిని గూఢపుటర్థంబు ♦ నభినయించు। చలరెఁ
బ్రతివాదిఁ బోలెనా ♦ జలధియపుడు॥ ౬౫౩
మ॥ ఇతఁడెన్నన్బహుశిష్యమాన్వితుఁడు నెం ♦ తేనిజ్ఞడాత్ముండునౌ
నితనిన్మెన్నె బుధుల్మధించిరి కడు ♦ న్నేలాగతింగాన నీ।
క్షితినీమూఢునితోడ నేమనుచు లోఁ ♦ జింతించియాసంయమీ।
శితగోకర్ణముఁగూర్చి వేచనియె యా ♦ సింధుంగృపంజూచినాన్।
చం॥ యతివరుఁడచ్చటజ్జలధి ♦ యందు మునింగి హిమాలయాత్మజే।
శితనొగినద్భుతార్థసుఖ ♦ చిత్రమునున్నభ జగప్రియాతపు।
త్రతతివిభాస్వరంబునయి ♦ ధాత్రిఁ జెలంగు స్తవోత్తమంబుచే।
నుతినొనరించెఁదన్నుసుజ ♦ నుల్గడుమెచ్చఁగఁ జేరిభక్తితోఁ॥
సీ॥ అంతశిష్యులకాగ ♦ మాంతవిద్యను దెల్పు; శంకరసంయమీ ♦
శానుఁగాంచి। హరదత్తుఁడను పేరఁ ♦ బరఁగు పండితుఁడు వేఁ; గఁదన
దేశికునీల ♦ కంఠపండి। తునిఁ జేరి గురువర్య! ఘనులైన మిముగె
ల్వఁ; గోరి శంకరసమా ♦ ఖ్యుఁడగునొక్క। యతివశీకృతమండ ♦
నాదిశిష్యులతోడ; నరుదెంచి గిరిశాల ♦ యమున నుండె।
గీ॥ ననుచు విన్నపమొనరింప ♦ వినితగబహు। కోశమణులనుహార
ము ♦ ల్కూర్చువాఁడు। శంభుతత్పరసూత్రభా ♦ ష్యప్రణేత। యున
గునాతఁడునగియిటు ♦ లనియెనపుడు॥ ౬౫౬
చం॥ ఇతఁడువెసన్మహాజలధి ♦ నింకఁగఁ జేసెడుఁగాకమింటినుం।
డితపనుభూతలమ్మునవ ♦ డిన్బడఁగొట్టెడుఁగాకవస్త్రసం।
తతిఁగొనిచుట్టునట్లుడుప ♦ థంబును జుట్టెడుఁగాకనన్నుని।
ర్జితునొవరింపనాశ్రవవ ♦ రేణ్య! సమర్థుఁడుగాఁడునమ్ముమీ॥
కం॥ పరపక్షతమోర్కములయి। పరఁగెడు మత్తర్కములను ♦ బలు
తెఱఁగులను। త్వరముగ శిథిలీకృతమా। చురహింజెడుతనమత
మ్మును ♦ జూచుతనిప్పుడే॥ ౬౫౮

కం॥ అనుచిట్టులతఁడుహరద। త్తునితోఁబల్కుచుఁగడుఁగుపి॥ తుఁడ
యి వెడలెఁ దాఁ। దనయింటినుండి యమివ। ర్యునిదగునద్వైతమత
ము॥నొంచెడుమతితోన్ ॥ ౬౫

మ॥ సకలాంగంబులఁ దెల్లనై యెసఁగు భ॥స్మంబూనిరుద్రాక్షమా।
లికలెంతేనిగళప్రదేశములనో॥లిం జెందనభ్యస్తశా।
వకలాతత్త్వలుశిష్యులుచ్చవినయి॥త్వంబొప్ప వేష్టింపవ।
చ్చ్ఁకలావద్వరునీలకంఠవిబుధు॥న్జాచెన్యతీశుండుతాన్॥

నీలకంఠాచార్యులతోడి ప్రాక్షవాదము.

చం॥ యమివరు చెంతకాతఁడురు॥యంబునఁ జేరి కరంబునాత్మప।
క్షమునిలిపెన్బరాశరజ॥సన్మునిరాట్కృతమైనయట్టిశా।
స్త్రమునకుఁబూర్వమాకపిల॥సంజ్ఞమహర్షి వరేణ్యుఁడాత్మశా।
స్త్రమునుగడుస్దృఢంబుగధ॥రాస్థలినిల్పినభంగినత్తఱిన్॥

గీ॥ వానితోశంకరార్యుండు॥వాదమునొన । రింపఁదలపడునంతవా॥
రించిమామ । కలసదుక్తిపటుత్వంబుఁ॥గనుఁడుదేవ! ॥ యనిసు
రేశ్వరుఁడువివాద॥మునకుఁగడఁగె॥ ౬౬

మ॥ సుమతీ! నీదగు నేర్పు నేనెఱుఁగుదుం॥జుమ్మింతకున్మున్నె సం।
యమియీతండిఁగఁదా నెనాకెదురుగా॥ నైవాదముం జేయుఁగా।
తమటంచాబుధుఁడాసురేశుగురుభ॥క్తస్తవ్యువారించియా।
దమిసింహుండగుశంకరార్యునకునం॥తన్సమ్ముఖుండయ్యెఁదాన్

మ॥ పరపక్షోక్తిబిసాళికంచెలనఁగాఁ॥బ్రఖ్యాతినింగన్నభా।
స్వరవాక్యంబులచేత శంకరయతీ॥శానుండు ఖండించెన।
త్వరమానీలగళీయమామతమునం॥తస్వీయపక్షావనా।
దరమున్వీడి వచించె నద్వయమునా॥తండొంపఁగా నెంచుచున్॥

సీ॥యమికులవర్య! "తత్త్వమసి"ముఖ్యత్రయీ॥శీర్షవాక్యంబుల॥చేఁ
